ఓం శ్రీ సాయిరామ్

# శ్రీ
# సాయి సుధా మాధురి

పదునాల్గవ భాగము


రచన
**ఎ.వి.యస్.రాజు**
ఛైర్మన్
**N.C.C.** గ్రూప్
నాగార్జున హిల్స్, హైదరాబాద్



**భక్తిపూర్వక సౌజన్యము**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్.


*SRI SAI SUDHA MADHURI*
**14TH PART**

An anthology of devotional poems in Telugu
by


**A.V. S. Raju,** Chairman, NCC Group
Nagarjuna Hills, Hyderabad - 500 082
Andhra Pradesh, India.
(O): 91 - 040 - 23351753 (R): 23548055


Dedicated at the lotus feet of
**BHAGAWAN SRI SRI SRI SATHYA SAI BABA VARU**
on the occasion of his 78th Birthday Celebrations - November 23rd, 2003.


© Author



First Edition : 23rd November, 2003.

**కాపీలు** : 2000


**కాపీలు లభించు స్థలము :**
శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్
ప్రశాంతినిలయం - 515134.

**ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్.
నాగార్జున హిల్స్, హైదరాబాద్ - 500 082
ఆంధ్రప్రదేశ్.
(O): 91 - 040 - 23350340 (R): 23548055





**భక్తిపూర్వక సమర్పణ**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్.



**భగవాన్**

**శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబావారి**

**దివ్య చరణారవిందాలకు**

**భక్తితో**

**అర్పితం**



ప్రతులకొరకు:
శ్రీ సత్యసాయి బుక్స్ & పబ్లికేషన్స్‌ట్రస్ట్, ప్రశాంతినిలయం - 515134.
ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్, ఎన్.సి.సి.గ్రూప్, నాగార్జునహిల్స్
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082. ఫోన్: 23350340

® సర్వహక్కులు రచయితవి

## అంకితం...

భక్తపరమాణువు

**అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు**
స్వర్గీయ అల్లూరి నారాయణ రాజు గారి
కుమారుడు, వశిష్ఠ గోత్రం
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా
వశిష్ఠా నదీ తీరం (గోదావరి పాయ).

**కార్యాలయం**
**ఎ.వి.యస్. రాజు**
ఛైర్మన్
N.C.C. గ్రూప్, నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.
Ph: Direct: 040-23350340, Office: 23351753

**ప్రస్తుత నివాసం**
168 - A , రోడ్డు నెం. 10
జూబ్లీహిల్స్,
హైదరాబాద్ - 500 034.
Ph: 040-23548463, 23548055

# శ్రీ సాయి సుధా మాధురి

**పదునాల్గవ భాగము**

రచయిత నుంచి నాలుగు మాటలు

నేను అంతగా సాహిత్య పరిచయం ఉన్నవాణ్ణికాను, పాండిత్యం అసలే తెలియని వాణ్ణి. స్వామికి నాపై అపారమైన ప్రేమతో నాచే వ్రాయించిన అర్ధవేయిన్నూట పదహార్ల (558) కవితలతో ఒక కవితా సంపుటిని "శ్రీ సాయి సుధా మాధురి" పేర ప్రథమ భాగాన్ని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 72వ జన్మదినోత్సవ సందర్భంలో స్వామి పాదాలచెంత భక్తి పూజాపుష్పంగా సమర్పించుకొన్నాను. తరువాత స్వామివారి 75వ జన్మదినాన స్వామి స్వహస్తాలతో ద్వితీయ, తృతీయ, చతుర్థ మరియు పంచమ భాగాలను ఆవిష్కరించి నన్ను దీవించి ధన్యుణ్ణి చేశారు. స్వామి 76వ పుట్టినరోజు పండుగనాడు నాచే వ్రాయించుకొన్న "శ్రీ సాయి సుధా మాధురి" ఆరవభాగాన్ని కూడా తమ వసిడి హస్తములతో ఆవిష్కరించి మరోసారి నన్ను ఆశీర్వదించారు. సుమారు అయిదు సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఈ గేయాల్లో ఆరు సంపుటాలను స్వామి చేతులమీదుగ విడుదల చేయబడ్డాయి. మరో ఆరు సంపుటాలు అనగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను భగవాన్ శ్రీ స్వామి 77వ జన్మదినోత్సవమైన నవంబరు 23, 2002 నాడు కరుణతో ఆవిష్కరించి నా జన్మకు ధన్యతను కలిగించారు. ఒక్కొక్క సంపుటిలో 558 కవితలు చొప్పన 6696 గేయాలు మస్తకం నుండి పుస్తకంలోకి మారిపోయాయి. స్వామి దివ్యానుగ్రహంతో అలా కవితా స్రవంతి నిరంతరం, నిర్విరామంగా సాగి స్వామి నాచే సంకల్పింపచేసిన 18 భాగాలు పూర్తియై 19వ భాగం కూడా (అనగా 10602 గేయాలు) కూడ పూర్తిగావించటం జరిగింది. సాయి 78వ పుట్టుపండుగ రోజైన నవంబరు 23, 2003 రోజు ఈ పదమూడవ, పదునాల్గవ భాగములను కూడ విడుదల చేయుటకు అనుమతి నొసంగి నన్నానందింపచేశారు. సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవం నాటికి (అనగా సుమారు స్వామి 81 సంవత్సరాల వయస్సు నాటికి) మిగిలిన పదిహేను నుండి ఇరువదినాలుగు భాగాలు కూడ పుస్తక ముద్రణకు ముస్తాబు కాగలవని నా ఆశ. నాచే వ్రాయించిన ఈ గేయాలలో చాలావరకు ఆది, మధ్య మరియు అంత్యప్రాసల ప్రాముఖ్యాన్ని గమనించ వలసినదిగా పాఠకులకు విజ్ఞప్తి. నక్షత్రపు గుర్తున్న గేయాలన్నీ ప్రాస ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. అలాగే నేను వ్రాసిన 1800 పైచిలుకు సూక్తులు కూడ రెండవ భాగమునుండి ఎనిమిదవభాగం వరకు ప్రతిపుట అడుగుభాగమున ముద్రించటం జరిగినది.

ఈ రచన సంకల్పించినప్పటి నుండి అనుక్షణం నా హృదిపరివేష్టితులై నా చేత ధారావాహికంగా వ్రాయించుకొంటున్నారు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయిబాబా వారు. నేను రచయితను, కవిని, పండితుణ్ణి కాను కాని ఒక పారిశ్రామికవేత్తను. బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నప్పటికీ శ్రీ స్వామి నన్నుపకరణంగా ఎంచుకోవటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒకే

విషయం మీద ఏడేళ్లలో 10,602 పైచిలుకు గేయాలు లిఖించటం అనగా సంవత్సరానికి సుమారు 1500పైగా వ్రాయటం తలచుకుంటే ఆశ్చర్యం వేయగా అందున సాయిలీల గోచరించింది. మరొక్క విషయం ఏమిటంటే ఒక్క సంవత్సరంలో ఆరుభాగాలకు సరిపడ అనగా సుమారు 3400 పై చిలుకు గేయాలు వ్రాయడం జరిగినది. ఈ కవితలన్నింటినిభగవాన్ శ్రీ సత్యసాయి పాదపద్మాలపై సాష్టాంగంతో సమర్పిస్తూ అన్యధా శరణం నాస్తి అనిభగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి దివ్యపాదపద్మాలకుశరణు వేడుకొంటూ ఈ పుస్తకపుష్పాలు పరిపూర్ణంగా వికసింప చేయటంలో నాకు అనుక్షణం తన ఆప్యాయత అనురాగాలను అందించి సహకరించిన నా సహధర్మచారిణి చిరంజీవి లక్ష్మీసౌభాగ్యవతి వేంకట సత్యనారాయణమ్మకు, చిరంజీవులు నా పది మంది సంతానానికి మరియు నా ప్రియహితులు డా. దత్తాత్రేయ ఉమాశంకర్‌గారికి అభినందనలు తెలుపుకుంటున్నాను.

23.11. 2003 ఎ.వి.యస్. రాజు

(నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో)

NCC



## కావ్యశిల్పి వంశక్రమం

1

నా రాశి వృషభరాశి, నక్షత్రం మృగశిర. పేరు వేంకటసత్యనారాయణ
రాజు, మమ నామమే మహాఇల్లాలు మత్ ధర్మపత్ని
నామధేయం కూడ
కాకతాళీయం కావచ్చు కనకపుతాళీయం, కవనపుతాళీయం,
కుంతలతాళీయం ఏదేని కావచ్చు అది బలీయం
సాయి నామమున్నూ సత్యనారాయణరాజు, వంశం రత్నాకరం, అది
కాకపోవచ్చు అంశం అయినా ఆయన ఆధ్యాత్మిక అంకుశం
నాది సూర్యవంశం, కులం క్షత్రియం, కలం సాయిశ్రోత్రియం, హలం,
పొలం, నారికేళం అదే నా బలం.
నా గోత్రం వశిష్ఠగోత్రం, నా గృహనామం అల్లూరి, నా తల్లిదండ్రులు
వెంకమ్మ, నారాయణరాజులు
శ్రీ సుబ్బరాజు, అక్కిరాజులు నా తాతముత్తాతలు, నా గ్రామం
అంతర్వేదిపాలెంలోని ఉపపాలెం పెదపాలెం
మాది జంబూద్వీపం భరతఖండం ఉభయ కృష్ణాగోదావరీ మధ్యప్రాంతం
మూడుదిశలు గోదావరి, నాలుగవ దెస జలనిధి అంబోధి
ఇదో ద్వీపంలాంటిది
గోదావరి సప్త ఉపనదుల్లో సుషుప్తంగా, గుప్తంగా సప్తఋషులపేర
పారుచున్నవాటిలో విశిష్టమైన
వశిష్ఠనిపేరపారేపాయ సముద్రంలో కలసే పవిత్రస్థలం అంతర్వేది
పుణ్యస్థలం, తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రదేశం
సఖినేటిపల్లి మండలం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి
దేవాలయమునకు సుమారు రెండు ఆమడలదూరం

కోనసీమగా ప్రసిద్ధిపొందిన పసిడి పవిత్రభూభాగం భౌగోళికంగా ఇదీ
నా జన్మస్థల విహార విరిహార వివరం
ఈ వసుధైకకుటుంబంలో మాది వ్యావసాయిక కుటుంబం; తండ్రిగారు
మాత్రం గృహ, రహదారులు నీటికాలువలు అదిగాగల
నిర్మాణంలో ఉత్తమ గుత్తవ్యాపారం కూడా చేసేవారు వ్యవసాయంతో
పాటు నేనున్నూ అదే సాగించి చేస్తున్నా
నా సంతానం కూడ అదే సాగిస్తున్నది, వారి సంతానం కూడా అదే
బాటకావచ్చు; నాకు పదిమంది పిల్లలు ఏడుగురు
కుమారులు, ముచ్చురు కుమార్తెలు.
ప్రస్తుతం ఆంధ్రలరాజధాని నగరం హైదరాబాదు అని పిలువబడే
భాగ్యనగరం నివాసం, అది నా ఆవాసం, ఇదీ ఈ
జన్మవృత్తాంతం
మరి గతజన్మసంబంధం అనగా ఏజన్మసంబంధమో తెలీదు భగవాన్
సత్యసాయితో అనుబంధం
ఆ భవబంధం బధిరబంధం కాదు తెగనిబంధం, తగినబంధం మా
సంబంధం అది తరుగని బంధం
తరులతలబంధం ఈ బంధమే నాచే శ్రీసత్యసాయి ఇప్పటికి పదివేల
ఆరువందలరెండు పాటలు లిఖింపచేశారు (నేటికి ఏడు
సంవత్సరాలలో)
పందొమ్మిదిభాగములు పూర్తియై ఒక్కొక్కభాగములో ఐదువందల ఏబది
ఎనిమిది గేయములతో అలరారుతూ
పరిపూర్తి ఆర్తితో ఇరువదవభాగాన అడుగిడగ అదియు అడ్డులేక
సాగుతోంది.



ఇరువదినాలుగుభాగాలు భగవాన్ శ్రీ సత్యసాయి సహస్రచంద్రోదయ
ఉత్సవంనాటికి పూర్తిచేయ సంకల్పంతో ఉన్నాను.
మరిన్ని భాగములు వ్రాయగలనో లేదో నాకే తేలని తెలీని తెలివైన విలువైన
నిలువైన ప్రశ్న ఇది, కాదిదిద చిక్కుప్రశ్న
అయినా అందుకు సమాధానం అక్కరలేదు; అది సందార్భానుసారం
సాగే శ్రీ సాయిసుధామాధురి మధురిమతో
పాటలకు మాటలకు పల్లవులు అనుపల్లవులు సాయియే సమకూర్చుతారు,
సరిదిద్దుతారు ముద్దు ముద్దుగా ముద్దమందారంగా
తక్కిన నాలుగు భాగములు అనగా వెరశి ఇరువదినాలుగు భాగములు
మొత్తం గేయముల సంఖ్య పదమూడువేలు పై చిలుకు
నే కూర్చి, పేర్చి పేలవంకాని పేశల, ఆశల అవధూతకావ్యం గోప్యంగా
గాక దేదీప్యంగా లిఖించి
సత్యసాయి పాదాలచెంతనుంచి నా శక్తివంచనలేకుండా కృషిచేస్తానని
కృషితో నాస్తి దుర్భిక్షం సాక్షిగా శపథంచేస్తున్నా.....

2

సప్త ఋషుల్లాంటి సప్తపుత్రులు నాకు, సప్తాశ్వారూఢునిలా వెలుగులు
విరజిమ్ముతూ వెలలేనివారిగా ఉంటున్నారు
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసిపోతూ మంచిని పెంచి
పోషిస్తున్నారు; దాన్నే ఎంచి ఎంతో ఎదుగుతున్నారు
సప్తసముద్రముల ఆవలికి సైతం వెళ్లి వ్యాపారం అపారంగా చేయగల
ధీమంతులు, నీతిమంతులు, నీతి కోవిదులు
సప్తకొండల దైవం వేంకటేశుని దయకు, అఖండమైన సత్యసాయి
దయకు పాత్రులైనవారు నా పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు.

3

మరినాకు ఉన్నారు ముచ్చటగా ముప్వురు పుత్రికలు, రామాయణ భారత
భాగవత పత్రికల్లా శ్రీదేవి, కౌశల్య, వాణి
శ్రీదేవి సిరులదేవీ నామధేయం నా అభిమాన రామునికి భార్యభావంగా,
కౌశల్య కౌశలంగా, కుశలంగా ఉన్నయామె రాముని తల్లియై
రవికి కిరణం ఆయనకు ఆశాకిరణంగా
ఇక వాణి నేను నమ్మిన సరస్వతి, శారద వీణాపాణి వాణి అలివేణి,
గీర్వాణికి పారాణిగా కనకపు రంగనికి రాణి అక్షరవాణి,
అక్షయవాణి, అంతర్వాణి, ఆధ్యాత్మికశ్రేణి
మరి నాకు అష్టాదశ *మనువులు అలరారుతున్నారు అధ్వితీయంగా
అభ్యుదయంగా ఆ సభ్యచిన్నారులు శుభప్రదంగా
ఇక వెరశి మా కుటుంబం నాలుగుపదుల సంఖ్యాబలంతో
పుంజుకొంటోంది దినదినం ధనధనంతో దగదగద్ధాయమానం
ఇక పున్నామనరకంనుండి తరింపజేసే పుత్రుల పేర్లు, వారు నాకు
మిత్రులు, సౌమిత్రులై సాహసపుత్రులుగా
అందు జ్యేష్ఠునిది జ్యేష్ఠానక్షత్రంతో ఇంద్ర, ఇందిర ఆవాహంగా ప్రతిష్ఠగల
అనంతమైన ఆరాధానాభావంతో
శ్రీ వేంకటేశుని, రంగనాధుని మేళవింపులతో అనంత వేంకటరంగరాజు
నామధేయం అదే ధ్యేయంగా దివ్యంగా
ద్వితీయపుత్రుడేగాని అధ్వితీయపుత్రునిగా, అమృతయశస్సుగా శ్రీమాన్
శ్రీమన్నారాయణరాజు రాజుగా రారాజుగా
తృతీయపుత్రుడు గోపాలకృష్ణుడు గొప్పకృష్ణుడుకాని, గోపబాల
కృష్ణుడుకాడు, గోవులా సాధు, గోమేధికంసాటి
చతుర్ధపుత్రుడు వేంకటనరసింహరాజు, సంకటములు సహించనిరాజు
సంచలనాల సముంచితంగా సంతసింపజేసే రాజు



పంచమపుత్రుడు నారాయణరాజు తాతగారి నామధేయం
నమోనారాయణఃగా అదే పారాయణగా సాగుతున్నవాడు
షష్టమపుత్రుడు శ్రీరామనవమి పవిత్రదినాన జన్మించిన శ్రీనివాసరామరాజు
సిరుల శ్రీ విరులరాజుగా సరాజుగా మారాజుగా, మా మంచి
మహరాజుగా
కనిష్ఠపుత్రుడు కోదండ హరినాధ శ్రీరామరాజు కోటివిధాల ఉత్కృష్టునిగా,
లబ్ధప్రతిష్ఠునిగా, శిష్టునిగా, శ్రేష్ఠునిగా
శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రములో తత్‌నామమే తనదిగా
జేసుకొని జన్మించినవాడు తన జన్మకు చరితార్ధంగా
ఇక కోడళ్లు, అల్లుళ్లు, మనుమల పేర్లు వ్రాసి విసిగించదలచనూలేదు,
ఇది పొడిగించదలచనూలేదు పొడిపొడిగా, వడివడిగా
నడయాడే కావ్యంగా......

*మనువులు అనగా మనుములు మరియు మనుమరాండ్రు అని అర్ధం.

4

నాకు ఐదుగురు సోదరీమణులు అందరూ అక్కలే; అన్న అగ్రజులు
ఒక్కరు, మరొక్కరు పసితనంలోనే గతించారు నేను మా
తలిదండ్రులకు అష్టమ మరియు కనిష్ఠ సంతానం
నా బాల్యమున పసిబాలునిగ నుండగ పాము పడగనీడ నాపై పడి
సాయికి జరిగిన చందముగా అందుకు సాపత్యంగా జరిగెనని వినికిడి
మరి మేనల్లుళ్లు, మేనకోడళ్లు వారి వారి సంతానం మరియు అన్నగారి
సంతు అందరం కలిస్తే శతాధికంగా ఉన్నాం
పెత్తండ్రులు, పినతండ్రులు, మేనత్తలు, మేనమామలు, వారి వారి పుత్రులు,
పౌత్రులు, ధౌహిత్రులు కలిస్తే చతుశ్శతాధికంగా ఉంటాం.

శుభం

క్రమ సంఖ్య : 1 ధారావాహిక సంఖ్య : 7255

ప్రాత:కాలం పవిత్ర కాలమని, పావనకాలమని సాయి దీవనల కాలమని
ఈ కాలం ఇది అకాలం కాదని అక్కరకు వచ్చే కాలమని ఈ
సుధామాధురి
పదునాలుగు అంతస్తుల భవనానికి, కవనానికి ఈ దినం ఇది
శంకుస్థాపన దినంగా
దివ్యంగా పదునాలుగు పక్షాలకే పూర్తి కావించి గృహప్రవేశంగా
గ్రంథప్రవేశం
ఈ క్షణం కావించ సంకల్పిస్తున్నా సత్యసాయి, సరస్వతి స్వయంగా
నన్ననుగ్రహించి
దీవించి, ఆశీర్వదించి అందించిన ఆత్మబలంతో ఆత్మాభిమానంతో.

క్రమ సంఖ్య: 2 ధారావాహిక సంఖ్య: 7256

నేడు ఈనాడు ఉగాది చిత్రభాను వత్సర చైత్రమాసపు ప్రథమదినం
ఈ దినం సాయి సుదామాధురి త్రయోదశ భాగం పూర్తియై
పదునాల్గవభాగం ఆరంభమైన శుభదినం
ఈ రోజు మహారాష్ట్ర, ఆంధ్రరాష్ట్ర కర్ణాటకరాష్ట్రాల ఉగాది
ఈ మూడు రాష్ట్రాల సౌరదిన మాసపు సంప్రదాయంకు
ఒక విశిష్ట నిర్దుష్ట కార్యాచరణానికి శ్రీకారంగా
సాయి గత జన్మ మహారాష్ట్రలోని షిర్డిసాయి కాగా
ఈ జన్మ ఆంధ్రరాష్ట్రపు అనంతపురంలోని పుట్టపర్తియై
మరి వచ్చే జన్మ కర్ణాటకలోని ఓ గ్రామంలో తన అవతారం
అనతి కాలంలోనే ప్రారంభం కాగలదని వారు
స్వయంగా ప్రకటించియుండటం మనందరికి తెలిసిన విషయమే
అందుకే ఈ ఉగాది చిత్రభాను సాయి భానోదయానికి ఆలంబన
అంటున్నా!



క్రమ సంఖ్య: 3 ధారావాహిక సంఖ్య: 7257

అటు ఏడులోకాలు, ఇటు ఏడులోకాలు వెరశి పదునాలుగు లోకాలు
అలానే పదమూడు బాబా భాగాలుగా, విభాగాలుగా
విభజించి భజించి పూజించి పూర్తి కావించాను
పద్నాలుగవ భాగానికి అంకురం ఏర్పడింది నేడు అది అంకుశంగా
అదే ఆధ్యాత్మిక అంశంగా, ప్రధానాంశంగా ప్రయోగాత్మకంగా గాక
ప్రయోజనాత్మకంగా ప్రభవింపజేయుటం నా తక్షణ కర్తవ్యంగా భావిస్తాను
బాబా
అందుకు పరిపూర్తి ఆశీర్వాదం ఆదరణ ఆ సమాదరణ అందిస్తావని ఆశిస్తూ
పద్నాలుగు లోకాల లోక భావనగా నీ దీవనతో ఈ దినం దీక్షనారంభిస్తున్నా
బాబాజీ.

క్రమ సంఖ్య: 4 ధారావాహిక సంఖ్య : 7258

ప్రతిష్ఠలో శ్రేష్ఠుడు అందరికి ఇష్టుడు అప్రతిష్ఠుడుకాడు పర్తిప్రభువు
ప్రభవింపే ఆ ప్రభువు ప్రభావం కాని పరాభవంకాదు అది లేదు
ప్రశ్నలు, సమాధానాలతో సమాధానపడని అందుకు సమాయత్తంకాని
సత్తముడు సాయి
ప్రగల్భాలు పలుకరు, ప్రదర్శనలు చేయరు, పనిచేసి చూపుటే వారి
ప్రతిభ

క్రమ సంఖ్య : 5 ధారావాహిక సంఖ్య : 7259

అర్థరాత్రిని సైతం వ్యర్థరాత్రి కానీయక కార్యార్థిగా
అది సమర్థరాత్రిగా సందర్భానుసారం సామి సాహిత్య ధనుర్బాణాలు
సంధిస్తూ
అనుకొన్న లక్ష్యాన్ని చేరుటకు సాయికి చేరువౌవుటకు ఎన్నుకొన్న ఈ
క్రియకు
అన్ని వేళలు నావేగా ఎంచుకొని పంచుకొంటాను పర్తిప్రభు నాదాన్ని
ఈ విధంగా!

క్రమ సంఖ్య : 6 ధారావాహిక ఫంఖ్య : 7260

* ముచ్చటగా ముచ్చటలు ముచ్చటించరు సాయి
ముముక్షంగానే ప్రతి ముచ్చటను ముచ్చటించి
ముద్దుముద్దుగా ముందుకొచ్చి ముచ్చటించుటే
ముప్పొద్దుల అవి అవినాభావసంబంధంగా సాగిస్తారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 7 ధారావాహిక సంఖ్య : 7261

దివ్యమైనవి, నవ్యమైనవి, సవ్యమైనవి సాయి ఆలోచనలు
దినదినాభివృద్ధిగా అవి వృద్ధి పొందుతూ దివ్యంగా
దిష్టి తగులగలదన్నంత ఉత్తమంగా ఉర్విపై
ద్విగుణీకృతంగా అవి పెరుగుతూ పరుగులు పెడుతూనే ఉన్నవి.

క్రమ సంఖ్య : 8 ధారావాహిక సంఖ్య : 7262

* జయముకన్నా అపజయమే అధికం
జయము స్పందనకన్నా అపజయము స్పందన గొప్పది
జయము సంతోషం, తాత్కాలికం అపజయం విచారం, విభిన్నం
జయము వల్ల కలిగే సంతోషం ఒక్క మనసుదేకాని అపజయబాధ
అన్ని అవయవాలను బాధిస్తుంది
జయమైనా అపజయమైనా కీర్తి అపకీర్తులు ధూషణభూషణల సాయి
జయకేతనం ఎగురవేసిన వేళకన్న ఎన్నడు కించిత్ అయినా వ్యత్యాసం
చూపరు.

క్రమ సంఖ్య : 9 ధారావాహిక సంఖ్య : 7263

సాయి సాహిత్యం సాగించు సమయాననే కాదు
ఒట్టి మట్టి మనిషినికాను నే జగజ్జట్టి మనిషినే కాని
అందు గుట్టు లేదు రట్టులేదు బెట్టు, పట్టుగాని ఒట్టది
చుట్టి చుట్టి చుట్టగా సాహితీభూమినిచుట్టి పట్టుసాధించాను
పరువంగా.



క్రమ సంఖ్య : 10 ధారావాహిక సంఖ్య : 7264

సాయీశా! నాలోని నా అహం దగ్ధం చేయి అందున లేదు ఏ సందిగ్ధం
నాలో రగులుతున్న సాయిసాహిత్యదుగ్ద సాగనీ ఆ సాగును ఆగనీకు
నాకు నీకు, నీకు నాకు అది అవినాభావ సంబంధమై సాయి సాహిత్య
సంరంభ
ప్రారంభం నుండి అంత్యం దాకా అంత్యం నుండి అంతందాకా ఆలా
ఆలా సాగించు సాయీశా!

క్రమ సంఖ్య : 11 ధారావాహిక సంఖ్య : 7265

రాయలసీమలోని అనంతపురసీమ చిత్తడి సీమ ఇత్తడి సీమ
కాని పుట్టపర్తిసీమ పుత్తడిసీమ పుణ్యసీమగా ప్రసిద్ధి పొందె
అది ఆ పర్తినాధుని దైవత్వంతో దేదీప్యపుసీమగా దివ్యసీమగా వెలుగొందె
పర్తి ప్రపంచంలోనే పేరుగాంచిన పుణ్యస్థలసీమగా సీమాంతరాల్లోను
ఖ్యాతి గాంచె.

క్రమ సంఖ్య : 12 ధారావాహిక సంఖ్య : 7266

* నరాల బలహీనం రావచ్చు, పోవచ్చు కాని నరులకు బలహీనత సంభవిస్తే
మరి పోదు
నరనరాన అది జీర్ణించి జీర్ణమై ఆ అర్ణవం అధికమై ఆ పథికునకు అదే
పధమైపోతుంది
నరాలు తెగినా జీర్ణవస్త్రంలా పేలికలై పిపీలికాది పర్యంతం
నరునిరూప మాధవుడైన సాయిలాటి వారు వాటికి అతీతులు కాని,
తక్కినవారికది అసాధ్యం.

క్రమ సంఖ్య : 13 ధారావాహిక సంఖ్య : 7267

* రామ రామ రామ, రామకు రామ ఏమికావలెను?
రామకు రామ ఏకోదరుడు, రామకు సాయిరామ వారసత్వగుణ సంపన్నం
రామకు సాయిరామకు సాపత్యం ఉన్నదా! లేదా! యన్నది కాదు ప్రశ్న
రామలా సాయిరామప్రజోపయోగ కార్యాలు సలుపుటదే సాపత్యం ఇది సత్యం.

క్రమ సంఖ్య : 14 ధారావాహిక సంఖ్య : 7268

* సందర్భానుసారం సంధిగ్దం, ఉండటం సరైనదే సహజం కూడ
సందర్భం లేకుండా సందిగ్ధం అది సంహరణంతో సమానం
సందర్భం సరైనదైతే అసందర్భం ఆవలకి అనుకోకుండా పోతుంది
సందర్భం ఉన్నా లేకున్నా సాయి సామాన్యులకు అన్ని అవసరాలు తీరుస్తూనే ఉన్నారు.

క్రమ సంఖ్య : 15 ధారావాహిక సంఖ్య : 7269

జీవితంలో ఏదైనా ఒక దినం అనుకోని మంచి జరిగితే
ఈ వేళ నే లేచిన వేళ మంచిదైయుంటుంది అని సంతోషపడతాం
కాని నేను గత రెండువేల దినాలు లేచినవేళ మంచిగా క్రమంతప్పక జరుగుతూనే ఉంది
అది సత్యసాయి బాబానుగూర్చి సాయిసుధామాధురి కావ్యం లిఖించటమే.

క్రమ సంఖ్య : 16 ధారావాహిక సంఖ్య : 7270

నేటికి సుమారు ఏడున్నరవేలు పాటలు వ్రాయటం అది నా అదృష్టం కాదా!
అయినా ఇన్ని దినాలు లేచిన వేళ మంచి జరగటం అన్నది అపురూపం
అందుకు నే జన్మించిన వేళే అసలు మంచి వేళ ఒకవేళయైనదేమో లేకున్న
ఆ వేళ అది సాయి సాహిత్య వేళావిశేషంగా ఈ జన్మ జరిగెనేమో ఎవరికెరుక?



క్రమ సంఖ్య : 17 ధారావాహిక సంఖ్య : 7271

* నమ్మలేని నిజం వమ్ముకాని నైజం అమ్మకానకి లేనిది రానిది భేషజం
నెమ్మది నెమ్మదినెమ్మదిగా ఇమ్మది ఇరుకున పడక ఇరుసులా ఉండాలి సత్యానికి సాయిలా!
అమ్మగా అది ఆదరణ సమాదరణల సమారాధన సమాధానముల సంచయంగా సంశయరహితంగా
బొమ్మలాగాక బామ్మలాగాక నడిచే బొమ్మలా నడువలేని బామ్మగా మిగిలిపోరాదు.

క్రమ సంఖ్య : 18 ధారావాహిక సంఖ్య : 7272

* సముద్రమంత దరిద్రం సైతం సాయి సమక్షంలో సరైపోతుంది ఆవిరైపోతుంది
సకల గుణధాముడు సాయిరాముడు, పరంధాముడు
సర్వేశ్వరుడైన సాయి సర్వదురితాలను సంహరించి
సహకరిస్తారు భక్తులతో ముక్తికోసం ముత్తాయింపుగా గాక ముక్తసరిగా సరిచేస్తారు.

క్రమ సంఖ్య : 19 ధారావాహిక సంఖ్య : 7273

స్వర్ణమా? స్వర్గమా? స్వయం సత్యసాయియా! ఏదికోరుకొంటావని
ఏ నరుడైనా, దేవుడైనా ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని నన్నడిగితే నే కోరుకొనేది సాయి, సాయి సమక్షం
స్వర్ణ, స్వర్గాలకన్న అన్న నా అన్న నా విన్నపాలను విన్నపళంగా ఆలకించి ఆదరించే సాయిఅన్న
సర్వ, స్వర్ణాభరణాలు సర్వస్వరాలకన్న మిన్న నాకు సాయి అన్నయే
అన్యులు కారుణ్యులు కారు కారణజన్ములైన సాయి సాయుజ్యం
సామ్రాజ్యంలాటి సర్వస్వంకన్న నాకు సాయియేమిన్నమిన్నుకన్న మిన్న
మన్ననల నా అన్న సాయి అన్నయే నాకు సర్వదేవతా
దైవం దైవసమానం ఇదే నా సమాధానం.

క్రమ సంఖ్య : 20 ధారావాహిక సంఖ్య : 7274

సాయి నను అనురాగ కారాగారంలో బంధించారు
సాయి అభిమానమనే ఆహారం పూలహారంగా చేసి నా గళమున అలంకరింపచేశారు
సాయి మమతను మంచి ముత్యాలహారంగానూ చేసి నా మెడలో వేశారు
సాయి ఆప్యాయతలో మహిమలలో మహిలో ఎవరూ చేయలేని పసిడిఆభరణాలు నాకు పంచి నను పెంచి పోషిస్తున్నారు అనవరతం.

క్రమ సంఖ్య : 21 ధారావాహిక సంఖ్య : 7275

సాయిమా ఓర్పులో భూదేవి
సాయి నేర్పులో నీరజాక్షుడు, కూర్పులో కృష్ణుడు
సాయి మార్పులో మానవేంద్రుడు, తీర్పులో ధర్మరాజు యమధర్మరాజు
సాయి చేర్పులో వితరణలలో కర్ణుడు కృపలో బుద్ధిలో బృహస్పతి.

క్రమ సంఖ్య : 22 ధారావాహిక సంఖ్య : 7276

సోమరిపోతుకన్న దున్నపోతు నయం అది కనీసం దున్ని ఆహారోత్పత్తిని చేస్తుంది
సోమరిపోతునకు తనకుటుంబానికి, భార్యాపిల్లలకు, దేశానికి, దేహానికి ద్రోహం చేసినవాడు అవుతాడు
సాయి గత అరువదేడుల నుండి ఒక్కదినమైనా విశ్రాంతి తీసుకోకుండా అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు
భక్తుల గూర్చి, భారతదేశం గూర్చి, జంబూ ద్వీపం గూర్చి మొత్తం అన్ని జాతులు మతాలగూర్చి శ్రమిస్తున్నారు.

క్రమ సంఖ్య : 23 ధారావాహిక సంఖ్య : 7277



తామరాకుపై నీటిబొట్టు సాయి అది ఒట్టు ఆగుట్టు తీసిపెట్టు గట్టు మీద
* తామర తంపరగా భక్తులు కొలిచేది ఎందరో ఎందరెందరోయైనా
తామరాకుపై నీటిబొట్టు నూటికి కోటికి ఒక్కబొట్టైనా అంటదు తామరాకుకు
తాటిపండు కాకివాలినా వాలకున్నా పండిన పండు రాలుతుంది అదే కాకతాళీయం
తాత సాయితాత సాయిమాత మనందరికి మాతేయైనా ఆయన మాతేగాని మనందరిని కనని మాత
తాత సాయితాత అతీత శక్తులతో శక్తిని ముక్తిని రక్తి అనురక్తిని పంచుతూ పెంచుతున్నారు ఆధ్యాత్మికాన్ని అధికంగా సమధికోత్సాహంగా.

క్రమ సంఖ్య : 24 ధారావాహిక సంఖ్య : 7278

అద్దములో అందరూ తిలకించేది తమ తమ ముఖారవింద అందం
* అది అందము అందుమా! అభివందనమందుమా! అన్నది కాదిక్కడ ప్రశ్న
అద్దములో కనిపించేది బాహ్య అందమే కాని అంతర అందము అగుపించదు
అధ్వితీయ సాయిని తిలకిస్తే ఆత్మసౌంధర్యం వద్దన్నా దర్శనమిస్తుంది.

క్రమ సంఖ్య : 25 ధారావాహిక సంఖ్య : 7279

నోటి మాట, నీటి మూట కాని సాయినోటి మాట వజ్రాల మాట వనరైనబాట బాబాబాట
ద్వైతా ద్వైతా విశిష్టాద్వైతాలు ఒక్కటే సాయికి కాని అద్వైతానికి ఆయన ఆధ్వర్యం అధికం
మతాలు కావు మమతలకు అతీతాలని, మమతలే మనిషికి కావలసినవని ఆకాంక్షించే సాయి
క్షమకు క్షేమమునకు కేంద్రం సత్యసాయి క్షమాక్షేమములు వారికి ద్వినేత్రాలు ధ్విజసూత్రాలు
క్షామం తెలియనివాడు క్షేమ సమాచారాలే ఆయన అవనికి అందించే అధ్వితీయ సంపద
భక్తుల యజ్ఞఫలితాన్ని స్వీకరించేవాడు సత్యసాయి, అసలు ఆ యజ్ఞాలని ఆచరింపచేశేవాడు సాయియే.

క్రమ సంఖ్య : 26 ధారావాహిక సంఖ్య : 7280

సాయిపై నా అస్త్రం అది భాషా అస్త్రమే కాని బ్రహ్మాస్త్రం కాదు
అది ఆది అస్త్రం కాని ఆఖరి అస్త్రం కాదు అద్భుత అస్త్రం కాదు
ఆఖరి అస్త్రం అంటూ జరిగితే అది ప్రయోగిస్తే అది ప్రమాద అస్త్రం కారాదు
అందుకే నా ఆఖరి అస్త్రం అది హృదయం గుండె ప్రాణపదమైన ప్రాణం
పదప్రయోగంతోపాటు అర్పిస్తా.

క్రమ సంఖ్య : 27 ధారావాహిక సంఖ్య : 7281

నిలునిలు నిలువుదోపిడీ చేసి నిలువ నీడైనా లేక నిలువరించిన
నీరజాక్షుడు
నా పదసంపదనంతా నీవే కొల్లగొట్టి నన్ను కొల్లాయిగా చేసినవాడవు
నేను కల్లాకపటములేక నీ వల్ల ఆ వల్లమానిన నీ ప్రేమలో పడి దగా
పడితినా పర్తినాథా!
కల్లాకపటములెరుగనివాణ్ణి తెల్లబోయిన వాణ్ణికాను అని నిను
నిందించుట లేదయా! ఇదయా! ఆపై నీదయ అయ్యా!

క్రమ సంఖ్య : 28 ధారావాహిక సంఖ్య : 7282

అలనాడు అయోధ్యారాముని రాజ్యం రామరాజ్యంగా ప్రసిద్ధికెక్కింది
నేడు రామరాజ్యం లేదు కాదది పూజ్యం, ఈనాడు రాబందుల రాజ్యం
బందూకుల రాజ్యం బందులరాజ్యం
చిందులేసే రాజ్యం అన్యాయం సందులేక సాగుతున్న రాజ్యం
సత్యసాయిరాముని రాజ్యంలో సత్యమే రాజ్యమేలుతోంది ధర్మం నాలుగు
పాదాల నడుస్తోంది ఇది సాయిరామ రాజ్యం.



క్రమ సంఖ్య : 29 ధారావాహిక సంఖ్య : 7283

నీవు రాయలసీమ రాయుడవా? రాయలువా? రాముడవా? సాయి
రాముడవా?
నీవు జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యమేల అన్నట్టు నీ చిరునామాకు
చిరునామ ఎందుకు?
నీవు జగజ్జెట్టివిగా జగమంతా ఏలుతున్నవాడవు నీ ఉనికి కేల వివరణలు
సవరణలు?
మత్స్యానికి జలం చిరునామా, పక్షికి ఆకాశం చిరునామా, నీకు
అఖండభూమే చిరునామా కాదా?

క్రమ సంఖ్య : 30 ధారావాహిక సంఖ్య : 7284

* అపురూప ఈ అవనిలో సత్యసాయిలాటివారు జన్మించటం అసాధ్యం
అది నేడు ఈనాడే జరిగెనట అవనిలో అది మన పర్తిలో జరిగినదదే
తథ్యం
అట్టివారు మరి జన్మించటం జన్మించినా సాయిలా ఉండటం అనితర
సాధ్యం
అది భగవాన్ సత్యసాయికే చెల్లు ఆయన అవనిని సాగిస్తున్నారు అధ్యాత్మిక
సారథ్యం
అదిన్ని ఎంతో ఎంతెంతో ఎన్నడూ లేని వైదిక వేదికల వైవిధ్యం
అది ఈనాడు ఒక్క సాయియే సాగించే చేష్ట శ్రేష్ఠితం ఆయన ప్రజలిడే
వైవిధ్య నైవేద్యం.

క్రమ సంఖ్య : 31 ధారావాహిక సంఖ్య : 7285

* సామాన్యమేఘం కోరకనే ఊరకనే ఊరూరా తనేమి ఆశించకుండా
ఇస్తుంది వర్షం
సాయియే మేఘం తన భక్తులకొరకు కురుస్తుంది ఆ విరి ఇస్తుంది
ఆధ్యాత్మిక వర్షం
సాయి సాధుజనులకు సామాన్య జనులకు విద్యా వైద్య జలం గృహ
వస్త్రదానం దానంతటదే కురిపిస్తుంది వర్షం
సాయి మమతలు మహిమలు మహికి మహాభాగ్యంగా ఇస్తూ
కురిపిస్తున్నారు వర్షం.

క్రమ సంఖ్య : 32 ధారావాహిక సంఖ్య : 7286

నాకు దినం అది కావచ్చు ఆనంద సాగరం దు:ఖ సాగరంలు వాటితో *
పనిలేదు

నాకున్నది సాయి సాగరం సాయి సాగర మధనం
ఆ సాయి సాగరమదనం నుండి అమృతంలాటి పదాలు ఉద్భవిస్తాయి
వాటిని నేను పదాల పాటగా పరమపదమాలగా మార్చి సాయి గళమున
అలంకరింప చేస్తా అను దినం నాకై నేను మానసికంగా.

క్రమ సంఖ్య : 33 ధారావాహిక సంఖ్య : 7287

వెలుగుతున్నాయి వెలలేని వైదికవెలుగులు కనులముందు
కదలాడుతుండగా

ఆ వెలుగుల కామందు సత్యసాయి ఆయన ఆ వెలుగులను
విరివిగా భక్తులకు వితరణ చేస్తూ తరింపచేస్తున్నారు
ఆ తరింపుకు అంతరింపులేదు, అంత:కరణ ఇంపేకాని.

క్రమ సంఖ్య : 34 ధారావాహిక సంఖ్య : 7288

* లావణ్యం, కారుణ్యం, కీకారణ్యం, శరణ్యం
లాంచనం, చేలాంచనం, వంచనం, కాంచనం
లాఘవం, సంఘీభావం, ముభావం, సంభవం
లాస్యం, హాస్యం, నస్యం సస్యం సవినయాలగా సాగుతున్నాయి సాయి
సమక్షంలో ఇవన్నీ.

క్రమ సంఖ్య : 35 ధారావాహిక సంఖ్య : 7289

దారిద్ర్యం దారుఢ్యం కాదు దేశానికైనా, దేహానికైనా
బలప్రదర్శనలు బలాఢ్యమూ కాదు, వాపు, బలుపు కాదు
సాయిలా వేషం కట్టినా జుట్టు పెట్టినా, సాయి జట్టు అన్న చెల్లునా?
ఒట్టది ఒట్టిది కావడమే కాని కాలేవు సాయిలా ఏనాటికి.



క్రమ సంఖ్య : 36 ధారావాహిక సంఖ్య : 7290

అతివ అధరములు అతిరధులకన్నా అధికమైనవి
అతివ అధరములు అతివాదులకన్నా అతి ప్రమాదం ప్రమోదం
అతివ అధరములు అతిథి అభ్యాగతుల ఆదరణలకన్నా మిన్న కాదు అది
సున్న

అతివ అధరములు మాత్రం నాకు కాదు మిన్న సాయి దర్శనం కన్నా!

క్రమ సంఖ్య : 37 ధారావాహిక సంఖ్య : 7291

సాయి కీర్తి దిగంతాలు దాటి దిగ్విజయంగా దివ్యంగా దేదీప్యంగా
వెలగాలని

అది నా ఆర్తి స్ఫూర్తి అదే నా మూర్తి మూర్తీభవించిన నా మూర్తి కోరేది
సాయి కీర్తి

ఆయన కీర్తికి కీర్తికిరీటం కిరీట కీర్తి కలగాలని నా ప్రగాఢ కాంక్ష ఆకాంక్ష
కార్తి కార్తికి సాయికీర్తి కలికితురాయిగా కలికీ ముత్యాల కొలికిగా
ముచ్చటగా ఎచ్చటాలేని విధం ఎదుగుతూనే ఉంది.

క్రమ సంఖ్య : 38 ధారావాహిక సంఖ్య : 7292

* నిత్య కల్యాణం, పచ్చతోరణం పర్తిలోని ప్రశాంతినిలయం
నిత్యం భజనలు సృజనలు సర్వజనుల సర్వాంగీకార సర్వేశ్వర
ప్రసంగాలు

నిత్యం నైమిత్తిక కార్యస్థానం ఆ ప్రస్తానం అదో మహా ఆధ్యాత్మిక ప్రస్తానం
నిత్యాన్వేషి, మితభాషికాని మతభాషికాడు, మమతల భాషి మహిమల
భాషి సత్యసాయి.

క్రమ సంఖ్య : 39 ధారావాహిక సంఖ్య : 7293

* సమస్యల సముద్రంలో మునుగుతూ తేలుతున్నా నేను
సాయి సాహిత్య సంద్రంలో తేలియాడి సమస్యలను ఆవలకు నెట్టగలిగాను
సత్యం కోసం అర్థించటం ఎందుకు దండగ దండిగ మరో విషయం
కోరవచ్చు కదా!
సత్యసాయి సేవలు ఆ సేవనలు, పతనాలు కాకుండా పతకాల పంటగా
పండాలని ఆశిస్తా సాయి నాదా!

క్రమ సంఖ్య : 40 ధారావాహిక సంఖ్య : 7294

*వృద్ధాప్యం లేదు, తాదాప్యమేకాని వారసత్వం లేదు వనరైన సత్యమేగాని
వృద్ధికి సత్యసమృద్ధికి సత్యసాయి పెట్టింది పేరు మంచికి వితరణలకు
మారుపేరు
వృద్ధత్వం శరీరానికే కాని మనసుకు మచ్చుకైనా లేని మంచిముత్యం
సత్యసాయి
వృక్షం ఆధ్యాత్మిక వృక్షం సత్యం, ధర్మం, ప్రేమ అనే కాయలిడే వృక్షం
భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య : 41 ధారావాహిక సంఖ్య : 7295

శ్రీ సాయి సుధామాధురి పదునాల్గవ భాగం పరుగుతో పరువంగా
సాగుతోంది
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబావారి సహస్ర చంద్రోదయం నాటికి
ఇది ఈ కావ్యం పద్దెనిమిది భాగాలు పూర్తిగావించాలని ఈ క్షణమే
సంకల్పం జరిగింది
అది పూర్తి కావించటం సాయికి సాధ్యంకాకపోవటం అన్నది ఉండదన్నది
నా పరిపూర్ణ విశ్వాసం.



క్రమ సంఖ్య : 42 ధారావాహిక సంఖ్య : 7296

పై గేయములో ఈ ఉదయం ఉదహరించిన విధంగా అష్టాదశ
భాగముల గేయములన్న
అవి వెరసి పదివేల నలుబదినాలుగుగా నలుదిక్కులు వాటి వెలుగులు
విరజిమ్ములాగున
అది కష్టమైనా, నష్టమైనా నా గమ్యం చేరగలనని, నష్టమని ఏల?
లాభమాశించ కూడదనేదే! నా ఆశయం
అందుకు సాయి సర్వసహకారాల్ని అందించమని అర్థిస్తూ ప్రార్థిస్తూ
ఈ దినం నుండి అది ఆరంభిస్తున్నా సాయీ ఆపై నీ అనుగ్రహం.

క్రమ సంఖ్య : 43 ధారావాహిక సంఖ్య : 7297

అంతిమంగా అంతరిక్షమే జీవుల శాశ్వత గృహం
కాని ఈ జన్మకు భూ గృహం తాత్కాలిక గృహం ఈ గ్రహం అది కాదు
ఎవరికి స్వగృహం
మరి సాయికి అన్ని గ్రహాలు స్వగృహాలే భూగ్రహంతో సహా
ఇక నేనున్నూ సాయిని నమ్మిన ఆయనకున్న అన్ని గ్రహాల్లోను సాయితో
నాకున్నూ ఇసుమంత చోటు లభించక పోదనుకొంటున్నా!

క్రమ సంఖ్య : 44 ధారావాహిక సంఖ్య : 7298

*బాబా బంగారు లేడి కాదు, బంగారు బాతుకాదు
బాబా బంగారు బంగారు అని కంగారు లేకుండా కడుపార భక్తులను
పిలిచే
బాబాది బంగారంలాటి మనసు, బంగారంలాటి మమత
బాబాది బంగారంలాటి మహిమ, బంగారంలాటి మత రహిత హిత
బోదామృతం.

క్రమ సంఖ్య : 45 ధారావాహిక సంఖ్య : 7299

* రాగాలు సరాగాలు కాని, సాయి యన్న విరాగాలు కావు లేవు అవి
రగులుకొనే ఆధ్యాత్మిక రాగాలు
రాగల రోజులు రాగల యుగం సాయి యుగం అదే సోయగం
రాగాలు కాగల రాగాలు కాగల కార్యాలు గంధర్వులే చేసిన విధం
రాగల శకం సత్యసాయి శకమై శకలములు లేకుండా భారతాన్ని సాయి
కాపాడుగాక!

క్రమ సంఖ్య : 46 ధారావాహిక సంఖ్య : 7300

జల్లులు, చిరుజల్లులు చిగురించే ఆధ్యాత్మిక చిరుజల్లులు
కురిపించే కురులు పంచే పెంచే కురుల సాయి సాయముతో
కురిపించాలని
ఆధ్యాత్మిక జల్లులే కాదు అక్షర జల్లులుసైతం అక్షంతలుగా చల్లగల
అక్షయపతి పర్తిపతికి
ఏ జల్లులనైనా జల్లగల గొల్ల గుల్లౌతున్నా, వైదికం వీధిని పడకుండా
కాపాడే కాపరి సాయినాధుడు.

క్రమ సంఖ్య : 47 ధారావాహిక సంఖ్య : 7301

డబ్బు పిచ్చి పట్టినవానికన్నా దెయ్యం పట్టినవాడే నయం
డబ్బు పిచ్చి పట్టినవాడు చేయని వెధవ పని ఉండదు
దెయ్యం పట్టినవాడు అసంధర్భ ప్రేలాపనే చేస్తాడు కాని డబ్బుయావలో
మునిగినవాడు
అసందర్భ అర్థరహిత వ్యర్థ వ్యవహారాలన్నీ తనే చేస్తూ మంచి చెడులు
విస్మరించి వ్యవహరిస్తాడు
సత్యసాయికి దెయ్యము పట్టలేదు, నెయ్యము వదలలేదు, డబ్బు
యావలేదు
ఆయన యావల్లా భక్తులను భక్తిమార్గానికి మలచటమే ఆయనకున్న
యావ.



క్రమ సంఖ్య : 48 ధారావాహిక సంఖ్య : 7302

* బాబాతో బంధుత్వం లేదు అనను బంధాలు లేవు అనను
బాబాతో బాంధవ్యం అది సవ్యం సవ్యసాచిత్వ బంధం
బాబాతో ఆధ్యాత్మిక బంధం అది అద్భుతబంధం అభిమానబంధం
బాబాతో బంధం బంధుత్వబంధ బంధం పవిత్రబంధం ప్రత్యేక బంధం.

క్రమ సంఖ్య : 49 ధారావాహిక సంఖ్య : 7303

సముద్రంలో అల్పపీడనం ఏర్పడితే భూమ్మీద వర్షాలు పడతాయి
సత్యసాయి సాహిత్య సముద్రంలో అల్పపీడనం, స్వల్పంగ ఏర్పడిన అక్షరాల
వర్షం వర్షిస్తుంది
సత్యసాయి సాగరంలో అలలు అక్షరాలుకాగా కలలు, కల్లలు, వలలు
వలువలు తక్షణ సాక్ష్యాలుగా సాగాలని
సత్యసాయి ఆకాంక్షిస్తే "సాయి సుధామాధురి"ని సుధల మాధురిని
చేయుటకు నే సంసిద్ధం.

క్రమ సంఖ్య : 50 ధారావాహిక సంఖ్య : 7304

భూగోళానికి సముద్రం హద్దు నా సాయి సాహిత్యానికి ఆకాశం హద్దు
అది నాకు ముద్దు కాని నాకు కారాదా ఆకాశం హద్దు
నా సాహిత్యానికి హద్దులు, సంకెళ్లు వద్దు అవి కాదు నాకుముద్దు
సరిహద్దు
నా అంతిమ లక్ష్యం సాయి సాహిత్యం ద్వారా సాయిలో ఐక్యం కావటమే.

క్రమ సంఖ్య : 51 ధారావాహిక సంఖ్య :7305

సాయివి మంత్ర తంత్రములు కావు అవి మమతల తంత్రములే
మహిమల మాత్రా చందస్సులే అవి, మానవాతీత ఆ మహిమలకు
అచ్ఛాదన లేదు ఆక్షేపణ లేదు
సాయివి ఆప్యాయతల ఆధ్యాత్మికాల అవరోధాలు ఎరుగని విరోధాలు
లేని విక్రమాలు
సాయి సామాన్యులకు అందుబాటులో ఉన్న అట్టివారి నందరిని అందలం
ఎక్కించే యత్నం సాయిది.

క్రమ సంఖ్య : 52 ధారావాహిక సంఖ్య : 7306

సాయి గూర్చి నాకు గీతములు వ్రాసిన గతము లేదు
కాని నేడు నాలుగైదేడుల నుండి నా గీతములు
సాయి సంగీతములై సంగతులై స్వయంగతములై సాగుతూ
సాయికి గీతములు సంగీతములు సాంకేతికంగా చూచిన
అధ్వితీయంగా ఉండాలని ఆశిస్తున్నా.

క్రమ సంఖ్య : 53 ధారావాహిక సంఖ్య : 7307

సత్యసాయి అనే అక్షరాలకు నగిషీలు చెక్కటమే నా పని కాదు
సత్యసాయి అక్షరాలకు అక్షయంగా అక్షర సంపద సమకూర్చుటే నా ధ్యేయం
సత్యసాయి బాబా అవతారం అధ్యయనం అక్షరాల ద్వారా
సత్యసాయి ద్వారాన్ని ఆ దూరాన్ని చూపుట నా అక్షర యజ్ఞ ప్రయోజనం.

క్రమ సంఖ్య : 54 ధారావాహిక సంఖ్య : 7308

నాకు కావలసినది నేతలు కాదు, సాయిమా లాటి పునీతలు
సాయి సాహిత్యమే నాకు హిత ముత్యము అదే సత్యము
సాయి సాహిత్యం నాకు మెరిసే మైమరపించే హరివిల్లు
అది నాకు సేద తీర్చుకొనే వేళ చిరుజల్లుల నుండి రక్షించే పొదరిల్లు.

క్రమ సంఖ్య : 55 ధారావాహిక సంఖ్య : 7309

కోపం వస్తే పిడికిలి బిగిస్తారు కొందరు, కనులెర్రబడతాయి మరికొందరికి
కాని నాకు కోపంవస్తే తన్నుకు వస్తాయి తలనుండి సాయి సాహిత్య అక్షరాలు అక్షయంగా
ఆపై అవి పదాలై వాక్యాలై వ్యాకరణం మాటెట్లున్నా అంత:కరణతో అల్లుకుపోతాయి
ఆ అల్లిక పూర్తి అయ్యేనాటికి కోపం చప్పగా చప్పబడిపోతుంది చల్లబడిపోతుంది



క్రమ సంఖ్య : 56 ధారావాహిక సంఖ్య : 7310

సత్యసాయి సాహిత్యంలోని అక్షరాలను
అక్షయంగా అభ్యుదయంగా సభ్యప్రపంచానికి
అభ్యంగనం చేయించి ఆరబెట్టి అంగీ, చీరగట్టి
గట్టిగా గుట్టుగా గట్టునబెట్టి ఆ బీజాక్షరాలకు బీజం వేస్తూ
సభ్య సమాజం కోసం శ్రమించి విశ్రమించకుండా విశ్వం కోసం
విశ్వశ్రేయస్సు కోసం సాయి చేస్తున్న కృషికి అక్షర చేయూతనిస్తున్నా!

క్రమ సంఖ్య : 57 ధారావాహిక సంఖ్య : 7311

ఆ సంద్రపు అలలను అలవోకగా అడ్డుకొను ధైర్యం ఉంది
అక్షయంగా వస్తున్న అక్షర అలలను అడ్డుకోలేక సతమతమౌతున్నా
అయినా దాన్ని సాయి సాహిత్యంగా మలచి ఆ సాహిత్యాన్ని మలయమారుతంగా మారుస్తున్నా
అందుకే అది అతి అనుకోకుంటే నా మతి నాలోనే ఉండి అక్షరమే నాకు శ్రీమతిగా
అలనాటి నుండి భావిస్తూ భావిస్తూ బాబా భాషకు భాష్యంగా ఆయనకు శిష్యంగా
ఆ ఆవిర్భావం సద్భావం సత్ సాహిత్యంగా సతతం సాగిస్తూ సాగుతున్నా.

క్రమ సంఖ్య : 58 ధారావాహిక సంఖ్య : 7312

భద్రతలేని భద్రతా దళాల దశలా! దిశలా!
బాబా భాషకు భాష్యానికి నా భాష్యంకు అర్థం, అర్థం లేనిది కాదని
మందికి మనవి చేస్తూ మందమైన ఈ కావ్యం సాయి కావ్యాల్లో
ప్రముఖమై ప్రామాణికమై, పాదదర్శకమై పర్తినాధుని చరిత్ర ఈ ధరిత్రిలో
కలకాలం విలసిల్లాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య: 59 ధారావాహిక సంఖ్య : 7313

సాయి కీర్తి నక్షత్రాల కాంతిలా మినుకు మినుకు మనరాదు
కాని నక్షత్రాల వయస్సులా కలకాలం ఉండాలన్నది నా ఆకాంక్ష
చంద్రకాంతిలా చల్లగా సూర్యకాంతిలా క్రాంతిగా వెలగాలని
అన్నాళ్లు నా సాయి సాహిత్యం సహితం సతతం సాగే స్రవంతిలా
సాగులాగున సాయి వరమీయాలని కోరుకుంటున్నా!

క్రమ సంఖ్య : 60 ధారావాహిక సంఖ్య : 7314

విష్ణు సహస్ర నామములా సాయి సహస్రనామం
ఆ నామం ఆ ధామంలో రచించకపోయినా పామరులకు సైతం
రుచించేలా
రచనను సప్త సహస్రంకు మించి మంచిగా నేటి వరకు కావించాను
అది విష్ణు సహస్రనామం కాకపోయినా
సప్త సహస్ర నామావళిని సప్త సహస్ర గీతావళిగా రూపుదిద్దితిని
ఇంకనూ ఇది సాయి సహస్ర చంద్రోదయ వత్సరం నాటికి
దశ సహస్ర గీతావళిగా వెలయించాలని, వెలలేని కావ్యంగా ఈ కావ్యం
వెలగాలని ఆకాంక్షిస్తూ ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 61 ధారావాహిక సంఖ్య : 7315

భీష్మముఖత: కృష్ణ భగవాన్ ప్రోత్సాహ విష్ణు సహస్రనామం
అలనాడు అంపశయ్యపై పరుండి భీష్మపితామహులు ప్రవచనంలా
ప్రవహింపచేసిన ఆ భీష్మస్తుతి
ఆనాటి ఆస్థితికి సర్వవిధాల సరిపోయిన ఆసిరుల శ్రీ విష్ణు సహస్ర
నామావళిలా అద్వితీయంగాకున్న
అధ్వాన్నంగా మాత్రంగాక దాన్ని నేటి పరిస్థితులకనుకూలంగా గీతాల
రూపంలో



సంగీతాల సంగతులతో భాషా జ్ఞానం అంతంత మాత్రం కలవారికి కూడ
అవగతమయ్యే రీతిలో
భగవాన్ సత్యసాయి బాబా అనుగ్రహంతో అనుమతితో పదివేలపై చిలుకు
గేయాలను
రాబోవు నాలుగైదు వత్సరాల్లో తప్పక పూర్తిగావించి దాన్ని పద్దెనిమిది
భాగాలు విభాగించి
ముచ్చటగా ముద్రించి ముముక్షంగా నా వక్షం నండి వచ్చే పదజాలం
నా తల్లి సరస్వతి, నా తండ్రి లాటి సత్య సాయి అనుగ్రహాల
మేళవింపుతో
ఈ మేలిమి కావ్యం ఇది భావ్యం అగునో కాదో నాకు తెలీదు కాని ఈ
సంకల్పంకు విఘాతాలు రాకుండా
భగవాన్ సత్యసాయియే చూచుకొంటారనే భరోసాతో భారమైనా
వెనుదీయనని
నాకు ఆయువు అక్షరవాయువు నాలో ఉన్నంతకాలం ఉన్నతంగా ఈ
గ్రంధరాజాన్ని
ముద్రించి సాయి ముముక్షవులందరికి అందించాలని ఆరాటం
పోరాటంగాగాకున్నా, భీష్మప్రతిజ్ఞగ దీన్ని ఎంచి
పూర్తి గావించగోరుతున్నా!

క్రమ సంఖ్య : 62 ధారావాహిక సంఖ్య : 7316

భీష్మ పితామహునిగా నేను విష్ణు సహస్ర నామాలను లిఖించలేకున్నా
అందుకు ప్రత్యామ్నాయంగా అవి సంస్కృతంలో ఆ మహానుభావుడు
లిఖించినదాన్ని
నాలాటి ఆ అమరభాష, దేవభాషయైన గీర్వాణ భాష రాని నేను
నా మాతృభాషయైన తెలుగు భాషలోనే ఒక్కో విష్ణు సహస్రనామ పదానికి
సరితూగకపోయినా
పదిగీతాలను, గేయాలను, పాటలను పల్లవులను ఏమన్నా అను అందుకు
ప్రతిగా ప్రీతిగా, నీతిగా
లిఖించి లిఖించి సత్యసాయి సహస్రచంద్రోదయ ఉత్సవం నాటికి ఈ
విష్ణుసహస్ర నామావళికి ప్రత్యామ్నాయమైన సాయి దశసహస్ర
గీతావళి పూర్తికావించ గోరుతున్నా!

క్రమ సంఖ్య : 63　　ధారావాహిక సంఖ్య : 7317

* నమ్ముకున్న నా సాయి నన్నున్నూ నమ్మినారని నమ్ముతున్నా
నమ్మకం నాకు సాయి నను నమ్మారని నమ్మకం కుదిరింది
నమ్మకపోవటం నమ్మకద్రోహంగా ఎంచాలిగాని
నమ్మిచెడినవారు లేరని నమ్మకంగానే చెప్పగోరుతున్నా!

క్రమ సంఖ్య : 64　　ధారావాహిక సంఖ్య : 7318

* బాలసాయిని పలుచన సలుపను చులకన చేయను
బాలసాయి భలే సాయిగ అవతరించటం వారైనా తరిస్తారో లేదో తెలీదు
బాలసాయి గొప్ప వారా! గుప్పుమన్నారా! అన్నదికాదిక్కడ ప్రశ్న
బాలసాయి సత్యసాయిని అన్నిట అనుకరించటం అనుసరణీయంకాదు
అంతే నే చెప్పదలచుకొన్నది నేడు.

క్రమ సంఖ్య : 65　　ధారావాహిక సంఖ్య : 7319

* నేడు ఏడున్నరవేల మైలురాయికి చేరుకొని చేరువైనాను సాయికి
నేడు ఈ ఏడున్నర వేలకు వేళకు పూర్తి గావించాను
నేడు నాకు పండగ అనను కాని పండెను నాలోని కోర్కె కోర్కెతీర
నేడు నానాడులు ఏడుల నుండి ఎదుగుతున్న ఊహలకు రెక్కలొచ్చాయి.

క్రమ సంఖ్య : 66　　ధారావాహిక సంఖ్య : 7320

బాలసాయిపై నాది ప్రేలాపనా? ప్రేమాలాపనా? ప్రలాపనా?
ప్రయోగమా? అది పద విషప్రయోగమా? పారవశ్యవియోగమా?
బాలసాయికి ఎందుకీ అనుసరణలు, అనుకరణలు, అవాయనకు
ఆకర్షణలా?
అయిన ఎడ వారికి ఈ నిరుపయోగ యోగరహిత రజితమైనా కాని
పుత్తడి అని భ్రమింప చేసే ఇత్తడి, చిత్తడి క్రియలేల?
క్రియాశూన్యక్రియలు క్రయాలు కయ్యాలేగాని నెయ్యాలు కావెన్నటికి.



క్రమ సంఖ్య : 67　　ధారావాహిక సంఖ్య : 7321

* దృష్టి సాయిది సమదృష్టి, హిమదృష్టి, దివ్యదృష్టి
దృష్టి దిష్టిలేని దృష్టి ద్రష్టగల దృష్టి
దృష్టి పుష్టిగల దృష్టి ప్రతిష్ఠ దృష్టి ప్రత్యేక దృష్టి
దృష్టికి దృష్టికి వ్యత్యాసంలేని దృష్టి దేదీప్యపుదృష్టి సాయిదృష్టి
దృష్టి అగ్రజదృష్టి , సమగ్రదృష్టి, సవ్యదృష్టి, నవ్యదృష్టి, కావ్యదృష్టి, భవ్యదృష్టి
దృష్టి అదృష్టదృష్టి అపురూపదృష్టి అభ్యుదయ దృష్టి
దృష్టి అవగాహనాదృష్టి, ఆప్యాయతలదృష్టి, అధ్వితీయదృష్టి
దృష్టి దృష్టికి దృష్టి దైవదృష్టి, సత్యసాయిదృష్టి, ఆధ్యాత్మికదృష్టి.

క్రమ సంఖ్య : 68　　ధారావాహిక సంఖ్య : 7322

గానుగు ఏనుగు పీనుగుల పెనుగులాట లేల?
గానుగులో వేస్తేకాని నూనె రాదు, ఏనుగు పీనుగైనా వెల ఒక్కటే
నాలుగు మూడుకాదు, అయిదు కాదు, నాలుగు నాలుగే
సత్యసాయి మరులైనా, అమరులైనా సోమరులు కారు
సాయి నీతి రీతి భీతి కొలువై నాతిలా నేతిలానే ఉంటాయి
భగవాన్ సాయి సాయముతోనే నా బృహత్తర కావ్య కార్యాన్ని పూర్తి
కావించటం ఖాయం.

క్రమ సంఖ్య : 69　　ధారావాహిక సంఖ్య : 7323

* శతమానం భవతు, శతాయువుగా ఎవరినైనా దీవిస్తారు
శత శతకాలు ఎవరైనా లిఖించమని సత్యసాయి ననుదీవించారు
శత శాతం అది దిగ్విజయంగా పూర్తి కావించుటకు
శతవిధాల ప్రయత్నిస్తానని ఈ దినమే అందుకు శ్రీకారం చుట్టుతున్నానని
చెప్పమ్రొక్కుతున్నా సాయినాధునకు.

క్రమ సంఖ్య : 70 ధారావాహిక సంఖ్య : 7324

* ద్వంద్వనీతి లేదు, ద్వంద్వనీతి ధ్వనించదెన్నడు సాయి వద్ద
ధ్వజమెత్తుతారు ఆధ్యాత్మికంపై దిగ్విజయం సాధిస్తారు సాయి
ధ్వనింపచేస్తారు ఆధ్యాత్మికం ఆప్యాయతలను సాయి
ధ్వయం, ద్వితీయం కాదు, అద్వితీయం కాని అది ఆదర్శం కాని,
ప్రదర్శనం కాని.

క్రమ సంఖ్య : 71 ధారావాహిక సంఖ్య : 7325

తరలింపు, సవరింపు, ఆ ఇంపులు, ఆ సొంపులు అవి వివిధ విధాల
వినసొంపులుగా కావ్యపు ఇంపులుగా కావాలి
అందుకే సాయి సాహిత్యం సాయిసుధామాధురి మధురిమగా
సుమధురంగా సుందరంగా సాగాలని అది ఆగరాదని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 72 ధారావాహిక సంఖ్య : 7326

నవభావాలతో బాబా భాషకు భాష్యం చెప్పగలనని
సుతగా సాయి సుతగా ప్రమాణం చేసి ప్రయత్నలోపం లేకుండా
=°`Ç¡Ì`Ç=°`Ç¬Ì`Çª ~ò^Ì ÇxB~HÛK Íq^ÕQê
Q®ÇK Ç¢Ç<ŒB~ŒƒÕ=ôª ~ò KÇ¢ÍK Ç¢ÇHêø x <Œ¢Qê_È
PHÕOHÆ

క్రమ సంఖ్య : 73 ధారావాహిక సంఖ్య : 7327

రామ పదము రమపదములు నాకు నాడు రమ్యపదములు
సాయి రామ పదము సాయముల సాయిరామ పదము నేడు నాకు
రమ్యపదము
సత్యసాయి పదమే రసరమ్య పదమై పదమై పదనిసల గీతసంగీత పదమై
ముఖ్య ప్రాముఖ్యపదమై సత్యసాయి సదనమునకు వదనమై వర్ధిల్లుతోంది.



క్రమ సంఖ్య : 74 ధారావాహిక సంఖ్య : 7328

* సాయి దివాణంకు నా భాషా బాణం సంధించి సాధించాను
సాయి సాహిత్య వృక్షానికి ఎరువు నా అక్షరాలు కాగా
సాయి సాహిత్య ఫలాలు అందివచ్చిన వేళ, అబ్బివచ్చిన వేళ
సాయికి నా సాహిత్యమే నిత్య సత్యమై మెరిసే ముత్యమై మమ ముముక్షమై
సాయి సమక్షంలో అక్షరమై అవి అక్షయమై అలరారువేళ
సాయి వాటిని తిలకించి పలించి పరవసించాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 75 ధారావాహిక సంఖ్య : 7329

తెలివైన వారిని అవులిస్తే ప్రేగులు లెక్కిస్తారని పోలిక చెబుతారు
మరి అవులించకుండా ప్రేగులు లెక్కించే వారిని మరింత తెలివైనవారని
అనవచ్చా?
కాషాయం కడితే సాధువు అంటాం మనదేశంలో
కాషాయం కట్టినా! కట్టకున్నా! సత్యసాయిలాటివారు పరమసాధువులే
ఔతారు
సాధువుల తీరం సాయికి కాదు దూరం భారం
సాయి అంతరమే సాధు అవతారం సాధ్యమైన అవతారం మన
సత్యసాయి అవతారం.

క్రమ సంఖ్య : 76 ధారావాహిక సంఖ్య :7330

* సాయికి లేదు బెదిరింపు, గదమాయింపు బుజ్జగింపు, కజ్జాలసొంపు
సాయికున్నది ఉన్నతమైన ఆధ్యాత్మిక ఆప్యాయతల ఇంపు ఆ తమాయింపు
సాయికి చేరవనున్నది నా హృదయ స్పందనలో శబ్దపు యింపు
సాయికి కలదు వైదిక వాయింపు వనరైన ఆ విశ్వాసనిశ్వాసాల
వినసొంపు.

క్రమ సంఖ్య : 77 ధారావాహిక సంఖ్య : 7331

* బుద్ధం శరణం గచ్ఛామి
సత్యసాయి శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి
సత్యసాయి శరణం మమతల గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి
సత్యసాయి మహిమలు గచ్ఛామి.

క్రమ సంఖ్య : 78 ధారావాహిక సంఖ్య : 7332

దారిద్ర్యానికి మించిన దరిద్రం లేదు, దారుఢ్యమూ దాపరికము లేదు, రాదు
అది ఆధ్యాత్మిక దారిద్ర్యం కావచ్చు ఆర్థిక దారిద్ర్యం కావచ్చు
మమతల దారిద్ర్యం, మహిమల దారిద్ర్యం సాయి సమక్షంలో సంక్షోభంలో పడింది
వర్థమానం భవిష్యత్‌లలో ఏ దారిద్ర్యం లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయుటకు సాయి సంసిద్ధం ఔతున్నారు.

క్రమ సంఖ్య : 79 ధారావాహిక సంఖ్య : 7333

* రేణువు ఇసుకరేణువు, ఇసుమంత కూడ లేని రేణువు
రేణుక కరేణువై కారణాలు లేని, వెతకలేని రేణుకకు వారసత్వం లేక
రేచీకటి ఉన్నదానిలా పగలు, రేయి పరుగులుమాని, పగలుమాని పగుల గొట్టటమే ధ్యేయంగా
రేగు కాయలా కండ్లు కాయలు కాచేలా నే చూడాలి సాయీ! నీ దయ నా దయా! రావయా!



క్రమ సంఖ్య : 80 ధారావాహిక సంఖ్య : 7334

రాశి పేదరాశి పెద్దమ్మ పేదల పాలిట పెద్దమ్మలా
సాయిమా సాయపడుతూ, లేస్తులా గాక, సాయపడటమే ధ్యేయంగా
అదే అధ్యాయంగా సాయి సాగుతూ గత అరువదేడుల నుండి
ఆరడులన్నీ ఆరడుగుల దూరం నుండి ఉండి ఆర్పివేస్తూ నేర్పుగా, తీర్పుగా, తూర్పుదేశాలనుండే గాక పశ్చిమ దేశాల వారికి కూడ ఆరాధ్యదైవంగా అలరారుతున్నారు.

క్రమ సంఖ్య : 81 ధారావాహిక సంఖ్య : 7335

* రోహిణి కార్తికి రోషమెక్కువ, తన ప్రతాపం చూపుటలో
రోషమెరుగని సాయి కార్తికి కీర్తి ఎక్కువ, చల్లదనమెక్కువ అదే అందరికి మక్కువ
రోగ విధానం భక్తుల రోగవిధానం కనిపెట్టుటలో కనికట్టు కట్టినట్టు చేస్తారు
రోలు కృష్ణునిలా కట్టివేసినా, ఆ కట్టు తెంచుకొని ఆకట్టు కొంటారు భక్తులు.

క్రమ సంఖ్య : 82 ధారావాహిక సంఖ్య : 7336

ఇలలో, కలలో, కానలలో, కావ్యాల్లో ఎక్కడ చూచినా
అక్కడే తారసపడుతున్నారు సాయి ఆయన స్థాయి మరచి మరీచికలా
అల్లంతదూరాన సాయిలా అగుపించి అటకు చేరగానే మాయమవటం
నాతో ఆయన దోబూచులాట ఆడుతున్నారా! దోచుకున్నారా! నన్నాయన మొత్తంగా అన్నది చిత్తమే జవాబీయాలి.

క్రమ సంఖ్య : 83 ధారావాహిక సంఖ్య : 7337

ఆ గ్రంధాల్లో సుగంధాల్లో గంధం ఎంత అన్నది అసలు ప్రశ్న
ఆ గ్రంధాల్లో సంబంధల్లో సంబంధింత విషయపు శాతం ఎంత?
నా ఈ సాయి సుధామాధురిలో ఆ శాతం ఆసాంతం అదే అన్నది
చెప్పక్కర లేదు
ఇక శాతం ఎంత అన్నది అది నూరు శాతం వేరు శాతాల శూన్యం
నా కధానాయకుడు భగవాన్ సత్యసాయి బాబా సర్వం వారే ఆ కావ్యం
సాయిమయం.

క్రమ సంఖ్య : 84 ధారావాహిక సంఖ్య : 7338

* గౌరవనీయ గురువర సాయిబాబా గారికి అన్నివేళలు ఆధ్యాత్మిక మర్మాలు
ఔతున్నాయి గ్రాహ్యం
వాటిని వారు కదలీఫలం తోలు తొలగించి భుజించటానికి సంసిద్ధం
చేసిన విధం మృధుమధుర లేహ్యం
అది గిట్టని వారికి కావచ్చు అవగాహన లేక ఏహ్యం
అది వారి వారి అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో అనిపిస్తోంది అసహ్యం.

క్రమ సంఖ్య : 85 ధారావాహిక సంఖ్య : 7339

* సాయి సమస్యాత్మకం కాదు, సంశయాత్మకం కాదు, సంచలనాత్మకం
కాదు
సాయి సందేశాత్మకం, ఆధ్యాత్మిక సందేశం దేశంలో సందోహాలకు
అందిస్తున్నాడు సత్యసాయి
సాయి సాగరమంత లోతైన ఆలోచనలతో ఆధ్యాత్మికాన్ని అంచెలంచెలుగా
సాయి ఆచరణాత్మకంగా ఆచరిస్తూ చరిస్తున్నారు చర్విత చర్వణంగా
గర్వకారణంగా.



క్రమ సంఖ్య : 86 ధారావాహిక సంఖ్య : 7340

* వాలముల వారసత్వం వానరములది
నయవంచన వారసత్వం నరులది
సాయముల వారసత్వం సత్యసాయిది
మహిమలు, మమతల వారసత్వం భగవాన్ సాయిది.

క్రమ సంఖ్య : 87 ధారావాహిక సంఖ్య : 7341

నవ్వులు, నువ్వులు ఆరోగ్యానికి మంచిది
రాళ్లు జవరాళ్లు ప్రేమ పీఠానికి పునాదిరాళ్లు
సాయి సాయములు అపాయములకు ఆమడ దూరం
సత్యసాయికి సత్యమే సాయము, ధర్మమే జయము.

క్రమ సంఖ్య : 88 ధారావాహిక సంఖ్య : 7342

నా వృత్తి నిర్మాణ కార్యక్రమం నా ప్రవృత్తి నిర్మిత కావ్య కార్యక్రమం
నా భక్తి, శక్తి అక్షరాలు అతికి అక్షయం చేయటం ఇటుకలు పేర్చి
ఇక్కట్టులు తీర్చటం
కిటికీలు తెరచి కీటకాల, కాళ్లు చేతులు త్రుంచి ఆధ్యాత్మిక టీకాలు
వేసి
ఆ ఆటంకాలకు టంకాలు వేసి టెంకాయలు కొట్టి సాయిని రక్షించమని
పార్థించటం.

క్రమ సంఖ్య : 89 ధారావాహిక సంఖ్య : 7343

* సాయి వక్షస్థలమే నా సాహిత్యానికి రక్షస్థలము
సాయి కరములే నా కావ్యానికి కలములు
సాయి చూపులే చేపులై పదక్షీరములుగా కురుస్తాయి
సాయి సాంగత్యమే నాకు గత్యంతరము లేని సాహిత్యం
సాయి పాదములే పదములై పదనిసలై పరుగులు తీస్తాయి
సాయి భావములే నాకు భాషకు గోష గోషా కూడ
సాయి పాదముల ధూళి నా పదముల కేళి నా పదములకు చక్రకేళి
సాయి వాహ్యాళి వాక్యాలకు వరస రవళి మోహనరాగ మురళి.

క్రమ సంఖ్య : 90 ధారావాహిక సంఖ్య : 7344

నీరము తప్తలోహముపై పడి మాడిన చందం నుండి
ఆ నీరమే తామరాకుపై పడి ముత్యమై మెరిసిన చందం, భ్రమకు లోనైన చందము
తత్ నీరమే ముత్యపు చిప్పలో ఆవిర్భవించి నిజ ముత్యమైన చందము ఆ అందము
సాయిని చూచి అసూయాద్వేషాలతో  మాడిపోయేవారు కొందరు
అదే సాయిని అల్లంత దూరాన తిలకించి పులకించి పోయేవారు కొందరు
ఆలాగాక! వారి సమక్షంలో వారిని ఆరాధించి ఆరాధించి ఐక్యమై పోయేవారు మరికొందరు
ఈలా ఈలా వారి వారి పూర్వ పుణ్యఫలం ప్రాతిపదికన
ఆయా పాత్రలతో ఆయా సమయాల్లో సాయిని వారి స్థాయిని బట్టి
అపాత్రదానం కాని ఆ పాత్రల పాత్రోచితంగా అది జరుగుతూంటుంది.
మరి నేనెవరిని? నేను సాయిలోని ఓ భాగాన్ని దాన్నెవరూ విభాగించ లేని భాగాన్ని
ఆయన ఆనతో ఆయనలో ఆవిర్భాగం అయిపోయిన అసలు భాగాన్ని ఆణిముత్యాన్ని
సాయి సాహిత్యాన్ని సానబడుతున్న, స్నానం చేయిస్తున్న, సానను జలాన్ని నేనే! నేనే! నేనే!

క్రమ సంఖ్య : 91 ధారావాహిక సంఖ్య : 7345

* క్షేత్రము, క్షేత్రజ్ఞుడు సాయియే, విత్తు, వృక్షము, ఫలములు సాయియే
ఆ ఫలరసా స్వాదన ఆ ఫల ఉత్పాదన ఆ ఫలాశయం సాయియే
రాయి సాయియే, శిల్పము సాయియే, ఆ శిల్పాకృతి సాయియే
ఆ శిల్పాకృతి వైభవము ఆ శిల్పాలయము ఆ శిల్పపూజారి సాయియే సర్వం సాయిమయం, అన్నిట సాయియే.



క్రమ సంఖ్య : 92 ధారావాహిక సంఖ్య : 7346

* రాయిని కాను, రప్పను కాను సాయి సాహిత్యముత్యపు చిప్పగా నాకై నేను మలచుకొన్న రాయిని
రాయిని కాను, పరాయిని కాను, కిరాయిని కాను, సాయి సాహిత్యాన్ని సాకుతున్న కాపాడుతున్న సిపాయిని
రాయిని కాను, అక్షరాల అక్షయరాయిని సాయికి పీఠంగా అలరారిన రాయిని
రాయిని కాను, మామూలు రాయిని కాను, ముముక్షాన్ని కోరుతున్న ముత్యపురాయిని, ఆ ఔన్నత్యపు కలికితురాయిని.

క్రమ సంఖ్య : 93 ధారావాహిక సంఖ్య : 7347

* రాజును నేను సరాజును నేను సాయిరాజును నేను సాయి సాహిత్యరాజును నేను
రాజును సాయి భక్తుల్లో రాజును సాయి సాహిత్యాన్ని సతతం స్రవింపచేసే స్రవంతికి రాజును నేను
రాజును రాజుగా రాజుకొంటున్న మా రాజును మహారాజును, సాయి సాహిత్యానికి రాజును నేను
రాజును నేను సాయి సాహిత్యానికి రారాజును పగటి రాజును నేను కాను పగటి వేషపు రాజును.

క్రమ సంఖ్య : 94 ధారావాహిక సంఖ్య : 7348

* సాయీ! నిను కాపు కాయలేను తెలవారులూ తెలతెలవారుతుండగా చిక్కావు
సాయీ! నీ కాపు వాపుకాని, బలము కాదు ఏ బలమూ రాదు
సాయి ఆ కాపు కాపరితనం పనితనం కాదు అది పసితనమే కాని
సాయిని సాహిత్యపరంగానే పట్టి బంధించాలి అపుడాబంధాన్ని ఆయన తెంచుకోలేరు
సాయి అది త్రుంచుకొనే బంధంకాదు, పెంచుకొనే బంధమే, పంచుకొనే బంధం
సాయి ఆ బంధం ఆ సంబంధం అది ప్రబంధ బంధంగా ప్రారంభమైన బంధం అది తెగని బంధం తగిన బంధం ఆ సంబంధం.

క్రమ సంఖ్య : 95 ధారావాహిక సంఖ్య : 7349

* ఆధ్యాత్మికాన్ని అద్భుతరీతిలో ఆవిష్కరిస్తున్న ఆచార్యుడు సాయి
ఆధ్యాత్మికాన్ని అవనిలో ఎవరూ చేయలేని రీతిలో నీతిగా సాగిస్తున్న సాయి
ఆధ్యాత్మికమే ఆయనకు ఆత్మగా, పరమాత్మగా పరిమళింప చేస్తున్న సాయి
ఆధ్యాత్మికం అపురూపంగా అధ్వితీయంగా సర్వులకు ఓ సంపద సమకూరుస్తున్నారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 96 ధారావాహిక సంఖ్య : 7350

* ముము ముద్దు ముముక్షం సాయి సమక్షంలో సాగిస్తూ
ముము ముచ్చటగా ఎచ్చటలేని విధంగా విచ్చిన ముముక్షం స్థాయికి మించి
ముము ముఖారవింద అరవిందంగా అరవిరిసిన మందార మకరందంగా
ముము మురిసిన విరిసిన కురిసిన కురుల స్వామి సాయి స్వామి క్షేమమే నా క్షేమం.

క్రమ సంఖ్య : 97 ధారావాహిక సంఖ్య : 7351

కరములు కరతాళధ్వనులు చేస్తాయి
వరములు భగవాన్ సత్యసాయి ఇస్తారు
అరవిరిసిన అరవిందాలు బంధాలు బాబా బంధాలు
పరకాయ ప్రవేశం సాయి నాలో చేసి నాతో లిఖింప చేస్తున్నారు సాయి సుధామాధురిని మధురంగా!



క్రమ సంఖ్య : 98 ధారావాహిక సంఖ్య : 7352

* పదునాల్గవ భాగం పదునైన భాగంగా నేటితో సాయి సుధామాధురి అర్థభాగం హరింపైనది ఏ సవరింపులు లేకుండా సాయి వరింపులతో
పదునాలుగు భువనాలుగా ఈ భువన భాండం విభజింపబడిన విధంగా భజింపబడుతూ
పదునాలుగు వన్నెలతో వెన్నెలలు విరియింప చేస్తూ విరబూసిన తరువులా
పదునాలుగు తావులలో తారసిల్లిన తారల తోరణాలతో తీరాలు దాటిన తోయజం ఈ కావ్యం కావాలని కలలుకంటున్నా.

క్రమ సంఖ్య : 99 ధారావాహిక సంఖ్య : 7353

* ఎన్నడూ సాయి చేయరు సంప్రదాయ ధిక్కారం
ఎన్నడు అవి చేయరు సాయి సంప్రదాయం పై అధికారం
ఎన్నడు అయినా సాయికి కలదు సంప్రదాయాలపై మమకారం
ఎన్నడు ఇన్ని ఏడుల నుండి సాయికి సంప్రదాయాలన్న కలదు ఓంకారం
ఎన్నడో సంప్రదాయాలకు రక్షగా సాయి చుట్టారు శ్రీకారం
ఎన్నడైనా ఆవంతైన వెనుదీయలేదు సంప్రదాయాలను గౌరవించుటలో ఇచ్చారు సర్వాంగీకారం
ఎన్నడు విన్నది లేదు సాయి పర్తిలో సంప్రదాయాల తృణీకారం
ఎన్నడు పర్తిలో ప్రశాంతి నిలయంలో సంప్రదాయలకు ఇబ్బంది విలువ ఆ ప్రాకారం
ఎన్నడు సాయి సంప్రదాయలను భాగించలేదు, విభాగించలేదు ఏమైనా చేసినా అది మాత్రం గుణకారం
ఎన్నడు సాయి సంప్రదాయాలకు విలువనిచ్చారు పెంచారు అది సుగుణాకారం
ఎన్నడుంబరు వేడబోవుట ఏకలంబట అన్నవిధంగా సాయి సంప్రదాయ పరిణితికి పరిమాణాకారం
ఎన్నడో సాయి లేని ఎడ సంప్రదాయాల విలువ తగ్గినుగ్గు కావలిసినదే ఈ ప్రకారం.

క్రమ సంఖ్య : 100 ధారావాహిక సంఖ్య : 7354

సాయి ఉత్తముడు, ఉత్త ఉత్తముడు కాడు ఉత్తమత్వం ఉత్పత్తి చేసే
ఉత్తముడు
సాయి సత్తముడు సత్యమైన సత్తముడు ఉత్తరోత్తర కూడ ఉత్తమత్వాన్నే
ఊరించే ఊటబావి బాబా
సాయి సాధించిన ఉత్తమత్వంకు ఉత్తరేణి పత్రంలా సుగుణాలు మెండు
అవి దండు దండదండకం
సాయి సాగిస్తున్న ఆ సాధనలు శోధనలు పరిశోధనలు పరిశీలనలు
పవిత్ర పరీవాహకాలకు ప్రాణాలు ప్రణవాలుగా జాలువారుతున్నాయి.

క్రమ సంఖ్య : 101 ధారావాహిక సంఖ్య : 7355

సాయి సాగరం, సాయి ఉంగరం, సాయి బొంగరం, సాయి తగరం
సాయి సాయి దయాసాగరం సాయి ఉర్వినంతా ఉంచగలవాడు
ఉంగరంలో
సాయి భువిలోని భక్తులందరిని తనచుట్టూ తిప్పుకోగలడు బొంగరంలా
సాయి తగరంగా గరంగా రంగరంగాగా రాగం లేని సరాగంగా
సాహిత్యాన్ని సాగిస్తున్నవాడు సాయి.

క్రమ సంఖ్య : 102 ధారావాహిక సంఖ్య : 7356

* సాయి మాన్యుడే కాని మాను కాదు సాయి ధన్యుడే కాని
ధ్వన్యనుకరణలవాడు కాడు
సాయి సాధువే కాని సాధారణ వ్యక్తి కాడు సాయి వితరణలవాడే కాని
విర్రవీగేవాడు కాడు
సాయి మమతలవాడే గాని మతాలవాడు కాడు మతలబులవాడు కాడు
మతాబుల వెలుగులవాడు
సాయి మహిమలవాడే కాని మహిషాసురుడు కాడు సాయి
మనసున్నవాడు మానవోత్తమ ఉత్తమ సత్తముడు.



క్రమ సంఖ్య : 103 ధారావాహిక సంఖ్య : 7357

* శ్రీకాంతుడవా? సిరుల కాంతుడవా? ఆధ్యాత్మిక సిరుల కాంతుడవా?
శ్రీనాధుడవా? అనాధలనాదుకొనే అవతార నాధుడవా?
శ్రీరాముడవా? సాయిరాముడవా? సాయములు చేసే రాముడవా?
శ్రీలు పొంగించే స్త్రీలు సైతం ఆరాధించే అధ్వితీయ దైవానివి నీవే
సాయినాధా!
శ్రీశైలనాధుడవా? ఆ శైలానికి ఆధ్యుడవా? ఆరాధ్యుడవా?
శ్రీకూర్మము ఆ కూర్మావమత్సావతారము అన్ని అవతారాల
ఆణిముత్యానివి, సత్యమైన సత్యానివి నీవు సాయి.

క్రమ సంఖ్య : 104 ధారావాహిక సంఖ్య : 7358

* వార్తాహరుడవా? వాక్యాల వితరణుడవా? విరివరాలు గుప్పించే
గొప్పవాడవా?
వాగ్గేయ కారుడవా? వారణాసి దేవుడవా? వాంగ్మయ సృష్టికర్తవా?
వాచస్పతివా? వాచకపద్యపతివా? పదాల పతివా?
వాస్తవాలను ఆధ్యాత్మిక వాస్తవాలను అందించే ఆధిదేవుడవా సాయి
నాధా!

క్రమ సంఖ్య : 105 ధారావాహిక సంఖ్య : 7359

* మంచికానిది సాయి శాసించరు, శ్లాఘించరు, నిశ్వాసించరు
మంగళా శాసనం చెప్పి దీవిస్తారు కాని మంగళం పాడరు
మండే మనసును మనుష్యులను చల్లబరుస్తారు, స్వాంతన వచనాలు
పలికించి వారిపై చిలికి
మంచును మించిన స్వచ్ఛమైన చల్లనైన ఊహలతోనే ఉద్భవాలన్నీ
ఉద్భవింపచేస్తారు.

క్రమ సంఖ్య : 106 ధారావాహిక సంఖ్య : 7360

* తల్లి మా తల్లి తల్లడిల్లకమ్మా తల్లీ తెల్లారిపోయిన, చల్లారిపోయిన నీ
పాప బ్రతుకని భ్రమించవద్దు
తల్లిగా మల్లిగా చెల్లిగా చెల్లిపోయావా మాయమ్మా యని రోదించవద్దు
తల్లివికమ్మని తిరిగి కమ్మగా దీవించి రెమ్మవైన నిను ఫలప్రధాతను
చేస్తారు
తల్లివి కావడమే కాని తక్కినవన్నీ కుక్కినపేనుగా పీనుగుగా గానే కాని
ఏనుగు నినుచేస్తారు సాయి.

క్రమ సంఖ్య : 107 ధారావాహిక సంఖ్య : 7361

* ప్రశ్నలు, జవాబులు ఉండవు సాయి సమక్షంలో కితాబులే కాని
ప్రశ్నించరానివి జవాబించలేని వివరాలుగా వరమాలగా ఏమూలనున్నా
ప్రక్షాళన నిను చేసి మరి ప్రశ్నించని జవాబు రివాజుగానే చెబుతారు
ప్రత్యక్షంగా, పరోక్షంగా పరులగూర్చి, నీ గూర్చి నెలవైన నిలువైన
సమాధానాలు కాని సమాధానాలిచ్చి నిను సమాధాన పరుస్తారు.

క్రమ సంఖ్య : 108 ధారావాహిక సంఖ్య : 7362

* శోభించటం, శుభం పలకటం సాయి సంప్రదాయం
శోభిల్లచేయటమే కాని క్షోభింపనీయరు ఎవరిని సాయి
శోభకు ప్రాణాలు, ప్రణవాలు ప్రసాదించుటే పర్తి ప్రభువుకు ప్రాణం
శోభను క్షోభకు బలిచేయని వారు బాబాకాగా, నేను శోభను ప్రేమించే
ప్రేమికుణ్ణి.





పర్తిప్రభువుకు పంచప్రాణాలు పంచి ఈయటానికి ఎరువను,
వెనుకడుగు వేయను
వెనుకటి నుండి నేటి వరకు నేటి నుండి ఎన్నటికైనా ఇదే నా ప్రతిజ్ఞ
పంచప్రాణాలే కాదు, ఆరోప్రాణమంటూ ఉంటే ఆ ఆరోప్రాణం కూడ త్యాగం
చేయుటలో సంశయించను
ఆరోప్రాణమే కాదు అన్ని ప్రాణాలు అర్పించుటలో ఆలస్యం చేయక అవశ్యం
అవి అందిస్తాను సాయికి.

క్రమ సంఖ్య : 110 ధారావాహిక సంఖ్య : 7364

* ఆధ్యాత్మికం ఆవిష్కరించి అది అంతగ లేని వారిని పరిష్కరించి
ఆధ్యాత్మికం అలవరచే ఆస్కారం కలిగించి కలిగించి
ఆధ్యాత్మికానికి ఆదరణ సమాదారణ సాయి సాగించి సాగించి
ఆధ్యాత్మికాన్ని అందలం ఎక్కించి మ్రొక్కింప చేస్తున్నారు ఎందరినో
సత్యసాయి.

క్రమ సంఖ్య : 111 ధారావాహిక సంఖ్య : 7365

* ఆధ్యాత్మికం గూర్చి హక్కులు అడుగురు చిక్కులు పెట్టరు, చక్కగ,
చిక్కగా ఆధ్యాత్మికాన్ని చిక్కగ, హక్కుగా గాక
ఆరాధింపచేస్తుంటారు అందరిచేత అన్నివేళల వేళతప్పకుండా
ఆధ్యాత్మికాన్ని ఆరాధనా భావం ఆ బాబా ఆరాదింపచేస్తున్నారు అందరిచేత
ఆధ్యాత్మికంను ఆస్తికాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తూ నాస్తికాన్ని నాశనం
చేయుటలో చాలా భాగం సఫలీకృతులయ్యారు సాయి.

క్రమ సంఖ్య : 112 ధారావాహిక సంఖ్య : 7366

* సత్యసాయి ప్రతిక్రియ నిర్మాణాత్మకం
సత్యసాయి ప్రతిప్రక్రియ పవిత్రం పరమ పవిత్రం
సత్యసాయిది పారమార్థిక మిత్రం అది సుమిత్రం
సత్యసాయిది సాగరమంత లోతైన విశాలమైన ధ్యేయం.

క్రమ సంఖ్య : 113 ధారావాహిక సంఖ్య : 7367

* బాబా నాకు భాష్యం, బాబాకు నేను శిష్యం, నా శిష్యం కావాలి వారికి ప్రశిష్యం
బాబా భాషకు బాబా ఆధ్యాత్మిక ఘోషకు ఘోషాలేదు, నిషాలేదు
బాబా బోధనలకు, శోధనలకు ఆధ్యాత్మిక అవధానాలకు అవరోధం లేకుండా! రాకుండా
బాబా భువిలో దివిరాజ్యం నెలకొల్పాలని కల్పకం దాకా ఆలా సాగాలని తాపత్రయం.

క్రమ సంఖ్య : 114 ధారావాహిక సంఖ్య : 7368

* సత్యసాయి క్రియలన్నీ నిరుపయోగం కాదు నిరుపమానం
సత్యసాయి క్రియలు నిర్ధుష్టం కావవి అరిష్టం అవి ప్రతిష్టం
సత్యసాయి సేవలు సేవలకే సేవ్యం అది సేవల కావ్యం
సత్యసాయి ఆధ్యాత్మిక అద్భుతాత్మకం, అద్వితీయాత్మకం, అమోఘాత్మకం.

క్రమ సంఖ్య : 115 ధారావాహిక సంఖ్య : 7369

సాయి ఆంధ్రదేశపు వాడే కాడు అన్నిదేశాలవాడు
సాయి అందరివాడు అందరికి అందుబాటుననుంటున్నవాడు
సాయి ఆరాటం, పోరాటం ఆధ్యాత్మికాన్ని అవని అంతట అందలం ఎక్కించాలన్నది
సాయి అద్భుతాలన్నీ ఆధ్యాత్మికానికి అనుబంధాలే అవి అవినాభావ సంబంధాలే.

క్రమ సంఖ్య : 116 ధారావాహిక సంఖ్య : 7370

సత్యసాయికి సత్యమే సత్తువ, సత్యమే నిత్యము
సత్యసాయికి సత్యమే నిత్య నైమిత్తికము
సత్యసాయి ఎందు నిమిత్తము సత్యము, ధర్మములను బోధిస్తారు
సత్యసాయికి వితరణలు అక్కరలేని వితరణలే ఎక్కువ అవే మక్కువ.



క్రమ సంఖ్య : 117 ధారావాహిక సంఖ్య : 7371

సాయికి క్షణాలు, నిముషాలు, రోజులు, వారాలు పరివారాలు
అన్ని ఆధ్యాత్మికానికి ఆలంబనగా, విలంబనగా విల్లమ్ములు సంధించుటే
ఆయన సలిపే మలిపే కలిపే కనకపు కార్యం కార్యక్రమం
క్రమం తప్పకుండా విక్రమంగా విశ్వజనం కోసం విశమించకుండా సాగించటమే ఆయనకు ఇష్టం.

క్రమ సంఖ్య : 118 ధారావాహిక సంఖ్య : 7372

ప్రాణదాత, ప్రణవదాత పర్తిప్రభువే నాకు
ఆధ్యాత్మిక దాత ఆత్మీయతా దాత ఆ అవధూత సాయియే
సాయములకు సాయపడే దాత మాంధాతకన్నా పేరొందిన దాత సత్యసాయియే
మమతల దాత, మహిమల దాత, దాతలకేదాత, దాతల తలరాతలకే దాత విధాత సాయి.

క్రమ సంఖ్య : 119 ధారావాహిక సంఖ్య : 7373

* సాయికి ఆధ్యాత్మికమే ఆత్మ, ఆధ్యాత్మికమే ఆత్మానంద పరమాత్మ
సాయికి ఆధ్యాత్మికమే యావదాస్తి, ఆత్మీయతే ఎడతెగని ఆస్తి
సాయికి ఆధ్యాత్మికమే అద్భుతాలకు అర్థం, పరమార్థం
సాయి మమతలు, మహిమలే ఆధ్యాత్మికానికి ఆలంబన, అవలంబన.

క్రమ సంఖ్య : 120 ధారావాహిక సంఖ్య : 7374

సాయికి ఆధ్యాత్మికమే అన్నము, జన్నము మరియు జన్మరాహిత్యం
సాయికి ఆధ్యాత్మికమే అమ్మ, ఆధ్యాత్మికమే అమ్ము, ఆధ్యాత్మికమే ఆనందం
సాయికి ఆధ్యాత్మికమే ఆరోప్రాణం అదే ఆరోహణం, అదో ఆరోగ్యం
సాయికి ఆధ్యాత్మికమే భాగ్యం మహాభాగ్యం, సౌభాగ్యం
సాయికి ఆధ్యాత్మికమే ఆత్మానందం, ఆత్మస్వరూపం, అనునిత్యం
సాయికి ఆధ్యాత్మికమే భరణం, ఆభరణం, ఆవరణం, ఆధ్యాత్మికమే కిరణం
సాయికి ఆధ్యాత్మికమే ఆహారం, విహారం, విరిహారం, విధాత స్వరూపం
సాయికి ఆధ్యాత్మికమే అన్ని రకాల అవసర కార్యక్రమం అదే ఆయనకు విక్రమం
సాయికి ఆధ్యాత్మికమే అయోధ్యారామ మందిర దర్శన ప్రాప్తం
సాయికి ఆధ్యాత్మికమే అన్ని వరములనిడే అన్నవరపు సత్యన్నారాయణ వ్రతభాగ్యం
సాయికి ఆధ్యాత్మికమే సహస్ర సోపానాల సామ్రాట్టు సింహగిరికి మూలవిరాట్టు దర్శన సమానం
సాయికి ఆధ్యాత్మికమే అన్ని పరపతులుగల తిరుపతి తిరుమల దేవుని దివ్యవిగ్రహ దైవదత్త దీపం.

క్రమ సంఖ్య : 121 ధారావాహిక సంఖ్య : 7375

సాయికి ఆధ్యాత్మికం మొకం కాదు, మెక్కటము కాదు, అది మిక్కుటం
సాయికి ఆధ్యాత్మికం అధ్వాన్నం కాదు, అది పరమాన్నం పరులకిడే అన్నం
సాయికి ఆధ్యాత్మికం ఆవశ్య అవసరం వారికిడే వారికాని సవారికాదు
సాయికి ఆధ్యాత్మికం అంతిమ పోరాటం కాదు, అది ఆరాటం మాత్రం.

క్రమ సంఖ్య : 122 ధారావాహిక సంఖ్య : 7376

* సత్యసాయికి లేదు వృద్ధాప్యం
సత్యసాయికి కనీసం రాదు సామిప్యం
సత్యసాయి విషయంలో కాదది గోప్యం
సత్యసాయికి కలదు ఆధ్యాత్మిక తాదాప్యం
సత్యసాయి ధ్యేయం కాదు కదా రూప్యం
సత్యసాయికి అందున లేదెట్టి ఎవరితోను సారూప్యం
సత్యసాయి ఆధ్యాత్మిక ధ్యేయం అది దేదీప్యం
సత్యసాయి అంత:కరణంకు సాటి రాదు ఏ వ్యాకరణం అది అంతటి
ప్రదీప్యం.

క్రమ సంఖ్య : 123 ధారావాహిక సంఖ్య : 7377

సాయి ఎందులో ఉద్దండులు?
అద్భుతాల్లోనా? ఆధ్యాత్మికాల్లోనా?
ఆప్యాయతల్లోనా? ఆదర్శాల్లోనా?
మమతల్లోనా? మహిమల్లోనా?
ఎందున అని అనగవు వారు అన్నిట
ఉత్తములు ఉద్దండులు, ఉద్దీప్తులు, సాయి ఒక్కరే!

క్రమ సంఖ్య : 124 ధారావాహిక సంఖ్య : 7378

* కరికి ఘీంకరింపు, తొండము, తోకలు అందం
నవ్వుకు గలగలమని నవ్వుటే అందం
పువ్వుకు విప్పారి పరిమళంగా పరిమళించటం అందం
నదికి జల జలా గలగలా ప్రవహించటం అందం
సాయికి మమతలు, మహిమలు అందం
మేఘం ఉరిమి వర్షించుటే అందం.



క్రమ సంఖ్య : 125 ధారావాహిక సంఖ్య : 7379

* పర్తినాధుని ప్రతిభ ప్రవహించే ప్రవాహం
పర్తినాధునికి లేదా ఆధ్యాత్మిక అవసరాలు అమలు జరిపే వ్యూహం
పర్తినాధునిది ఆధ్యాత్మికంలో పరకాయ ప్రవేశం చేసిన దేహం
పర్తినాధుని ప్రయత్నం అది ఆది నుండి ఆధ్యాత్మిక ప్రవాహం.

క్రమసంఖ్య : 126 ధారావాహిక సంఖ్య : 7380

ముత్యం వంకరగా ఉన్నా ముత్యమే మట్టిని అంటినా ముత్యంకు దాన్ని
నీటితో శుభ్రం చేయవచ్చు
ముత్యంలాటి మనసుకు మట్టి అంటితే ఏ జలమూ దాన్ని శుభ్రం
చేయలేదు
బంగారం పుటం వేసే కొలది మెరుస్తుంది, కట్టెకాలిస్తే బూడిదై పోతుంది
బంగారంలాటి సత్యసాయిపై అభాండాలు వేసేకొలది ఆయన మెరుస్తూ
మరింత కాంతి, క్రాంతి కలవారౌతున్నారు.

క్రమ సంఖ్య : 127 ధారావాహిక సంఖ్య : 7381

మానవత్వం, మాన్యవత్వం, మానుషత్వం, సత్యం మౌనంగా సాయిలో
సాగుతున్నాయి
మౌనము మీనమేషాలు లెక్కించదు ఒకించుక కూడ మౌనంగానే
మంచి పనులు చేస్తారు సాయి
సత్యంగా సాయి సాగించే సర్వక్రియలు సత్వరంగా ఫలితాలనిస్తున్నాయ్
సత్యమేవ జయతే జయమునే విజయమునే కాంక్షిస్తూ కాలంలో
కరిగిపోతుంది.

క్రమ సంఖ్య : 128 ధారావాహిక సంఖ్య : 7382

జ్ఞానం, అజ్ఞానం; ధర్మం అధర్మంలా అన్నదమ్ములు కాని, కావు కవలలు
అవి ఒకే రూపంగా ఉండుటకు వాటి వాటి అర్థాలు, రూపాలు
పరిపూర్ణంగా వేరు
అవి ఒకే జాతిలా అగుపించినా, రావణ, విభీషణుల్లా ఎంతో వ్యత్యాసమున్న
వ్యక్తిత్వాలు కలవి
సాయిలా పేరు, వేషం, వేసినా తీరుల్లో తారతమ్యం ఆ గమ్యాలు
అగమ్య గోచరాలు.

క్రమ సంఖ్య : 129 ధారావాహిక సంఖ్య : 7383

స్వరవతివా? సరస్వతివా? భాషకు గతివా? గీర్వాణ భాషా సతివా?
వాణీ చెప్పమ్మా వాఙ్మయం నీ పుట్టిల్లు, సర్వభాషలు నీ అత్తిల్లు
మరి నా సాయి సాహిత్యం, నీ హృదయ ఆరామం ఆరామంగా
ఆ రామం నుండి
అక్షరాలు, పదాలు పెదాల నుండి ఉబికి ఉబికి ఊటలా పూట పూటకు
వచ్చి పావనం చేస్తుంటాయి.

క్రమ సంఖ్య : 130 ధారావాహిక సంఖ్య : 7384

* స్వచ్ఛమైన స్వాగతం సాయికి నా ఆత్మ అందిస్తుంది గాని విచ్చలవిడి
స్వాగతం కాదు
స్వచ్ఛమైన భాష, భావంల కలయికే నా సాయి సాహిత్యానికి మూలం
స్వచ్ఛమైన ఆరాధన నిశ్చలమైన నీరాజనం సాయికి సమర్పించుటే నాకు
తెలిసిన విద్య
స్వచ్ఛందంగానే ఇవన్నీ చేస్తున్నాగాని పరుల ప్రభావంతో కాదని
తమందరికి మనవి చేస్తున్నా!

క్రమ సంఖ్య : 131 ధారావాహిక సంఖ్య : 7385

* కొందరికి వినోదం, మరికొందరికి విషాదం వలదు ఆ వివరణం
ఇంకొందరికి విషాదం ఎందరికో వినోదం మారదెన్నడామారణం
అందరికి అవతరణం అది అయ్యింది ఎందరికో వితరణం
అంతలో అది కారాదు సాయికి ముఖ్యంగా భవహరణం
వ్యాకుల పడవద్దు వ్యాసుడైనా కుదరలేదని వ్యాకరణం
వ్యాఘ్రమైనా, శీఘ్రంకోల్పోతే తప్పదు సంహరణం
సాయికి మమతలు, మహిమలు లేని ఎడ వారికి లోపిస్తుంది వశీకరణం
సత్యసాయికి సంస్థ స్థాపితంతో సహా ఔతుందది లోపకారణం
అంతలోనే అద్భుతాలు, అవస్థల పాలు పడనీయదు అంత:కరణం
అయినా అది ఏ విధంగాను ఆదుకున్నా లేకున్నా పాదుకొలుపుటలో
ఫలదీకరణం
పర్తికి సిరులు శ్రీకారం కాదు ఆదరణలు ఆప్యాయతలే ఆరోగ్య కిరణం
సత్యసాయికి ఆయన స్థాయికి తగిన పుట్టపర్తియే తగిన వాతావరణం.



క్రమ సంఖ్య : 132 ధారావాహిక సంఖ్య : 7386

* సిగ్గు విడిచి భగ్గుమనలేదు బాబా భాష
ఉగ్గుపాలతోనే అ ఆ ఇ ఈ ఉ ఊల ఊసులతోనే ఆరంభమైనా
నిగ్గుతేలటానికి అది ఇన్నాళ్లు, ఇన్నేళ్లు పట్టవలసి వచ్చింది
సగ్గుబియ్యం పాయసంలా ఆ పాశం నన్నొదలక కదలనీయకుండా
కట్టివేసింది.

క్రమ సంఖ్య : 133 ధారావాహిక సంఖ్య : 7387

సాయీ ప్రభూ! నీ ప్రాభవం నను ప్రాపంచక విషయాల నుండి చేస్తోంది
దూరం కొద్దికొద్దిగా
సాయి ప్రభూ! సాయము చేయవయా! ఆ దూరం మరింత దూరం
చేయక
సాయి ప్రభూ! దుమారం లేపినా బంధుమిత్రుల ఆలిసుతులకు సుతారం
ఇష్టం లేకున్నా
సాయి ప్రభూ! నా ధ్యేయం, నా సంకల్పం అది వజ్ర సంకల్పం
నెరవేర్చవయా! నీవు శీఘ్రం.

క్రమ సంఖ్య : 134 ధారావాహిక సంఖ్య : 7388

* అందని మామ చందమామ, అందేమామ సాయిమామ
అందనిది ఎందరికా సాయి మహిమ కాని
అందదన్నది కాదని కొందరికి అందును మమతతో
అందునా! అందదా! అన్నది కాదు అందిస్తే నీ హృదయ కుసుమం అది
కాదు గగన కుసుమం.

క్రమ సంఖ్య : 135 ధారావాహిక సంఖ్య : 7389

పర్తిలో భూజనంబులు మెచ్చు భోజనంబులుండవు
పర్తిలో భూజనంబులు భజించే భజనలే ఉండు
పర్తిలో భక్తులు సాయిని భజిస్తారు అని సాయి కూడ భక్తులను భజిస్తారు
పర్తిలో పర్తి ప్రభువే భక్తుల వద్దకు నడచి వస్తారు దర్శనం ఇస్తారు
భాసిస్తారు
పర్తిలో దేవుని వద్దకు కాదు వెళ్లేది పూజారివద్దకే దేవుడేగుదెంచుట
ఆనవాయితి
అది ఆయన ఆడంబర రహిత క్రియకు నిదర్శనం అదే ఆయనలోని
ప్రజాహిత నిజాయితి.

క్రమ సంఖ్య : 136 ధారావాహిక సంఖ్య : 7390

* దృగ్గోచరం కాని సాయి కనులముందు గోచరించిన
దృశ్యం అవశ్యం ఆయన ఆకారం నా హృదయ ప్రాకారంలో
ముద్రింపబడిపోయి
దృష్టిమరలని మనిషిగా మ్రానుగా మారిపోవటం నా వంతుగానే కాని
అది తంతుకాదు
దృష్టద్యుమ్నుడు ద్రోణుని బంధించే దమన నీతిగా గాక దయగా సాయి
ఈ భక్తునికి లొంగిపోతారు
దృష్టిస్సేవితుడనౌతాగాని, ద్రష్టను కాను, బ్రష్టను కాను, బాబా భాషాస్పృష్టినే
కురిపిస్తా, సాయిని మరపిస్తా
దృష్టి సాయికి నా దృష్టి తగులగలదేమో అని ఒకింత భయపడుతూ
పుడతా సాయి పుడమిపై ఉడుతా భక్తిగా!

క్రమ సంఖ్య : 137 ధారావాహిక సంఖ్య : 7391

సాయి దృష్టి సువృష్టిగా నాపై కరుణించి కురిపిస్తారు
సాయికి నాపై దయ ఉదయిస్తుంది ఆపై నా కలం కురిపిస్తుంది కవితలు
సాయి దయకు పాత్రుడనైన నేను వారిదయకుఅపాత్రుడననిపించుకోను
సాయీ! నీవు కరుణతో కలిగించిన కరుణ కిరణాలు గ్రహించి ఆస్వాదిస్తూ
ఆశీర్వాదం పొందుతా!

క్రమ సంఖ్య : 138 ధారావాహిక సంఖ్య : 7392

సాయికి ఒక ప్రత్యేక వృత్తి లేదు అది అవని వృత్తము ఎందు నిమిత్తము?
సాయి ప్రవృత్తి భక్తి ఉత్పత్తి అదే ఆయన ప్రపత్తి ప్రతిపత్తి
సాయికి అదే ఉత్ప్రేక్షాలంకారం, ఉపమాన ఉపమేయ అలంకారం కూడా!
సాయికి సాయి సాహిత్యమే నేనందించే ఆహారం పూలహారం భక్తి
ప్రహారం
సాయిని నా హృదయ ప్రాకారంలో ఆ ప్రకారం ఆయన దయను దయతో
భక్తి శ్రద్ధలతో బంధించి సందిస్తున్నా
సాయి సాహిత్యాన్ని సతతం స్రవించే స్రవంతిలా భక్తి భవంతిలా బాబా
భాష్యానికి శిష్కరికంగా



క్రమ సంఖ్య : 139 ధారావాహిక సంఖ్య : 7393

* సాయి కృష్ణా! సాయిరామా! మోహన కృష్ణుడవా! ముదము, మోదముగల
కృష్ణుడవా?
సాయి రాముడవా? సాయములు చేసేటి రాముడవా?
సాయీ! ఎవరూ నీవు? ఎక్కడి వాడవు నీవు? ఎప్పటి వాడవు నీవు?
సాయీ! ఎందు నిమిత్తము ఈ భువికి ఏగుదెంచినవాడవు? అది
తెలుపవయా!

క్రమ సంఖ్య : 140 ధారావాహిక సంఖ్య : 7394

జయమా! జయమా! జయమా! సాయిమా జయమా!
జయమా! జయమా! సాయిమా జయమా! సాయముల జయమా!
జయమా జయమా! జయముల “మా” కు జయమా!
జయమా జయమా! జాయతే జయమే జయమే మా “మా” సాయిమాకు
జయమే జయమా! జయమా! కాదు అది జయమే, విజయమే నిజ
విజయమే
జయమా! అది అపజయమా! అన్నది కాదు! అది ఉపజయమా! ఉత్కృష్ట
జయమా!
జయమా! జయమా! జయమా! జయమా! జయమా! జయమా!
జయమా! జయమే సర్వం జయమే, జయమే, జయమే

క్రమ సంఖ్య : 141 ధారావాహిక సంఖ్య : 7395

సాయి ఉపన్యాసం “ప్రేమ స్వరూపుల్లారా” తోనే ప్రారంభమౌతుంది
ప్రేమకు ప్రేమే ప్రేరణ
జంటనే ఇంటనే కంటనే వెంటనే వెంటవెంటనే స్థితులు, మతులు, గతులు
సంస్కృతులు
సత్య ధర్మము పుట్టినిల్లు శాంతి అహింసలు, మెట్టినిల్లు, ప్రేమ అమరం,
ప్రేమ అమృతం ప్రేమగా సాయి
ఉపన్యాసం అన్ని వివరంగా సాయి ఉపన్యాసంలో చక్కగ
విశదీకరించారు ఈ దినం బృందావనంలో.

క్రమ సంఖ్య : 142 ధారావాహిక సంఖ్య : 7396

సాయి సాహిత్యం సాపత్యంలేని విధంగా సాగించు విధం
సాయి సుధామాధురిలో మృధుమధుర పదాలే నాకు మృష్టాన్నంగా ఎంచి
సాయి ముష్టిగాగాక, ముముక్షంగా సదా పదాలు బంపి, పుటలు నింపి
ఆ ప్రక్రియను అందు జొప్పించి
సాయి సాయము చేయుచుండ నే "సాయి సుధమాధురి" కావ్యాన్ని
కలతలు లేక కొలతలు లేని విధంగా పూరిస్తున్నా!

క్రమ సంఖ్య : 143 ధారావాహిక సంఖ్య : 7397

సాయిపై సాగిస్తున్న "సాయి సుధామాధురి" సాహిత్యగీతాలు
ఇవి వచన గేయాలు అననా! సాయి నిర్వచనగేయాలననా? సాయి
ప్రవచనాలననా!
పాట, పద్యం, శ్లోకం, ఏది వ్రాసినా అది ప్రజకు, పర్తి ప్రభువును
సంపూర్ణంగా అవగాహన అలవరచటం ముఖ్యంగాని తక్కినదికాదని
నా అభిప్రాయం.

క్రమ సంఖ్య : 144 ధారావాహిక సంఖ్య : 7398

సాయి సుధామాధురి సాయి సాహిత్యాలలో మయూరం, దానికున్నది
అక్షర వయ్యారం
ఈ మయూరం సాయి సాహిత్యం అతర్గతంగా ఆధ్యాత్మికాన్నే వర్తించే
నృత్యం చేస్తుంది, చేయిస్తుంది
సాయి సాహిత్య నెమలి అది నమిలేది అక్షయమైన అక్షరాలను
అభిప్రాయాలను
అదే దానికి ఆహారం, విహారం, పూలహారం, సాయి సాహిత్య మరాళం
కొంగ్రొత్త పదాలను, ఊహలను క్షీర నీరములను విడదీసి స్వచ్ఛమైన
సాయి సాహిత్యాన్ని సాయి భక్తులకందించి కరతాళ ధ్వనులు
పలికించుకుంటోంది.



క్రమ సంఖ్య : 145 ధారావాహిక సంఖ్య : 7399

★ ఈ సాయి సాహిత్యం నారికేళపాకమననా? నారీమణిలా
సుతారమననా?
సాయి అవతారమననా? అభిమానమననా? అపురూపమననా?
లేక సాయి అధ్యయన మననా? అధ్యాయ మననా? అభ్యుదయమననా?
సభ్య ప్రపంచానికి పర్తినాధుని ప్రవచనమననా? పరీవాహక
వచనమననా? సర్వవచనమననా?

క్రమ సంఖ్య : 146 ధారావాహిక సంఖ్య : 7400

జయ జయ జననాయకా! జయములే నీకు గళహారాలు కాగా
విజయాలే విరులై, సిరులై, వనరులై పావనపారిజాతాలై
పాలసముద్రాన పవళించవలసిన ఈ తరుణంలో ఈ అవనికి అరుదెంచి
విలువైన విజయాలు నవవిజయాలుగా నమోదు చేసుకొంటున్న సాయికి
నమోవాకాలు.

క్రమ సంఖ్య : 147 ధారావాహిక సంఖ్య : 7401

సాయీ సాంబుడవా? సాయి విష్ణువువా? సాయీ బ్రహ్మవా?
అనుకొంటున్నా ఆ అందరి అవతారాలు కలబోసుకొని కనకపు కవనపు
అవతారంగా అవతరించిన వాడవని వితరణలే విరివిగా విరబూయిస్తూ
వీబూదులు సృష్టిస్తూ
వరములిడుటలో శివుడవై సృష్టించుటలో బ్రహ్మవై
ఇక విష్ణువు నీ నామం సాయిలోనే విష్ణువు దాగియున్నవాడవు
ఆ విష్ణువు సర్వమంగళ గుణములు పుణికి పుచ్చుకొన్న పునీతుడవు నీవు.

క్రమ సంఖ్య : 148 ధారావాహిక సంఖ్య : 7402

★ విధి విరిదైతే విధి విరి నదిదైతే విధి సాయికి విహారమౌతుంది
విధి సాయి ఆరామమై ఆరామంగా ఆ ఆరామంలోనే విధి తిష్టవేస్తుంది
విధి తన విధినెదిరించి సాయి సమక్షంలో లొంగిపోతుంది
విధిని అపుడు సాయి శాసించి అదే విధిని తన భక్తులకు సేవలు
చేయమని సాయి ఆధేశిస్తారు.

క్రమ సంఖ్య : 149 ధారావాహిక సంఖ్య : 7403

* పర్తినాధులు పవిత్రతతో పావన పవన పసిపాపను అంటారు మంచిగా
తీయగా మనుపాప
పర్తినాధులు కనులు కాలిన్యం ఎరుగని కవనపు కనుపాప
పర్తినాధులు ఎందరో బాలురకు విద్య గరపుతూ అంటారు వినుపాప
పర్తినాధులవారికి అపారంగా, ఆప్యాయంగా ఆహారమిడి అంటారు
తినుపాప.

క్రమ సంఖ్య : 150 ధారావాహిక సంఖ్య : 7404

* సాగరతీరం కన్నా నాకు సాయి సాహిత్యతీరం మిన్న
సాగర జలాల లోతుకన్నా సాయి సాహిత్యంలోతు మిన్న
సాగర విశాలంకన్నా సత్యసాయి సాహిత్య విశాలం మిన్న
సాగర సంపదకన్నా సాయి సాహిత్య సంపద నాకు ఎంతో మిన్న
తక్కినవన్నీ సున్న.

క్రమ సంఖ్య : 151 ధారావాహిక సంఖ్య : 7405

* హారతి కుబేరుని భార్య, హారతిని అందరు కనులకద్దుకుంటారు
భారతి భారతీయుల ఆత్మకు హారతి
హారతి భారతికి భారతీయులకు శుభహారతి
భారతికి హారతి బాహ్యరూపం కాదు, అది అంతర్ రూపం
హారతి భారతీయ ఆత్మకు ప్రతిరూపమైన సత్యసాయికి మరోరూపం
భారతికి, హారతికి అవినాభావసంబంధం కలదు.

క్రమ సంఖ్య : 152 ధారావాహిక సంఖ్య : 7406

విద్య మిధ్య కాదు, విద్య వైవిద్యంగా వెలిగిపోయేది అసలు విద్య
సాయి మిధ్యకాదు, నా సాయి సాహిత్యము మిధ్య కాదు
సాయి సాయములు మిధ్యకాదు అవి మధ్యాహ్న మార్తాండునిగా కాంతి
క్రాంతినిస్తూ
సాయిలా సర్వవేళల సహకారానికి ప్రతిరూపంగా సాగేది సాగుతున్నది
సాయి సాహిత్యం.



క్రమ సంఖ్య : 153 ధారావాహిక సంఖ్య :7407

విద్యావైద్యం వైవిద్యంగాను, జల, గృహ, వస్త్రదానాలు విస్త్రుతంగాను
ఈ పంచక్రియలు పంచప్రాణాలుగా, పంచభూతాల సాక్షిగా పంచుతూ
ప్రేమలు పెంచుతూ
పర్తి ప్రభువు సాగించటం ప్రపంచంలో అరుదైన బిరుదుగా బిగుతుగా
బిరుదుల కోసం కాకుండా మరి ఆరోప్రాణంగా ప్రేమ, మమత,
మహిమలుగా సాగుతున్న సాయికి వందనం పాదాభివందనం,
ప్రణవాభివందనం.

క్రమ సంఖ్య : 154 ధారావాహిక సంఖ్య : 7408

వేదాంత, వివరణ ఆధ్యాత్మిక సవరణలు శాస్త్రరహస్యాలు
పురాణాలలోని ఘట్టాల్లోని సూక్ష్మ మర్మాలు, అతి సూక్ష్మ రహస్యాలు
అంతుపట్టని ఎన్నోజటిల వివరణలు వివరించి విరించి సవరించి,
చక్కని ఉపమానాలతో ఉపన్యాసం చెప్పటం ఆయనకున్న చక్కని ప్రజ్ఞ,
చిక్కని ప్రతిజ్ఞ కాని కాదది అంతుచిక్కని ప్రతిజ్ఞ.

క్రమ సంఖ్య : 155 ధారావాహిక సంఖ్య : 7409

* సాయికి విద్యాభ్యాసము వరకే గురువులు ఆపై సాయియే గురువులకు
గురువైనారు
ఆపై గురువులకు కరువైనారు కబురైనా లేకుండా కనుమరుగయ్యారు,
కావ్యాలకు చేరువైనారు
తదుపరి ఏకోన్ముకంగా, ఏకంగా ఏకలవ్యంగా సాకల్యంగా సాయి
సాగించారు
సర్వశాస్త్రాల్లోగల మర్మములనెల్ల మర్మంగాగాక ఆధ్యాత్మిక అవసరంగా
అలవరచుకొన్నారు.

క్రమ సంఖ్య : 156 ధారావాహిక సంఖ్య : 7410

సాయి మహిమలకు, మమతలకు కలదు సంద్రమంతలోతు
తెలియనివారికి చిక్కదు ఆ లోతు అంతు
సాయిని అంటారు నచ్చినవారు నంది, నచ్చని వారనేది ఆబోతు
సాయిని నచ్చిన వారనేది హంస, పరమ హంస, నచ్చనివారనేది బాతు
సాయి ఉపన్యాసాలు ఎందరికో వినసొంపుకాని వారిని కనని వారికి
కంపు అట్టివారు అది అంటారు తంతు.

క్రమ సంఖ్య : 157 ధారావాహిక సంఖ్య : 7411

★ భార్యకు భర్త భాగ్యం, భర్తకు భార్య భాగ్యం
భార్యా భర్తలకు పిల్లలు భాగ్యం, పిల్లలకు భార్యాభర్తలు (తల్లిదండ్రులు)
భాగ్యం
భార్యాభర్తలకు అత్తమామలు భాగ్యం, అత్తమామలకు అల్లుళ్లు కోడళ్లు
భాగ్యం
భార్యాభర్తలకు మనువులు భాగ్యం, మనువులకు అమ్మమ్మ నానమ్మలు
భాగ్యం
భార్యాభర్తలు లేని, కాని బాబాకు భక్తులు భాగ్యం, భక్తులకు బాబా భాగ్యం
భార్యా భర్తలలాటి బాబా భాషకు సాయి సాహిత్యం సాయి సుధామాధురి
భాగ్యం
భార్యాభర్తల రీతి, పోలిక, మేఘం, వర్షంలలో మేఘంకు వాన భాగ్యం,
వానకు మేఘం భాగ్యం
భాషలకు పదాలు పల్లవులు భాగ్యం, బాబా భాషకు నా భక్తి కీర్తనలు
భాగ్యం.

క్రమ సంఖ్య : 158 ధారావాహిక సంఖ్య : 7412

★ భాషించుటకు అల్లంత దూరాన దూరాభారాన ఉన్నబాబాకు
భాషరాని నా భాషా గోషకు బాబా చలించి
భాషను ఆదేసించి ఆ భాషను నా చెంతకు బంపి
భాషా భాషాదౌత్యం, భాషారాయభారం బాబాచేసి
భేషనిపించుకొంటుంటారు.



క్రమ సంఖ్య : 159 ధారావాహిక సంఖ్య : 7413

బాబా బాగైన వారు బాబా భావములపై వాదనలొద్దు చేసుకో అవి
రద్దు, కావవి ముద్దు సుద్దు కాదన్న ఔతాము మొద్దు
బాబాపై వాదనలు వేదనలనే మిగులుస్తాయి శోధనలు చేసినా గాని
బాబాతో వాదనలకు కాదు వేదములు ఆ అర్థాలు, అందలి పరమార్థాలు
అర్థించు
బాబా బోధకులు కారు, భజనల సృజనల సర్వజనామోదీయులు బాబా.

క్రమ సంఖ్య : 160 ధారావాహిక సంఖ్య : 7414

బాబా భాషకు భావాలు మెండు రండు రయమున ఆ భావాల అర్థము
తెలియరండు
బాబా భాషకు భామలా సుతారం రామలా రమ్యం అందరిని అది
చేర్చు గమ్యం
బాబాకు బానిసవు కమ్ము, బాబా భాషకు బానిసవౌతావు పదనిసలు
పరుగులతో వచ్చి నిను చేరుతాయి
బాబా బాబాయిగా, బోయిగా నిను మోస్తారు పరాయి కానీక కాసుల
పంట పండిస్తారు
బాబా నీ ఇంట జంటగా ఉండి నీతోనే రవ్వంతైనా కంట తడిరానీక
బాబా భావ్యమై బాబాగా భవ్యమైన బాబాయై దీవిస్తారు సదా నిను.

క్రమ సంఖ్య : 161 ధారావాహిక సంఖ్య : 7415

నా ఊహల క్షేత్రాలు ఊసరక్షేత్రాలు కాదు
ఆ క్షేత్రాలు నక్షత్ర క్షేత్రాలు, నవక్షేత్రాలు
అవి ఆధ్యాత్మిక క్షాత్రాలకు సూత్రాలుగా సుతారంగా సాగించే
వైదిక వేదికకు వైవిధ్య క్షేత్రంగా ఆ క్షేత్రంకు క్షేత్రజ్ఞుడు సత్యసాయిగా
సాగుతున్నారు.

క్రమ సంఖ్య : 162 ధారావాహిక సంఖ్య : 7416

పర్తినాధుని ప్రస్తుతించుటే ప్రస్తుతం నే చేస్తున్న ప్రథమ ప్రక్రియ
ఆ ప్రక్రియపరంగా నడచుకోవటమే నా ధ్యేయం, అధ్యాయం
కాదనుకొందునిది అప్రస్తుతం
ప్రతి క్రియలో పర్తినాధుని పర్యవేక్షణ పరోక్షంగాను ప్రత్యక్షంగాను
ప్రత్యక్షమౌతుంటుంది
ఏ క్రియయైనా వక్రం కానంత వరకూ అది సక్రమమే ఆ క్రమం
అపుడౌతుంది విక్రమం.

క్రమ సంఖ్య : 163 ధారావాహిక సంఖ్య : 7417

సాయి సాహిత్య పద ప్రవాహం వరదలై ఆ వరదునికి వరదానంగా
నిదానంగా, ప్రధానంగా
సాయి సుధామాధురి సాగుతూ సాగర అలలా అలవోకగా సాగుటకు
సాయియే సాయము చేస్తున్నందుకు సాయికి పాదాభివందనం
ఆచరిస్తున్న వేళ
సాయి అందుకు తిరస్కరించి ఇందు నా ఆశీర్వాదంతో పాటు నీ ప్రతిభా
ఉన్నదని నన్ను అభినందించారు.

క్రమ సంఖ్య : 164 ధారావాహిక సంఖ్య : 7418

ఆధ్యాత్మికరోగాల రోదన వారికి మాత్రమే వైవిధ్య విధంగా వైద్యంగాక
అరువదేడుల నుండి ఎందరో శారీరక రోగులకు సైతం వైద్యం చేయిస్తూ
స్వాస్త్యం చేకూరుస్తున్న సాయి
ఉత్తమ ఉత్తమోత్తమ విద్య బాలురకు, బాలికలకు బాబా గరపటం అందున
వారందరను
ఉత్తమ విద్యార్థులుగ తీర్చిదిద్దటం అ, ఆ లు దిద్దటంతో పాటు చేస్తూ
మరెక్కడాలేని అధిక శాతంతో
అందరూ ఉత్తీర్ణులు కావటమన్నది బహుశా ప్రపంచంలో పర్తి ఒక్కటే
అన్న కీర్తికి ఆలవాలం అయ్యింది పుట్టపర్తి.



క్రమ సంఖ్య : 165 ధారావాహిక సంఖ్య : 7419

విజ్ఞానిని కాను విజ్ఞుడను కాను సర్వజ్ఞుడకాను
కాని దైవజ్ఞుడైన, సర్వజ్ఞుడైన సాయి సమక్షంలో అన్నీ అబ్బినవి
అవి ఉబ్బినవి రుబ్బి రుబ్బి ఆ అలవాటులను ఆకళింపు చేసుకొని
రసాస్వాదంగా ఆ రసాన్ని స్వీకరించి గ్రోలి గ్రోలి సోలి స్రొక్కి స్రుక్కినా
డస్సిపోక అది అటనే ఆలానే సాగిస్తున్నా సాధిస్తున్నా!

క్రమ సంఖ్య : 166 ధారావాహిక సంఖ్య : 7420

*రామ శ్రీరామ సీతారామ అందరికీ అభిమాన దశరధరామ, కోదండరామ
అయోధ్యారామ, అవనికేరామ, ఎవనికి కాదు రామ?
సాయిరామ సత్యసాయి రామ, సత్యానికి రామ, రామకే రామ
రాజ్యంలేని మకుటంలేని రామ, రామ రామ రామకే రామ రామ
రామ పరమరామ, పరంధామ, సాయిరామ
అలనాటి రామకన్నా నేటిరామగా, నిన్నటి రామకన్నా రేపటి రామగా
మమతల రామగా, మహిమల రామగా, మతములు లేని రామగా
మన సాయిరామ మహికే రామగా మనుచున్న రామగా
మహా మహా రామగా మానవరూప రామగా ప్రజోపయోగ రామగా
పర్తిరాముడు పరిఢవిల్లుచుండెన్.

క్రమ సంఖ్య : 167 ధారావాహిక సంఖ్య : 7421

కెరటాలు, కిరీటాలు పడుతూ లేస్తుంటాయి
కాని సాయి పడ్డం ఎన్నడూ ఎరుగరు తల తలంపులు
తలవంచరు తలంచరు చెడును ద్వేషాన్ని
అవనిని తాకగానే కెరటం జీవితం సమాప్తమౌతుంది
సాయిని తలువగానే నా సాహిత్యం ఆరంభమౌతుంది
సాయికి సాయి సాహిత్యానికి పతనాలు అవనతాలు లేవు
అవి అనవరతాలు నవరతనాలు నవ్యభావాలు బాబాలోనే ప్రారంభం
నాకు సాయి సాహిత్యానికి కలదు అవినాభావసంబంధం అది ప్రబంధ
బంధం.

క్రమ సంఖ్య : 168 ధారావాహిక సంఖ్య : 7422

సముద్రమంత సాయి సాహిత్యం సముద్రితంగా, సుముద్రితంగా సాగుతోంది
సభ్య బాబా భావనలకు రూపం, శిల్పం అల్పంగాగాక అనల్పంగా
సవినయం సచ్ఛీలంగా సచ్చరితంగా సాయి చరితం చర్విత చర్వణంగాగాక
సమూలంగా సంచలనంగా సర్వ జనామోదంగా, సుందరంగా సుందరకాండగా సాయిరామాయణం సాగుతుంది.

క్రమ సంఖ్య : 169 ధారావాహిక సంఖ్య : 7423

సాయీ! నాకు కావలసినవి నీవు సృష్టించి బహుకరించే బహువిధ బహుమతులు
రవ్వల ఉంగరాలతోపాటు రవ్వంత నీ దయ రమ్యమైన నీ ప్రేమ, అభిమానం అవసరం నాకు
సాయి సాహిత్యానికి ఆణిముత్యాల లాటి అక్షరాలు, పదాలు, భావాలు బాబా నాకు అత్యవసరం నిత్యావసరం
సత్యమైన ఆ అవసరం సత్యసాయి నీవు నా కొసగి పాసగింప చేయవయా! ఆపై నా దయయా!

క్రమ సంఖ్య : 170 ధారావాహిక సంఖ్య : 7424

ఈశ్వరా! మహేశ్వరా! మానవేశ్వరా! సాయీశ్వరా! సాగరీశ్వరా!
సొగసుల సోయగాల ఏ యుగాలవాడవో ఈ యుగాన ఈ శతాబ్దాన అవతరించావు
అది అద్భుతాలకెల్ల అద్భుతం ప్రపంచాన ఏడు వింతలే సాయి జననం మరోవింత
ఆయన సలుపుతున్న సలుపబోయే విశిష్ట నిర్దుష్ట కార్యాల కార్యాచరణకు అందరూ చేయూత మాతో సహా ఈయ సంకల్పిస్తున్నాం.



క్రమ సంఖ్య : 171 ధారావాహిక సంఖ్య : 7425

* సాయి క్రియలు క్రియాత్మక ఉజ్వలం
సాయి పనులు పరమ పవిత్రం ప్రజ్వలం
సాయి స్రవింప చేసేది ఆధ్యాత్మిక జలం
సాయి అట్టి క్రియలే కావలె అందరికి ఆధ్యాత్మిక ఆహారం అరగించే లాలాజలం
సాయికి సాయములు చేయుటే సామరస్యం అదే అవనికి బలం
సాయికి తన భక్తులే సర్వస్వం వారి అండదండలే సాయికి అఖండ బ్రహ్మాండబలం.

క్రమ సంఖ్య : 172 ధారావాహిక సంఖ్య : 7426

ప్రకృతికి ప్రత్యక్షం కండ్లెదుటనున్న సముద్రం నిదర్శనం
మహిమలకు, మమతలకు ప్రత్యక్ష పరీక్షకు నిలబడేది నేడు సత్యసాయి
మానవత్వం సాయితత్వం, సాయముల తత్వంలకు ప్రత్యక్ష పరోక్షాల ప్రతీక సాయి
ఆధ్యాత్మికాన్ని అవనిలో అంతరిక్షం వరకు అందిస్తున్న అందుకు పరీక్షలక్కరలేనివారు భగవాన్ సాయి.

క్రమ సంఖ్య : 173 ధారావాహిక సంఖ్య : 7427

* వార్ధక్యానికి వారసత్వమే కారణం కానక్కరలేదు అది ఎవరికైనా తప్పనిది
వారణాశి శివునకు గంగా పరీవాహకమే ప్రాపకం, పాప రహితము కానక్కరలేదు
వాతాపిగణపతికి తొండమే దండము, దండము కానక్కరలేదు
వాత్సల్యాల పితామహుడు, ప్రపితామహుడైన సాయికి భక్తులే ప్రేరణ కానక్కరలేదు సర్వ జీవకోటి ప్రజ ఆయన పరిధిలోనివే.

క్రమ సంఖ్య : 174 ధారావాహిక సంఖ్య : 7428

* పెందలాడే పెరుమాళ్లపూజ ముగించుకొని పర్తిపెరుమాళ్ల పూజకు
ఆయత్తమౌతాను దినం
పెరిగిన మనసు వయసు పయనమౌతాయి పర్తినాథుని ఊహలతో
ఊహాలోకాలకు
పెనువిధంగా పెరిగిన దేహం, పొట్ట అందుకు ఆటంక పరచినా
లెక్కించను
పెద్ద వయస్సు యశస్సు పెనుగులాడుతున్నా, సణుగుతున్నా సరకు చేయను
సాయిని చేర తనివి తీర తిలకించగ

క్రమ సంఖ్య : 175 ధారావాహిక సంఖ్య : 7429

సన్నాయి సన్నగా మ్రోగినా, తిన్నగానే ఉంటుంది ఆ నాద స్వరం అది
అనాద స్వరం కాదు
అది వేద స్వరం వేదనాభరితులకు సుఖశ్రావ్యం ఒసగే నాదం ఆ నాదం
సత్యసాయిన్నీ ఆయన చూపు, రూపు, మాపు, రేపు, రేపును మనలో
ఆధ్యాత్మిక ఆనందాన్ని
ఆత్మానందాన్ని ఆ పరమాత్మ పంచుతూ, పెంచుతున్నారు మనలో ఆత్మ
సౌంధర్యాన్ని ఆధ్యాత్మిక సౌంధర్యాన్ని.

క్రమ సంఖ్య : 176 ధారావాహిక సంఖ్య : 7430

అలనాటి అయోధ్యారాముడు నీరధిపై వారధి నిర్మించె
ఈనాటి పర్తిసాయి రాముడు సాయి సాహిత్యానికి నను సారథిగా
నియమించె
ఏనాటికి నేను అయోధ్యారాముని సాయిరాముని నినదిస్తుంటాను
నేటికి నా నా రాములను, నా నా స్వాములను నిశ్చలంగా నాతో
సాహిత్యపరంగా నియంత్రిస్తుంటాను.

క్రమ సంఖ్య : 177 ధారావాహిక సంఖ్య : 7431

సాయిని గూర్చి వాదములు వలదు ఆశీర్వాదములు ఆనందమే
సాయిని గూర్చి వాదనలు వేదనలనే మిగులుస్తాయి
సాయిని గూర్చి పదములు పాదములు పావనములౌతాయి
సాయిని గూర్చి నమ్మకం నాకం నమ్మకపోవటం నరకం.



క్రమ సంఖ్య : 178 ధారావాహిక సంఖ్య : 7432

* రాజు-బంటు ఆట కాదు, పాట కాదు అది ఆటుపోటుల సయ్యాట
రాజును నేను, రాజీవుడు సాయి సాయిరాజు - బంటు కేళి
రాజు - బంటు కేళిలో సాధారణం కాని ఇదో సాహిత్య కథాకళి
రాజు - బంటు కావచ్చు బంటు రాజుకావచ్చు కాని
రాజుకొన్న సాయి రోజా సాయియే కాని మరొకటి కాదు అలానే
రాజు రాజ్యం లేని రాజుగా రాజు ఉండవచ్చు కాని సాయిలా ఎవరూ కాలేరు.

క్రమ సంఖ్య : 179 ధారావాహిక సంఖ్య : 7433

* ఆరేళ్ల నుండి ఆరళ్లు ఎన్ని పడుతున్నా, కొడవళ్లు కోతలు కోస్తున్నా
ఆ అనుకొన్న లక్ష్యం సాధించాలని సాగుతున్నా, సాయి సాహిత్యం
సుధామాధురితో
ఆ లక్ష్యం అలక్ష్యం కాకుండా ఆ లక్ష్యసాధనే ఊపిరిగా
ఆరామంగా ఆరాధించే ఆ సాయినాధుని దినచర్య నాదినచర్య చేసుకొని
ప్రతిదినం
ఆ ఆధ్యాత్మికతను ఆప్యాయతను జోడించి ఎవరూ ఓడించలేని విధంగా
ఆ ఆరళ్లు ఏవీ నా ధ్యేయాన్ని అడ్డుకోలేక గుడ్లు తేలేశామని తెగేసి చెపుతున్నా!

క్రమ సంఖ్య : 180 ధారావాహిక సంఖ్య : 7434

ఆధ్యాత్మికాన్ని అడ్డుకోలేరెవ్వరూ, దానికి అవధులు, పరిధులు ఉండవు
అది ఆది వైదికానికి ఆద్యం ఆరాధ్యంగా భావిస్తారు బాబా
అందుకే ఆధ్యాత్మికానికి అవరోధాలెన్ని వచ్చినా నిరోధించి
ఆస్తికానికి ఆద్యాత్మికానికి రాచబాట, పూలబాట వేస్తున్న సాయి
అభినందనీయులు.

క్రమ సంఖ్య : 181 ధారావాహిక సంఖ్య : 7435

* ఏ విధంగా చూచినా మహిమల మారాజు, మారాజు, సాయిరాజు
ఏఏ మనిషి మానిషికి కనీసం తలా ఒక మరువలేని అనుభవం ఆయన
నుండి అనుభవించినవారే *
ఏ కోశాన తిలకించినా ఏ పదకోశం ఆయన్ను వర్ణించటానికి చాలదు
ఏకోధర అనుబంధం, భవబంధంగా అందంగా ఆదరించే వారి
మహిమలు గాధలు విని తరించాలే గాని చెప్పనలవి కాదు.

క్రమ సంఖ్య : 182 ధారావాహిక సంఖ్య : 7436

అవాస్తవాలు వాస్తవాలు కావు, వాస్తవాలు అవాస్తవాలు కావు
వాస్తవం వాస్తవంగా ప్రశస్తం, అవాస్తవం అవాంచనీయం
వాస్తవం అవాస్తవం అన్నదమ్ములు రావణ, విభీషణుల్లా
అవాస్తవానికి అవనిలో ఆధిక్యం ఎక్కువ అందరికీ అదే మక్కువ
వాస్తవ వినియోగదారులు ఏకొద్దిమందో సత్యసాయిలాటి వారు తప్ప
వాస్తవం వాస్తావాధీనరేఖదాటి అవాస్తవ అంచుల్లో అడుగు పెట్టేవారే
అధికం వారిదే ఆధిక్యం.

క్రమ సంఖ్య : 183 ధారావాహిక సంఖ్య : 7437

ఒకటి ఒకటి ఒకటి కాదు, రెండు, రెండు రెండు రెండు కాదు నాలుగు
మూడు మూడు ఆరు కాదు తొందర పడకుంటే ఔతుందది తొమ్మిది
నాలుగు నాలుగు ఎనిమిది కాదు, ఎనిమిది ఎనిమిది పదహారు,
నాలుగు నాలుగులు పదహారు
ఐదు ఐదు పది, పది పదిలమే కాని ఐదైదుల ఇరువదిఐదు
ఆరు ఆరు పన్నెండు కాని, ఆరు ఆరులు ముప్పది ఆరు
ఏడు ఏడు పదునాలుగు, ఏడేడులు నలుబది తొమ్మిది
ఎనిమిది ఎనిమిది పదహారు, ఎనిమిదెనుముదులు అరువది నాలుగు
తొమ్మిది తొమ్మిది పద్దెనిమిది, కాని తొమ్మిది తొమ్ముదులు ఎనుబది ఒక్కటి
పది పది ఇరువై, పది పదులు వంద, నూరు లేక శత
మరి సాయి సాయి కలిస్తే సాయి సాయి సాయి గుణిస్తే సత్యసాయి
సత్యసాయి సత్యసాయి కలిపితే సాయములసాయి సాయములకే
సత్యసాయి ప్రతీక
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబాను కలిపినా, గుణించినా సహస్రం గుణిస్తే
శతసహస్రం కలుపకున్న గుణించకున్నా ఆయన శతకోటి సాయిలు.



క్రమ సంఖ్య : 184 ధారావాహిక సంఖ్య : 7438

మత్ జ్యేష్ఠ పుత్రుడు విదేశాలనుండి నాకు బహుమతిగా
చక్కని కలము అది కలకలము రేపేంత అద్భుతంగా ఉంది అది కలమో!
వైష్ణవమాయయో అన్నట్టుంది
అది తొలిసారిగ సాయి సుధామాధురి నూటనలుబది ఆరవ పుస్తకంలో
కలమా! పసిడి పదాల హలామా! అన్నచందంగా
లిఖించుటతో ప్రారంభిస్తున్న నాకు ఆ కలము ఒ ప్రత్యేక సంక్లిష్టం కాని
సంకలనము కావాలని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 185 ధారావాహిక సంఖ్య : 7439

భారతీయులం, ఆసియా వాసులం, ప్రపంచ పౌరులం
ప్రత్యేకించి పరికించి చూస్తే పర్తియే ప్రపంచం
అన్నికులాల వారు మతాలవారు, వారు మతాతీతంగా
మమతల ఆధారంగా మతులున్నవారుగా జీవిస్తున్నారు.

క్రమ సంఖ్య : 186 ధారావాహిక సంఖ్య : 7440

అందరికి అభాగ్యమైనది, కొందరికి భాగ్యం కావచ్చు
మరికొందరికి దౌర్భాగ్యమైనది ఇంకొందరికి సౌభాగ్యం కావచ్చు
సత్యసాయికి ఎన్నడూ ఎందునా లేదు అభాగ్యం దౌర్భాగ్యం
ఆయనది అన్నివేళల అభ్యుదయ శుభప్రద ఆధ్యాత్మిక భాగ్యం సౌభాగ్యం.

క్రమ సంఖ్య : 187 ధారావాహిక సంఖ్య : 7441

* భగవాన్ శ్రీ కృష్ణ పరమాత్మ భగవద్గీత ప్రబోధించెను
భగవాన్ శ్రీ సత్యసాయి రాముడు బ్రతుకు గీతను బోధిస్తున్నారు
భగవాన్ శ్రీ రాముడు బ్రతుకులో మానవుని విధి విధానాలను
స్వయంగా ఆచరించి చూపారు
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా రాముని, కృష్ణుని ఆచరణ బోధనలు
మహిమలతో మహిలో మనుచున్న మహామహితాత్ముడు.

క్రమ సంఖ్య : 188 ధారావాహిక సంఖ్య : 7442

వార్తలు వాస్తవమయంగా ఉండాలికాని
అది అస్తమయంగా ఆస్తమా మయపు రుగ్మతగా ఉండరాదు
రుక్మముగా సాయి సాగించే వాస్తవాలు వాలుగా, వీలుగా నెలవుగా
నెలకొల్పుతున్నారు సాయి
సాయిని ఆధ్యాత్మిక స్థాపక వ్యవస్థాపక వ్యవస్థీకృత వ్యవస్థగా
అభినందిస్తున్నా!

క్రమ సంఖ్య : 189 ధారావాహిక సంఖ్య : 7443

వందనీయులు, బహుజనవందనీయులు భగవాన్ సాయికి వందనం
సత్యసాయికి నే చేస్తున్న వందనం కావాలి నాకు నిత్యం ద్విసంధ్యలు
సలిపే సంధ్యావందనం
సాయి సమక్షం నాకు హాయిగొలిపే చల్లదనం అందించే చందనం నే
కావలెనని కోరుకొంటున్నా
సాయి రామునికి అయోధ్యారాముని నమ్మినబంటైన వాయునందనం.

క్రమ సంఖ్య : 190 ధారావాహిక సంఖ్య : 7444

జ్యోతిలా ప్రజ్వలించాలి, ప్రతిధ్వనించాలి ప్రగతి గతికి
గతి స్థితి స్తపతిగా జ్యోతిని అక్షర శిల్పంగా అక్షయంగా చెక్కాలని అది
నాకు దక్కాలని
సాయిని నేను నాకు చుక్కానిగా కావాలని ఆశిస్తూ ఆరాధిస్తుంటాను
సాయి చెప్పేది ఆధ్యాత్మిక సూక్ష్మాలు విప్పేవిగా అవి అందరకు నప్పేవిగా ఉంటాయి
నే వెలిగించాలని పవిత్ర జ్యోతి అది కావాలి ప్రచండజ్యోతి సాయికి
అనుకొన్న నాడు
కాని నేడు నే వెలిగించేది ఆత్మజ్యోతి ఆప్యాయతల జ్యోతి, ఆధ్యాత్మిక జ్యోతి



క్రమ సంఖ్య : 191 ధారావాహిక సంఖ్య : 7445

* మృగశిరకార్తికి వాన అందం, మృధుమధుర గానానికి తాళం అందం
మృగరాజుకు కేశముల శిరము అందం, ధనుస్సుకు శరము అందం
మృదంగానికి శబ్ధం అందం, ముత్యానికి మెరుపు అందం
మృధు భాషణల బాబాకు జుట్టు అందం, చెట్టుకు కాయ అందం
మృగయా యానానికి వేగం అందం, పాటకు పల్లవి అందం
మృగ్యం లేని ఎడ భాగ్యానికి ఉండదు అందం, భర్తకు భార్య అందం
మృత్యువుకు స్మశానం అందం, మునులకు తపస్సు అందం
మృత్యుంజయునకు కాలం అందం, సత్యసాయికి మహిమ, మమత అందం.

క్రమ సంఖ్య : 192 ధారావాహిక సంఖ్య : 7446

గాజులు, రాజులు, రోజులు వీటిలో గాజులది రాజులది పరిమిత కాలం
గాజులు పగిలిపోతాయి, రాజులు దిగిపోవచ్చు లేక మరణించనూ వచ్చు
మరి రోజులు శాశ్వతం, కాలం సూర్యచంద్రులున్నంత కాలం రోజులు
ఉంటాయి సాయి కీర్తిలా!
సత్యసాయి కీర్తి అజరామరం దానికి మరణం లేదు చరణం చర్విత చరణం
ఆసాంతం ఆ కీర్తిది ఆ ఆర్తి అట్టిది, కాదది ఒట్టిది, ఒట్టిది ఇది గట్టిది
బుట్టదాఖలా కానిది
పట్టణమైనా, పల్లెయైనా, రేపల్లెయైనా తరతరాలైనా తరలిపోనిది సాయి కీర్తి.

క్రమ సంఖ్య : 193 ధారావాహిక సంఖ్య : 7447

ఇంటిలో పోరు లేకున్నా ఒంటిలో కంటిలో, పంటిలో తుంటిలో
దక్షిణహస్తం సగమే సహకరిస్తున్నా
నే సాయి సాహిత్యాన్ని సాగిస్తున్నానంటే అది సాయి దయయే కాని
మరేం కాదు
కాని బుద్ధి బుద్ధిగా కొద్దిగాగాక, సంపూర్ణంగా సహకరించుటవల్ల
సాయి సాహిత్యాన్ని సక్రమంగా సాగిస్తూ ముద్రణకు ముస్తాబు
చేయబోతున్నా!

క్రమ సంఖ్య : 194 ధారావాహిక సంఖ్య : 7448

* సాయి దయకు ఉదయమే ఉత్తమ సమయం
సాయి మమతకు మధ్యాహ్నమే మంచి సమయం
సాయి సాయములకు సాయంకాలమే సరైన సమయం
సాయి ప్రేమలకు ప్రేరణ, వితరణలకు విచక్షణలేని సమయం.

క్రమ సంఖ్య : 195 ధారావాహిక సంఖ్య : 7449

కన్నుపోటు విపరీతమైనా! పన్నుపోటు, వెన్నుపోటులున్నా, మిన్ను విరిగి
మీద పడినా!
సాయి సాహిత్యం సాగించుటను ఆపను, ఓపలేకున్నా ఆ ఆ అవయవాలు
కలిగించే బాధలు
కలం కాగితాలు కనుమరుగైనా గాలించి, లాలించి సాగించుటే నా ధ్యేయం
పదివేల పై చిలుకు ధ్యేయంకు అడ్డురాదు దానికి అడ్డదారులు లేవు దొడ్డిదారులు
లేవు ఉన్నది దొడ్డదారి, సాయి దారి ఆ రహదారి ఒక్కటే.

క్రమ సంఖ్య : 196 ధారావాహిక సంఖ్య : 7450

శరీరవాణి వాణి సమక్షంలో సాయి సాహిత్యం సాగించుట సాధ్యమా!
ఇక నీకని నిలదీసింది
అశరీరవాణి పలికినది అది సాధ్యమే అవయవాల అవ్యయం
అపసవ్యమేయైనా
సాయి సాయముతో నీవు నీ ధ్యేయాన్ని పూర్తి గావించగలవని ఆ
అశరీరవాణి
అంతర్గతంగా ఆవహించి పలికింది, చిలికింది చీలిక అందున లేదనని
వాదనగాగాక వేదనతో అభయమిచ్చింది.

క్రమ సంఖ్య : 197 ధారావాహిక సంఖ్య : 7451

* విత్తు, విత్తము, వియత్తలము, వితరణ, వివరణ, వినోదం, వికాశం,
విశాల భావం, వినూత్న తేజం
విత్తులేకుండా వృక్షము లేదు, వృక్షాలు లేకుండా ఫలాలు లేవు, నీడ
లేదు పర్యావరణానికి ప్రతీక వృక్షం
విత్తము లేకుండా ఒక్క అడుగు ముందుకు వేయలేని ముదనష్టపు
వ్యవస్థలో మనం ముందుకు నడుస్తున్నాం
వియత్తలమున విహరించవలసిన వీరుడు సాయిధీరుడు ధరాతలమున
అవతరించి మనల తరింప జేయ సాగుతున్నవాడు సత్యసాయి
వితరణలే విరివిగా చేసేసాయి విద్య, వైద్యం, జలం, గృహం, వస్త్రం
మమత, మహిమలు, సప్తవిదాల సాగుతున్న సాయికి సాష్టాంగం
వివరణలు ఆధ్యాత్మిక వివరణలు మన పురాణాలలోని వైదికి వివరణలు
ధర్మ, సత్య వివరణలు వీధుల్లోగాక విధులుగా వివరిస్తున్నవాడు సాయి



వినోదం విప్లవాత్మకంగాను, వినోదాత్మకంగాను, విపులంగానే కాని
వ్యాపారాత్మకంగాగాక వినోదం వినోదంగా సాగిస్తున్నారు సాయి
వికాశం మనోవికాశం మానవవికాశంగానే కాని, మానవ
వినాశంగాగాక వికాశం విశ్వ వికాశంగా సలుపుతున్నవారు సాయి
విశాల భావానికి బాబా భావాలకు మించిన భావుకుడు లేడు, మతాలు,
దేశాలు, కులాలులాటి వ్యత్యాసంలేక వ్యవహరిస్తూ అదే తన
పతాకం చేసుకొని ప్రవర్తిస్తున్నవాడు సాయి
వినూత్న తేజం అది ఏమైనా ఎక్కడైనా ఉన్నదంటే విశ్వంలో అది సాయి
సమక్షమే అని సంశయరహితంగా లిఖితపూర్వకంగా
వ్రాసిచ్చి మరీ చెప్పవచ్చు
“వి” ఆరంభ అక్షరాల ప్రారంభంతో ప్రారంభించిన ‘వివి’ల నవకం
తమలోని తమకం తగ్గించి తరింపచేస్తుందని నా ఆకాంక్ష
విశ్వంలో విత్తు, విత్తము, వియత్తల అంచుల ఆవలికి వితరణల
అవతరణలు ఆధ్యాత్మిక వివరణలతో వినోదం, వికాశం, విశాల
భావ ప్రాతిపదికగా వినూత్న తేజాన్ని అందిస్తున్న వినూత్న దైవం
భగవాన్ సత్యసాయికి అభ్యంగన అభివందనం.

క్రమ సంఖ్య : 198 ధారావాహిక సంఖ్య : 7452

* విద్య వైద్య దాహార్తులతో పాటు ఆధ్యాత్మిక ఆర్తి పూర్తిగా అందిస్తున్న ఆర్యుడు
సాయి
విశిష్టక్రియల విధ్వాంసుడు, వివేక వర్ధనుడు సత్యసాయి
విశ్వం మెచ్చిన విశ్వమోహనుడు, విశ్వంభరుడు, విశ్వవిజేత సాయి
వినూత్న పంధాలో ఆధ్యాత్మికాన్ని ఆరంభించి ఆరవేస్తున్న ఆరాధ్యుడు సాయి.

క్రమ సంఖ్య : 199 ధారావాహిక సంఖ్య : 7453

* కన్ను గప్పి కలము, అక్షరాల పొలము హాలమై దున్నువేళ
దన్నుగా సాయి మహిమల మిన్నులో మమతల విత్తులు చల్లి చల్లగా, మెల్లగా
అన్నలమిన్న పదాలనే ఫలాలు పండించి పండించి ఆ ఫలాలతోనే
పరవసించగ
నన్ను ప్రోత్సహించాలనే అభిప్రాయంతో పదాలు పంపి పదనిసలు,
పాటలకు పల్లవులు అందిస్తుంటారు సాయి.

క్రమ సంఖ్య : 200 ధారావాహిక సంఖ్య : 7454

నా సాయి సాహిత్యం అదో ఘటనా! సంఘటనా!
పర్తినాథ పదసాహిత్యానికి ప్రతిఘటనా, ప్రతీఘటనా వెనుక
ఓ ఆధ్యాత్మిక అవసరం అవసరాలకు మించి మంచి మంచి మంచి
ముత్యాలలాటి పలుకులతో
ఆణిముత్యాల పదాల పరదాల పరువపు పాదరస రసాస్వాదంతో
సాగుతోంది సాయి సాహిత్యం.

క్రమ సంఖ్య : 201 ధారావాహిక సంఖ్య : 7455

వృద్ధాప్యం వృద్ధిగా, సమృద్ధిగా ఉన్నా అందుకు సంసిద్ధంగా ఉన్నా
కాని మనస్సు, బుద్ధి, యవ్వనంలో తొణికిసలాడుతూ తొణక్క, బెణక్క
సాయి సాహిత్యం సాగించమని సదా ఎద రొద చేస్తుండగ
సాయి దయతో సాహసించి ఆ కార్యం నెరవేర్చ ఉద్యుక్తుడనైతి ఉద్రేకపడక
ఉత్తమంగా సాగిస్తున్నా
సాయి సాహిత్యాన్ని సానబడుతున్నా తేనెలూరే తీయదనంగా
సాయి సాహిత్య సాగరంలో ఓడనై ఓడిపోకుండా ఓలలాడుతున్న సాయి
సాహిత్యసాగరంలో లంగరు వేసేశా!

క్రమ సంఖ్య : 202 ధారావాహిక సంఖ్య : 7456

శ్రీకృష్ణతులాభారంలో సత్యభామ ఎన్నిపసిడి ఆభరణాలు వేసినా
సరితూచలేక పోయింది
కాని రుక్మిణి రుక్మముకన్నా భక్తితో ఒక్కతులసీదళం వేసి కృష్ణుని
తూచగలిగింది
ఆలానే ఎన్ని వేల పాటలు వ్రాసినా ఒక్కగానొక్క పాట కాకున్నా
ఒక్కపదమైనా
భక్తితో ప్రేమతో పలికితే పర్తి ప్రభువులు ఔతారు మనవశం పరవశం

క్రమ సంఖ్య : 203 ధారావాహిక సంఖ్య : 7457

బాబా భక్తులకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు
ఎందులో? ఎందతో? ఎందు కొరకు? ఆధ్యాత్మిక విందుకొరకు
ఎన్నో పండగలు ఆ పండగల ప్రాచుర్యం ప్రాశస్త్యం, ప్రాదుర్భావంల
వివరణలతో
బాబా భక్తులకు విశదపరచి నిశితంగా, నిర్మలంగా నిర్మమతగా
నిర్మిస్తారది భక్తుల మదిలో బాబా.



క్రమ సంఖ్య : 204 ధారావాహిక సంఖ్య : 7458

భారతదేశంలో నేడు పురోహితుల ప్రగతిలో పురోగతిలేదు
హైందవ దేవాలయాల్లోని పూజారుల గతి అధోగతిగానే ఉంటూ ఉన్నది
అలనాడు రాజులు ఆదరించి వారి జీవనానికి అవసరమైనవన్నీ
సమకూర్చేవారు
మరి నేడు రాజులు లేరు, రాజ్యాంగంలో వారికి స్థానంలేదు, రక్షణ లేదు
కాని నేడు ఉన్నంతలో ఒక్క సత్యసాయియే
ఇట్టి వారిని, ఆధ్యాత్మికాన్ని అందలం ఎక్కించి మన్ననలు పొందుతున్నారు.

క్రమ సంఖ్య : 205 ధారావాహిక సంఖ్య : 7459

హాలికులైననేమి? భుజించుటకు కందమూలములైననేమి? అన్నారు
అన్నపోతన్న
ఆలానే నేనే నాకై నేను సాగిస్తున్నా సాయి సాహిత్యంలో ఇబ్బందులెన్నున్నా
నే ఇబ్బంది పడక సిబ్బంది లేకుండానే సాగిస్తున్నా
పర్తి వెడలుటకు అట మకాముండుటకు తగిన వసతులున్నా లేకున్నా
సాగిస్తున్నా
సాయి సుధామాధురి పద్దెనిమిది పర్వతాలంత పర్వాల్లా
పర్వాలేదు బాగున్నవి అన్న విధంగా విన్నవారంతా విన్నవిస్తున్నారు
విస్తుపోతున్నారు.

క్రమ సంఖ్య : 206 ధారావాహిక సంఖ్య : 7460

* కుందుటకు నేను కుందేలును కాను, కందదుంపను కాను
దురదపెట్టటానికి
కందుకం లాటి వాణ్ణి కుదేలు చేయలేరెవ్వరూ నను సాహిత్యం
సాగించుటలో
కందిరీగను కాను కుట్టుటకు కందపద్యాల మాలను వరమాలగా సాయి
మోల సాగిస్తున్నవాణ్ణి
కందకం ఆధ్యాత్మిక కందకం నా చుట్టూ ఏర్పాటు చేశారు సాయి
కంచెను వేశారు
కందనపు బొమ్మలాటి పదాలతో పటిష్టంగా ఉండుటకు కుంచెలాటి
కలం అమర్చారు
కందర్పుడు సైతం మోహంలో పడే పదాల ప్రాభల్యంతో సాయి
సాగింపచేస్తున్నారు నన్ను,

క్రమ సంఖ్య : 207 ధారావాహిక సంఖ్య : 7461

సత్యసాయితో నా అనుభవాలు అవి భవభయాలు కావు అభయాలు
సత్యసాయితో ఎవరికైనా, ఎందరికైనా! అందరికైనా కలవు ఎవరికి వారికి ప్రత్యేక అనుభవం
అవి అనుభవాల పుట్ట, పట్టు తేనెల పట్టు పట్టుమని
అది ఏ ఒక్కరి సొంతం కాదు, ఆ ఆసొంతం అది సాయి సొంతం.

క్రమ సంఖ్య : 208 ధారావాహిక సంఖ్య : 7462

ఎనలేనన్ని త్యాగాలు, వినలేనన్ని వింతలు
కనలేనన్ని కావ్యాలు తినలేనన్ని తినుబండారాలు
మనలేనన్ని మహిమలు, మనసున్నన్ని మమతలు
అనలేనన్ని ఆధ్యాత్మికతలు, వైనములు అక్కరలేనన్ని వైదిక వేదికలు సాయి సొమ్ములు

క్రమ సంఖ్య : 209 ధారావాహిక సంఖ్య : 7463

ప్రతి ప్రత్యూష ప్రత్యామ్నాయంలేని విధంగా సాగే పర్తినాధులు పద్ధియములు
ప్రతిహతంగా అప్రతిహతంగా ఆప్యాయంగా ఆధ్యాత్మిక అవధానం నవధానంగా
ప్రతిదినదానంగా, నిదానంగా, వదానంగా, వరదానంగా, వీరదానంగా, వీణాదానంగా నడచే వితరణ
ప్రతి గ్రామంలోను విద్యా వైద్య జల గృహ వస్త్ర దానాలు అన్నగా అన్నదానం అందించే పర్తినాధునికి ప్రణామం.

క్రమ సంఖ్య : 210 ధారావాహిక సంఖ్య : 7464

వ్యర్థరాద్ధాంతం, వృద్ధరాద్ధాంతం, వృద్ధిరాద్ధాంతంగా రూపాంతరం చెంది
సమృద్ధిరాద్ధాంతమై అదే సిద్ధాంతంగా స్థిరపడిపోయేవారిగా
రాద్ధాంత కర్తలు ఊగిపోతూ ఊగిపోతూ సాగిపోతుంటారు
మరి సత్యసాయి ఏ రాద్ధాంతాలు, రాద్ధాంత సిద్ధాంతాలు లేకుండా
శుద్ధాంత:పురసిద్ధాంతంగా ఏకచత్రాధిపత్యం సాగిస్తూ
ఆ అధ్యాత్మికమే అంతిమ సిద్ధాంతంగా అంతర్గత సిద్ధాంతంగా సాయి సాగిపోతున్నారు.



క్రమ సంఖ్య : 211 ధారావాహిక సంఖ్య : 7465

బృందావనమందరిది గోవిందుడు అందరివాడు అన్నారు, మరి మన సాయి బాలుడు
అందని వాడనలేదు అందాలవాడు, ఆనందాల బాలుడు
వాడే రేపల్లెబాలుడు ఏపల్లెలోనైనా ఉన్న బాలుడు
అని విన్నబాలుడు విన్నాణపు బాలుడు ఎన్నడూ లేని బాలుడు
సత్యసాయి బాలుడు మహిమలున్న బాలుడు, మమతలెరిగిన బాలుడు
మతములు అలనాడు లేని బాలుడు నేడున్న మన బాబాలా అవి అక్కరలేని బాలుడు. *

క్రమ సంఖ్య : 212 ధారావాహిక సంఖ్య : 7466

* సాయికి భక్తులు భక్తితో ప్రతి రోజు ద్విసంధ్యలు ఇస్తారు హారతి
అది హారతి మంగళ హారతి మంచి హారతి
అది భారతి ధరిత్రి మెచ్చిన అత్యుత్తమ పుత్రుడు సాయికి హారతి *
ఆరతి ఆ రతికి నిరతిగా స్వీకృతికి ప్రకృతికి ప్రసాదంగా సాగుతోంది ఆ హారతి.

క్రమ సంఖ్య : 213 ధారావాహిక సంఖ్య : 7467

నాస్తికంకు వాస్తవంగా వాస్తవాధీనరేఖను సృష్టించి
దాన్ని ఆస్తికంగా ఆవిర్భవింపచేసి నాస్తికాన్ని
ఓ కుబుసం చేసి తొలగించినా ఆస్తికం చెక్కు చెదరక
తన అసలు స్వరూపాన్ని, స్వభావాన్ని మార్చుకోక అలా అని మూర్ఛపోక
కుబుసంకు చుబుకం అందించి ముద్దిడి ముముక్షంగా ఆస్తికాన్ని ఆదరించే ఉద్దేశ్యంతో
ఉద్దీప్తంగా ఉత్తమంగా ఉత్త వ్యవస్థగాగాక ఉర్వికి గర్వకారణంగా సాయి సాగిస్తున్నారు.

క్రమ సంఖ్య : 214 ధారావాహిక సంఖ్య : 7468

సౌధం, సౌధం సౌధాలు సౌశీల్యాలుగా గాక సౌమనస్యాలుగాను గాక
మేధం నరమేదంలకు నిలయాలుగా, వలయాలుగా, విలయాలుగా
విలసిల్లుతున్నాయేగాని
సౌధ సౌందర్యాలు అది హర్మ్యమైనంత మాత్రాన రాదని సౌధం ఆ
విధం కన్న కుటీరమైనా కుటిలం, జటిలం కారు మేఘం కాకున్నా
అది సాయి సాహిత్య వచన గేయంలా సౌమ్యం అర్థమయ్యేలా పద్యం
శ్లోకంలా లేకున్నా మంచిదనేది నా అభిప్రాయం అదే నా
అభిమాన ధ్యేయం.

క్రమ సంఖ్య : 215 ధారావాహిక సంఖ్య : 7469

సాగించు సోదరా! సాగించు సాయి సాహిత్యాన్ని సానబట్టి సోనలూరే
విధంగా సాధించు
అని ఆకాశవాణి అశరీరవాణి వాణిజ్య పరంగా కాదు వాణి వాత్సల్య
పరంగా సాగించమని
వేణిని ఆరబెట్టుకొంటూ వాణి అదే విధంగా నేనున్నూ సాగిస్తున్న సాయి
సాహిత్యాన్ని సువాసనల మయంగా
నా వాణిని ఆకాశవాణిలాను అవకాశవాణిలానుగాక ఆత్మీయవాణిగా
ఆధ్యాత్మికవాణిగా ఆనందంగా అందిస్తోంది ఆపై ఆనందిస్తోంది.

క్రమ సంఖ్య : 216 ధారావాహిక సంఖ్య : 7470

* విద్యాభ్యాసము చేయలేదు కాని విద్య అబ్బినది
విలువిద్య నేర్వలేదు కాని విలువైన ఆ విద్యకాని విద్య వచ్చినది
విశాల ప్రపంచాన్ని తిలకించలేదు విశాల యోచనతో విశ్వాన్ని తిలకించ
కలిగాను
విశృంఖలంగా వివరణగా సాయిని గూర్చి తెలుసుకోలేదు అయినా
సాయిని గూర్చి వేల సంఖ్యలో లిఖిస్తున్నా ఇది సాయి లీల.

క్రమ సంఖ్య : 217 ధారావాహిక సంఖ్య : 7471

* సాయి ముఖము ముముక్షం ముద్రింపబడినటుల ద్యోతకమయ్యే ముఖము
సాయి ముఖము సాయి సముఖము అది సాహిత్య సాంద్రత
గలముఖము
సాయి ముఖము ప్రముఖము పవిత్రముఖము, పావన ముఖము
సాయి ముఖము ముత్యం ఆణిముత్యంలకు ఆలవాలముఖము
పారిజాతముఖము.



క్రమ సంఖ్య : 218 ధారావాహిక సంఖ్య : 7472

ప్రొద్దున్న దున్నను, మధ్యాహ్నం ఎద్దును, సాయంత్రం సాధువైన గోవును
రాత్రి, ప్రొద్దున్న, మధ్యాహ్న కష్టాల ఫలితమైన పాలు మురిపాలుగా
గోక్షీరములు గ్రోలి గ్రోలి వాలి వాలి సోలి సోలి డస్సి తలవాల్చిన వేళ
స్వప్నమున సాయి సాక్షాత్కరించి తరింప చేస్తుంటారు సతతం.

క్రమ సంఖ్య : 219 ధారావాహిక సంఖ్య : 7473

సత్యసాయి సుకుమారుడు “సు” కుమారుడు
సత్యసాయి అవయవములు, సాయి మనసు సుకుమారము
సత్యసాయి వారి తల్లిదండ్రులకు సుకుమారుడు, ఉత్తమ పుత్రుడు
సత్యసాయి వ్యవహారములు పూలహారముగా సుకుమారము
సత్యసాయి మమతలు సుకుమారము అవి సుకుమారము
సత్యసాయి మహిమలు మానవత్వాలు ఆయన తత్వాలు సుకుమారము.

క్రమ సంఖ్య : 220 ధారావాహిక సంఖ్య : 7474

* సాయి మమతల మనోహరుడు, మహిమల మానవుడు
సాయి సమతల సత్తముడు, ఉత్తముడు, ఉత్తమోత్తముడు
సాయి స్నేహశీలుడు, వితరణశీలుడు, వివేకశీలుడు
సాయి ఆధ్యాత్మిక అవతరణుడు, అద్భుతాలవీరుడు, అవతారాల శూరుడు.

క్రమ సంఖ్య : 221 ధారావాహిక సంఖ్య : 7475

సాయి పదాల ప్రతిపత్తి పదాల ఉత్పత్తి ఆ పదాల పదోత్పత్తి
సాయి సంస్థానంలో సంతానోత్పత్తిలా పద ఉత్పత్తి పరుగులు పెట్టిస్తే
సాయి ఆశ్రమంలో పెత్తనం నీవే నెరపవచ్చు ఆధ్యాత్మికం గరపవచ్చు
సాయి సంస్థాగతం గుత్తకు తీసుకొని నీ సత్తా చూపకున్న అటనీవు
పత్తా లేకుండా పోతావు.

క్రమ సంఖ్య : 222 ధారావాహిక సంఖ్య : 7476

సాయి నీవు అతీతుడవైతే ఆ తీతువు తీసికట్టే నీ ముందు దాని అటకట్టే
కట్టెదుటనున్నా తీతువు నీ ఆధ్యాత్మిక సేతువు దాటి రాలేదు వచ్చినా
తిరిగి పోలేదు
తీతువుకు సేతువుకు లెక్కచేయక సాయిరాముడు కోతులు లేకున్నా
ఆధ్యాత్మిక కోతలు కోయక అకలంక ఆ లంకను అలంకరిస్తారు
ఆప్యాయతల కాయలే కోస్తారు, ఆత్మీయతే పిల్లకాయలకు పంచుతారు
పర్తిప్రభువులు.

క్రమ సంఖ్య : 223 ధారావాహిక సంఖ్య : 7477

* పర్తిలో ప్రతి వత్సరం దంపతులే స్థపతులై స్థితిపతులై
పర్తినాధునికి పాదపూజ జరపటం అదిన్నీ స్వర్ణ, రజత పాదుకలు
పాదుకొల్పి
పర్తిలో ఆ దినం వేదపఠనం పఠిస్తుండగ స్వామి
పర్తి ప్రశాంతి నిలయప్రాంగణంలో దంపతుల మధ్య తిరుగాడుతూ
పర్తి ప్రభు అక్షయంగా అక్షతలు వారిపై చల్లుతూ చల్లగుండమని
మనసున ఆశీర్వదిస్తూండగ
పర్తిలో ఆ దినం సత్యసాయి నిర్వహించిన ఆ యజ్ఞం నభూతో
నభవిష్యత్‌గా సాగింది
పర్తి ప్రాంగణంలో ఆ క్షణం ఆకసాన వెలసిన సప్తవర్ణముల హరివిల్లు
పర్తికి దిగివచ్చి తన శోభను ఆ ప్రాంగణంలో వెదజల్లవెలసెనా అన్నట్టున్నది.

క్రమ సంఖ్య : 224 ధారావాహిక సంఖ్య : 7478

* మోహం వ్యామోహం సాయి ఎడ సాయి సాహిత్యం ఎడ
మోహనరాగ పదాలు పల్లవులు ఒసగి, పాసగింప చేస్తున్నారు సాయి
మోహన రూపం సమ్మోహన సరిగమ పదాల పరవశం సాయి
ఇస్తుండగ
మోహనుడు సాయి నా చెంతనుండగ పద పస్తులేల నాకు?
మోహన మనసుగల మాధవుడు, ఆయన మమతలు మోహనం
మోక్షము నా పదాల ద్వారా పొందాలని తాపత్రయపడు
నాకు సాయి చేయూత మెండుగ, దండిగ ఉన్నది.



క్రమ సంఖ్య : 225 ధారావాహిక సంఖ్య : 7479

సాయిపై నే పలికే పలుకులు పసిడి పలుకులు, పన్నీటి జల్లులు
అవి సువాసనల గంధపు గ్రంధపు ప్రబంధపు పరువపు పలుకులు
ఆ పలుకులు పావన పవన పనసతోనల తీపితో రంగవల్లులై పర్తి
ప్రాంగణంలో పరిఢవిల్లుతున్నాయి
అవే పలుకులు సాయి సమక్షంలో నిత్యనృత్యం, నిత్యకృత్యం నృత్యంగా
కృత కృత్యంగా చేస్తుంటాయి.

క్రమ సంఖ్య : 226 ధారావాహిక సంఖ్య : 7480

* శూలం త్రిశూలం దూలం దుకూలం మూలం, సమూలం
శివుని ఆయుధం శూలం దానికి మరోపేరు త్రిశూలం
గృహానికి మూలం దూలం గృహస్తుకు ముఖ్యమైనది దుకూలం
(తెల్లనివస్త్రం)
సాయికి మూలం మమతలు, మహిమలు ఆయనకు సర్వం ప్రేమలు
ఆధ్యాత్మికాలే సమూలం.

క్రమ సంఖ్య : 227 ధారావాహిక సంఖ్య : 7481

* సాయి ఒక సుమంకు సుమం ఆయనకు నే చెల్లిస్తున్న రుసుము ఓ
అక్షర కుసుమం
ఆ సుమం మందారం, మకరందం, మంజీరం, మనోహరం
ఆయన మమకారం, మాతృ ఆకారం, మాన్య ఆకారం మాధవాకారం
ఆయన కుబుసం విడిచిన పన్నగం ఆయనకు లేదు ఏ పన్నాగం వారిది
పుణ్యచరితం పునీతచరితం.

క్రమ సంఖ్య : 228 ధారావాహిక సంఖ్య : 7482

* వెన్నెల ఎక్కడైనా ఎన్నడైనా చల్లదనాన్నే ఇస్తుంది
వెలలేని సత్యసాయి ఎక్కడున్నా ఏంచేస్తున్నా తనభక్తులకు ఇచ్చేది
వెరువక మరువక మమతలు చల్లదనాన్ని అందిస్తుంటారు ఆపై
ఆదరిస్తుంటారు
వెతలు, గతాలు చేసి జీవితాలు, స్వగతాలుగా బాగుచేస్తుంటారు బాబా.

క్రమ సంఖ్య : 229 ధారావాహిక సంఖ్య : 7483

నాతి, నీతి, రీతి, భీతి, చాతి, కోతి, జ్యోతి, రాతి, స్థితి
మతి, ప్రతి, ప్రీతి, రతి, మితి, బాతి, కృతి, భృతి, నేతి
ఖ్యాతి, అతి, స్తుతి, గోతి, భూతి, భ్రాంతి, పతి, సతి, జాతి
మూతి, క్షితి, యతి, ధృతి, చ్యుతి, క్రాంతి, స్మృతి, గతి, ఈతి
ఈ రెండక్షరాలలో అంతిమ అక్షరం “తి” అంత్యప్రాసగా
ప్రాచుర్యం పొంది, ‘సత్య’ రెండక్షరాలుగా నిలచియుండగా
సాయి నామాలలోని సత్య, సాయి, రామ, బాబా అన్నిట ఉన్నవి
రెండక్షరాలే

రండి సుజనులారా! సురకుమారుల్లారా! సుధీరులారా! సుమధుర
వీరులారా!

కాలక్షేపానికి కాదు నిక్షేపంలాంటి నిక్షిప్తమైన భక్తి భాండం బాబా
సాయి నామార్థం విష్ణువు సత్యనామార్థం సత్యమైన సత్యనారాయణుడు బాబా
ఇక సాయి రాముడు అనగ విష్ణువు సాయిరామునిగ అవతరించెనని అర్థం.

క్రమ సంఖ్య : 230 ధారావాహిక సంఖ్య : 7484

సాయి సడలరు, వడలరు సర్వుల సేవల నుండి
సాయి వెరువరు, మరువరు, ముముక్ష సంప్రాప్తికోసం సాగించె సమరం
సాయి సర్వ సమర్థులు పర్వతమంత పట్టుకలవారు అని అది
కాన్పింపనీయరు

సాయి అందరి క్షేమం కోసం తాను క్షామం భరించియైనా అది
క్షారమైనా క్షీరమైనా ఒకేరకంగా భావిస్తారు బాబా.

క్రమ సంఖ్య : 231 ధారావాహిక సంఖ్య : 7485

సాయి సుధామాధురిలోని పదాలను పాటలుగా మార్చి పాడితే ఎవరైనా
రాళ్లు సైతం కరగకుండునా! కదలకుండునా! అరగకుండునా!
కాని నా పదాలు అరగవు, కరగవు, అవి పూస్తాయి, పూలు విరగబూస్తాయి
ఆ పూలే కాయలై కాయాల గాయాలు మాని మనసును చల్లబరుస్తాయి.

క్రమ సంఖ్య : 232 ధారావాహిక సంఖ్య : 7486

వారసుడు వాసుదేవుని వారసుడా! వాస్తవానికి వారసుడా!
వైదికానికి వారసుడా! వైకుంఠునికి వారసుడా! సాకేతరాముని వారసుడా!
వైవశ్వమనువుకు వారసుడా! వైశంపాయుని వారసుడా! భువి దివుల
వాస్తవాధీన రేఖకు వారసుడా!

వానరజన్మకు వారసుడా! మహిమలకు, మమతలకు వారసుడా!
పర్తిపురికి వారసుడా! సత్యసాయి ఎవరికి వారసుడు?



క్రమ సంఖ్య : 233 ధారావాహిక సంఖ్య : 7487

పిలువకురా! రా రాయని రామా! రేయంబవళ్లు
నీకది న్యాయమా! నిదుర లేనీకుండా, రానీకుండా
పిలువకురా! నీ ప్రేమలు పంచ నీపంచకు నే నరుదెంచిన వేళ అవి
పంచరా! పెంచారా!

అంతియ కాని వింత వింత అనుభూతులు చూపి చూపరుల సైతం
ఆశ్చర్య చకితులను చేసి వారున్నూ చతికిలబడేలా చేస్తున్నావు
అందుకే అంటున్నా నీవు అభిమానంతోనే అలా చేస్తున్నావని అర్థం
చేసుకోగలను

అయినా ఆరోగ్యరిత్యా ఇకనైనా నను నీ నీడను వీడ అనుమతించ
అర్థిస్తున్నా!

ఇకనైనా స్వామీ నా పలుకులు విని నీ పిలుపులు ఆపమని నీవేమి
అనుకోకుంటే అది ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 234 ధారావాహిక సంఖ్య : 7488

బాబా నీవు సుఖుడవు, సముఖుడవు, సుముఖుడవు, ఎన్నడూ కావు
విముఖుడవు

బాబా బహుముఖ ప్రజ్ఞల భగవానుడు ఎన్నడు నాకు కాదు విముఖుడు
బాబా భానుడు ఆధ్యాత్మిక భానుడు, బీరములు పలుకని ధీరుడు
బాబా దైవాంశ సంభూతుడు, శంభుడు, విష్ణువు, బ్రహ్మ భక్తులకు
బ్రహ్మాస్త్రంలాటి వాడు బాబా!

క్రమ సంఖ్య : 235 ధారావాహిక సంఖ్య : 7489

* సాయికి మమత, మహిమ మహామహా అక్షయ అమ్ములపొది
సాయి నుండి అది ఎవరూ అమ్మలేని అమ్మకానికి రాని కాని
అమ్ములపొది

సాయి నాకున్నూ ఒసగె ఒక అక్షయ అక్షరాల అక్షరాల అమ్ములపొది
సాయి సాయములకు అది అక్కరకు వచ్చే లక్ష్య నిధి ఆ అపురూప
అమ్ములపొది

సాయికి ఆ పొది ఆదరించే ఆప్యాయతల అద్వితీయ ఆశీర్వాదాలపొది
సాయిని ఆదరించి అవదరింపచేసేది అమృతం పగిది ప్రాణాలు పోసేది
ఆ అమ్ములపొది.

క్రమ సంఖ్య : 236 ధారావాహిక సంఖ్య : 7490

* సాయి పదాలు నాకు, వారి పాదాలు వేదాలు పారిజాతాలు
సాయి పదాలతో నా జాతకాలు మారిపోయి పాతకాలు పారిపోయాయి
సాయి పదాలతో ఆ పలుకులలో పల్లవులు పల్లవింపబడి నను
తల్లకిందులు చేయక
సాయి పదాలే ప్రాణప్రదాలుగా తక్కినవి తృణప్రాయాలుగా సాగుతున్నవాణ్ణి.

క్రమ సంఖ్య : 237 ధారావాహిక సంఖ్య : 7491

సాయి ఆధ్యాత్మికాన్ని ఆలపించ ఆయత్తమైన వేళ
సాయి అందుకు సమాయత్తమైన వేళ ఆ పాటలకు పక్కవాయిద్యం
సాయి అసలు పాటకుడు, ముఖ్యపాటకుడైన వేళ ఆయన పాదానికి
అందెను నేను
సాయి పాటలకు పల్లవిగా పల్లవించే ఉల్లముగలవాణ్ణి నేను
సాయి పాటలకు తాళము, లయలు సమకూర్చుకొనువేళ నే వాటికి
ఊపిరిగా ఉంటాను
సాయి పాటలే నాకు ప్రాణము ప్రాణప్రదము ప్రణవ పదము పరిణయ ప్రదము.

క్రమ సంఖ్య : 238 ధారావాహిక సంఖ్య : 7492

* రాహు కేతువులైనా, రాయిరష్టైనా మండ్రకష్టైనా సాయిని ఏమీ చేయలేవు
రాముని, సాయిరాముని రాక్షసులైనా, రాక్షసులలాటి మనుషులైనా
చేయలేరేమి
రాజ్యాలున్నా లేకున్నా సాయిరాముడు రాజు, ఆధ్యాత్మిక రాజు మమతల మారాజు
రాముడు, రహీము, రాబర్టు, ఏసు, ఈశుడు, అల్లాలు సాయికి సమమైన
రసగుల్లాలే రసరమ్యాలే.

క్రమ సంఖ్య : 239 ధారావాహిక సంఖ్య : 7493

రాహువు బాహువుల బంధించలేదు బాబాను ఆయన ఆధ్యాత్మిక భాగ్యాన్ని
కేతువు తీతువై హేతువు అందుకు ఏమైనా అది సేతువైనా, ద్వేషమైనా
దోషమైనా
ప్రీతినైనా ప్రేతము కానీయలేరు ఎవరూ ఎందునా! ఎక్కడా!
కోపగించినా ఆ ప్రాపకము పెంచినా వంచనకు పాల్పడినా
మించినదేమీ లేదు సాయికి.



క్రమ సంఖ్య : 240 ధారావాహిక సంఖ్య : 7494

* సాయి వృద్ధుడే కాని ఆధ్యాత్మికంలో కురువృద్ధుడు
సాయి సమక్షం సర్వ సత్య ధర్మప్రేమల వృక్షఫలాలు లభించే తావు అది పర్తి
సాయిని ఆశ్రయిస్తే ఆయన ఆదరణ తప్పక లభిస్తుంది
సాయిని సాకితే ఆయనను వదలని మమతల్లా పరిమళం పూవును
పరిభ్రమించినరీతి ఆ నీతి సాయి మనల సాకుతారు.

క్రమ సంఖ్య : 241 ధారావాహిక సంఖ్య : 7495

* సాయి మనమన మనుగడలకు కల్పిస్తారు అర్థం
సాయిని నిలువునా నమ్మని వారికి కలుగు అనర్థం
సాయి సాహిత్యంకు నా కనులు వీక్షిస్తుంటాయి పరిశీలనార్థం
సాయి సత్యవ్రతానికి నిత్యనీరాజనంకు ఆ శేష్టలే ప్రామాణికార్థం
సాయి చేయు సర్వక్రియల అర్థం ఎందరికి తెలుసు ఆ పరమార్థం
సాయి పరుల ఎడ పాటించే ధర్మం సుమసమం అది పవిత్ర తులసీ తీర్థం.

క్రమ సంఖ్య : 242 ధారావాహిక సంఖ్య : 7496

* మితిమీరని ఋతుపవనం, గతి తప్పని గ్రహం
రతి లేని మన్మధునిలా జ్వాలలేని హారతిలా గాక
సృతి లేని వీణ, మతిలేని మమతలాగాక మమతకే మమతలు మప్పే సాయి
స్వాతి చినుకులా స్వచ్ఛము నిశ్చలము, నిర్మమతలే ఆయన వ్యాపకం
అందరికదే జ్ఞాపకం
సతిలేని శివుడు, తావిలేని పూవు, మేఘము లేని వర్షంలాగాక
కృతి కాని కావ్యంలా ఆకృతిలేని మనసులా బంధం లేని ప్రబంధంలా
నీతిలేని నీతి వాఖ్యంలా జాగృతి లేని జాతిలాగాక
ప్రతి మహిమ సాయి చిద్విలాసానికి ప్రతీక పరమగీత భగవద్గీత సాయి
సాయి మమత, మహిమ.

క్రమ సంఖ్య : 243 ధారావాహిక సంఖ్య : 7497

సాయి తన జీవిత కాలంలో అద్భుతాలకు ఎక్కువ కాలం గడపెనా?
సాయి ఆధ్యాత్మికానికి ఎక్కువ కాలం గడపెనా? అన్నది ఎవరైనా ప్రశ్నిస్తే
సాయి ఖచ్చితంగా ఆధ్యాత్మికానికే అధిక భాగం హెచ్చించెనన్నది నిజం
అది ఆయన నైజం
సాయి సాగించిన సాగించబోయే కాలపు కొలతలు అందున లేవేవిధ
కలతలు కల్లలు
సాయికి అద్భుతం ఆధ్యాత్మికం పంచటానికి ఎల్లలు లేవు ఎల్లకాలం అవి
సాయికి వల్లమాలినవి కావు వలపు కలలై వైదిక వేదికలై ఆధ్యాత్మికం
అద్భుతాలు కలగలుపై కవలలై ఒకే రూపంగా రూపుదిద్దుకొన్నాయి.

క్రమ సంఖ్య : 244 ధారావాహిక సంఖ్య : 7498

సాయి గూర్చి ఉద్ధృతంగా ఉపన్యాసములిడు ఉపాసకులు ఉన్నారు కాని
సాయి గూర్చి నా ఉపన్యాసము, ఉపవాసము చేయువానిగ చప్పగ,
ఉప్పగ నప్పని విధంగా ఉంటుందికాని
సాయి ఉపన్యాసము చేయుమన్న వేళ ఉపాహారముగ కొద్దిగా
చెప్పగలను కాని
సాయి సాహిత్యమైనచో అనవరతం అనర్గళంగా వేలకు వేలు పాటలు
లిఖించగలను, శ్లాఘించగలను, విశేష వివరణలతో
విశ్లేషించగలను.

క్రమ సంఖ్య : 245 ధారావాహిక సంఖ్య : 7499

*సాయి ఆధ్యాత్మికం ద్వైతమా! అద్వైతమా! విశిష్టాద్వైతమా!
సాయి ఆధ్యాత్మికం అధ్వితీయమా! అద్భుతమా! అధ్వాన్నమా! పరమాన్నమా!
సాయి ఆధ్యాత్మికం ద్వైతాద్వైత విశిష్టాద్వైతాల మిళితం, సమ్మిళితం
సాయి ఆధ్యాత్మికం అధ్వితీయ అద్భుతాల పరమాన్న పరమోత్కృష్టాల
మృష్టాన్నం.

క్రమ సంఖ్య : 246 ధారావాహిక సంఖ్య : 7500

*ముద్దుముద్దుగా ముద్రణకు ముముక్షంగా ముదావహంగా మురిపెంగా
ముద్రణ సాయి సాహిత్య సముద్రణగా సముద్రముగా సుముద్రగా
మునులు ఘనులు సైతం సంతసించి ఆశీర్వదిస్తున్న ఆ తీరు
ముగ్ధమోహనంగా దుగ్ధరేపే విధంగా రేపు అనక ఇపుడే పఠించాలనే
విధంగా సాగుతోంది "సాయి సుధామాధురి".



క్రమ సంఖ్య : 247 ధారావాహిక సంఖ్య : 7501

*సాయిది వారసత్వమా? వాస్తవతత్వమా? వాస్తు తత్వమా? వానరత్వమా?
సాయిది వాస్తు శిల్ప తత్వమా? వాయునందనత్వమా? సాయి రామత్వమా?
సాయిది సోదరత్వమా? సాదర ఆహ్వానత్వమా? ఆధ్యాత్మిక ఆవాహనత్వమా?
సాయిది సంప్రదాయత్వమా? సోహం, పాహిమాం వెరశి అద్భుతాల
అమరత్వమా?

క్రమ సంఖ్య : 248 ధారావాహిక సంఖ్య : 7502

*సాయి ఆస్తిక, నాస్తికాల వాస్తవాధీనరేఖకు చెలియలి కట్ట
సాయి చెంతనున్నా, లేకున్నా చెలిమి చేయుటలో మౌనంగా మాలిమి
చేయుటలో దిట్ట
సాయి సాధారణ వ్యక్తిగా అగుపించినా ఆధ్యాత్మికానికి ఆయువు అల్లిన బుట్ట
సాయి సామర్థ్యంలో తగిన అపురూప ఆదిత్య ఆధ్యాత్మిక ఫలాలు తరుగక
నిల్వ ఉంచిన తట్ట.

క్రమ సంఖ్య : 249 ధారావాహిక సంఖ్య : 7503

*నా ఊహలు, ఊసు, ఊపిరి, నేడు, నిన్న ఎన్నటికి సాయియే
నా మనసు, మనువు, తనువు తరిస్తున్నాయి సాయితోనే
నా బుద్ధి ఎన్నడు బద్దకించదు సాయి పదాల అల్లికలో
నా సర్వం సాయి తక్కినన్నీ నాకు బద్ధ విరోధమే.

క్రమ సంఖ్య : 250 ధారావాహిక సంఖ్య : 7504

శాలిని నైమిశాలినిగా, నైమిశారణ్య పవిత్రతలకు ప్రతీక
శాలిని ప్రతి పవిత్రతలకు ప్రతీక ముఖ్యంగా పవిత్రతకు ప్రత్యేక ప్రతీక
శాలిని నిమీలిత నేత్రయైన వేళ సర్వ ఆధ్యాత్మికాలకు ఆలంబనగా ఆ యమ
శాలినికి సత్యసాయియే నిత్యసాయిగా సాక్షాత్కరిస్తారు అందుతోనే ఆమె
తరిస్తారు, ఆపైనే పతి శ్రీనివాసుని వరిస్తారు
శాలిని వివేక చూడామణి వినయ విదుషీమణి శాలిని విశాలినిని
నినదిస్తారు ఉత్తమ మరియు సత్తమ ఇల్లాలని
శాలినికి శీలం సౌశీల్యం అవి శీర్ణమేఖల సదృశం, శూలము త్రిశూలము
భగవాన్ సత్యసాయియే.

క్రమ సంఖ్య : 251 ధారావాహిక సంఖ్య : 7505

* శాలిని మానవతి, అభిమానవతి, రూపవతి, అపురూపవతి
శాలినికి క్షేమమే ఎరుకగాని క్షామం తెలీదు సంక్షేమమే కాని
శాలిని శారిక కాదు శారీరక శ్రావ్యమే కాదు కంఠశ్రావ్యం ఆమె సొత్తు
అన్నది ముక్త కంఠం
శాలిని విశాలిని విశాల హృదయ స్వరూపిణి శ్రీమతి శాలిని.

క్రమ సంఖ్య : 252 ధారావాహిక సంఖ్య : 7506

శాలిని యోగిని, ప్రయోగిని, ప్రయోజని, పరమ పూజిత
శాలిని హంస, పరమ హంస, నాస్తిక పరులకు పరమహింస
శాలినిని నియోగినిగా సాయి నియమించారు వినిమయగా తీర్చిదిద్దారు
శాలిని రాగమయి, అనురాగమయి, సరాగమయి సర్వం సాయిమయి శాలిని.

క్రమ సంఖ్య : 253 ధారావాహిక సంఖ్య : 7507

శాలినిని నిశాచారులైనా, సాయుధులైనా సాయిదయయున్నంత కాలం
ఆమెకు లేదేభయం
శాలినిని నిముషమైనా తలవకుండా ఉండలేరు మీ పతి శ్రీమాన్ శ్రీనివాస్
శాలినిని నిద్రాభయములు ఏమీచేయలేవు సాయి అభయమున్నంతకాలం
శాలినిని నిరీక్షించమని రక్షించుటలో సంరక్షించుటలో సాయి ఎన్నడూ
చేయలేదు.

క్రమ సంఖ్య : 254 ధారావాహిక సంఖ్య : 7508

శాలినికి కలిగినది కాదు దైవాంశ అది సాయి అంశ సాయముల అంశ
శాలినికి అది అంశముల వారి అంశకాదు ఆ అంశ ప్రశంశముల అంశ
కాదు
శాలినికి సాయి అంశ అది అంకుశ అంశగాని నిరంకుశ అంశ కాదు
శాలినికి సెలవు లేదు శ్రమించుటే సాయిని గూర్చి అదే ఆమెకు సెలవు
నెలవు.



క్రమ సంఖ్య : 255 ధారావాహిక సంఖ్య : 7509

* శాలిని అతిథి మర్యాదలో అతివాది, మతమర్యాదలో మితవాది
శాలిని సమాజసేవలో సమతావాది సంఘర్షణలకు ఆర్ష అభివాది
శాలిని విజయాలపై విజయ దరహాసవాదిలనే అపజయాలను ఎరుగని
అపవాది
శాలిని శీలానికి విలువనిచ్చే ప్రగతి శీలవాది, ప్రతివాదులకు అభయంకర
ప్రతివాది.

క్రమ సంఖ్య : 256 ధారావాహిక సంఖ్య : 7510

శాలినికి దేవుడు సాయి, పతిదేవుడు శ్రీనివాస్
శాలినికి దైనందిన కార్యక్రమాలు దైవం సాయికి, పతిదైవానికి సేవలు
చేయటమే
శాలినికి సాయి పురాణ పురాతన ఛాయాచిత్రాలతో పుస్తకం ముద్రించి
శాలిని మస్తకంలో తలుస్తున్న ఆ ఆ ఆశ అడియాస కానీకుండా శ్రమిస్తున్న
శాలినికి నా అభివందనం అందుకో అమ్మా శాలినీ!

క్రమ సంఖ్య : 257 ధారావాహిక సంఖ్య : 7511

శాలినీ నీ నీ మనసున మసలుతున్న సాయి అపూర్వ పాతప్రతుల
అన్వేషణలో
శాలిని భాగ్యనగరం అరుదెంచిన అరుదైన అవకాశాన్ని సధ్వినియోగం
చేసుకొన్న సాధ్వి
శాలినికి సాష్టాంగ పడవలె కాని వయస్సులో మీ కన్న పెద్దను కానీ ఆ
పని చేయలేక పోయాను
శాలిని మీ ముద్రణ, సముద్రణగా, సుముద్రణగా సముద్రమంత విశాల అగాధ
భావాలతో బాబాకు అంకితమిస్తున్న అతివ శాలినికి నా అభివాదం.

క్రమ సంఖ్య : 258 ధారావాహిక సంఖ్య : 7512

శాలినీ మీ గురించి నేనిన్ని గేయాలను వ్రాయుటలోని ఆంతర్యం
శాలినీ మీకు తెలియనిది కాదు ఏలనన రాముడున్న తావున
శాలినీ, హనుమ ఉండటం విధాయకం, విధి విధానం అలనాటి
అయోధ్యా రామునికి మారుతి బంటు
శాలినీ నీ భర్త శ్రీనివాసుడు నేటి సాయి రామునకు అత్యంత ఆప్తుడు
రామునికి ఆంజనేయునిలాగాక
శాలిని అట్టి శ్రీనివాసునికి అనుంగు అర్థాంగిగా వారికి సేవలందించటం
శాలిని పరోక్షంగా సాయిని సేవించటమే అందుకే నేనున్నూ సాయి
భక్తుణ్ణిగాన
శాలిని అట్టి సాయి భక్తునికి భార్యవై మీ కార్యాన్ని భర్త అడుగుజాడల్లో
నడచే ఇల్లాలైన మీకు
శాలినీ ఈ శాలినీ నవకం ప్రేమాభిమానాలతో సాయికి మరో మణిహారం
కావాలని ఆకాంక్షిస్తూ అందిస్తున్నా ఈచిరుగేయమాల
అందుకో అమ్మా శాలినీ!

క్రమ సంఖ్య : 259 ధారావాహిక సంఖ్య : 7513

*శాలిని కమ్మని కాపురము ఆధ్యాత్మిక గుడిగోపురము
శాలినికి కలసి వచ్చిన కాపురము ముముక్షపు మూపురము
శాలినికి పవిత్ర కాపురము పుట్టపర్తి సాయిరాముని పురము
శాలినికి క్షేమకర కాపురము పర్తియే అయోధ్యా రామపురము.

క్రమ సంఖ్య : 260 ధారావాహిక సంఖ్య : 7514

సాయి ఆధ్యాత్మిక తరువు, అత్తరవు, చిత్తరువు
సాయి ఆప్యాయతల కల్పతరువు కల్పకం దాకా అవి నిలచి యుంటాయి
సాయిమా సర్వసంగీత సాహిత్యవేత్తలకు నేత అందున పునీత
సాయి సాంగోపనిషత్‌ల సారాన్ని సర్వోపనిషత్‌ల సారాన్ని కాచి
వడబోసినవాడు.



క్రమ సంఖ్య : 261 ధారావాహిక సంఖ్య : 7515

*రారా! రారా! రారాజా! ఆధ్యాత్మిక సాయి రాజా! రారా
రారారా నా కాయమున పరకాయప్రవేశం చేసి
రారా! రావటానికి ఎందుకు సందియం నీ కాయము నుండి
రారా! రాజా! నా కాయమునకు వలసివచ్చి నీ "సాయి సుధామాధురి"
పద్దెనిమిది భాగాలు పూర్తి కావించవయా!

క్రమ సంఖ్య : 262 ధారావాహిక సంఖ్య : 7516

అమృతసర్‌లో స్వర్ణదేవాలయం, తిరుమలలో స్వర్ణశిఖరము
మరి పర్తిలో స్వర్ణ సువర్ణ శూర్ణం కరిగించి
సభా మండపమునకు ఉపరి అడుగు భాగాన స్వర్ణము స్వర్గాన్ని
తలపింప చేస్తుంది
కాని భక్తిలో క్రమశిక్షణలో ప్రశాంతి నిలయం నిశ్శబ్ధ అబ్ధి అదే లబ్ది
భక్తులకు పెన్నిధి.

క్రమ సంఖ్య : 263 ధారావాహిక సంఖ్య : 7517

*స్వప్నవాసనదత్త అన్నది కథా! నిజమా! అన్నది నాకైతే తెలీదు కాని
స్వప్నం నా స్వప్నం వాస్తవం చేశారు, చేస్తున్నారు నా సాయి
స్వప్నం స్వప్నం కారాదని స్వప్న వాసవదత్త కథలాగాక
స్వప్నం వాస్తవం అవ్వాలని సత్యసాయి అనుగ్రహించాలని ఆకాంక్షిస్తున్నా
స్వప్నం స్వచ్ఛందంగా మారి సచ్చరితమై స్వప్నం నిజముల సయ్యాట సాయి
స్వప్నం నిజముల సయ్యాట సాయి ఆటగా, పాటగా రూపాంతరంచెందుగాకా

క్రమ సంఖ్య : 264 ధారావాహిక సంఖ్య : 7518

*అమృతానికి తావి అబ్బితే ఔతుంది అది అపుడు సాయి
అమృతం ఘనీభవిస్తే అయిన సాయి రాయిగా మారినా కాదది అహల్య
అమృతం అసలే అది అమృతం దానికి ఏది అబ్బినా కాదదిసాయికి మించినది
అమృతం అనృతం కాదు సాయిలా సత్యమైనది, నిత్యమైనది
అమృత భాండం కాదెన్నటికి అభాండం అది సాయి అండంలో పొదిగినది
అమృతం దేవతల సొంతం కావచ్చు కాని ఆధ్యాత్మిక అమృతం సాయి
సొంతం ఆ ఆసొంతం.

క్రమ సంఖ్య : 265 ధారావాహిక సంఖ్య : 7519

* అద్భుతాలకు అర్థం సత్యసాయి, అద్భుతాలకు అనర్థం కానిది సాయి
అద్భుతం బద్ధుదం కానిది సాయి సమక్షం అది అక్షయం
అద్భుతాల వృక్షం సాయి ఆ ఫలాలరసాస్వాదన నా అదృష్టం
అద్భుతం అద్భుతం సాయి సర్వక్రియలు అద్భుతం అది అలా కలకాలం
సాగాలనేదే నా అభీష్టం
అద్భుతాల ఆవాహనం సాయి కాయం ఆ కాయం కాదు పరులకు
పరకాయ ప్రవేశం
అద్భుతం ఆ అద్భుతం సాయి సొంతం ఎవరు పట్టినా పంతం
పొందలేనిదా అద్భుతం.

క్రమ సంఖ్య : 266 ధారావాహిక సంఖ్య : 7520

* భ్రమ విభ్రమ, భ్రాంతి విభ్రాంతి బాబా బాబాయి భయం అభయం
భ్రమ లేదు, భ్రాంతి లేదు, భయం లేదు, బాబా బాబాయి నాకుండగ
భ్రమించ భ్రమరాన్ని కాను, సంభ్రమం సాయి సమక్షంలోనే పెరిగిపోయాయి
భ్రమలు పెరుగగా అవి భ్రమలుకావు నిజాలని, నైజాలని చాటి చూపారు
బాబా!

క్రమ సంఖ్య : 267 ధారావాహిక సంఖ్య :7521

* సాయి మేధావియా? మమతల మానవతావాదియా?
సాయి క్షేమ సమాచారాల సారథియా? అందున భక్తులకు వారధియా?
సాయి ఆస్తికానికి ఆస్తియా! నాస్తికానికి విరోధియా?
సాయి సామరస్యానికి గౌరవనీయ అతిథియా? కారుణ్యానికి
కమలాపతియా?
సాయి విరివి వితరణల ప్రసాదియా? పవిత్రతల పరమహంసయా?
సాయి సాపేక్ష అపేక్షల దయామయియా? సాధుజనుల రక్షణకు
సాయుధపాణియా?
సాయి సర్వమహిమలకు మాననీయవాదియా? మరియాదలకు
మాధవ నేతయా?
సాయి ఆధ్యాత్మిక స్థాపక, ప్రస్థావనీయయా? ప్రశస్థ పవిత్రతలకు ఆదియా?
పునాదియా?



క్రమ సంఖ్య : 268 ధారావాహిక సంఖ్య : 7522

సాయికి నఖము, ముఖము, నాకము నరకము, సముఖము,
సుముఖము, ప్రముఖము
సాయికి అన్నీ ఒక్కటే ఏ ఒక్కటీ కాదు ఆయనకు ప్రత్యేకము
సాయికి ఆధ్యాత్మికమే అత్యంత ప్రియము ప్రేమమయము
సాయికి భక్తులే భోజనము, భజనము, సర్వము సాయికి ప్రేమ ప్రేమ
ప్రేమ ప్రేమపాశ ఉపాసకుడు సాయి.

క్రమ సంఖ్య : 269 ధారావాహిక సంఖ్య : 7523

సాయి క్రియలకు సాక్ష్యములు లక్ష్యములే
సాయి అలక్ష్యము చేయరెన్నడూ! ఎందునా! ఎక్కడా!
సాయి తలపులన్నీ వలపులన్నీ ఆస్తికాన్ని అస్థిరత్వం నుండి
సాయి స్థిరత్వంకు వరుసగా వలస తీసుకొని వచ్చి దాన్ని దత్తత తీసుకొన్న
దయామయుడు సాయి.

క్రమ సంఖ్య : 270 ధారావాహిక సంఖ్య : 7524

రామాయణంలో రాముడు ఉన్నాడు, రావణుడు ఉన్నాడు
సీత ఉన్నది, మండోదరి ఉన్నది, శూర్పణఖ ఉన్నది
లక్ష్మణుడు ఉన్నాడు, విభీషణుడు, హనుమంతుడున్నాడు
మరి సాయి రామాయణంలో రామ, రావణులు లేరు, సీతా,
మండోదరులు లేరు
లక్ష్మణ, విభీషణులు లేరు, మరి ఎవరున్నారు? సాయికి హనుమలా,
లక్ష్మణునిలా నేనున్నాను
సాయి ఏకలవ్యుడు ఏకైక సేన అన్ని ఆయనకు ఆధ్యాత్మికం ప్రేమ, మమత
మహిమలే సర్వం.

క్రమ సంఖ్య : 271 ధారావాహిక సంఖ్య : 7525

సాయి సాహిత్యంకు పౌరోహిత్యం నెరపుతున్నవాణ్ణి
సాయి పద పౌరోహిత్యం, పాద పౌరోహిత్యం పురోభివృద్ధిలో నడుస్తోంది
సాయి సాహిత్యంకు సాయి సాంగత్యం సాంగ్యోపనిషత్‌లా సాగుతోంది
సాయి సాహిత్యానికి సాపత్యంలేని విధంగా సాఫల్యతలో నవరసాలు
జోడించి సాగించమని కరములు జోడించి అర్థిస్తున్నాను.

క్రమ సంఖ్య : 272 ధారావాహిక సంఖ్య : 7526

సాయి తలపులతో తలబడి పదాలు పొరబడకుండా
సాయి పాదాల తలనిడి ఆపై నిలబడి ఒకే ఒరవడిగా గాక వడివడిగా
సాయి గేయాలను వడలనీకుండా సడలనీకుండా సరిపడపదాలు
సాయి పాదాలపైబడిన నాకు పదాల పారవశ్యంతో ఆవశ్యంగా అమలు
జరుపుతుంటాను.

క్రమ సంఖ్య : 273 ధారావాహిక సంఖ్య : 7527

మనిషికి కట్టకడపటి వరకూ కలసివచ్చేది కట్టడాలే
మనిషికి కట్టుడు పళ్లైనా, అసలు పళ్లైనా, కాష్టం ఒకే రకంగా స్వీకరించిన
రీతి నీతి
మనిషి మనిషికి అందున బేదాలుండవు, ఏ విభేధాలు అక్కర లేదు
మనిషికాని మాధవుడైన సాయికి కాని కలకాలం ఉండేవి కట్టడాలే
అందుకే సాయి ఎన్నెన్నో స్థిరకట్టడాలు నిర్మిస్తున్నారు.

క్రమ సంఖ్య : 274 ధారావాహిక సంఖ్య : 7528

వయసు సడలెను ఒకింత ఒడలు సడలెను మరింత
మనసు మంచిగానే ఆలోచిస్తుంది, బుద్ధి బద్దకించటమూ లేదు
అయినా శరీరం సహకరించినా, సహకరించకపోయినా
సహధర్మచారిణి సహకరిస్తోంది
ఆమె వాత్సల్యం పుత్రులకు పుత్రికలకు మనుమలకు పంచుతున్నా
నాకున్నూ, నన్నున్నూ ఆదరణగా అన్నీ చేస్తూ మన్ననలందుకొంటున్న
మంచి మగువ
అందుకే నేను సాయి సాయముతో అష్టాదశ పర్వములు పర్తినాధుని
పేర పూర్తి చేయకలుగుతున్నా!



క్రమ సంఖ్య : 275 ధారావాహిక సంఖ్య : 7529

దివంగత పేరు సాయి పేరు ముందుకు వచ్చి వ్రాలరాదని
సాయి మ్రోల అది మోకరిల్లాలని మోమాటపడరాదని ఆరాటపడుతున్నా
సాయినాథా!
అమరంగా అమృతంగా కావాలని అనృతం అది కారాదని
సమకాలీనుడనే నేనైనా కులీనుడను అవలీలగా నా పంతం పండుగాక!

క్రమ సంఖ్య : 276 ధారావాహిక సంఖ్య : 7530

ఆధ్యాత్మికానికి జీవం పోయుటే అది కర్తవ్యం సాయికి
అది భక్తులకు పంచుటే ప్రథమకర్తవ్యము, కర్తృత్వం సాయికి
ఆ కర్తవ్యం కీర్తిగల కర్తవ్యం కర్తవ్యాలలో అది కలికితురాయి
కాని కాదది రాయి పరాయి అది గోసాయి సాయికి శ్రీకారపు హోయి
మమ మమకారపు మరకతపురాయి.

క్రమ సంఖ్య : 277 ధారావాహిక సంఖ్య : 7531

అయోధ్యకు ఆలంబన రాముడు శ్రీరాముడు దశరధరాముడు,
సీతారాముడు
పర్తికి ప్రభంజనం పర్తికి రక్తి, ముక్తి, భక్తి, యుక్తి అన్నీ సాయి రాముడు
అయోధ్యయైనా, అనంతపురమైనా, ఏ పురమైనా అది భక్తిపురమే
భక్తులకు ఆ కాపురము
రామునికి మిథిల మిధ్యకాకున్నా మధ్యలో వచ్చినది శ్రీరామునికి
అయోధ్యే అసలు జననం
కాని సాయిరామునికి సాయబడినది, సాష్టాంగపడేది పుట్టపర్తియే
సాయి రాముని సర్వలీలలకు ఆటపట్టు ఆయువుపట్టు పుట్టపర్తియే ఆ
పుట్టి మునిగినా! తేలినా!

క్రమ సంఖ్య : 278 ధారావాహిక సంఖ్య : 7532

* నిత్యసాయీ! ఆధ్యాత్మికంలో నీయంత నియంత నియమిత వింత ఎవరున్నారు?
సత్యసాయీ! ఆధ్యాత్మికంలో నీయంత నిమీలిత సమీకృత ఆకృతి ఎవరున్నారు?
సత్యసాయి! ఆధ్యాత్మికంలో నీయంత వారు ఆవులింతతోనే పేగులు
లెక్కించగలవారు ఎవరున్నారు?
సత్యసాయి! ఆధ్యాత్మికంలో నీయంత మమతలు, మహిమలు మహిలో
చూపగలవారెవరున్నారు?

క్రమ సంఖ్య : 279 ధారావాహిక సంఖ్య : 7533

* సాయి కథ సాయముల కథ, ఆ కథకు కథనం సాయియే సాయికి
సామ్రాజ్యం సాయుజ్యం అదే కథ
సాయి కథ కాదు పొడుపు కథ, పొదుపు కథ అది పొదిగిన కథ
సాయి కథ పొదుగు దగ్గర పిండిన పాలలా స్వచ్ఛమైన కథ
సాయి కథ కంచికి వెళ్లే కథ కాదు, కడకంటే కడలి ఉన్నంత కాలం
ఉన్నతంగా ఉర్విపై ఉండే కథ
సాయి కథ అది కథకాని కథ కందకంలా లోతైన కథ, నిభిడీకృత కథ
సాయి కథ కందుకంలా నేల తాకినా మరలా పైకి లేవకలిగిన రెక్కలున్న
కథ ముక్కలుకాని కథ ముక్కంటి కథ.

క్రమ సంఖ్య : 280 ధారావాహిక సంఖ్య : 7534

* సాయి సాహిత్య సంగ్రామం సాగిస్తున్నారు అది తన భక్తులకు బోధిస్తున్నారు
సాయి సాహిత్యంకు గ్రామం నుండి అరుదెంచి అరుదైన సాహిత్యాన్ని
అందిస్తున్నా
సాయి సాగించే ఆధ్యాత్మిక వైదిక సంగ్రామం ముందు నా సంగ్రామం
సగమైనా కాదు కనీసం ఒక శాతమైనా కాదు
సాయి సాగించే సర్వసంగ్రామాలు భారతజాతికి గర్వకారణాలే అవి జాతికి
వెలుగునిచ్చే కిరణాలే.

క్రమ సంఖ్య : 281 ధారావాహిక సంఖ్య : 7535

యవ్వనం ఎవ్వరి ఒక్కరి సొంతం కాదు అది అందరిని వదిలి వెళ్లేదే
కాని సాయి మహిమలు, మమతలు ఏ ఒక్కరికి రానివి లేనివి అవి
సొంతం సాయి సొంతం
సాయి పలుకుల లావణ్యం రాదెవరికి అవి తేనెల పలుకులు పలకమారిన
పలుకులు
సత్యసాయి నిత్యసాయి నిత్య ఆధ్యాత్మిక యోగి తపస్వి అది మారదెన్నటికి.



క్రమ సంఖ్య : 282 ధారావాహిక సంఖ్య : 7536

* కొందరి జాతకాలు పాతకాలుగా ఉంటాయి, అందరి జాతకాలు
ద్యోతకాలు సాయికి
కొంచెం కొంచెం ఇంకొంచెం మరికొంచెం మరియాదగా మనసాయి
సాగిస్తారు
కొంటె ఆలోచనలు కొంటెగుణాలు కొంటె చేష్టలు కొంటే రావు కొందరికి
వింటేనే తెలీవు
కొండంత ధైర్యంతో సాయి ఎంతో వ్యయ ప్రయాసలకొడ్డి పట్టుదలే
పెట్టుబడిగా కోటానుకోట్ల విలువగల కార్యాలు సాధిస్తున్నారు.

క్రమ సంఖ్య : 283 ధారావాహిక సంఖ్య : 7537

* రాముని స్మరణ అది నాకు దేవుని స్మరణ
సాయిరాముని స్మరణ స్మరణకే సంస్కరణ
రాముని స్మరణ శ్రీరాముని సంస్మరణ
సాయిరాముని స్మరణ సర్వదేవతల సంక్షిప్త సంస్మరణ.

క్రమ సంఖ్య : 284 ధారావాహిక సంఖ్య : 7538

* రాటు తేలాను నేనెంతో సాయి సాహిత్యంతో సాపత్యం లేని విధంగా
రాయి కాలేదు పరాయి కాలేదు పరకాయ ప్రవేశం చేశారు సాయి
రాగాలు సరాగాలు విరాగాలు కారాదని అవి వివిధ విధ విరి రాగాలు
కావాలని
రాగల కాలమే అది తేల్చి చెప్పవలసిన కాలం వేచి యుంటా ఆ కాలం
కోసం

క్రమ సంఖ్య : 285 ధారావాహిక సంఖ్య : 7539

* ప్రయాసలేని అది అక్కరలేని ప్రియపర్తి ప్రభూ ప్రియమార పిలువంగ
పలుకంగా ఏకంగ ఎన్నిమారులు?
ప్రతి పిలుపు మారుమ్రోగంగ ఆ పిలుపు గుడిగంటమ్రోతగా ఆమ్రేడిత
అవ్వంగ
ప్రతిహతంగ అప్రతిహతంగా సుప్రభాతంగా తెలుగు గంగ గోదావరి
పొంగుగా
ప్రగతి పిలుపులే సాహిత్య పిలుపులై వలపులై నా కనులు కలువలై కావ్యపు
నీరముకారంగ అవి వరదగా నీరదము లేని సారంగ సాగుతుంది.

క్రమ సంఖ్య : 286 ధారావాహిక సంఖ్య : 7540

స్వాతి చినుకు ముత్యమైనట్టు సాయి పలుకు నిత్యమై అలరారుతోంది
పుస్తకంలోను, మస్తకంలోను
రాను రాను అది కృతకృత్యమై నాకు సాయి సాహిత్యమై జన్మరాహిత్యమై
అందుకు ఏ ప్రత్యామ్నాయం లేక పరవశంగా నావశమైన
ఈ సాహిత్య కళకు కళతెచ్చి కళకళలాడేలా చేయ సాయపడవయా! సాయీ!

క్రమ సంఖ్య : 287 ధారావాహిక సంఖ్య : 7541

మనసా! వాచా! మనిషినైన నేను మాధవుడైన సాయికి మోకరిల్లుతున్నా
సాయి సాహిత్యానికి సాష్టాంగపడుతున్నా, సమస్యలు సావధానంగా
పరిష్కరిస్తున్నా
పర్తిప్రభు పదాల ప్రభంజనం అదో జలపాతం కాని అది అంతర్గతమే
కాని అంతిమం కాదు
ఆ ప్రభంజనం జలపాతం జనులకు కాన్పింపకుండా వహిస్తామౌనం అదే
అట రాజ్యమేలుతుంది మేలు కదా! అది అనుకొంటా!

క్రమ సంఖ్య : 288 ధారావాహిక సంఖ్య : 7542

ఎవరికైనా కాలము కలకాలం ఒకే కాలంగా ఉండదు
కల కలకాలంగా కొంత కాలం కాంచన కాలంగా మరికొంత కాలం
ఉంటుంది
కాని సాయికి పుష్కరకాల వయస్సు నుండి కాలం జయకాలంగా
జరుగుతూనే ఉంటుంది
జరగబోయే కాలం మరింత మహత్ కాలంగా సాగుతుంది కాని
కాలానుగుణ కాలంగా సాగదు, సాయి కాలంకు ఉండదు
సాయంకాలం, అది ఎన్నడూ సాయముల కాలమే.

క్రమ సంఖ్య : 289 ధారావాహిక సంఖ్య : 7543

దేవత కన్నా గ్రామదేవత ఎక్కువని భావించేవారికి
సింహం కన్నా గ్రామసింహం గొప్పది కాగలదా? అన్నది సమాధానం కాదుకదా!
సత్యసాయికన్నా ఇతర సాయిలు అధికులు కాగలరా!
దేవత, సింహములకన్నా గ్రామదేవత గ్రామసింహములు కావు కదా! గొప్పవి.



క్రమ సంఖ్య : 290 ధారావాహిక సంఖ్య : 7544

*స్వామికి స్వాగతం, స్వామికి సుస్వాగతం
సాయికి స్వస్వాగతం స్వయంభవ స్వాగతం
సామ్యవాద సాయి స్వామికి స్వాగతం సుస్వాగతం
సామికి నా ఆసామికి అసలు స్వాగతం స్వచ్ఛంద స్వాగతం.

క్రమ సంఖ్య : 291 ధారావాహిక సంఖ్య : 7545

నేరియైన శిక్ష నాకు విధించారు సాయి విధివంచితంగాగాక
విధించిన జీవితఖైదులో ఐదు పూర్ణవత్సరములు దొరలిపోయాయి
ఆరవ వత్సరం ఆరంభం అయిపోయి అంత్యంలో ఉన్నాను
ఆరవ ప్రాణం నాకు సాయి, అవసరప్రాణం నాకు సాయి, అపురూప
ప్రాణం నాకు సాయి
ఆ బందిఖానాకు ఏడు ఉక్కు ఊచలు అక్కరలేదు లేవు, రక్షకభటులు
లేరు
తాళం కప్పలు లేవు తాళుటను ఎరిగిన నేను ఆ తాళమును తీయు
బీగము ఒక్కసాయి ప్రేమయే.
ఈ లోకాన ఏ న్యాయస్థానానికి పోయినా, ఏ న్యాయవాది
న్యాయాధికారి సాయిని అన్యాయ వాది అనలేరు
అది నాకు తగిన శిక్షేయని ఈ యావజ్జీవ కారాగారం తప్పదని తప్పక
తీర్పునిస్తారు
నా తప్పిదాలకు క్షమాబిక్షపెట్టి ఈ జన్మాంతం వరకు వరమిచ్చి
వదలుతారేమో వేచి చూడాలి
చూసి చూసి వేసారిన నేను వద్దులే ఇంటికన్నా గుడి పదిలం అన్నట్టు
అలా విన్నట్టు
ఈ ఇలలోని ఈ ఇల్లుకన్నా సాయి విధించిన ఖైదు మేలని అదే నాకు
మేలిమి యని
మాలిమిగా మా సాయి సాయుజ్యం ఆ విధంగా నాకు లభింప
చేయగలరని ఆశిస్తూ ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 292 ధారావాహిక సంఖ్య : 7546

*భటులు బహువిధాలు భక్షక భటులు, రక్షకభటులు, యమభటులు,
దైవభటులు ఇలా ఇలా
భటులకు పటుత్వ తత్వం కావాలి అలసత్వం పనికిరాదు
భటుడు బాబా ఆధ్యాత్మిక భటుడు, ఆధ్యాత్మిక విధి విధానాల రక్షకభటుడు
భటుడు భక్తుల రక్షించే భక్తభటుడు భక్తులకు భుక్తి భక్తి పంచగల
సమర్థతగల సర్వసమర్థ భటుడు బాబా.

క్రమ సంఖ్య : 293 ధారావాహిక సంఖ్య : 7547

భూమికి గురుత్వాకర్షణ శక్తి యున్నట్టు
సాయికి భక్త జనాకర్షణ, భక్తి ఆకర్షణ అధికం
నాకున్నూ సాయి ఒక్కరే ఆకర్షణ సాయికి ఎందరో ఆకర్షణ
వెరశి సాయికి "సాయి సుధామాధురి" ఆకర్షణ
అదిఆగని సాగే ప్రకర్షణ ప్రకరణ, వ్యాకరణ
అది అతికిన అంత:కరణ, వింత ఆకర్షణ భూమ్యాకర్షణలా!

క్రమ సంఖ్య : 294 ధారావాహిక సంఖ్య : 7548

*నయనం సర్వేంద్రియాలలో ప్రధానం అన్నారు
నయనంలా నాకు నాయన అన్న అన్ని సాయియే
నయాగరా జలపాతంలా నా పదపాతం ఉరుకుటకు, పారుచుండుటకు
నయన ద్వయం విప్పారుటకు ఆ ద్వయం నిమీళితమైన వేళ
నయ రూపంగా సాయియే ఔతున్నారు, ప్రతీక్షించకుండా ప్రతీక్షణం
ప్రత్యక్షం
నయనాలు వినయాలై ఆ క్షణం సాయికి పలుకుతూ స్వాగతం పడతాయి
సాష్టాంగం.

క్రమ సంఖ్య : 295 ధారావాహిక సంఖ్య : 7549

* అమృతం చేదు అని అన్నారంటే అది కాదా! అన్యతం?
ఆలానే సాయికి మహిమలు, మమతలు లేవంటే, కావంటే అది కాదా
అన్యతం?
ఇలలో ఇనుడున్నంత కాలం ఆ మహిమలకు మమత లేదంటే అది కాదా!
అన్యతం?
ఈ కాలంలో మహిలో మహిమలకు, మమతకు మాత సాయిమా
కాదంటే అది కాదా! అన్యతం?

క్రమ సంఖ్య : 296 ధారావాహిక సంఖ్య : 7550

ఉర్విలో నాటకంలో మానవుడు మాధవుని పాత్ర పోషిస్తున్నాడు
ఊరిలో పుట్టపర్తి ఊరిలో ఉన్న మాధవుడు మానవపాత్ర పోషిస్తున్నాడు
ఋజువర్తనంలో ప్రవర్తనంలో భగవానుడుగా ఉన్నా మానవుడనని
చెప్పుకొంటున్నాడు సాయి
ఋతువు ఋతువుకు క్రతువుల్లాంటి క్రియలెన్నో చేసే సత్యసాయి ధన్యులు.



క్రమ సంఖ్య : 297 ధారావాహిక సంఖ్య : 7551

*ఉధృతిగా ఉప్పొంగిన గోదావరి పది దినాల్లోనే చప్పబడి పోతుంది
ఉధృతిగా ఉప్పొంగిన పర్తిప్రభు పదపొంగు పదిమాసాలైనా పది
సంవత్సరాలైనా తగ్గకుంటున్నది
ఉధృతంగా సాగుతున్న ఆ పద స్రవంతి పరమపదం నే చేరే వరకు
ఆగదనుకుంటున్నా
ఉధృతంగా ఉరుకులు పరుగులు పెడుతూ ఉర్విలో ఉత్తమ కావ్యంగా
సాయి సుధామాధురి రూపుదిద్దుకోవటం మదావహం.

క్రమ సంఖ్య : 298 ధారావాహిక సంఖ్య : 7552

పర్తిప్రభుపై నే లిఖించే పల్లవులన్నీ పల్లకీలో ఊరేగించవలసిన
ఉత్కృష్టమైనవే
కలవరపడ్డాను కలలోనివని ఈ పదాలు మస్తకం నుండి పుస్తకంలోనికి
వచ్చి చేరిన వేళ
ఇది కలకాదు కల్లకాదని ఇది ఇలయేయని తెలిసినవేళ ఆ భ్రమ విభ్రమ
తొలగిపోయింది
ఆపై ఆ భ్రమలు సంభవాలు సంక్షిప్తమైపోగా ఆ సంక్లిష్టం నుండి తేరుకొని
సాయి పదతేరులోనికి వెళ్లిపోయాను.

క్రమ సంఖ్య : 299 ధారావాహిక సంఖ్య : 7553

సాయికి శ్రేయోదాయకం విధాయకంగా విధివైదికంగా ఆధ్యాత్మికం
అమలు జరుపుతున్నారు
సాయికి శ్రేయోభిలాషులు భక్తులే భక్తులకు అసలు శ్రేయోభిలాషి సాయియే
సాయి సర్వులకు శ్రేయోభిలాషియే ఆయనది అదే అభిలాష ఆయనకదే
ఉబలాటం
సాయికి లేదు అందరికి సాయములు అందించుటలో మొగమాటం
అందున ఆయన మొనగాడు ఆయన మనవాడు.

క్రమ సంఖ్య : 300 ధారావాహిక సంఖ్య : 7554

ఏ నాటి రామాయణమో! ఈ నాటికి అది జీవిత నడవడికలకు నుడి కారంగా
ఓ ఓంకారంగా అది నేడు సాయి ఆకారంగా ఆవిర్భవించి అర్ఘ్యంకు
ప్రతిరూపంగా
అది నేడు సాయి రామాయణం కాగా! అందుకు ప్రత్యక్ష సాక్ష్యం సాయియే
అది అద్భుతాల సామరస్య సాయిరామాయణం సాదృశ్యం లేని ఈ
రామాయణ ఇలలోని నేటి పారాయణం.

క్రమ సంఖ్య : 301 ధారావాహిక సంఖ్య : 7555

* ఆత్మలన్ని పరమాత్మకు ప్రతిరూపాలే
ఆత్మకు అత్యున్నత స్థానం ప్రస్థానం పరమాత్మలో ఐక్యం
ఆత్మ ఆలింగనం కోసం అర్రులు చాస్తుంది పరమాత్మ పరిధిని చేరాలని
అనవరతం
ఆత్మ నేను పరమాత్మ సాయి ఆత్మ పరమాత్మల పరమార్థం ప్రత్యక్ష
పరోక్షాల పారవశ్యం
ఆత్మ అన్నిట అలక్ష్యం చేసినా పరమాత్మ వద్ద శిష్యరికం ఆత్మకు పరమావధి
ఆత్మనైన నేను నేనుగాక సాయి ప్రతిరూపంగా ప్రతిపదం ప్రతిపదార్థ
సహితంగా అందిస్తున్నా సాయికే.

క్రమ సంఖ్య : 302 ధారావాహిక సంఖ్య : 7556

* తగిన విధంగా సాయి పదపాయసం గ్రోలిన నా ఎద యమకంను
తమకంతోగాక
తమ తమ తరతమ బేదాలు తమతోగాక తరగతులవారీ తరువాయి
భాగాలను
తరుణంలో తరింపచేసి తమను నను వరింప చేసేలా సాయశక్తుల
యత్నిస్తానని
తస్మాత్ జాగ్రత్తగా నడుస్తున్న నా సాయిసుధామాధురి భాగాలన్నిటిని
పూర్తి చేసే శక్తిని నాకు ప్రసాదించమని సాయిని అర్థిస్తున్నా!



క్రమ సంఖ్య : 303 ధారావాహిక సంఖ్య : 7557

అద్వితీయ నవరత్న ఖచిత ఆభరణాలు పలు పర్యాయములు
సాయి సృష్టించి దయతో నాకొసగిన సన్నివేశాలు మరువలేను నేనెన్నటికి
అందుకు ప్రత్యామ్నాయం అనను కాని ఆ ఆ అలంబన కూడ కొంత
దోహదం చేసి యుండవచ్చు
అక్షర ఆభరణాలు బలే భరణాలుగా సాయికి వేలు వేలు సమకూర్చి
సమర్పించుకొన్నా.

క్రమ సంఖ్య : 304 ధారావాహిక సంఖ్య : 7558

వ 'సుధ'లో అమృతం దాగియున్న విధంగా
నారికేళంలో నీరున్నట్టు తెలియని వారికి తెలీనిరకంగా
రాతిలో కప్పున్నదన్న నమ్మలేని విధంగా, నూతిలో కప్పలా, గిరిగీసిన
హద్దులు కావు
సాయిలో మహిమలు, మమతలు మసలుతూ మాటున్నా! ఉన్నట్టు
తెలుసుకో!

క్రమ సంఖ్య : 305 ధారావాహిక సంఖ్య : 7559

భాగ్యాలు బహువిధాలు పురాలు, అంత:పురాలు, హర్మ్యాలు, వనాలు వగైరా
సంతానం, మంచి సంతానం అందం ఆరోగ్యం బుద్ధి కుశలత
పరోపకార బుద్ధి, పరకాయ ప్రవేశపు శుద్ధి, మమతలు, మహిమల రద్దీ
ఇవన్నీ సాయిలో పుష్కలం ఒక్క సంతానం తప్ప, తక్కిన అన్నియోగ
గుణాలు కలవారు సాయి మహరాజు.

క్రమ సంఖ్య : 306 ధారావాహిక సంఖ్య : 7560

* సాయి సాహస వీరుడు సహవాస వీరుడు
సాయి తెల్లారని రేయిలాటి వాడు కాదు, తెల్లారి పోయిన మానవుడు కాడు
సాయి తెల్లని వస్త్రంలాటివాడే కాని, నల్లని వస్త్రం, దస్త్రంలాటి వాడు కాడు
సాయి వేడెక్కిన వెన్నెలలాటి వాడు కాడు, చల్లని వెన్నెలలాటివాడు.

క్రమ సంఖ్య : 307 ధారావాహిక సంఖ్య : 7561

* అందమైన వారికేగాక అందవికారులకు అందమైన కలలు రావచ్చు
అంధులు సైతం అందమైన స్వప్నాలను కనవచ్చు, మధురమైనవాటిని
వినవచ్చు, తినవచ్చు
చదువు సంధ్యలు నాకు లేకున్నా నేనున్నూ చక్కని సాయి సాహిత్యాన్ని
చిక్కగా వ్రాయగలుగుటలో ఆశ్చర్యమేముంది ఇది ఆలోచించవలసిన
విషయం కాదా?
ఎందుకు ఆ ఆలోచనలు ఇవి సాయి నాకొసగిన, పొసగింప చేసిన వరం
ఆ వర వివరం కావలిస్తే అది నాకే ఎందుకు దఖల పరచారు సాయి అది
తన అకలంక భక్తులను ఆదుకొంటారనుటకు ప్రత్యక్ష ప్రధాన సాక్ష్యం
అరిషడ్ వర్గాలను జయించిన వారే యోగులు కానక్కర లేదు
సంసారం చేస్తూ యోగులుగా ఉన్నవారూ ఉన్నారు ఉన్నతంగా వెలిగి
పోతున్నవారు ఉన్నారు.

క్రమ సంఖ్య : 308 ధారావాహిక సంఖ్య : 7562

* ఉదయవేళ ఉదయించే ఊహలు ఊహాతీతంగా ఊరిస్తాయి అవి
అందరిని అలరిస్తాయి
ఉదయమే ఉర్వికి ఉపరితలం నుండి నా తలలోకి ఉక్తులు ఊరి జలంలా
వస్తుంటాయి
ఉదయాహారం నాకదే ప్రతి ఉదయం భుజించుటకు అందుబాటున
ఉంటుంది
ఉదయాస్తమయాలు రెండు ఉత్తమాలే అయినా ఉదయం ఉత్తమం
సత్తమం సాయి సాహిత్యానికి.

క్రమ సంఖ్య : 309 ధారావాహిక సంఖ్య : 7563

* ఏ నదికైనా, కాలువకైనా తనకున్న ఆయకట్టే ఆయువుపట్టు
ఏ సాములకైనా, బాబాలకైనా తమ తమ మహిమలు, మమతలే వారి
మనుగడకు మూల విరాట్టు
ఏ స్వాముల విషయం మాటెట్లున్నా సత్యసాయి మాత్రం అందున
అందరికి సామ్రాట్టు
ఏ విధ వివాదం లేక వివిధ విషయాల్లో వినమ్రత నమ్రతల్లో సాయిని
కాదన్నవారి ఆటకట్టు.



క్రమ సంఖ్య : 310 ధారావాహిక సంఖ్య : 7564

అండము, బ్రహ్మాండము, కాండము, కావ్యకాండము
అఖండము అండాండ బ్రహ్మాండములకెల్ల
అద్వితీయము సాయి సాహిత్య కావ్యకాండము
అపురూప స్వరూపము సాయి సుధామాధురి కావ్య ఖండము.

క్రమ సంఖ్య : 311 ధారావాహిక సంఖ్య : 7565

కావ్యము, సేవ్యము, సవ్యము, హవ్యము, భవ్యము, భావ్యము, నవ్యము
మధ్య 'వ్య' యములు నవకములై నవనాట్యం చేస్తున్న 'వ్య' సనముల
వ్యాపకంలాగాక
వ్యాపారంగాగాక వ్యావసాయకంగా సాయి సాయములు సాగుతున్న వేళ
'వ్య' య ప్రయాసల ప్రయాణం ప్రామాణికంగా సాక్షీగా సాగిపోతుంది
సాయిరామాయణం.

క్రమ సంఖ్య : 312 ధారావాహిక సంఖ్య : 7566

* వజ్రాల హారానికి వర్జాలు అక్కరలేదు దర్జాలే ముఖ్యం
పూలహారానికి దారం ముఖ్యం, సఖ్యం, ముఖ్యం, కాదు దూరం ముఖ్యం
సత్యసాయి సాయములకు సమయం ముఖ్యం సందర్భం అంతకన్నా
ముఖ్యం
సాయి చేయు విద్య, వైద్య, జలదానాలకు, వజ్రాలకన్న సాయి వజ్రసంకల్పం
ముఖ్యం.

క్రమ సంఖ్య : 313 ధారావాహిక సంఖ్య : 7567

* వందనం ఆధ్యాత్మికం సామ్రాట్ సాయికి వందనాలు
వంద వందనాలు వందనీయులైన సత్యసాయికి వందనాలు
వంద కాదు, వేయికాదు, లక్షకాదు, కోటి కాదు, శతకోటి వందనాలు
వందలు, వేలు సంఖ్య కాదు అది ఆత్మపరంగా అందించే ఆ పరమాత్మకు
సంఖ్యా రహిత వందనాలు.

క్రమ సంఖ్య : 314 ధారావాహిక సంఖ్య : 7568

పృథ్విపై దిక్కులు చూపేవారు సాయి, దిక్కు లేనివారికి సాయి దిక్కు
అనాదలకు ఆయన ఆత్మీయత ఆప్యాయత అవధులులేని విధంగా దక్కు
సాయి సాగిస్తున్నారు అవనియంతా ఎవనికి చేత కానంత ఆధ్యాత్మిక దుక్కు
ఆకాశంలో దిక్కులు తెలియాలంటే చుక్కలే చుక్కానిగా మనకు చిక్కు

క్రమ సంఖ్య : 315 ధారావాహిక సంఖ్య : 7569

ఆధ్యాత్మికాన్ని అత్యున్నతంగా అభ్యుదయంగా అభివృద్ధి పథంలో సాగిస్తున్న సాయి
ఆధ్యాత్మికానికి గల అవరోధాలను ఆ విరోదాలను విరోధులను అడ్డగించి
ఆ అడ్డు తొలగించి
ఆధ్యాత్మికానికి సహకరిస్తున్నారేకాని సంహరించుట లేదు
ఆధ్యాత్మికమే ఆయన్ను వరించి వివరించింది తన ఆత్మకథను సత్యసాయికి.

క్రమ సంఖ్య : 316 ధారావాహిక సంఖ్య : 7570

అవకాశం వచ్చినపుడల్లా ఆకాశయానం లోహవిహంగం అనగ
విమానంలో విరివిగా విహరించటం జరిగింది
మరి సముద్రయానం అనగ మునక ఎరుగని నౌకపై పయనించాలని
మనస్సు ఉవ్విళ్లూరగ వచ్చే మాసారంభంలో సింగపూరు నుండి రెండు,
మూడు దీవులను దర్శించగోరే నను దీవించమని
సాయిని ఆ అలలపై అలవోకగా దర్శించాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 317 ధారావాహిక సంఖ్య : 7571

ఆధ్యాత్మికంలో విశ్వవిజేత సాయి, విశ్వ నిజాయితి సాయి
ఆధ్యాత్మికానికి ఆలంబన అవలంబన అంబ "సాయిమా"
ఆధ్యాత్మికాన్ని ఆకాశం అంత ఎత్తుకు ఎత్తుకుపోయిన ఎత్తులెరుగని
విత్తు సాయి
ఆధ్యాత్మికమే ఆరాధ్యదైవం సత్యసాయికి అభ్యుదయము అభ్యాసము మన
సాయికి.



క్రమ సంఖ్య : 318 ధారావాహిక సంఖ్య : 7572

* ఆధ్యాత్మికాన్ని అద్దెకీయలేదు అద్దెకు తేనూ లేదు సాయి
ఆధ్యాత్మికానికి హత్తుకుపోయినవాడు ఆధ్యాత్మిక పొలంలో విత్తులు
చల్లినవాడు సాయి
ఆధ్యాత్మికాన్ని అంటిపెట్టుకొని అద్వైతపు అంటుకట్టుకొని సాగుతున్నవాడు
సాయి
ఆద్యాత్మికం ఆకాశం అంత ఎత్తుకు ఎదిగింపచేసి, పొదిగింపచేసి దాన్ని
సాకుతున్నవాడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 319 ధారావాహిక సంఖ్య : 7573

* సరస్వతి చేతులు చేతనాలు ఆ చేతులు కావు అచేతనాలు అవి అరచేతి
పద అమృతాలు
సరస్వతి చేతులు చేయవు మంతనాలు వాటి వాటి వంతులు మన
మన చేతులను చేయటమే శాశ్వతాలు
సరస్వతి చేతులు చేతనాలు స్వైరవిహారం చేయించుటే పదాలు ఆ
పదాల నుండి భావజాలాలు దీపావళి విష్ణుచక్రంలా రవ్వలు రాల్చు
సరస్వతి ఒసగిన ఆ భావాలు తల దాల్చుదును నేను ఆపై అవి కలం
ద్వారా అక్షరానికి రూపందిద్ది ప్రాణం పోస్తాను సాయి
సుధామాధురికి.

క్రమ సంఖ్య : 320 ధారావాహిక సంఖ్య : 7574

వాదనలొద్దు, వేదనలు లేవు ఆవేదనలు అసలే లేవు
ఆధ్యాత్మికాన్ని ఆవహించి పలికించి పరకాయ ప్రవేశం చేయించి
సాయి సాగించే సార్వత్రిక సాహిత్య సాధుత్వ ఆధ్యాత్మిక క్రియలు
సర్వత్రా అల్లుకొని జాబిల్లిలా అవనియంతా చల్లని వెన్నెలలు
వెలయింపచేస్తున్నారు.

క్రమ సంఖ్య : 321 ధారావాహిక సంఖ్య : 7575

* జలాల్లో జాహ్నవిజలాలు, హలాల్లో బలరాముని హలం
దండంలో సుడిగుండం రాముని కోదండం సాయిరాముని మహిమలు
మమతలు కోరిన దండం
వినాయకుని విరిదండం నయనాయకుల ప్రచండం
వాలముల్లో వాలి వానరవాలం, కరవాలంలో కల్కి భగవానుని కరవాలం
అవి అఖండం.

క్రమ సంఖ్య : 322 ధారావాహిక సంఖ్య : 7576

* సాయి సాహిత్యం వెన్నంత మృధువుగా సాగుతూ వెన్నంటి ఉంటుంది నాకు
సాయి సాహిత్యం సాహిత్యాలకల్ల వెన్నెముకగాను, వెన్నలాటి మనసుగాను
మనుచున్నదని విన్నవించుకొంటున్నా
సాయి సాహిత్యం సాంగ్యోపనిషత్‌కు సాన్నిహిత్యంగా ఆ సంగమంగా
సాగుతోంది
సాయి సాహిత్యంకు మబ్బులు పట్టినా, పట్టకున్నా ప్రశంసలవాన
కురుస్తోంది.

క్రమ సంఖ్య : 323 ధారావాహిక సంఖ్య : 7577

సాయి ఈశ్వరుడు, నేను కవీశ్వరుడను, మానవేశ్వరుడకాకున్నా
సాయి కారణజన్ముడు, నేను సామ్రాజ్యానికి వారస జన్ముడను
సాయి మహిమలు కలిగిన మానవరూప మాధవుడు, నేను మహిమలు
అక్కరలేని మామూలు రూప మానవుడను
సాయి సాయములు చేయుటలో సాయముల సామ్రాట్, విశ్వరూప
విరాట్‌స్వరూపుడు సాయి, నేను కనీసం ఓ వీధికైనా వినుతికెక్కలేని వాణ్ణి.

క్రమ సంఖ్య : 324 ధారావాహిక సంఖ్య : 7578

* సాయిది సమగ్రవాదం కాదాయన ఉగ్రవాదం అందుకే ఆయనకు
అభివాదం
సాయిది సమస్యలు లేని సవ్యవ్యవహారం అందుకే ఆయనకు వేస్తున్నా
పూలహారం
సాయి సవ్యమైన వేవీ సాధించలేకుండా లేడు అందుకే ఆయనను
వేదించకుండా నివేదిస్తుంటాను
సాయికి సస్యశ్యామలం ఇష్టం అందుకే ఆయనకు సస్యశ్యామల విమల
సాహిత్యాన్ని అందిస్తుంటాను.



క్రమ సంఖ్య : 325 ధారావాహిక సంఖ్య : 7579

* యువకులకు కాంతి కాంతం అయస్కాంతం
నాకు అయస్కాంతం సాయి, సాయి సాహిత్యం
నాకు సాయి దర్శనం అయస్కాంతం, ఆయన ఉపన్యాసం
అయస్కాంతం
నాకు సాయి సాయముల వెనుకనున్న ధ్యేయం అయస్కాంతం సాయి
తలంపులే అయస్కాంతం.

క్రమ సంఖ్య : 326 ధారావాహిక సంఖ్య : 7580

అఖిలపక్ష సమావేశం అది స్వపక్షసమావేశం కారాదు
ఆషాడమాసం అయినా పర్వాలేదు, ఆషాడభూతిమాత్రం కారాదు
ఇన్నాళ్లు ఇన్నేళ్ళు ఇక ఎన్నాళ్లు, ఈ ఊళ్లు ఊళ్లు పంచుకొనే ప్రయోగం
ఈశ్వరునైనా, మహేశ్వరునైనా మంటల్లో నెట్టగలమనుకొనేవారే
విమర్శిస్తారు.

క్రమ సంఖ్య : 327 ధారావాహిక సంఖ్య : 7581

అవనికి అంచు సముద్రం, మరో అంచు ఆకాశం అది మంచు
పర్వతాలు, చెట్టు, చేమ
దోమ, ఈగ, పులి, పాము, ఆవు, దున్న, కాకి, గ్రద్ద, నెమలి, హంస వగైరా
మరి నరుడు వానరుడు నరులలో నరోత్తముడు, విరులలో పారిజాతం
అయిన సత్యసాయి కూడ ఈ అవనిలోనే ఆవిర్భవించిన మమత,
మహిమల మహోన్నత పారిజాతం.

క్రమ సంఖ్య : 328 ధారావాహిక సంఖ్య : 7582

* ముమ్మాటికి ముముక్షం మమతల, మహిమల మహరాజు సాయియే నాకు
ముక్కుసూటిగా ముద్దుమద్దుగా నాలో ఉన్న ఈ మాట మీతో చెప్పగోరుతున్నా
ముచ్చటగా ముచ్చటైన ఈ ముచ్చట ఎచ్చట చెప్పలేక సుధామాధురి ద్వారా
చెప్పుతున్నా
ముక్కుపచ్చలారనిదిగా ఉండే ఒకనాటి ఈ కోరిక యవ్వనం దాటి
ప్రౌఢంగా గాఢంగా మారినా
ముదుసలి అది కారాదని నిత్య యవ్వనం దానికుండాలని నిత్య నైమిత్తికంగా
సాగుతూ
ముద్దుముద్దుగానే కాని మొద్దుగాగాక సద్దుగా సాయిని ఈ ఈడేరిన
కోర్కె మనసులోనే కోరుకుంటున్నా!

క్రమ సంఖ్య : 329 ధారావాహిక సంఖ్య : 7583

సాధారణంగా దిక్కులు తోచక దృక్కులు బోసిపోయి వెలవెల పోయినవేళ
సాయి నాకు దిక్కుగా పెద్దదిక్కుగా పర్తివైపు దృక్కులు సారించువేళ
సాయి దిక్కుమాలిన దిక్కులేని నాకు సాయియే సర్వం దిక్కుగ దక్కె
సాయి దక్కునా యని దిక్కులు వెదుకక్కరలేదు పరిపూర్ణ విశ్వాసంతో
సాయిని మనమున తలస్తే చెక్కుచెదరక చిక్కు ఆ చిక్కుముడి వీడు
సాయి సర్వాంతర్యామి భక్తుల సర్వాభిష్టాలు తీర్చే కామధేనువు సాయి.

క్రమ సంఖ్య : 330 ధారావాహిక సంఖ్య : 7584

* నాకు రసజ్ఞత రంగరించి పెట్టిన సాయికి కృతజ్ఞత తెలుపగోరుతున్నా
నాకు సాహిత్యం సంతరించి పెట్టిన సాయికి సాష్టాంగం పడగోరుతున్నా
నాకు సర్వం గర్వకారణంగా అదే పర్వదినంగా పంచి ఇస్తున్న పద
పందేరంకు సాయికి ప్రణామం
నాకు ఆదరణ ఆప్యాయత అప్పుగాగాక ఉచితంగా అదే ఆయన తనకు
ఉచితం అని అందిస్తున్న సాయికి ప్రణవం.

క్రమ సంఖ్య : 331 ధారావాహిక సంఖ్య : 7585

* మనిషిని నేను మట్టిమనిషిని నేను నేను నేనుగా అయితే
మనిషిగా నేను ఉల్లిపూవైనా మనసు మాత్రం మల్లి పూవుగా
గుబాళిస్తూనే ఉంటుంది
మనిషిగా రక్తమాంసాలే గాక మమత, సమత సమపాళ్లుగా పంచి
ఇస్తున్న పర్తినాధులు
మనిషిగాకున్నా మాధవులైనా మనుష్యుల్లో మనిషిగా, మాధవుల్లో
మాధవునిగా మనుచున్న మాన్యులు సత్యసాయి.

క్రమ సంఖ్య : 332 ధారావాహిక సంఖ్య: : 7586

కడలి కెరటాలనైన, కన్నీటి కెరటాలనైనా
కాంచన కెరటాలుగా మార్చగల మహనీయుడు సాయి
ఖద్దరు వస్త్రధారినైన నేను వ్యాఘ్రచర్మధారియైన శివుని అవతారంగా
అవనిలో అవతరించిన సత్యసాయి ఎందరికో ఎన్నోవిధాల విద్య వైద్యం
జల దానాల దానకర్ణుడు..



క్రమ సంఖ్య : 333 ధారావాహిక సంఖ్య : 7587

* సాయికి నిత్యం సత్యంగా నే సమర్పించేది విరిహారమా? లేక పదవిహారమా?
పదనిసల ప్రాబల్యపుప్రాభవపు ప్రభావ పద విన్యాస విహారమా?
సరిగమలకు సరిగా సరితూగగల సరాగమాలయా? విరాగ రాగ
యోగమా? అదో ప్రయోగమా?
సంగీత సాహిత్యాలు జంటకవుల్లా సతీపతుల్లా ఏకం ఔతున్న ఏకలవ్య
కావ్యమా? అది ఏమది తెలుపుమా?

క్రమ సంఖ్య : 334 ధారావాహిక సంఖ్య : 7588

సాయి సాహిత్య నాకము నా కలము సృష్టించింది ఏ వ్యాకులము లేకుండా
వ్యాకరణములు అందున్నవో! లేవో నాకైతే తెలీదు కాని అంత:కరణ
అతీతంగా అందున్నది
కలాల కలకలం అది హాలాహలాన్నైనా మ్రింగగలదని ఇది కలకాదని
కల్లకాదని
కదనరంగం సాయి సాహిత్య కదనరంగంలో కలాలే బాణాలై బాకులై
బాబా పద రణరంగంలో వీరంగం చేస్తాయి చూస్తారా!

క్రమ సంఖ్య : 335 ధారావాహిక సంఖ్య : 7589

కడకు సాయి సాగించేది దీనజన సంక్షేమమేకాని సంక్షోభం కాదు
అది సంక్షిప్తం కాదు, నిక్షిప్తం కాదు, లుప్తము కాదు, లిప్తము కాదు,
తప్తము అంతకన్నా కాదు
అది కార్త వీర్యార్జుని వేయి బాహువుల బాహుటపు బాబాయత్నాలు రత్నాలే
కాని రాళ్లు కావు.
సాయి చూపెడి మహిమలు అవి తద్వారా రాబడి రూప్యములు,
గోప్యములు కావు అవి బహిరంగ రహస్యములు.

క్రమ సంఖ్య : 336 ధారావాహిక సంఖ్య : 7590

నా కలంలోని రసనాడి వసివాడి పోయినా నే వేడను సాయిని నన్నిక
వీడమని
నన్నొక నీ వాడిగా ఎంచుకొమ్మని పంచుకొంటాను నాకై ఆ భావనను
బాబాతో
చిన్నవాడినైనా నీకన్నా కన్నా! కన్నడినైన నాకు నే తిన్నడినే కాని
ఎన్నడు ఇంకెన్నడు నిను విడువనని పూవుకు తావినై తీగనై
సాగిపోగోరుతున్నా సాయి!

క్రమ సంఖ్య : 337 ధారావాహిక సంఖ్య : 7591

* ఆరేళ్ళైనా ఆరళ్ల ఆరిళ్లు పూరిళ్ల మారినా ఇకుండవు
ఆరడుల పోకడులు పోకిరీలకు కాని పరులకుండవు సాయి సమక్షంలో
ఆరడుగుల అందగానికైనా అందవికార మరుగుజ్జుకైనా
ఆర్భాటాలవానికైనా మౌనంగా ఉండేవారికైనా సాయి సాయము ఒకే
విధంగా అమలు జరుపుతారు.

క్రమ సంఖ్య : 338 ధారావాహిక సంఖ్య : 7592

ఇంతింత కనుల ఇంతియైనా ఇంతింత వటుడింతైనట్టి వామనునికైనా
సాయి సాయములు ఒకేవిధం వామనుడు నారాయణుడు కావచ్చు,
నరుడే కావచ్చు, వానరుడైనా కావచ్చు
సత్యసాయి కులమత భాషా భేషజాలు చూడరు బాబా
బాబా భాష్యకారుడే కాదు భాషాభేదములు ఎంచరు ఎవరితో విరోధం
కాని ఎరుగనివాడు సాయి.

క్రమ సంఖ్య : 339 ధారావాహిక సంఖ్య : 7593

* సాయి చేయును నిత్యం అనునిత్యం నాట్యం
అది కాదు భరతనాట్యం, అది భజన నాట్యం
అది అపురూప అద్వితీయ ఆధ్యాత్మిక నాట్యం
దానికి కాలం కులం కలం అక్కరలేని నాట్యం కలకాలం చేసే నాట్యం
కలసివచ్చిన నాట్యం కలిమి, బలిమి, చెలిమిగల నాట్యం
అది పసిడి నాట్యం పసగలనాట్యం ప్రణవ నాట్యం.

క్రమ సంఖ్య : 340 ధారావాహిక సంఖ్య : 7594

సాయి గురించి విరించి వివరించి సవరించి
సాయి సుధామాధురిని సాగిస్తున్న నాకు సాయి సర్వవిధాల సాయబడ్డం
సాయి స్నేహహస్తం చాచటం నా అదృష్టంగా భావిస్తున్నా!
సాయి స్వయంగా నయంగా వినయంగా వినిమయంగా విశ్వవ్యాప్తంగా
విహరిస్తుండటం విశేషం.



క్రమ సంఖ్య : 341 ధారావాహిక సంఖ్య : 7595

సాయి స్వయంగా ఒసగెడి వరాలు అవి నాకు స్వయంవరాలుగా
వారాలు, నెలలు, వత్సరాల పర్యంత పర్యవేక్షణలో అవి అక్షరాల అక్షయ
అక్షరాల వరాలై
శిక్షలు లేని సాక్ష్యాలులేని అక్షరవరాలై అవి అక్షర స్వయంవరాలై సాయి
వరాలై
తక్షణ కావ్య కార్యక్రమానికి లక్షణ దాక్షిణ్య దాక్షాయణీ, లక్ష్మీ సరస్వతుల
తులనాత్మక ఆ ఆ అమ్మల దీవెనలు అందుకొన్న అందున నేనారాదించే
లక్ష్మీసరస్వతులే
స్వయంగా వరాలు సాయిపరంగా పంపినా సాయి సుధామాధురికి
సుధను వ్యధలేకుండా సమకూరుస్తున్నారు.

క్రమ సంఖ్య : 342 ధారావాహిక సంఖ్య : 7596

* అక్షరాల అమ్మను అమ్ముకోను అక్షరాల ఇది యదార్థం
అమ్ముగా దాన్ని వాడబోను అన్నివేళల ధనధాన్యకీర్తి ప్రతిష్టలకు
ఉపయోగించను.
అమ్మ ఆ అమ్మ ననుగన్నయమ్మగా ఆరాధిస్తున్నా ఆది నుండి
అట్టి అమ్మ, బొమ్మ కాదు నాకు ప్రాణమున్న అమ్మ ప్రణవపు అమ్మ
అంతటి ఆ అక్షరాల అమ్మ అక్షరాలీయనని సమ్మెచేయలేదెన్నడు
అది ఆ అమ్మ చల్లనిచూపులు అమ్మ ఆశీర్వాదం అనవరతం అందించే
అమ్మకు ఆత్మార్పణకు సంసిద్ధం అందున లేదు నాకే నిషిద్ధం.
అత్యధిక భాగం రత్నాలలాటి పదాలు, భావాలు బంపి ఆదరించే ఆ యమ
పలుకులను నత్తగుల్లలు చేయను
అత్యుత్తమ కావ్యంగా సాయి సుధామాధురిలోని ఆ అష్టాదశ భాగాలు
మారుస్తానని మాటిస్తున్నా!
అమ్మ అమ్మగా అనునయిస్తుంది అనువదిస్తుంది అక్షరాలను అక్షయంగా
అందిస్తుంది
అమ్మకు నేనంటే అనురాగం అధికం అది అమరానురాగం దానికి
లేదు విరాగం అది విరిరాగమే
అమ్మ అందించే ఆ అక్షరాలలో సందియం లేదు ఆ అక్షర సందోహం
సందేశాత్మకంగా సందర్భానుసారం ధనుర్బాణాలై లక్ష్యాన్ని ఛేదిస్తాయి
అంతిమంగా అట్టి అమ్మను ఏ విధంగా స్తుతించాలో తెలియక తికమక
పడిపోతున్నా అమ్మా! అదిన్నీ నీవే చెప్పమ్మా!

క్రమ సంఖ్య : 343 ధారావాహిక సంఖ్య : 7597

* కాళికను కాదనగలను, కాదనగలను లక్ష్మినైనా, కాని కాదనలేను సరస్వతిని
కారణాలేవైనా వాణిని ఆ వీణాపాణిని కాదన్న నా కలంపాళి కాళీ అయిపోవు
కాదనలేను అందుకే సాయిసుధామాధురి పద్దెనిమిది భాగాలు పూర్తి
చేయాలన్న ఆమె పరిపూర్తి సహకారం
కావలసియున్న కారణాన కాదనలేను కాలమే జాలముగా జరిగిన
కాదనలేను కాంత గీర్వాణిని.

క్రమ సంఖ్య : 344 ధారావాహిక సంఖ్య : 7598

అలనాటి అన్న పోతన్న ప్రణీత ప్రవచిత భాగవత కావ్యాన
కైతభదైత్యమర్ధనుని గాదిలి కోడలుగా అభివర్ణించిన వాణికి కైమోడ్పు
అది అరమోడ్పు కాదు ఆ మోడ్పు మోదముతో ఇడిన మోడ్పు
సాయి సాహిత్య సాయిసుధామాధురి తక్కిన భాగాలకు ఆయన
భాగస్వామ్యాన్ని అభ్యర్తిస్తున్నా!

క్రమ సంఖ్య : 345 ధారావాహిక సంఖ్య : 7599

అలనాటి భారతాన జరిగిన భారత కథను వినేవారు, కనేవారు
కరువౌతున్నారు
నేడు చాటేవన్ని చాటభారతాలే చనటి భారతాలే వింటున్నారు, కంటున్నారు
కనీసం సాయి భారతాన్నైనా వినుటలేదు సాయిరామాయణం సైతం
వినుటలేదు
ఇది దేశ దౌర్భాగ్యమా! మన దౌర్భాగ్యమా! ఇది ఎవరి దౌర్భాగ్యం?
ఎందుకు వచ్చినదీదౌర్భాగ్యం?

క్రమ సంఖ్య : 346 ధారావాహిక సంఖ్య : 7600

దర్యాప్తు ఆప్తుల గూర్చి సాగిస్తుంటారు సాయి
దగ్గరగా ఉన్నవారి గూర్చి బిగ్గరగా అడుగరు
దగ్ధంగా దుగ్ధంగా ఆత్మలోను, మనసులోను మననం చేసుకొంటుంటారు
దయను అవసరమైన వేళ బంపి ఆదుకొంటుంటారు అట్టివారిలో నేనొకణ్ణి



క్రమ సంఖ్య : 347 ధారావాహిక సంఖ్య : 7601

సాహిత్యమే సాయికి సాన్నిహిత్యదౌత్యం నెరపింది
సాహిత్యపరంగా సాయిని సాకుతుంటాను
ఆ వరమే నను సాయికి సాపత్యంలేని విధంగా చేసింది
సర్వవిధ సౌలభ్యం ఆ సాహిత్యమే సాయిని నను కలిపినది కనులు
తెరిపించినది.

క్రమ సంఖ్య : 348 ధారావాహిక సంఖ్య : 7602

* ఖానా బందిఖానా ఈ ఖానా అవమానకరం
ఖానా సాయిబాబా బందిఖానా అది భక్తి బందిఖానా
ఖానా ఈ ఖానా ఏడు ఊచల ఖానా కాదు ఏమరుపాటు ఖానాకాదు
ఖానా ఈ బాబా ఖానాను ఖననం చేయలేరెవ్వరు అది ప్రేమతో
బంధించిన ప్రేమ బందిఖానా!

క్రమ సంఖ్య : 349 ధారావాహిక సంఖ్య : 7603

* నిరీక్షించకుండా నినదించటం నివసించటం, నిర్మించటం నిర్మమతలు
పంచటం అవి పెంచటం సాయిధ్యేయాలు
విరించటం వివరించటం విశ్వసించటం విశ్వాన్ని శాసించటం ఇవి
సాయి నిత్యకృత్యాలు
పరిమళించటం, పవళించటం, పరిశ్రమించటం, పరిశీలించటం సాయి
దినచర్యల్లో భాగాలు
చరించటంలో చలించటం చర్వితచరణం లేకుండటం చతుర్విధ
చరితార్థాల చరిత్రలను అన్వయించటం సాయి ఆనవాయితీ.

క్రమ సంఖ్య : 350 ధారావాహిక సంఖ్య : 7604

* దర్శనీయుడు సాయి ఆదర్శనీయుడు సాయి
అద్భుతాలరేడు అద్వితీయరేడు సత్యసాయి
మతరహితుడే కాని కాదు మమతలరహితుడు సాయి
మహిమల మహారాజపోషకుడు మహిమాన్వితుడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 351 ధారావాహిక సంఖ్య : 7605

* అణుకువ ఆకర్షణ అస్త్రమా? ఆకట్టుకొనే అస్త్రమా?
అణుకువ అవయవాల భంగిమతో రాదు అది అతిశయం
అంచులు దాటించి ఆవలకు బంపగా అది చంపగా ఆపై ఆవిర్భవించేది
అసలు అణుకువకు ప్రతిరూపం సాయి సమక్షంలో దండకాలు, దండాలు
ఎన్ని చూపినా
అధికులమని విర్రవీగినా సాయి మెప్పురాదు కదా! ముప్పు మాత్రం తప్పదు
అందుకే అణుకువ ప్రదర్శనతోగాక ఆత్మ మనస్సులతో ఆచరించాలంటున్నా!

క్రమ సంఖ్య : 352 ధారావాహిక సంఖ్య : 7606

* సాయి సాహిత్యానికి సారధ్యం సాయియే
సాయి సాహిత్యానికి సౌలభ్యం లభింపచేసేది సాయియే
సాయి సాహిత్యానికి సౌగంధ, సౌమనస్యాలు అందించేది సాయియే
సాయి సాహిత్యానికి సాహిత్యం అందించేది సాయియే.

క్రమ సంఖ్య : 353 ధారావాహిక సంఖ్య : 7607

* ఆర్ద్రము అద్ది సౌహార్ద్రము చల్లి సాయి సాహిత్యానికి చేయూతనిచ్చే చేయి
సాయిది
ఆ ఆలంబన అవకాశంగా తీసుకొని ఆకాశమే హద్దుగా, ముద్దుగా
ముముక్షంగా
ఆ ఆధిపత్యంకు ఆతిధ్యం స్వీకరించి అల్లిన అక్షరాలు మల్లికలై మరువాలై
మరువలేనివిగా
ఆప్యాయతకు సాయి ఆదర్శాలకు అనుగుణంగా సాయి సుధామాధురిని
తీర్చిదిద్దుతున్నా!

క్రమ సంఖ్య : 354 ధారావాహిక సంఖ్య : 7608

* శయనం శాశ్వత శయనం పయనం పరలోకపయనం
శయనపయనాల మిళితం ఆ సమ్మిళితం స్వయంవరం స్వచ్ఛందవరం
శయన కారణం ఆత్మ విసుగుపొందితేనే ఈ శరీరం నుండి వెడలి
శయనకారణంగా పరమాత్మ అయిన సాయిలో ఐక్యం కాగోరితే అది
శయనపయనం ఔతుంది.



క్రమ సంఖ్య : 355 ధారావాహిక సంఖ్య : 7609

ఆర్థికాభివృద్ధికన్నా అక్షరాల అభివృద్ధినే అక్షరాల ఆకాంక్షిస్తా అధికంగా
అది అక్షయంగా అక్షోహిణీల బలంగా బలపడాలని బలప్రయోగంగాగాక
అది ఓ ప్రయోజనం ఆశించి ఆశిస్తున్న ఆ ప్రయోజనం
అది సాయి సుధామాధురి మరింత సర్వాంగ సుందరం చేయాలన్నదే
నా అంతిమ ధ్యేయం.

క్రమ సంఖ్య : 356 ధారావాహిక సంఖ్య : 7610

సత్యసాయి ప్రతివచనం, ప్రవచనం ఆధునిక ఆధ్యాత్మికతకు అద్దంపట్టే గీత
సత్యసాయి ఆధ్యాత్మికత అది మమతల మాత, భ్రాత, తాత, ముత్తాత, జామాత
సత్యసాయికి ఆధ్యాత్మికమే ఓ అవధూత, ఆప్యాయత ఆరోగ్యపు
సాయిరాముని సీత
సత్యసాయి ఆధ్యాత్మికము అవనికి అత్యంత సన్నిహిత సాహిత్య సామరస్య
సాధుత్వ సాక్షాత్ అతులిత అప్రతిహిత.

క్రమ సంఖ్య : 357 ధారావాహిక సంఖ్య : 7611

* చినుకు చినుకు కలిస్తే చిరుధార, దారలన్ని కలిస్తే నది, నదులన్ని కలిస్తే
కడకది కడలి
అక్షరం అక్షరం కలిస్తే పదం, పదం పదం కలిస్తే పంక్తి, పంక్తులన్నీ
కలిస్తే పర్తిప్రభుపాట
పాటలన్ని కలిస్తే సాయిసాహిత్య సుధామాధురి పద్దెనిమిది పర్వాల పర్వతం
ఆకసం నుండి కురిసే చినుకులు చేరేది సంద్రం, మింటి నుండి
ఉద్భవించే భావజాలం అందించేది బాబా సాహిత్య సముద్రం.

క్రమ సంఖ్య : 358 ధారావాహిక సంఖ్య : 7612

రాగములు రచించుటకు రోగములు అడ్డురావు
వాటి వాటి వేగములను ఏ పర్వతములు అడ్డుకోలేవు
పదములే రాగములుగా పదవిన్యాసము చేయువేళ
రాగములు, విరాగములుగాగాక సరాగములై సాయి రాగములుగా
రూపొందుగాక! రూపాంతరం చెందుగాక!

క్రమ సంఖ్య : 359 ధారావాహిక సంఖ్య : 7613

ఫలముల కొరకు పర్యావరణము కొరకు వృక్షములు వ్యవసాయక్షేత్రాల్లో
నాటుతుంటారు
కాని సాయి మన మన హృదయక్షేత్రాల్లో ప్రేమతో ప్రేమను నాటుతుంటారు
గాలివానలు భూకంపములు వచ్చినపుడల్లా కొన్ని కొన్ని వృక్షములు
కూలిపోవటం తిలకిస్తుంటాం
కాని సాయి నాటిన ప్రేమవిత్తులు మహావృక్షాలై ప్రేమ ఫలాలు
అందించుటే కాని ఆ ప్రేమ వృక్షాలు ఎన్నటికి కూలవు, కాలవు.

క్రమ సంఖ్య : 360 ధారావాహిక సంఖ్య : 7614

పీడకలకన్న పేడ కలాపి నయం, పేడకలాపికన్న పెరుగుముంత పగిలి
పెరుగు నేల పాలైనా మాబాగే కాని పీడకల రాకూడదని
వేడు కొంటున్నా వెంకటేశుని పీడకలలకు పేడకలాపి చల్లి శుద్ధి చేయమని
చల్లని ఈలాటి చిల్లర కోరికనైనా సాయిని కోరినా ఆగ్రహించక
అనుగ్రహిస్తారు.

క్రమ సంఖ్య : 361 ధారావాహిక సంఖ్య : 7615

* అవనిలో అణువు గొప్పదని భావిస్తాడు శాస్త్రజ్ఞుడు
అవనిలో అక్షరం అతిముఖ్యమని భావిస్తాడు కవీశ్వరుడు
అవనిలో అణువుకన్నా, అక్షరంకన్నా ముఖ్యమైనది ప్రేమ అంటారు
సాయీశ్వరులు
అవనిలో అణువిచ్ఛేదం అక్షరవిచ్ఛేదం రెండూ సాధ్యమే
అవనిలో ప్రేమను విచ్ఛేదం చేయగలవారు లేరు దానికి లేదు శిరచ్ఛేదం
అవనియంతా ప్రేమ ప్రేమ ప్రేమను నింపి సత్యసాయి సర్వం సర్వులను
జయిస్తున్నారు.

క్రమ సంఖ్య : 362 ధారావాహిక సంఖ్య : 7616

నేను ముదుసలినే కావచ్చు కాని సాహిత్య సాగరంలోని మొసలిని
మొసలిపట్టు పట్టుమని పట్టువదలని మొసలి పట్టునాది
మొసలికి జలాల్లోని పట్టు కరియైనా ఆ మకరిని ఏమీ చేయలేదు
అందుకే సాయి సుధామాధురి సాహిత్య జలాల్లో జలకాలాటలు
ఆడుకోగోరుతున్నా
అందుకే నా అవయవాలు అవనిలోని వాయువుల్లో పనిచేయకపోయినా
ఆధ్యాత్మిక ప్రభువైన సత్యసాయిని గూర్చి లిఖించే సాహిత్య నీరములకు
ఆ ఆధ్యాత్మికతే ఆయువుపట్టు.



క్రమ సంఖ్య : 363 ధారావాహిక సంఖ్య : 7617

కోపతాపాలున్నవి కాని పాపాలు లేవు పరితాపాలు లేవు నాకు
ఆపసోపాలు పడను సాయి సాహిత్యసోపానాలు అధిరోహిస్తున్నాను
ఆ అధిరోహణ పర్వతారోహణ కానక్కరలేదు
అది పద ఆరోహణే కావాలి కాని పవన ఆరోహణ కారాదు.

క్రమ సంఖ్య : 364 ధారావాహిక సంఖ్య : 7618

సత్యసాయి అంటే అలుసు ఉన్నవారికి నేనౌతాను కంటిలో కుంకుడు
కాయ పులుసు
సత్యసాయిని విమర్శించేవారికి ఔతాను కంటిలో నలుసు
సత్యసాయిపై అపవాదులువేసే వారికి ఔతాను చెప్పులోని రాయి వేమన
పద్యంలోని పాదంలా
సత్యసాయికి అపచారములు తలపెట్టేవారికి ఇంటిపోరునౌతాను.

క్రమ సంఖ్య : 365 ధారావాహిక సంఖ్య : 7619

* పొదిగిన అండము నుండి పిల్ల బయల్వెడలిన రీతి
ఒదిగిన బ్రహ్మాండము నుండి బాబా బయల్వెడలినారు
ఎదిగిన ఎదతో ప్రేమభాండము నుండి ప్రేమపిల్లలు పుట్టుకొస్తున్నాను
పర్తినాధునికి
తదిగినతోంతో తోరణములు ప్రేమతోరణము గుచ్చినట్టు వాక్కుచ్చినా
వెడలుటలో సడలింపులేదు సాయికి.

క్రమ సంఖ్య : 366 ధారావాహిక సంఖ్య : 7620

* అన్యులకు పాదాక్రాంతం చేయను పదాల తల్లి సరస్వతికి పాదాక్రాంతం
చేయుటకు వెనుదీయను
అన్యథా భావించవద్దు అని దీవించుట మానవద్దని మనవి వినవే మనసా!
అనుంగు పర్తినాధుని పరవసంతో పరిభ్రమిస్తున్నది పద్ధతి మారి కాదు
పద మద్దతిస్తున్నందుకు
అభిమానాన్ని నా మానాన్ని కలబోసి బోసిగాయున్న కాంచన సాయి
కలశానికి కుశలం సంక్రమింపచేయ వాణితోపాటు రామునికి
సాయిరామునికి మాత్రం సాష్టాంగం చేస్తున్నా!

క్రమ సంఖ్య : 367 ధారావాహిక సంఖ్య : 7621

* దిక్కులెన్ని? దిక్కుమాలిన దిక్కులెని?
దిక్కులు అష్టదిక్కులని అందురందరూ కాని
దిక్కులెనిమిది కాదు, తొమ్మిదందును నేను ఆతొమ్మిదో దిక్కు నాకు దిక్కు
దిక్కు నాకు సాయి దిక్కు దక్కు అదే నవదిక్కు, నవ్యదిక్కు అందరి
దృక్కులు నేడు సాదించేదదే దిక్కు.

క్రమ సంఖ్య : 368 ధారావాహిక సంఖ్య : 7622

* ఒప్పులకుప్ప ఒయ్యారిభామ కాదు సాయిమా!
ఓంకారానికే అలంకారం సాయిమా! ఓంకారానికే ప్రతిరూపం సాయిమా!
ఔనా! కాదా! అన్నది కాదు నా ప్రశ్న నా ప్రశ్నకు ప్రత్యక్ష సమాధానం సాయిమా!
అ తో ఆరంభం అః తో అంతం కానీ, ఎన్నడూ అంతంకానిది సాయిమా!

క్రమ సంఖ్య : 369 ధారావాహిక సంఖ్య : 7623

మండవాలోనైనా మండుటెండలోనైనా కండువాలేకుండా బయటకు రాను
సాయి రాగి సంగడి భుజిస్తున్నా, కషాయం సేవిస్తున్నా కాషాయాన్నే
ధరిస్తారు
నాకు దుకూలాలు ధరించుటే ఇష్టం, అదే నా అభీష్టం
సాయి కాషాయ వస్త్రధారణలోనే రాణిస్తారు రాజౌతారు, అందుతోనే
రోజూ రాజుకొంటారు.

క్రమ సంఖ్య : 370 ధారావాహిక సంఖ్య : 7624

* సాయి కథ అది అఖండ కథ, అది ఆకట్టుకొనే కథ
ఊరకనే ఊకొట్టే కథకాదు, ఉర్వికి ఉత్తమకథ, సత్తమకథ, సత్యమైన
కథ, సత్యసాయి కథ
అది కాంచన కథ కాని లాంచన కథ కాదు, లక్ష్యంకు తగ్గకథ
ఆ కథ కంచికిపోని కథ అది కాదు వింత కథ, అది కల్పకం దాకా సాగే
సాయికథ, కల్పవృక్షం కథ.



క్రమ సంఖ్య : 371 ధారావాహిక సంఖ్య : 7625

* అక్షరాల అల్లికలు మల్లికల మాలలుగా మార్చి మత్‌దేవుడైన సాయి
మెడలో అలంకరించాలని ఆశిస్తున్నా
అనవరతం ఆ మాలలకు మాలిగా సాయికి కూలిగా కులాసాగా
పనిచేయాలని సాయి కుశలమే కాంక్షించే నా మనసు
అపురూపమైన ఆ సొగసు సోయగాలు యుగాల పర్యంతం నా సొంతం
కావాలని సొంతం ఆసొంతం
అది నాకే దక్కాలని, చిక్కాలని చిక్కించుకోవాలనిగాక అది అందరు
అందుకోవాలని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 372 ధారావాహిక సంఖ్య : 7626

* పర్తిప్రభువు పరిణామ క్రమంలో దివ్యమానవునిగా, దైవంగా దైనందిన
జీవితంలో
పర్తిప్రభువు జీవితయానంలో ఆ పయనంలోని వైనంలో వైశంపాయనునిగా
మారి
పర్తి ప్రభువులు పరిణామక్రమాన్ని పరిపూర్తిగా సార్ధకం చేసుకొన్న
సత్యసాయిగా
పర్తిప్రభువులు నర్తించటం ప్రవర్తించటం ప్రవర్ధమానంగా
పరిణామక్రమాన్ని క్రమక్రమంగా లోబరుచుకొంటున్నారు.

క్రమ సంఖ్య : 373 ధారావాహిక సంఖ్య : 7627

సాయికి కలదెంతో ఆధ్యాత్మిక అంతస్తు ముందస్తు నుండి
మమతల మహిమల అంతస్తుతో సహా అది అద్వితీయ అంతస్తు
అపురూప అంతస్తు
కొందరికి అంతస్తులుంటాయి భవనసముదాయ అంతస్తులు ఉంటాయి
అవి కూలవచ్చు, కాలవచ్చు, పేలవచ్చు, పేలవం కావచ్చు
ఆ అంతస్తులు అంతరించవచ్చు అవి ఆలాయని అభినయించనూ వచ్చు
కాని సాయి అంతస్తులు మారవు కోరవు లేనివి, కొరత లేదు సాయికి
అంతస్తులు అవి అన్ని అంతర్గతాలే.

క్రమ సంఖ్య : 374 ధారావాహిక సంఖ్య : 7628

భ్రమ, భ్రమరము, భయంకరము, బాబా భ్రమ కాదు, బాబా భ్రమరము
కాదు, బాబా భయంకరము కాదు
భ్రమ, విభ్రమ, సంభ్రమ, భ్రమరము, సమరము, అమరము,
భయంకరము అభయంకరము
బాబా బాబాయి బాబోయి అనని బోయి, కాదాయన రాయి పరాయి,
సిపాయి, ఆయన గోసాయి
బాబా గ్రోవి పిల్లనగ్రోవి చల్లని నూయి మెల్లని హాయి, కషాయికాడు
ఆయన కాషాయి.

క్రమ సంఖ్య : 375 ధారావాహిక సంఖ్య : 7629

పర్తిప్రభువు ప్రకృతిని పరిష్వంగం చేస్తారు
పర్తినాధుని నా పదాలు ఆనాధుని అనాదలైన ఆ పదాలు రిష్వంగం
చేస్తాయి ఆపై పరవశం ఔతాయి
పర్తిసామ్రాట్ ఆధ్యాత్మిక సమరాన్ని సింహనాదం చేసి పూరిస్తారు
ఆరంభిస్తారు
పర్తికి ప్రభప్రభావం పలికించే చిలికించే నాధులు దేవులు సర్వం సాయియే.

క్రమ సంఖ్య : 376 ధారావాహిక సంఖ్య : 7630

* వట్టి నవరంధ్రాలు తోలు శరీరం కాదు బాబాది తొణకని శరీరం
గట్టిగ పరులకు పరువంగ దీర్ఘంగ అనాయాసంగా ఆదుకొనే
సునాయాసపు శరీరం
పట్టిన పట్టు వదలక చేసే వజ్ర శరీరం సాయిది
అట్టి ఆ అనుంగు ఆధ్యాత్మిక అవధూత, దేవదూతయైన సాయి శరీరం
పరోపకారమిదం శరీరము సూక్తికి రక్తి కట్టినది సాయి దేహం.

క్రమ సంఖ్య : 377 ధారావాహిక సంఖ్య : 7631

* దైవత్వం ఉట్టిపడే ఉత్తమ వ్యక్తిత్వం సత్యసాయిది
దైవతత్వం కాని దగాతత్వం ఎరుగని ఎల్లలులేని వ్యక్తిత్వం సాయిది
దైనందిన తన సర్వ కార్యక్రమాలు సర్వులకే కాని స్వార్థం అందున కానరాదు
దైవమే సాయిదైవం దారితప్పి తప్పిదాలు చేస్తున్న మానవులనుద్ధరించ
ఏగుదెంచిన సాయి దైవం.



క్రమ సంఖ్య : 378 ధారావాహిక సంఖ్య : 7632

సాయి సాధించేది శోధించేది బోధించేది భక్తుల కోసమే
సాయి సాగించేది విశ్వమానవ కల్యాణం విశ్వానికి ప్రేమను పంచటం
అందరిలో అదిపెంచటం
సాయి సాగరం అది సాయముల సాగరం, అది ప్రేమ సాగరం
సాయిది స్నేహ సాగరం సత్యసాయిది ఆదరణల సాగరం అది మమతల
మమకారాల సాగరం సాయిది.

క్రమ సంఖ్య : 379 ధారావాహిక సంఖ్య : 7633

చందురుడు అందరివాడు, సూరీడు అందరివాడు, చుక్కలు అందరివి,
ఆకాశము అందరిది
గాలి అందరిది, మేఘాలు అందరివి, వర్షం అందరిది, భూమి అందరిది,
నీరు అందరిది
న్యాయం అందరిది, ధర్మం అందరిది నాక నరకములు అందరివి
ఆలానే సత్యసాయి అందరివాడు కాని అందనివాడు కాడు
అందుకోవలసినవాడు.

క్రమ సంఖ్య : 380 ధారావాహిక సంఖ్య : 7634

* సాయి నామ ధేయమే నా ధ్యేయం అది అధ్యయనం చేయుటే
సాయి నామ ధేయమే నాకు న్యాయ సమ్మతం న్యాయ విచారణ
చేయునది
సాయి నామ ధేయమే దౌత్యం జరిపే జగత్ దౌత్యం
సాయి నామ ధేయమే నాకు అధ్యయనం చేయవలసిన తక్షణ కర్తవ్యం.

క్రమ సంఖ్య : 381 ధారావాహిక సంఖ్య : 7635

ధరణికి మించిన దివ్యత్వం కలది లేదు
అటు ఆకాశం, ఇటు స్వర్గం రెండూ నా ధరణికి సరితూగవు
దివ్యత్వంలో, నవ్యత్వంలో, కావ్యత్వంలో అది ఆది
అది విబూది ఆ పగిది ఏలోకాలకు ఉండనిది
ధరణికి ధరణే సాటి దానికి సాటి మరొకటి లేదు
సాయికి సాటి మరో మానవుడు, మాధవుడులేనట్టు.

క్రమ సంఖ్య : 382 ధారావాహిక సంఖ్య : 7636

సాయికి సంకల్పించాను సాయిని గూర్చి పదివేల పైచిలుకు పద్యములు
పూర్తిచేసి సమర్పించాలని
అయినా అపుడు అది అప్పు అగు కదా! ఆయన అప్పు ఇంతవరకు
అందిచాను సుమారు మూడొంతులు తీర్చేశాను
ఇక మిగిలింది ఒక భాగం అదిన్నీ మరి మూడు నాలుగేళ్లలో పూర్తిగావించి
వడ్డీతో సహా తీర్చాలని ఆరాటపడుతూ ఆ పోరాటంలో తలమునకలై ఉన్నా!

క్రమ సంఖ్య : 383 ధారావాహిక సంఖ్య: 7637

భోగాలు, సంభోగాలు వద్దు, భాగ్యాలు, సౌభాగ్యాలు ముద్దు అయినా
అవన్నీ వద్దు
* భోజనాలు తగుమాత్రం ఖద్దు అవి సుద్దుగా సద్దులేక కోరుకొంటాను
భోజరాజును కావాలనుకొంటున్నా దానధర్మాల్లో కవనాల్లోను సాయి
కార్యక్రమాల్లోను
భోదిసత్వునిగా మారాలని నా అంతిమ ఆకాంక్ష అదే నాకు అభీష్టం,
అందరికి అదే పరమోత్కృష్టం.

క్రమ సంఖ్య : 384 ధారావాహిక సంఖ్య : 7638

* వాతావరణం పర్యావరణం పర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం
వాతాపి గణపతింభజే వాతావరణం అక్కడో వైరుధ్య వాతావరణం
వాతము పిత్తము అట పిసంతైనా కానరాకుండా కాపాడుతారు సాయి
అది ఆ వాతావరణం
వాత్సల్యం వారణాశిని తలపించే వాతావరణం అదే అక్కడున్న
పర్యావరణం పర్తిప్రభుకు పారాయణం.

క్రమ సంఖ్య : 385 ధారావాహిక సంఖ్య : 7639

* మందాకిని నది మందగమన కాదు, మందస్వరధుని కాదు, ధ్వని కాదు
మగువ మందాకిని మందగమన మందారమాల మందారహేల
మనసాయి మా మా మాతలకన్న మమతలు మహిమలున్న 'మా'
మహిమకు మమత నేర్పిన నేర్పరి సాయి మహిమకే మహిమను
అన్వయింప చేసిన అవధూత సత్యసాయి.



క్రమ సంఖ్య : 386 ధారావాహిక సంఖ్య : 7640

* వ్యాసంగం నా వ్యాసంగం వ్యవసాయం వ్యాపారం వ్యాపకం అది
ఆధ్యాత్మిక ప్రాపకం
వ్యాస సముదాయం, గీత సముదాయంగా మార్చి గీతను దాటి నా
గీతను మార్చేసుకొన్నా సాయి సహకారంతో
వ్యాకులం లేదు, ఏ కులమూ లేదు ఆధ్యాత్మిక కులమే కులాసాగా
సాగుతోంది సాయి సమక్షంలో
వ్యాసులవారు భారత, భాగవతాలను గీర్వాణంలో లిఖించగ పోతన
దాన్ని తెనిగించి తెలుగింట చిరస్మరణీయులైన విధంగా నేనున్నూ
సాయి సుధామాధురితో కీర్తి బడయగోరుతున్నా!

క్రమ సంఖ్య : 387 ధారావాహిక సంఖ్య : 7641

అవయవాల అవ్యయానికి అవ్యాజానుప్రేమను విడనాడినా
ఆ అవశేషాలై విశేషాలై  వినిపిస్తున్నా విసిగిస్తున్నా వినకుంటున్నాయ్ ఆ
అవయవాలు
ఇవి ఇంతింతై వటుడింతై అన్నట్టు వింతగాగాక సుంత కూడ వాటిని
వాటి వాటి ఇష్టాన్ని ఇష్టారాజ్యంగ వదలక
ఈ మధ్య మధ్యమధ్య కొంత సాయి సాయముతో సాధించాలని
తాపత్రయపడుతున్నా!

క్రమ సంఖ్య : 388 ధారావాహిక సంఖ్య : 7642

బీజము తేజమై సూర్యతేజమై సూర్యవంశకిరణమై
ఆ కిరణం సంహరణంగాగాక సంక్షిప్తంగానుగాక విశేషమై
సశేషమై సాగాలని అది సాధించాలని సాయిని అంతర్గతంగా అర్థిస్తున్నా
నా ఆ సందేశం సాయికి చేరేలోగానే నేనేమైనాగాని మిన్నకుండాలని
నిర్ణయించుకున్నా

క్రమ సంఖ్య : 389 ధారావాహిక సంఖ్య : 7643

అవనినాది, అంబోదినాది, ఆకాశం నాది, ఆ అవకాశం నాది
ఆకాశంలోని చుక్కలు నావి, అంబోదిలోని ముత్యాలు, మణిమాణిక్య
సంపదలు నావి
అవనిలోని అక్షరాలునావి, ఆ అక్షరాలలోని భావం నాది, పర్తి నాది,
పర్తిప్రభువు నావాడు
అక్షయమగు ఆయన ఆప్యాయత నాది, ఆ ఆధ్యాత్మికంలోని అంతర్గత
శబ్దం నాది.

క్రమ సంఖ్య : 390 ధారావాహిక సంఖ్య : 7644

* గులాబిరేకుల అందమన్న, జిలేబిముక్కల తీపియన్న ఇష్టం
సాయి మూర్తి మమతలు మహిమలన్న నాకెంతో ఇష్టం
సాయి చేయు సాయములన్న నాకు మరింత ఇష్టం
సత్యసాయి సాగించే ఆధ్యాత్మిక వైదిక వేదికలన్న నాకెనలేని ఇష్టం.

క్రమ సంఖ్య : 391 ధారావాహిక సంఖ్య : 7645

కవీశ్వరులకు కవనమే ఆహారం, పదములే పచ్చళ్లు, ప్రాసలే పాయసం
శనీశ్వరులకు ఏడిపించటమే ఏడువారాల నగలు, వగలు, పగలు
మానవేశ్వరుడైన సాయికి మమతలే ఆహారం, విహారం
ఈశ్వరమ్మ తనయుడైన సత్యసాయికి మహిమలే మణిమయహారాలు
వజ్రకిరీటాలు, వైఢూర్యాలు.

క్రమ సంఖ్య : 392 ధారావాహిక సంఖ్య : 7646

సాయి క్రియలు సలుపుటలో సలుపు, అలుపు ఎరుగరు
సాయి క్రియలు క్రిములకు కాదు, కీటకాలకు కాదు, అవి నాటకాలు కావు
సాయి సాగించే సర్వక్రియలు సర్వులయోగక్షేమాలకే
సాయికి సర్వం భక్తులే ఆ భక్తుల భజనలే ఆయన సంజనలకు ఆధారం.

క్రమ సంఖ్య : 393 ధారావాహిక సంఖ్య : 7647

కార్తి కార్తికి సాయి సమకూరుస్తున్న స్ఫూర్తికి ఆర్తికి కీర్తికి
నా స్వేదము చిందించి రుధిరము క్రమ్మించి రుణము తీర్చనా!
లేక ఆ రుణము పెంచనా? త్రుంచనా? లేని ఎడ అది రణమై బాధించదా!
బాబా!
అందుకే నీ ఆ రుణము ఇప్పటికి సప్తసహస్ర అష్టశత పై చిలుకు తీర్చివేసినాను
మరి ద్విసహస్ర పై బడినా సంఖ్యగా పైబడి నాకు ఆ రాబడి యున్నా లేకున్నా
ఒసగి పసిడి పదాలనే పావనం రూప్యములుగా సారూప్యములు లేని
విధంగా సాగించి సాగిలపడతా సాయీ!



క్రమ సంఖ్య : 394 ధారావాహిక సంఖ్య : 7648

చకోరపక్షులు భక్తులైతే బాబా ఆ పక్షుల భక్తి దాహర్తి తీర్చే
హర్షం కలిగించే వర్షబిందు వరదుడు ఆ బిరుదుడు బాబా
కారణజన్ముడైన బాబాకు భక్తుల ముక్తాయింపే ఇంపు సొంపు
ఉదయ సంధ్యలు సలిపే భక్తి భజనలు ఉభయకుశలో పరిగా పరిణమిస్తాయి.

క్రమ సంఖ్య : 395 ధారావాహిక సంఖ్య : 7649

నేడు ప్రశాంతినిలయంలో అంతర్జాతీయ ఆధ్యాత్మిక అపురూప
అద్వితీయ ఆరాధనా దినం
ఈ దినం ప్రారంభం ఉపన్యాసంలో అఖండ భారత సాయి సంస్థల
అధ్యక్షులైన
చెన్నై శ్రీనివాసగారు తన ఉపన్యాసంలో సాయి (Sai) ఆంగ్ల అక్షరాల
అర్థం
ఆపై సాయి సందేశం సంక్షిప్తంగా అది మంత్రము కాదు తంత్రము కాదు
అది మన దేహం ఆ సరస సవినయ సందేశాన్ని యంత్రమై పనిచేయాలని
తక్కిన విషయాలు వివరంగా విరివరంగా వివరించి నేడు అందరి
చేత శభాష్ అనిపించుకొన్నారు.

క్రమ సంఖ్య : 396 ధారావాహిక సంఖ్య : 7650

మంచి మనసు మంచి నడత మంచిగ లేకున్న సాయి మిము ఎట్లు
మెచ్చుకొనును?
ప్రేమసాయినైన తను ఎట్లు పెంచుకొనును ఎట్లు ప్రేమించును అనే
భావంతో
ఈ నాటి అంతర్జాతీయ దినమైన ఈ రోజున సమత, మమత,
సమష్టిలాటివి పెంచుకోకున్న
మన మన మనగలుగుతున్న జీవితాలు సత్య,ధర్మ, ఖ్యాతి, జ్యోతిలను
మరుస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు సాయి.

క్రమ సంఖ్య : 397 ధారావాహిక సంఖ్య : 7651

సాయి నేడు తన ఉపన్యాసమున దేశాభిమానం తరిగిపోతున్నదని
దేహాభిమానం పెరిగిపోతున్నదని నీవు దేహపు కోర్కెలకు దేహివైపోతున్నావని
దేశపు అవసరాలను తీర్చని ద్రోహిగా మారవద్దని మనవిగా మనలను
ఆదేశించారు సాయి
శాంతి సత్యమున్న చోటు దానికి మూలాధారం ప్రేమ ప్రేమలేని చోట
ప్రేతమున్నచోటౌతుంది అని బోధించారు.

క్రమ సంఖ్య : 398 ధారావాహిక సంఖ్య : 7652

సోహం సోహంను మరచి అహం పెంచుకొంటున్నావు ఇరువది
ఒక్కవేయి ఆరువందలపర్యాయములు నీకు గుర్తు చేస్తున్నా
నీవు గుర్తు చేసుకోకుండా ఏవేవో చేస్తూ నీవు నిన్ను విస్మరిస్తూ
స్మరిస్తున్నావు అన్యవిషయాలు
అందుకే వృష్టి, సమష్టి, పరమేష్టి ఇవి మీరు చెప్పకనే
తెలుసుకోవాలని ఆ దినం భక్తులందరిని కోరారు సాయి.

క్రమ సంఖ్య : 399 ధారావాహిక సంఖ్య : 7653

* మరణం అది శరణం శంకరునికి శరణం అదే మరణం
మరణం అది శరణం సాయికి శరణం అది కాదు మరణం
మరణం లేదు మమతకు మరణం ప్రేమకు మరణం అది మరణం
కాదు అది శరణం
మరణం లేదు మహిలో మహిమకు సాయి మమతకు మహిమకు అదే
సర్వశ్రేయో శరణం.

క్రమ సంఖ్య : 400 ధారావాహిక సంఖ్య : 7654

సాయి గూర్చి స్వానుభవములు ఎందరెందరికో ఎన్నెన్నో
వారి వారి అనుభవములు అవి భవ భవ్య ఆ అనుభవములు అవి అమోఘం
ఒక్కొక్కరికి ఒక్కోరకం అవి ప్రత్యేకానుభవాలు
అవి లెక్కించలేనన్ని లెక్కకు మిక్కిలి మిక్కిలి మక్కువ గలవి
అక్కున అంటిపెట్టుకోవలసిన విచిత్ర విచిత్ర వివరముల వేలాది అద్భుతాల
వేదిక లేదిక దానికి మించినది అవనిలో
స్వచ్ఛము నిశ్చలము నిశ్చయము నిలకడగా నివేదించవలసిన
నియమాలులేని వినిమయాలు అవి.



క్రమ సంఖ్య : 401 ధారావాహిక సంఖ్య : 7655

సాయికి భజనలున్నచో భజనలు విన్నచో భోజనాలు అక్కరలేదు
సాయికి భజనలే భుజబలాలు సృజనలే ఆహారం, విహారం
సాయికి సోహం తెలుసుగాని దాసోహం తెలీదు ధనదాహం ఎరుగరు
సాయికి ప్రేమే ప్రేగులు, మమతలే మతాబుల వెలుగులు, మహిమలే
మహికి ఒనరించే మహత్కార్యాలు.

క్రమ సంఖ్య : 402 ధారావాహిక సంఖ్య : 7656

* భజనలే సాయికి అందం ఆనందం పరమానందం
భజనలు పరులకు ఆనందం మాటెట్లున్నా తనకుమాత్రం అత్యంత ఇష్టం
భజనలే
భజనలు పరమేష్టియైన సాయికి పరమోత్కృష్టంగా భావిస్తారు
భజనలే భజగోవింద పఠనంగా పాలించి ఆలించే అవతారంగా
అవతారుడైన సాయి ఎంచుతారు.

క్రమ సంఖ్య : 403 ధారావాహిక సంఖ్య : 7657

సాయి సాగరం, సాయి ఉంగరం, సాయి బొంగరం
సాయి నగరం, పర్తిలో ప్రాప్తించే, వర్తించేది ప్రేమసాగరం
సాయి తగరంతో నాగరం చేయించినా అది పసిడి ఉంగరమే ఔతుంది
సాయి ప్రేమకు ఉండాలి ప్రాప్తం అంటే నిండాలి నీకు సాయిపై అపారభక్తి
ఆపై ఔతాడు సాయి నీవాడు.

క్రమ సంఖ్య : 404 ధారావాహిక సంఖ్య : 7658

* సీతకు రాముడు ఎంత అవసరమో, రామునికి సీత అంత అవసరం
భక్తులకు సాయిరాముడు ఎంత అవసరమో, సాయిరామునికి భక్తులు
అంతే అవసరం
అది ఉభయ తారకం కాని భయతారకం కాదు అది అభయతారకం
అది అద్భుత తారకం కాదది బుద్బుదతారకం ఆ తారకం అవతార తారకం.

క్రమ సంఖ్య : 405 ధారావాహిక సంఖ్య : 7659

* ప్రతి ఉదయం ఉషోదయం భక్తులకు బాబా దర్శనం
ప్రతి పర్యాయం పర్తినాధునిలో క్రొత్త క్రొత్త కాంతులు వీక్షిస్తుంటారు
ప్రతి క్షణం కణకణలాడుతూ ఎదతో ఎదురు తెన్నులు చూస్తుంటారు
ప్రతి ప్రగతి సాయిచేయు అన్నీ ప్రగతిపనులు కనులు ఇంతలు చేసుకొని
ఇంతులతో సహా ఆత్రుతతో తిలకిస్తుంటారు.

క్రమ సంఖ్య : 406 ధారావాహిక సంఖ్య : 7660

* సాయి సమక్షం సర్వులకు సుభిక్షం సర్వసుభిక్షం, అది సర్వేశ్వర సుభిక్షం
సాయి సమక్షం భక్తి సుభిక్షం, భక్తి భజనలు సుభిక్షం, భక్తుల సుభిక్షం
సాయి సమక్షం సత్యం సుభిక్షం, ధర్మం సుభిక్షం ప్రేమలు సుభిక్షం
సత్య, ధర్మ, ప్రేమల ప్రేరణలు సుభిక్షం
సాయి సమక్షం మంచి తలపులు సుభిక్షం, మంచి మనసులు సుభిక్షం
మంచి కార్యాలు సుభిక్షం మంచికే సుభిక్షం.

క్రమ సంఖ్య : 407 ధారావాహిక సంఖ్య : 7661

సాయి దర్శనం కోసం దృక్కులు సారించి ఎపుడుదక్కునా ఆ దైవదృక్కులని
ఆ క్షణం దిక్కులేని వారిగా దిక్కుమాలిన వారిగా తోపింప చేసినా
సాయి ఆగమనంతో తమకు సాయి దిక్కుదక్కెనని దిక్కుమాలిన తనాన్ని
పారద్రోలి
ఒక్కుమ్మడి ఏనుగుకున్నంత బలాన్ని పొంది బలపడిపోతారు సాయి
దర్శనంతో.

క్రమ సంఖ్య : 408 ధారావాహిక సంఖ్య : 7662

కొండ మనవద్దకు రాదు కొండవద్దకు మనమే పోవాలన్నది ఆంగ్ల సూక్తి
ఆ సూక్తిని వమ్ముచేసి రమ్మనరు సాయి తనవద్దకు కాని తనే
భక్తులవద్దకు పోయి
వారిని తరింపచేస్తారు ప్రతి ఉదయం ప్రతి భక్తుని శక్తిమీర ముక్తిని
ప్రసాదిస్తుంటారు
అందుకే అందే కొండంత దేవుడైన సాయి కొండను సైతం కొండొకచో
కాదని కానరాకూడదని తనే కదిలాడె కొండగా మారిపోయి
తానే చేరువౌతాడు భక్తులకు భక్తితో అందునలేదు ఏ యుక్తి కుయుక్తి
అలనాడు కరిని రక్షించ లేదా! మకరి బారినుండి వైకుంఠుడు ఈ
ఇలలో సాయిన్నీ అదే రీతి నీతి తొలగించాలని వారిలోని భీతి
అదే కదా! ఆయన ఖ్యాతి.



క్రమ సంఖ్య : 409 ధారావాహిక సంఖ్య : 7663

* ఆధ్యాత్మికానికి ఆయువుపట్టు సాయి అవనికే అందున ఆయన తేనెపట్టు
అద్భుతాలకు ఆయనే ఆయువుపట్టు ఆత్మీయతకు వారే ఆయువుపట్టు
అమరత్వ సాధనకు ఆయనే ఆయువుపట్టు అధ్వితీయ ఆధ్యాత్మిక
శోధనలకు ఆయనపట్టు
ఆ విరాట్ స్వరూపుడైన సాయి మమతల మూలవిరాట్టు సాయి
మహిమలకు సామ్రాట్టు.

క్రమ సంఖ్య : 410 ధారావాహిక సంఖ్య : 7664

* ఆగమనం ఆ గమనం ఆగమన శాస్త్రాలకన్న సాయి ఆగమనం నాకుమిన్న
ఆగమనం వర్షాగమనం నాకు అందరికి వర్షాగమనమే కనీసం
మేఘాగమనమైన చాలు
ఆగమనం ఆధ్యాత్మిక ఆగమనం ఆగమకం నాలోని తమకం తరిమికొట్టాలని
ఆగమనం సత్యసాయి ఆగమనంతో అన్ని అనాయాసంగా
ప్రాప్తమౌతాయని ఆకాంక్షిస్తుంటాను.

క్రమ సంఖ్య : 411 ధారావాహిక సంఖ్య : 7665

దేవదేవ కరుణామయదేవ సాయిదేవ సత్యసాయి దేవ
రయమున రమ్ము రమ్యమైన నీ తేనెలొలికే సాయి సుధామాధురిలో
పలకమారిన పలుకులు
విన రయమున రమ్ము నమ్ము నను నిన్నే నమ్మిన నను నమ్ము నా
నమ్మకాన్ని వమ్ము చేయవని
నెమ్మది నెమ్మదిగానైన నెమ్మదినున్న నీ రూపం నీవే చూడగలవని
నమ్ముతున్నా సాయిరామా!

క్రమ సంఖ్య : 412 ధారావాహిక సంఖ్య : 7666

సాయికి లేవు ఏ మంత్రములు, తంత్రములు, కుతంత్రములు
కలవు సాయికి మహిమలు, మమతలు ఆయన కాయము ఓ యంత్రమై
కాయలు అధ్యాత్మిక కాయలు ఉత్పత్తి చేస్తుంటుంది
ఆ కాయలు సాయి ముందు పిల్లకాయలమైన మనచే తినిపించి, వినిపించి
మనల మెప్పించి ఒప్పించి నొప్పించక తానొవ్వక అన్న విధంగా సాయి
సంచరిస్తుంటారు సంచలనాత్మకంగా.

క్రమ సంఖ్య : 413 ధారావాహిక సంఖ్య : 7667

సాయి కెంపు వర్ణపు వస్త్రము ధరించటమే అది ఆయనకు సొంపు ఇంపు
దాన్ని నేను కాషాయ వస్త్రం అనను కాషాయం అంటే ఎందుకో నాకది
కషాయంగా అనిపిస్తోంది
కాషాయ వస్త్రధారులు కానల కోనల వనముల నుందురు కదా! మరి
సాయి మన మధ్య నుండి మనుగడ సాగిస్తున్నారు మనలనుద్దరిరప
అందుకే ఆయన వస్త్రధారణను ధారాళంగా ధరణిలో ఓ ప్రత్యేకత
ఉన్నధారణగా భావిస్తా
కురులది మరో ప్రత్యేకత కుశలము అరయుటలో అత్యంత ప్రత్యేకత
మనిషే ప్రత్యేకత అన్నిట ఆయన ప్రత్యేకత ప్రత్యేకతలకే ప్రత్యేకత సత్యసాయి.

క్రమ సంఖ్య : 414 ధారావాహిక సంఖ్య : 7668

సాయి సుధా మాధురి ప్రధమ భాగం నాలుగైదు ఏడులనాడు సాయి
కరకమలములు ప్రారంభించాయి
ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ భాగములు ఒకేపరి రెండేడ్లనాడు
రెండెడ్ల బండ్ల నిండుగా సమర్పించగా స్వీకరించారు సాయి
షష్టమభాగం గత వత్సరం జగములకే జన్మదినమైన సాయి జన్మదినాన
అన్నింటితో సహా అదిన్నీ స్వీకర్తగా స్వీకరించారు
మరి తక్కిన ఆరుభాగములు అనగ వెరశి పుష్కలమైన పుష్కర భాగాలను
ఒకే పరి ప్రారంభించుట అభిమాన అంగీకారం తెలుపటం జరిగింది
అవి ముద్రణలో మునిగి ఉన్నవి సాయి సముద్దరణకోసం వేచి వేచి
వేసారి ఈసారి తమకు విముక్తి లభిస్తుందని



ఆపై వచ్చే జన్మదినానికి మరి రెండు భాగములు పూర్తియై ఎదతో ఎదురు
చూస్తున్నాయ్ తమ చెర చదరగొట్టి ముక్తి ప్రసాదించమని
ఇక తక్కిన పదమూడు, పదునాలుగు భాగాలుగాక ప్రస్తుతం నడుస్తున్న
పదునైదవ భాగం గాక మరి
ముచ్చటగా మూడుభాగాలు మరి మూడు నాలుగేండ్లలో సంకల్పించాను
సాయి సంకల్పబలంతో పూర్తికావించాలని
వెరశి అష్టాదశపురాణాలు అనలేను కాని సాయి సహస్ర చంద్రోదయం
నాటికైనా ఆ పద్దెనిమిది భాగాలు పూర్తి కావించుటకు సాయి
సాపేక్ష అపేక్షల సహకారం అర్ధిస్తున్నా!

క్రమ సంఖ్య : 415 ధారావాహిక సంఖ్య : 7669

కనుల ముందు కదలాడేలా కలమునకు కనువిందుగా కావ్యమునకు
ప్రీతిగా ప్రాణంగా ప్రణవంగా
పదములు మెరిపించి మురిపిస్తారు ముదముగా ముముక్షంగా పర్తి
ప్రభువులు ప్రాణప్రదంగా పర్తిప్రాంగణం నుండి
పదము పదము కలసి వాక్యమై వాక్యము సఖ్యమై సమగ్ర కావ్యానికి
నాంది పలుకుతుంటాయి
ఆపై ఆ కావ్యము కావ్యఖండముగా అఖండముగా వెలిగి కాంతులు
వెదలజల్లుతాయి.

క్రమ సంఖ్య : 416 ధారావాహిక సంఖ్య : 7670

పర్తి ప్రభువు పరిచయంవల్ల పవిత్రతను ప్రతిష్టించాననుకొంటున్నా
నాది చంచల మనస్తత్వం, సాయిది అచంచల భక్తి శక్తిగల మనస్తత్వం
చిత్తశుద్దిలోపిస్తే రాదు చిత్తమునకు శుద్ది దానికి బెత్తము అవసరం
బుద్ధి, మనసు, శరీరం అన్నిటికి శుద్ది అవసరం శుద్దిలేని మాట సహితం
సహించరానివి అవి సంహరించుటకు అర్హములు.

క్రమ సంఖ్య : 417 ధారావాహిక సంఖ్య : 7671

కమలము, విమలము, తమలముయైన వేళ సాయి వికసించి విరి సిరియై
సాయిగా అవతరించె ఆ సమయాన ఆకసాన పూలజల్లులు హరివిల్లులై
కురిసె
అదే సమయాన ఆకాశవాణి ఎనలేని వాణియై శుభప్రదమగు మాటలు
పలికి మాటుకుపోయెను, నాటుకు పోయెను నాటికి నేటికి అవి
అన్నీ శుభలక్షణాలే గోచరించెను ప్రకృతిలో, ఆ ప్రకృతి ఆ సమయాన
పులకించెను.

క్రమ సంఖ్య : 418 ధారావాహిక సంఖ్య : 7672

గుక్క తిప్పుకోలేనంత పదాలను పర్తినాదులు పంపంగ
గ్రక్కున అవి అక్కున చేర్చుకొనేలోగానే అతి స్వల్ప ఆలస్యం చేసినా
అంతర్థానమై పోతుంటాయి అంతిమంగా నే సమయానికి అవి
అవినాభావ సంబంధంగా
అంతర్గతంగా ఆలస్యంచేయక ఆకట్టుకోకుంటే అవి మడికట్టుకొని నా
కోసం వేచి యుండవు
అపుడవి వేడెక్కి కొండెక్కినటుల ఆవిరైపోతాయి ఆ విరి అపుడు నాకు
దక్కదు, చిక్కదు
అందుకే అత్యవసరంగా వాటిని అందుకొని అందలం ఎక్కించకపోతే
అదృశ్యమైపోతుంది.

క్రమ సంఖ్య : 419 ధారావాహిక సంఖ్య : 7673

* సాయివి క్షుద్రశక్తులు కావు అవి రుద్రశక్తులు, వీరభద్రశక్తులు
అవి నిర్నిద్రశక్తులు ఉత్తమ ఉక్తులు ఉపాధ్యాయ ఊరటల ఉపన్యాస
ఉపనిషత్ శక్తులు
భక్తులకు భయ భక్త ఉక్తులు వీణాపాణి అనుగ్రహించిన అనుంగు ఉక్తులు
సాహిత్య సంగీతాల సారధ్యానికి అన్ని అవధానాలకు ఆప్తమిత్రులు
స్వయంభవ శంకర శక్తులు.



క్రమ సంఖ్య : 420 ధారావాహిక సంఖ్య : 7674

స్వామి నేడు తిలకించగ రేపు ప్రారంభం కానున్న పేదల
గృహసముదాయాన్ని ఏగుదెంచగలరని వినికిడి
స్వామికి పేదల గృహాలైనా వారికి అన్ని సదుపాయాలు అమరెనా! లేదా!
యన్నది స్వయంగా పర్యవేక్షణ చేయుటకు
స్వామికి అంతటి అత్యంత అభిమానం పేదలన్న, పిల్లలన్న అది వారి
దయార్ద్రతకు చిహ్నం
స్వామికి ఈ వయస్సున అంతటి ఓపిక శ్రద్ధ మమత వారిపై కలగటం
అది వారి అదృష్టం...

క్రమ సంఖ్య : 421 ధారావాహిక సంఖ్య : 7675

సాయి నడయాడువేళ ఈ వయస్సున సహితం అడుగులు తడబడుటలేదు
ఆలోచనలు తడబడుటలేదు ఆప్యాయతలు తగ్గలేదు భక్తులను
పలకరించువేళ
వారిది వజ్ర సంకల్పం వసరైన సంకల్పం అది అల్పం కాదు అనల్పం
ఇంతవరకు స్వామి ఏ కార్యక్రమం తలపోసినా అది ఆగలేదు సాఫీగా
సాగుతూనే ఉంది.

క్రమ సంఖ్య : 422 ధారావాహిక సంఖ్య : 7676

పూలు దారాలతో గొంతుకు ఉరిబిగించి అని వ్రాశారు జంధ్యాల పాపయ్య
శాస్త్రిగారు
పూలకు దారాలతో గొంతు కాదు పాపులు పాపాలతో తమ తమ గొంతుకు
ఉరి బిగించుకొంటున్నారు నేడు
పర్తినాధులు అట్టివారి ఉరిశిక్షను రద్దుచేయ రయమున వచ్చి
ఆదుకొంటున్నారు మనల
మరి మానవుడైన సాయి చేయు ఈ సాయములే ఆయన్ని మాధవునిగా
మార్చేశాయి.

క్రమ సంఖ్య : 423 ధారావాహిక సంఖ్య : 7677

ప్రశాంతినిలయంలో సాయి కుల్వంత మందిరంలో
భక్తులకు ఉక్కబోస్తున్న వేళనైనా విద్యుత్ పంకాలు పుంకాను పుంకాలుగా
గాకున్నా
అటనటనైనా అమర్చలేదు ఆకాశ పవనములే వారికి పయనమై వచ్చి
తాకాలని తాకీదు ఇచ్చారు సాయి
నిత్యం శీతల గదులు, శీతల కార్లలో మసలేవారికి ఇదొక అనుభవ
పూర్వక వ్యాయామం కావాలని కాబోలు సాయి ఆకాంక్ష
అదిన్నీగాక విద్యుత్ పంకాలు నిశ్శబ్ధాన్ని భంగపరుస్తాయని కూడ
సాయిసాలోచన కావచ్చు
ఏదో అంతరార్థం ఇమిడి యుండవచ్చు ఆ అంతరార్థంతో మనం
ఇమడలేక పోతున్నాం అనుకొంటా.

క్రమ సంఖ్య : 424 ధారావాహిక సంఖ్య : 7678

వినయం నటించవద్దు అది సవినయంగా సాగాలి ఆగాలి
అన్నది సాయి సాభిప్రాయం అదే వారి ఉపదేశం ఆదేశం
నటన కాగితం పూవు సవినయం అసలు పూవు తావి లేని కాగితపు
పూవు నిరర్థకం కదా!
అందుకే అసలు పూవులాటి సవినయంగా సాగాలన్నది సాయి అభిలాష.

క్రమ సంఖ్య : 425 ధారావాహిక సంఖ్య : 7679

సాయిపై నాప్రేమ లబ్ధి ఎరుగని నిశ్శబ్ధప్రేమ
సాయికిని నాపై ఉన్నది అదేవిధ అపురూప ప్రేమ అదే అభిమానం
సాయిని ప్రేమించని వారుండరు సాయి ప్రేమించనివారు ఉండరు
సాయిని ఎరుగనివారు లేరు, సాయి ఎరుగనివారు ఉండరు
సాయి సర్వాంతర్యామి సర్వులు సర్వం ఆయన అధీనం
సాయి నేత్రం అంగుళం పొడువు, వెడల్పు, లోతుగల ఆ అద్భుత అవయవం
ద్వారా
సాయి అవనిలోని అన్నిమూలలు అది తిలకించి పులకిస్తుంది
పలకరిస్తుంది
సాయి ఇదంతా ఎందుకు ఎవరికొరకు చేస్తున్నారన్నది ప్రశ్నకాదు,
తెలుసుకొంటే అది ఔతుంది జవాబు.,,



క్రమ సంఖ్య : 426 ధారావాహిక సంఖ్య : 7680

*భోగభాగ్యంబులు ఎన్నియోపొందియున్న మానవుడు మానవత్వాన్ని
మరిచాడు
భోగములు రోగములకు మూలము రాగము అనురాగములు
అగాధాల్లో పడద్రోసే సాధనాలు
భోజనములు అతిగా ఆరగించువారు అరగించుకోలేక అరిగిపోతుంటారు
భోధనలు శోధనలు సాధనలు సాగిస్తూ సాగిపోతున్న సాయిధన్యులు
మాన్యులు.

క్రమ సంఖ్య : 427 ధారావాహిక సంఖ్య : 7681

కోహంకు జవాబు సోహం సోహం నుండి వచ్చేది అహం
అందుకే అహం బ్రహ్మాస్మి అన్నారు మన మునులు మున్నెన్నడో
కడకు నీవే బ్రహ్మగా మారి బ్రహ్మాండాన్ని జయించవచ్చు
తగిన సాధన నీవు చేసిన రోజున అది సాధించి నీవే బ్రహ్మవౌదువు.

క్రమ సంఖ్య : 428 ధారావాహిక సంఖ్య : 7682

*వాత్సల్యానికి వానప్రస్తం లేదు, అది నిత్యం యవ్వనానికి ప్రతీక
వాత్సల్యం సాయిలో వయస్సు మళ్లినా అది రవ్వంత కూడ తరుగలేదు
ఇక దానికి తిరుగులేదు
వాత్సల్తంకే ఆయన వాత్సల్యం ఎరిగించిన వాత్సల్యవాహనుడు
వాత్సల్యం వాస్తవంగా అది సాయి సొంత జాగీరు, ఆయనది వాత్సల్య
కోనేరు
వాత్సల్యానికి వాయనం, వాత్సల్యానికి ప్రేమకు వారధి సారథి సత్యసాయి
వాత్సల్యానికి నూరేళ్లు నిండలేదు అని అది పండలేదు అది పండగకాదు
వాత్సల్యానికి అదే అసలు మూల్యం.

క్రమ సంఖ్య : 429 ధారావాహిక సంఖ్య : 7683

సాయి సుధామాధురికి శ్రీకారం పర్తిప్రాకారంలో చుట్టినా అది
అవనియంతా చుట్టుముట్టి
గట్టిగా ఆ బాబా బంధం ఈ గ్రంధంకు సుగంధమై సుపరిచిత గ్రంధంగా
అపరిమిత ఆనందంగా సాగుతున్న ఈ సాయి సాహిత్యగ్రంథం
ఉర్వికి ఉత్కంఠ రేపుతూ రేపుతూ రేపుమాపు అనక ఆనక అవనతంగాక
ఉన్నతంగా సాగిస్తున్నా సాయి సహకారంతో.

క్రమ సంఖ్య : 430 ధారావాహిక సంఖ్య : 7684

సాయి సత్యానికి నేను ఉపాధ్యాయుణ్ణి అన్నారట ఎన్నడో ఎక్కడో
అది అక్షరాల నిజం అక్షయమైన ఆ నిజం ప్రతిపక్షం కారాదని
ప్రతి అక్షరం అద్దపు ప్రతిబింబంగా ప్రతిధ్వనించాలని
పర్తిప్రభువుల ఆకాంక్ష ఆశయం ఆరాటం అదే ఆయన పోరాటం.

క్రమ సంఖ్య : 431 ధారావాహిక సంఖ్య : 7685

* విధి వికసించితే నదీప్రవాహంగా నిధులూరుతూ నవ్విస్తుంది
విధి వికటిస్తే అది వక్రిస్తే రధచక్రాల్లో పడి నలిగిపోవలసిందే
విధి విశ్వజనీనమైన వేళ విశ్వంబరుడైన సాయికి సేవలు చేయుటే నా
విధిగా
విధి వినువీధి నుండి మా గ్రామ వీధికి వచ్చి ఆపై పర్తి వీధికి పయనమై
ప్రశాంతి నిలయాన ప్రవేశించి
విధిగా విధులు నెరవేర్చే సమయాన నా నిధి నాకు పెన్నిధియైన సాయికి
విధి విధాన నా సాహిత్య నిధిని ధారాదత్తం చేసి ఆ అపార పారావారంలో
లీనమైపోతాను.

క్రమ సంఖ్య : 432 ధారావాహిక సంఖ్య : 7686

* వర్షరుతువు సాయి సాయముల క్రతువు ధారగా ధారాళంగా
సాగుతూనే ఉన్నాయ్
హర్షము అందుతో పొందుతూనే ఉన్నాము పొందికగా ఎందునలేని
విధంగా
కర్షకుణ్ణి కావ్యకర్షకుణ్ణి సత్యసాయి సాహిత్య కర్షకుణ్ణి
కర్షప్రకర్షల ప్రాబల్యం పునీతంగా నవనీతంగా సాగిస్తున్న సాయి సహకారంతో.

క్రమ సంఖ్య : 433 ధారావాహిక సంఖ్య : 7687

* విజయ పరంపరలు పరంపరగా పరమావధిగా విధిగా అదే నిధిగా పెన్నిధి
విజయాలే పరమావదిగా విధిగా పర్తినాధులు పరవశంగా పరుల
వశంగాకుండా
విజయ రహస్యాలు హాస్యాలుగాకుండా అసహ్యాలుగాకుండా
విజయాలకు విజయం నేర్పుతూ విజయాలే తనకు సరైన చర్యలుగా
భావిస్తారు బాబా!



క్రమ సంఖ్య : 434 ధారావాహిక సంఖ్య : 7688

సాయిని స్వాగతించటం ప్రస్తుతించటం ప్రస్తుతం నే చేస్తున్న క్రియ
సాయి సహకరించుట వల్ల అంతర్గతంగాను బాహ్యంగాను బాబా
చేస్తున్నారు అదే పనిని పనిగట్టుకొని
సాయి సర్వే చేశారు భక్తులను, ఇంకనూ చేస్తున్నారు అందు నేను
మొదటి వంద మందిలో ఒక్కణ్ణిగా అంచనా వేసుకొన్నాను
సాయి నా అంచనాను అంచెలంచెలుగానైనా అంగీకరించి ఆ
ధృవపత్రం నాకొసగమంటున్నా!

క్రమ సంఖ్య : 435 ధారావాహిక సంఖ్య : 7689

ఆవుకు మించిన సాధుజంతువు లేదు ఆవు కామధేనువు
సాయి కల్పవృక్షం, అక్షయపాత్రగల అధ్వితీయుడు సాయి
సాయికి సాపత్యం స్వచ్ఛ సాహిత్యం స్వచ్ఛమనస్తత్వం, స్వచ్ఛభక్తి
అవి నాలో మెండుగా మండుచున్నవి, పండుచున్నవి, వండుచున్నవి,
అవి పండు పక్వదశకు చేరెను నేడు.

క్రమ సంఖ్య : 436 ధారావాహిక సంఖ్య : 7690

విశ్వవినువీధిలో వింతలు కోకొల్లలు వాటికుండవు ఎల్లలు ఎల్లకాలం
సాయి పశాంతి నిలయ వీధిలోను ఉన్నవి వింతలు, అద్భుతాలు అవి అద్భుతం
సాయి వీధులు విఫణివీధులు కావు అవి ఆ విబుధ వీధులు వీబూది
వీధులు
సాగర జలవీధుల్లోను కలవు జలాలు ఆ జలాల్లోను ఉంటవి ఎన్నో వింత
వింత వినిమయ విషయాలు.

క్రమ సంఖ్య : 437 ధారావాహిక సంఖ్య : 7691

ఆకారం అక్షర పతీకారంకు పతీది కానక్కరలేదు శ్రీకారం
కారం ఓంకారర ఓ ఆకారంగా, ఘీంకారంగా, ఝుంకారంగా
కారం మమకారంగా ఆ పకారంగా సాయి సాకారంగా సాగించే అక్షరాకారంగా
కారం వికారం కానక్కర లేకుండా విక్రమాకారంగా సాయి సాయముల
ఆకారంగా మారి
కారం తేజోకారమై మేఘాకారంగా మారి ఆ మేఘం నుండి మెరిసే
మెరుపు తీగాకారమై వర్షిస్తూ
కారం నిత్య సత్యసాయికారంగా కలకాలం కాంతుల ఆకారంగా ఆ
ఆకారం అవనిలో పత్యక్షమాయెను
కారంకు కారణం లేకుండా పరోపకారం పజోపయోగకారంగా
సకారణమై సాకారంగా సాగుతూ
కారం కడకది కడలికి కదలిరాని మహోపకారంగా సాయి ఆకారంగా
రూపుదాల్చిన దేదీప్య ఆకారమైపోయింది.

క్రమ సంఖ్య : 438 ధారావాహిక సంఖ్య : 7692

* నే "సాయి సుధా మాధురి" లిఖించువేళ సాయి నాకు అంతర్గతంగా
ఇస్తారు శిక్షణ
అది అన్ని విధాల ఆలోచనలతో ఔతుంది ఎంతో విలువైన విచక్షణ
అపుడది నా కావ్యానికి కాగలుగుతుంది ఎనలేని రక్షణ
నాకెన్నడు నే వ్రాయువేళ ఏ సన్నివేశంలోను ఎదురు కాలేదు నిరీక్షణ
అడపా దడపా ఎన్నడైనా ఓ క్షణం అంతకు మించి లేదు ప్రతీక్షణ
భరించి విరించి వివరించినా ఆహారంగా నే తినేది నిత్యం అక్షయ
అక్షరాల భక్షణ
నియమిత వేళల్లో తప్ప తక్కిన అన్ని వేళలు నే తలువనైనా తలువను
నా నీరజాక్షిణి
వనిత, విత్తం, పుస్తకం, పరహస్తం, గతం గత: అన్న సూక్తిని కాదని
నావాణి పదాలు బంపగ అదే నాకు అవుతుంది పరిరక్షణ.

క్రమ సంఖ్య : 439 ధారావాహిక సంఖ్య : 7693

అన్ని మంచి పనులు ప్రథమంలో ప్రతికూల వాతావరణంతోనే
ప్రారంభమౌతాయి
అందుకే ఆ ప్రతికూల వాతావరణాన్ని తట్టుకొని తిట్టుకొనక ఎవరిని
ఆపై అప్రతిహతంగా సాగాలి సాయిలా సాయికిన్నీ అన్నీ అడ్డంకులే
ఇప్పటికీ ఏ మంచి కార్యం తలపెట్టినా అడ్డంకులు తప్పటం లేదు
భగవాన్ సాయికే అవి తప్పనపుడు మనమెంత? మనం
మానవాతీతంగా ఎదుర్కోవాలి
సాయి మాధవాతీతంగా ఎదిరించి ఎదతో మమతలు, మహిమలు
చూపి కార్యసాధన చేస్తుంటారు సాయి.

క్రమ సంఖ్య : 440 ధారావాహిక సంఖ్య : 7694

* సాయి ఆవరణలో అన్నిట అందరికి సుభిక్షం
సాయి ఆలోచనలు ఆప్యాయతలకు లేదెన్నడు దుర్భిక్షం
సాయి సహపంక్తి సర్వులకు ఎంతో ఆధ్యాత్మిక ఆనందం ఆయన సమక్షం
సాయిని ఆత్మపరంగా ఆ పరమాత్మను పూజించి ఆయనకు సమర్పించు నీ
వక్షం సాయి అపుడు వారికైవారు వహిస్తారు నీ పక్షం
సాయి అది చేసేదెన్నడు కాదు పరంపరగా ప్రత్యక్షం
సాయికి ఆ అర్పణ సమర్పణలు సాగించు పరోక్షం
సాయి ఆపై కారెన్నటికి నీకు విపక్షం ఔతాం ఆయనకు మనం స్వపక్షం.



క్రమ సంఖ్య : 441 ధారావాహిక సంఖ్య : 7695

కొందరు రకరకాల అకాల మరణాలపాలౌతున్నారు
మరికొందరికి మరణమే శరణం అంటుంది
అట్టివారిలో సాయి ప్రథములు ఆ పరమపద సోపాన యాత్రలో
సాయి కలకాలం ఈ కలికాలంలో సైతం స్వచ్ఛంద మరణం పొందగల
దైవం.

క్రమ సంఖ్య : 442 ధారావాహిక సంఖ్య : 7696

సఖికి సుఖప్రసవం జరగాలని సఖుడు నెలలు నిండిన అర్ధాంగికి
కోరుకుంటాడు
సత్యసాయి తన భక్తులకు ఎన్నడు ఎక్కడ ఏ విధ బాధలుండరాదని
బాబా భావన దీవన
మరి నా సాహిత్యం సహితం సాఫీగా సాగాలని సాయి అభిలషిస్తుంటారు
తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ప్రేమించేకన్న సాయి నన్నెక్కువ
ప్రేమించి అక్కున చేర్చుకొంటారు.

క్రమ సంఖ్య : 443 ధారావాహిక సంఖ్య : 7697

కొన్ని పనులకైనా కొందరు చుట్టపు చూపుగా చుట్టుతారు శ్రీకారం
ఓనమాలు వస్తేచాలు ఓంకారం, ఘీంకారంగా చేస్తారు మరికొందరు
ఎన్ని అన్ని శాస్త్రాలు తెలిసినా శ్రీకార ఓంకారాలు తెలుసునని విర్రవీగరు సాయి
నిండుకుండ తొణకదు అనుటకు ప్రత్యక్ష ప్రతీక సాక్షి సాయి.

క్రమ సంఖ్య : 444 ధారావాహిక సంఖ్య : 7698

* ఎవరైనా! ఎక్కడైనా! ఎపుడైనా! చేసేది వత్సరానికో యజ్ఞం
సాయి చేసేది నిత్య నిర్మమతల యజ్ఞం కాదది నిర్దుష్ట ప్రతిష్టా యజ్ఞం
అది అవధులులేని ఆత్మీయతా యజ్ఞం ప్రత్యేక పరమ పవిత్ర ప్రజ్ఞం
అవనికి అది ఆధ్యాత్మికానికి ఆదరణల సమాదరణల రణ రుణయజ్ఞం.

క్రమ సంఖ్య : 445 ధారావాహిక సంఖ్య: 7699

* ప్రజార్థం పూజార్థం, ప్రజార్థం, పవిత్రార్థం పుడమికి ప్రయత్నార్థం
ప్రజాభిష్టం సర్వాభిష్టాలకన్న మిన్న తక్కినవన్నీ సున్న కాకున్నా ద్వితీయాభిష్టమే
ప్రజాక్షేమంకు మించిన క్షేమం లేదు మిగిలిన క్షేమాలన్నీ క్షామ సమాలే
అవి వాసనలేని కుసుమాలే
ప్రజా ధ్యేయమే ప్రథమ ధ్యేయము దానికే దక్కవలసియున్నది ప్రథమ
తాంబూలం అదే సాయిసాగిస్తున్నారు.

క్రమ సంఖ్య : 446 ధారావాహిక సంఖ్య: 7700

సాయి సముఖాన వారి ముఖము ప్రముఖముగానే ప్రజకు ప్రదర్శితమే
నా ముఖము వారికి ముభావ ముఖము కాదు ప్రభావ ముఖమే కాని
సాయి సమక్షం స్వపక్షంకే దక్కు ఆ దిక్కు దిక్కులేని వారికి దక్కు ఆ
దుక్కు దృక్కులు
అందరి భక్తుల అభీష్టం సాయికి సామీప్యం కావాలనేదే అత్యంత ఆతురతల
ఆవేశం.

క్రమ సంఖ్య : 447 ధారావాహిక సంఖ్య : 7701

* బాబా పలుకులు ప్రవచనాలు మృధుమధుర శబ్ధం మృదంగం
బాబా ప్రతి ఉత్సవానికి చేసే చెప్పే భక్తులకు నచ్చే ప్రసంగం
బాబా భక్తుల బాధలను బాబా చేయరు ఎన్నడు చదరంగం
బాబా భక్తుల రక్షించాలన్నదే సాయి అసలు అంతరంగం.

క్రమ సంఖ్య : 448 ధారావాహిక సంఖ్య : 7702

సాయి సాగించే ఆధ్యాత్మిక అధ్యయన అధ్యాయం అన్యులకు అసాధ్యం
ఆ అధ్యయనం అధ్వితీయం అద్భుతం ఆధ్యాత్మికానికే అది అపురూపం
సాయి ఆధ్యాత్మికం ఆత్మీయతలు అవి అపూర్వ సహోదరులు
అవి కవలలు కాసారపు కలువలు కాంతారపు వనమూలికలు.



క్రమ సంఖ్య : 449 ధారావాహిక సంఖ్య : 7703

* విమర్శలు, విస్తుపోవటాలు విస్తరిస్తూనే ఉంటాయి సాయి సలుపు
క్రియలు సతతం
విశ్వవిఖ్యాతంగా సఖ్యం, ప్రేమ ఆరాధన ఆధ్యాత్మికాలు సత్యం, ధర్మములే
దార్శనికాలుగా
వినువీధిదాకా సాగిస్తున్న సాయి సాంద్రత సచ్ఛీలతల సాయంతో
సవినయంగా
విపులంగా చర్చిస్తే అవనిలో అంతట అద్భుతాలు చేసినవారు కానరారు
సాయిలాటివారు.

క్రమ సంఖ్య : 450 ధారావాహిక సంఖ్య : 7704

* నే కాను వాల్మీకి కోకిలం, కాలేను ఆలాటి కోకిలం
నే వ్యాసకోకిలము కాదు, వ్యాసాల కోకిలమూ కాదు, వ్యాపార కోకిలమూ కాదు
నే కాగోరుతున్నా సాయి, సరస్వతుల సహకారంతో
నే సాయి సాహిత్య కోకిలం సమతుల్యంగా కాగోరుతున్నా!

క్రమ సంఖ్య : 451 ధారావాహిక సంఖ్య : 7705

సాయి సర్వజ్ఞులు సర్వులకు సాయి సహకార ప్రవాహం ఆవాహంగా
అందుతోంది
సాయి సర్వ శాస్త్రములు అభ్యసించకనే అబ్బిన అభ్యుదయ వాది
సాయికి సర్వం ఆధ్యాత్మికాన్ని అందలం అధిరోహింప చేయుటే ధ్యేయం
సాయికి సానుకూలత అనుకూలత అవధూతల అధినేత సర్వేశ్వర
అవతారంకావటం.

క్రమ సంఖ్య : 452 ధారావాహిక సంఖ్య : 7706

సాయికి ఊర్ధ్వ పుండ్రములు లేవు, తిరునామము లేదు
సాయి ఊర్ధ్వలోకముల నుండి ఏగుదెంచినవారు కదా!
సాయికి ఉన్నది తిరుఆలోచనలే కాని తిరునామమక్కరలేదు
సాయి కాషాయము ధరించిన కసాయికాదు ఆయన పవిత్ర గోసాయి
సాయి రాయి కాడు, పరాయి కాడు, కిరాయి కాడు, కాంచన రాయి
సాయి సర్వులక్షేమం ఆసించే ఆధ్యాత్మిక కలికితురాయి.

క్రమ సంఖ్య : 453 ధారావాహిక సంఖ్య : 7707

శ్రీమద్ రామాయణంలో సుందరకాండ సుందరమైనది
శ్రీమద్ సాయిరామాయణంలో సుందరమైన కాండలు అనేకం
ఉచిత విద్య కాండ, ఉచిత వైద్య కాండ, ఉచిత జలకాండ, ఉచిత గృహ కాండ
ఇలా ఇలా కాండలు కోకొల్లలు ఎల్లలు లేవు వాటికి
ఆ కాండలకు కాండవదహనం లేదు, లంకా దహనం లేదు
ఈ కాండ కాండమున కండ కావరములుండవు కనికరములేకాని
నా కవనపు కరములు మోకరములు సత్యసాయికి అవి ప్రతిష్టాకరములుగా
మరిన్ని కాండలు కొండొకచో కొండలైనా కొండెక్కవు ఇవి కలకాలం
సాగేలా సాయి సాయము అర్థిస్తున్నా!

క్రమ సంఖ్య : 454 ధారావాహిక సంఖ్య : 7708

వ్యాఘ్రమునకు వ్యాయామం ఆహారపు, విహారపు అవసరాలే
ఆ పరిసరాలు ప్రభావాలు వ్యాఘ్రమునకు శీఘ్రము శ్రీకారం చుట్టుటే
విరిహారం
సాయికి సాయములు చేయుట భక్తులకు దర్శనం ఈయుటే ఆహారం
విహారం
కాకున్న వారికది విషాహారంగా విచారకరంగా భావిస్తారు బాబా!

క్రమ సంఖ్య : 455 ధారావాహిక సంఖ్య: 7709

* కుశలం సాయి కౌశలం, సాయిక్రియలు కుశల కౌశలాలు కవలలు
కువలయ కలువలు సాయి కమలనాధులు, విమల విరివరులు
కుతంత్రాలు, ఏ తంత్రాలు లేని మంత్రాలు లేని మహారాజు సాయి
కురుల దేవుడు కూడ కుపితకాడెన్నడు కుచ్ఛితము లేదు అని కచ్చితంగా
నేను చెప్పగలను.

క్రమ సంఖ్య : 456 ధారావాహిక సంఖ్య : 7710

* సాయిది ఆధ్యాత్మికంగా అత్యంత అత్యుత్తమ ఆంతర్యం
సాయి మనసుకు కలదు ఎంతో విలువైన సౌంధర్యం
సాయి తెర వెనుకనుండే సాయములు చేసే ఆహార్యం
సాయిది ఏ విధంగా ఎంచినా అది కాదు విపర్యం
సాయి ఆధ్యాత్మికం అమలు జరుపుటలో ప్రదర్శిస్తారెంతో ధైర్యం
సాయి ఆధ్యాత్మికాన్ని ఆప్యాయతలు, మమతలు, మహిమలు మిళితం
చేసి సాధిస్తారాకార్యం.



క్రమ సంఖ్య : 457 ధారావాహిక సంఖ్య : 7711

గురు పూర్ణిమా? వ్యాసపూర్ణిమా? ఏ పేరైనా ఒక్కటే
అది ఆషాడమాస పూర్ణ పూర్ణిమ అదే వ్యాస పూర్ణిమ
నేను గత రెండేండ్లనాడు హిమాలయాలను సందర్శించటం సంభవించింది
అపుడు అక్కడున్న ఆ పవిత్ర వ్యాసగుహను సందర్శించాను
అది వ్యాసార్థంలో చిన్నదేయైనా పరమార్థంలో బహుపెద్దది
అలనాడు ఆ మహనీయుడు భారత భాగవతాలను రుచిగ, శుచిగ
రచించి వచించగ
వినాయకుడు లిఖించెనని జనస్మృతి అది నేటికి భారతీయుల స్మృతి
పథం నుండి తొలగిపోలేదు
అది ఆ మహనీయుని జ్ఞాపకంగా ఓ జ్ఞాపికగా ప్రతి వత్సరం సాయి
సాగించటం ఎంతో అభినందనీయం.

క్రమ సంఖ్య : 458 ధారావాహిక సంఖ్య : 7712

సాయి ముక్కుపచ్చలారని ముక్కంటివాడు, ముముక్షు ముక్కంటి
సాయి మునుపటి ముక్కంటి కాడు అంతరిక్షాన్ని సైతం భువినుండి
వీక్షించే ముక్కంటి
సాయి ముక్కోపి ముక్కంటి కాడు ముద్దొచ్చు ముక్కంటి సద్దుచేయని
ముక్కంటి
సాయి ముమ్మూర్తుల ఆర్తుల నాదుకొంటున్న ముక్కంటి మునుల
ముక్కంటి ఒక్కంటికి చెక్కుచెదరని ముక్కంటి సాయి.

క్రమ సంఖ్య : 459 ధారావాహిక సంఖ్య : 7713

ఆధునికం అత్యాధునికం అత్యాశ కాదు అది అవసర ఆశ
ఆ ఆశ అడియాశ కాకుండా అందరు అవస్థలు పడకుండా
ఆ అవతారపురుషుడు ఆధ్యాత్మిక అవసరాన్ని గుర్తించి
ఆధునికాన్ని, సనాతనాన్ని మిళితం చేసి సాయి సాగిస్తున్నారు సత్యమైన
అత్యుత్తమ విధానం.

క్రమ సంఖ్య : 460 ధారావాహిక సంఖ్య : 7714

మతాలు, కులాల్లో సైతం ఉపమతాలు కులాలు కలవు
ఉదాహరణకు వైష్ణవకులం వైఘానసులు, పాంచరాత్రులని
మరిబ్రాహ్మణుల్లో వైదీకులు, నియోగులని
ఇక క్షత్రియుల్లో సూర్యవంశం, చంద్రవంశ క్షత్రియులని
కాని సాయికి మతాలకులాల కుమ్ములాటలు లేవు
ఆయన కులం, మతం అన్నీ ఆత్మీయత, ప్రేమ ప్రేమ ప్రేమే ఆయన తారక మంత్రం.

క్రమ సంఖ్య : 461 ధారావాహిక సంఖ్య : 7715

* సాయి బంధం, నా బంధం అది అక్షరాలకు అందని అక్షయ అనుబంధం
సాయిది, నాది అద్భుతబంధం, అపురూప బంధం, అది అమరబంధం
సాయిది, నాది అద్వితీయ బంధం, ఆత్మీయతాబంధం, ఆధ్యాత్మికాబందం
సాయిది నాది అవనిలో ఎవనికి లేని బంధం అది మానవ - మాధవ బంధం.

క్రమ సంఖ్య : 462 ధారావాహిక సంఖ్య : 7716

* రాక్షసులకు రక్షాబంధమా? శిక్షాప్రబంధమా?
రాక్షసత్వానికి లక్షవిధాల విశదపరచినా
రాక్షసత్వానికి పక్షపాతముండదు భక్షించటానికి
రాక్షస రాజకీయానికి రాజీలేదు శిక్ష ఉరిశిక్ష ఏదైనా ఒక్కటే విధించే వారికి
రాక్షసత్వం రాకేందు వదనుడైన సాయి సమక్షంలో కాదు చెల్లుబాటు
రాక్షసక్రీడలు క్రినీడలుగా మారవలసినదే బాబా ప్రశాంతి నిలయంలో.

క్రమ సంఖ్య : 463 ధారావాహిక సంఖ్య : 7717

పర్తిప్రశాంతి నిలయంలో విద్యుత్ ప్రదర్శనలుండవు
పర్తిలో విద్యుక్త ధర్మప్రదర్శనే ప్రధానాశయం
పర్తిలో ప్రవర్తన ముఖ్యం సఖ్యంగాని ప్రదర్శనలు కావు
పర్తిలో పర్తినాధులే ప్రధాన అంశం ఆయనే అట అంకుశం, అంకురార్పణ.



క్రమ సంఖ్య : 464 ధారావాహిక సంఖ్య : 7718

వ్యాసుని వ్యాపకాలే జ్ఞాపకాలుగా జ్ఞానదీపికలుగా
మనసే ప్రమిదయై ఆ ప్రమిదకు కారుణ్యరసమే తైలమై
నా ద్వినేత్రములే దివ్యం ద్వివత్తులై ఎడతెగని జ్యోతులుగా
జాతికి నీతి ఖ్యాతి ప్రజ్వరిలింప చేసే ప్రచండ జ్యోతులై అఖండంగా
సాయి సహకారంతో వెలుగుతున్నాయ్.

క్రమ సంఖ్య : 465 ధారావాహిక సంఖ్య : 7719

అఖండ అద్వితీయ అద్భుత అమర అత్యున్నత అధినేతగా
అందరికి ఆధ్యాత్మిక ఆశాజ్యోతిగా ఆలస్యంలేని కానీయని కాంచన నేతగా
ఆతిథ్యం ఆదర్శంగా ఆత్మీయంగా ఆత్మలను ఆ పరమాత్మ పరిశీలించి
ఆమనిగా మనల తీర్చిదిద్ది ఏ ముని ఈయని ఈయలేని
ఈర్ష్యాద్వేష రహిత సమాజాన్ని అందించుటకు అత్యంత శ్రమని ఓర్చి
ఉర్వికి ఉపకారం ఉచితంగా చేయ బూనుతున్న సత్యసాయి క్రియలు ఉచితం.

క్రమ సంఖ్య : 466 ధారావాహిక సంఖ్య : 7720

* రసగుళికల లాటి రసరమ్యపదాలు బంపి
రమ్యమైన రాగ సరాగ అనురాగ ఆధిపత్యంతో
రసజ్ఞత విజ్ఞత సమయజ్ఞతల సమయోచిత ఉచిత పదపందేరం
రయమున చేసి సాయి సాహిత్య సందేశం అన్యోపదేశంగాగాక
అన్యోన్యోపదేశంగా సాగిస్తారు సాయి.

క్రమ సంఖ్య : 467 ధారావాహిక సంఖ్య : 7721

రారా! రారా! రాజకుమారా! రాజీవలోచనా! రామచిలుకలా!
పలుకులు వద్దు పనులే ముద్దు పరువం ఖద్దు ఆపై ఆ పసికందులకు
ఆ పసందులే సుద్దు
వల్లమాలిన తెల్లారిపోయిన గొల్లలా గోడు గోడున ఏడ్చేగోడు వలదు
సాయి జాడ తెలుసుకొని తెలుపుగోడు గోడ మీద రేపులాగాక
తక్షణం నీ గోడును దౌడు తీయించి తౌడు పశువులకు పంచి
బియ్యం నీ పంచను పంచి ప్రేమను పెంచి పర్తికి పేరు ప్రతిష్టలు
పెంచుతున్నారు సాయి.

క్రమ సంఖ్య : 468 ధారావాహిక సంఖ్య : 7722

ఏడు అడుగుల బంధం కాదు ఏడులోకాలబంధం ఏకలవ్యబంధం
ఏ విధంగా చూచినా ఏ సంబంధంలో చూచినా
ఏసు, అల్లా, రామ్, రహీమ్ ఈలా ఈలా అందరి దేవుళ్ల బంధంలో
బాబా బంధం
ఏకగ్రీవంగా సుగ్రీవంగా సస్యశ్యామలంగా సాయి సాగించే
సాయములకు డెబ్బదారేడులు నిండిన బంధం మాది.

క్రమ సంఖ్య : 469 ధారావాహిక సంఖ్య : 7723

మరాళం నడకలు నడుస్తుంది, నేర్పుతుంది, మయూరం పురివిప్పి
నాట్యం చేస్తుంది
మనిషి నడుస్తాడు, నాట్యం చేస్తాడు, మాటలు మాట్లాడుతాడు, ధనం
మూటలు కడతాడు
మనిషిలో మానవత్వం ఉన్నవారు ఉన్నారు, లేనివారు ఉన్నారు
మంచితనంలో మాత్రం సాయిని మించిన మొనగాడు లేడు మమతలు,
మహిమల్లోను మహిలో సాయికి సాయే సాటి.

క్రమ సంఖ్య : 470 ధారావాహిక సంఖ్య : 7724

విశ్వంలో వినువీధిలో విను కను కనువిందు చేస్తుంది విశ్వం
అవనిలో అను పర్తివీధిలో అను విధి విధిగా వచ్చి వ్రాలుతుంది సాయి
సమక్షంలో
అదే విధిని విధిగా విధికే నిధిగా పెన్నిధిగా సాయి ఆదేశిస్తారు
అదే పనిగా పరువంగా పనస చదివే విధం ప్రణవంగా పరమపదానికి
ప్రమాణంగా.



క్రమ సంఖ్య : 471 ధారావాహిక సంఖ్య : 7725

అర్ణవం అంచులు అవి అచంచలంగా అవినాభావ అపురూప ఆదిత్య
స్వరూప సంబంధం
అదే అసలు సంబంధంగా ఆ అంచులను అలలు అలవోకగా అంటుతూ
ఆపై కుంటుతూ క్రుంగిపోతున్నాయ్
అంటీ అంటని అవ్యాజానురాగంగా గాక గాజుపలకంగాగానే కాని
శిలాపలకంగాగాక
అవని అవనికకవి ఎవనివి గానివిగానే తోపింప చేసినా
నవనవోన్మేషంగా ఈషన్మాత్రం కూడా ఈశులేనివైనా
అనురాగంలో పర్తినాధునికి తీసికట్టుగా కలసికట్టులేక ఎగసిన అల
మరుక్షణం విరిగిపోతూ
అది కెరట కిరీటాల పతనపోరాటంగా అనవరతం అవనతం ఎరుగని
సాయికి అంబోధి సైతం దాస్యం చేస్తోంది
అంబరాన నీలిమేఘాలు అంబోధిని నీలి కెరటాలు, అవనిలో నీలినీలి
వినీలంకాని వింతవింత వార్తలు
అన్నిటికి అతీతమైన పునీతమైన సాయికి ఈ సాయంకాలం చేస్తున్నా
సాష్టాంగం జలనిధి అలలపై నుండి ఈ దినం.

క్రమ సంఖ్య : 472 ధారావాహిక సంఖ్య : 7726

సాగర సామ్రాజ్యంలో సామాన్య అలలకు అలజడి ఆ అలల ఒరవడిని
వలలు శిలలు శిలువలై బాధిస్తాయి తనపుత్రులైన
మత్స్యాలను మత్సరంతో పట్టి బాధిస్తున్నాయని, వధిస్తున్నాయని
అపుడా అలలు విజృంభించి ఎగసి ఎగసి ఉరికి ఉరికి ఉర్విపైకి వచ్చి
మనల ముంచ యత్నిస్తాయి
అపుడు సాయి సాగరాన్ని సాచి తన చేయిని అడ్డుకొంటారు తన భక్తుల
ముంచి బాధించవద్దని.

క్రమ సంఖ్య : 473 ధారావాహిక సంఖ్య : 7727

సంద్రపుజలాల్లో ఓడపై పయనించు వేళ
ఆ జలాలు పుడమిపై నీలి పరదా పరచినట్టు, కెరాటాలు ఆ పరదాపై
ముడతలు పడినట్లు గోచరిస్తోంది
ఆ జలాలను పుడమే భదపరచినట్లు అవి ఎన్నడు చిద్రము కానీకుండా
జనులకు ఆ జలాలు అదే జలాలు ఆజన్మాంతం సహకరిస్తుంటాయి
వర్షరూపంగా.

క్రమ సంఖ్య : 474 ధారావాహిక సంఖ్య : 7728

సింగపూరునుండి ఓడపై లంకావిద్వీపమునకు దేదీప్య పయనం
సాగించాము
రూప్యములు సారూప్యములేని విధంగా ఖర్చు చేశాము
అయినా దక్కినది, చిక్కినది, బొక్కినది శూన్యం, బొక్కసం మాత్రం
ఖాళీ ఆయెను
అంతకన్నా పర్తివెళ్లి పర్తినాధుని ప్రసంగము ప్రవచనమూ విన్న దక్కేది
దివ్య ఫలం దివ్య దర్శనం.

క్రమ సంఖ్య : 475 ధారావాహిక సంఖ్య : 7729

నైరాశ్యం లేదు విసుపు, విరామం లేదు సాయి రామం రచించుటకు
ఆరామంగా మా ఆరామంలో ఆ రామం సాయిరామం సాగిస్తున్న
సావధానంగా
అది అవధరించమని అర్థించను మర్దించను సమర్థిస్తాను సదుద్దేశ్యంతో
సర్దుచేయక
నిత్యం నిద్దురపోను ఆ విద్దియను వినయంగా నయంగా నడిరేయి
అని చూడక
చూడామణిగా చూస్తా అద్దానిని నినదిస్తా, అవదరిస్తా, ఆరాదిస్తా!
ఆ ఆరాటం పోరాటంగా సాగిస్తా సాయి సుధామాధురి పదునుగా
పదునెనిమిది భాగాలను భావ్యంగా భవ్యంగా!

క్రమ సంఖ్య : 476 ధారావాహిక సంఖ్య : 7730

జడ భరతుడను కాను జవరాలికి జడవేస్తాను, ముడివేస్తాను సడిచేయక
కలికికి కితాబు ఇస్తే మతాబులా వెలుగుతుందామె ముఖారవిందం
ముదితకు ముద్దు సుద్దు కాదు ముచ్చట ఎచ్చటైనా ముముక్షం
కావాలంటే జవరాలి ప్రియురాలి ప్రేమను పరుండబెట్టి
సాయి సమక్షంకు సాగితే అదిలాగితే లలన భజనకన్నా సాయి భజన
చేస్తే మోక్షం ఇహం పరం దక్కుతాయి.



క్రమ సంఖ్య : 477 ధారావాహిక సంఖ్య : 7731

భుజబలంకన్నా భజన బలం మిన్న బాబా సృజనబలం మిన్న
భాజా బజంత్రీలకన్నా బాబా మహిమలు మంత్రాల లాటి మాటలు మిన్న
బాబా బాహ్యరూపంకన్నా అంతర్గత ఆత్మీయం ఎంతో మిన్న
బాబా బాబాయి పలుకులు మిఠాయికన్నా ముధురం బాబా మమతలు
మహిమాన్వితాలు కార్యాచరణాలు కావు చర్వితచరణాలు.

క్రమ సంఖ్య : 478 ధారావాహిక సంఖ్య : 7732

వృత్తిని విస్మరించకుండా ప్రవృత్తిని పలుచన పరచకుండా
అందుకు నివృత్తిగా ఆ ప్రపత్తిగా ప్రతిపత్తిగా
అదే వ్యుత్పత్తిగా ఉత్పత్తిగా ఈ మృత్తికపై జీవించియున్నంత కాలం
సాయి సాహిత్యమైన సాయి సుధామాధురిని ఆణిముత్యంగా వెలయింప
చేయ
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సహకార ఆశీర్వాదాలతో కొనసాగించగలనని
కొన ఊపిరి వేళ కూడ కొసరి కొసరి ఉల్లి ఉసిరిక మల్లికలలాటి పదాలతో
పరవశంగా లభించ ప్రయత్నిస్తా.

క్రమ సంఖ్య : 479 ధారావాహిక సంఖ్య : 7733

* చేనేతగాడు వస్త్రములను దారములతోనే చేస్తాడు మన ఆ నేస్తగాడు
చేతితో మత్స్యముల వలను అల్లుతాడు పల్లెవాడు పల్లెలో
చేత కలమిడి పుస్తకముపై మస్తకము నుండి గాక జిహ్వాతో వచించి
లిఖిస్తాడు ఉపాధ్యాయుడు
చేతనమైన నీ మనసు వయస్సును సైతం లెక్కించక ఒక్కించుక కూడ
చేదు నిజాలైనా మధురిమ మాటలతో అల్లుతుంది నేస్తుంది లిఖిస్తుంది
మనస్సనే పత్రంపై మౌనంగా మాననీయంగా
చేవగల సాయి పదాలు ఆపదలపాలుగాక అవే ద్విపదలై దీపాలై
ఆత్మావలోకనంతో అంధకారాన్ని అంతరింప చేస్తాయి.

క్రమ సంఖ్య : 480 ధారావాహిక సంఖ్య : 7734

మనం అనుకొనే నిజాలు నిజంగా నిజాలు కావు
మనం అనుకొనేవి అబద్ధాలన్నీ నిజంగా కావవి అబద్ధాలు
అలానే సాయిని గూర్చి ఉన్న వదంతులు అవి ఉదంతాలు కావు
అదే రీతి కొందరు నిజాలుగా వర్ణించేవి అవి సాయిపై పలికే భక్తి ఉక్తులే
కాని కావవి నిజాలు.

క్రమ సంఖ్య : 481 ధారావాహిక సంఖ్య : 7735

సూర్యచంద్రులు సంద్రానికి రెండు ద్వినేత్రాలు, నేస్తాలు
అవే అర్ణవంకు అభినేత్రులు రాత్రులు పగలు పరువానికి పరాకాష్టలు
అలలు కలలు కంటూ సూర్యోదయం కోసం కాచుకొని ఉంటాయి
అవే అలలు చంద్రోదయంతో చల్లబడి వెల్లకిలాబడి
మరలా మరలా రవికిరణాలకోసం తపించి తపించి ఆ తపస్సుకు మెచ్చి
సూర్యభగవానుని దర్శనం
ఇనుడు ఇలకు దర్శనమీయ పైకి పైపైకి వచ్చువేళ
సాయి సూర్యుడు తన భక్తుల దర్శనార్థం ప్రతిక్షణం ప్రతీక్షించకుండా
ప్రతి ఉదయం దర్శనం ఈయటం అన్నది
అది సూర్యుడు గతి తప్పవచ్చునేమో కాని సాయి సూర్యుడు గతి ఆ గీత
రీతి, నీతి తప్పని రవిరాజు సాయిరాజు.

క్రమ సంఖ్య : 482 ధారావాహిక సంఖ్య : 7736

ప్రభూ పర్తి ప్రభు నే ప్రకృతిని ఆరాధిస్తాను ఆ ప్రకృతికి ప్రభువైన పర్తిప్రభును
మరింత ఆరాధిస్తాను
ప్రకృతి వికృతిగా మారనీకుండా నా ప్రతి నీ కృతి కాపాడాలని
ప్రభూ అది పాడి గాకున్నా నీ భక్తుల కాపాడే అస్త్రం ఆ పుస్తకం కావాలని
కలలు కంటున్నా
ప్రకృతి ఆకృతి పరాకృతిగాగాక పురాకృత సుకృతంగా నీవు మలచి నీ
కృతిని నీవు స్వీకృతి చేయమని అర్థిస్తూ, ప్రార్థిస్తున్నా!

క్రమ సంఖ్య : 483 ధారావాహిక సంఖ్య : 7737

* ఆరాధకుణ్ణి ప్రకృతి ఆరాధకుణ్ణి పర్తిప్రభు ఆరాధకుణ్ణి
ఆ రాధ మాధవుని ఆరాదించిన ఆంతర్య అభిమానాల మాన్యంగా
ఆరాధనాభావం బాబాపై పెంచుకొని పంచుకొంటున్నవారి మమతలు,
ప్రేమలు
ఆరాధన ఆ ఆరాధన ప్రేమారాధన ప్రశ్నించలేని పరవశంతో నావశం
చేసుకొన్న ఆరాధనా ఆరాధకుణ్ణి.



క్రమ సంఖ్య : 484 ధారావాహిక సంఖ్య : 7738

* ఆకాశం, అవని, అర్ణవం, అకార, ఆకారాల త్రయం
ఆ ఆకారాలు అవి త్రివేణి సంగమంలా సంగమించి ఏక అంచున అల్లుకొని
ఆ ఇల్లు చక్కబెట్టుకొని సాయినాథుని అర్థించగ
ఆ మహనీయుడు ఆ త్రినేత్రుడు ఆ త్రివేణి సంగమంకు సహకరించి
సాగిపొమ్మని సలహా ఇచ్చె ఎన్నడో.

క్రమ సంఖ్య : 485 ధారావాహిక సంఖ్య : 7739

సాంధ్యశ్రీ అరుణారుణకాంతుల్లోకి సాగుతున్న ఇనుడు మునుగుతున్న
ఇనుడు మునుగుతున్నాడని సంద్రములో భ్రమిస్తుంటాముఇనుడు
మునుగడు సణుగుడే కాని, నిజం కాదది నిజం వేరుగా ఉన్నది
అది అవని అను సముద్రమను ఆవలి ప్రపంచముకు సూర్యోదయంకు
ఏగుచున్నాడు
ఇక పర్తిలోని సత్యసాయి సత్యమును తూర్పుదేశాల నుండి పశ్చిమ
దేశాలకు తన సందేశం అందచేసిన విధంగా.

క్రమ సంఖ్య : 486 ధారావాహిక సంఖ్య : 7740

పర్తినాథుని పవిత్రనాదంగా పకృతి పవిత్ర దర్శనం పరిఢవిల్లుతోంది
పర్తికి పవితత ఆర్థత ఆ ఆతృత వర్తకంగాగాక నర్తనంగా వర్థిల్లుతోంది
పర్తిపురి నేడు పవిత్రపురిగా పురివిప్పి నాట్యం చేస్తోంది
పర్తికి ఆ కీర్తి పర్తినాథుని జననంతోనే అబ్బినది ఆపై నేడది ఉబ్బినది
పర్తిలో ఆ ఉబ్బిన ఉబ్బు ఉబ్బి తబ్బిబ్బుగా మారి మాటరాక మ్రాన్పడిన
స్థితికి చేరుకున్నది
పర్తికి చేరువైన ఆ వైభోగం సర్వసంపదల సంభోగంగా సహకరింప
చేస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 487 ధారావాహిక సంఖ్య : 7741

బాబావారు గ్రామగ్రామానికి రక్షిత నీటి పథకాన్ని అందచేస్తున్నారు
బాబావారి శిక్షిత సేవాకార్యకర్తలు విద్యార్థులు అది అందించుటలో ఎంతో
శ్రమిస్తున్నారు
బాబా భావాలు వారు వారికి నేర్పుతున్నారు త్రికరణ శుద్ధిగా
వ్యాకరణాలకన్న అంత:కరణ మిన్న కదా!
బాబా భాష భానూదయ వేళకే పల్లెలకు చేరి వారు అందుకే
అంకితమౌతున్నారు.

క్రమ సంఖ్య : 488 ధారావాహిక సంఖ్య : 7742

ఉదయాన్నే ఫలహారాలు విక్రయించే వృత్తి ఒకరిది, పూలహారాలు కట్టి
అమ్మేపని మరొకరిది
ఉదయాన్నే వ్యవసాయపనులు చేసి మనందరికి ఆహారం అందించే
కార్యం కృషీవలునది
ఉదయాస్తమయాలు మనకు వెలుగు చీకటులు ఇచ్చే ఇనుడు ఉన్నాడు
వినుడు
ఉదయంకాగానే భక్తులకు భజనలు సృజనలు సృజించే పూజ్య
కార్యక్రమం భగవాన్ సత్యసాయిది.

క్రమ సంఖ్య : 489 ధారావాహిక సంఖ్య : 7743

వృత్తిధర్మం నిర్వర్తిస్తూనే ప్రవృత్తిని పరమధర్మంగా భావిస్తూ
బాబా భాష భాష్యం శిష్యం శివరహస్యంగా రమ్యరసరమ్యగోప్యంగా
సాయి సాహిత్యాన్ని సాగిస్తూ జన్మ ఎత్తినందుకు అది సార్థకం
చేసుకొంటున్నాను
మరి అన్యులు సామాన్యులు ఏమనుకొంటున్నారో తెలీదు కాని
అసమాన్యులైన స్వామి ప్రోత్సహిస్తూ అభినందిస్తూ ఆశీర్వాదిస్తూ
ఆనందిస్తున్నారు.

క్రమ సంఖ్య : 490 ధారావాహిక సంఖ్య : 7744

మనసు మంచిదైతే మమతలు సమతలంగా చూపితే మహిమలు
అక్కరలేదంటారు సాయి
మహిమలకు మారుపేరు మారుపేరు మారుటే తల్లి, మంచి మనసులు
మమతలు కన్న తల్లి
మనసుకు మించిన మంచితనం మమతల తనం తల్లిపాలులా ఆరోగ్యం
మహిమలు పోతపాలులాటివి ధ్యేయం శారీరక ఎదుగుదలే కాని ఎద
ఎదుగుదల శూన్యం అంటారు సాయి.



క్రమ సంఖ్య : 491 ధారావాహిక సంఖ్య : 7745

సింగపూరు నుండి లంకావి ఆదిగాగల ద్వీపదర్శనార్థం వెళ్ళిన వేళ
ఓడపై నుండి సముద్రం తిలకించగ అటు జలం, ఇటు జలం ఎటూ జలం
పైన మాత్రం నీలి ఆకాశం కాని నా హృదయమంతా నిండియున్నది
సాయి స్వరూపం
ఆకాసానికి, సముద్రానికి, భూమికి ఎల్లలున్నవేమోకాని సాయికి ఎల్లలు
లేవు ఆయన ఇందుగలడందులేడనట్టు.

క్రమ సంఖ్య : 492 ధారావాహిక సంఖ్య : 7746

దేవుడున్నాడా! అనేదానికి ఉన్నాడనుటకు ఉర్విలోనే ఉదాహరణగా ఉన్నది
అది భగవాన్ సత్యసాయి
భగవానుని దర్శించాలని భగభగ మంట గుండెల్లో రేగితే ఏగుము పర్తికి
ఆపై ప్రత్యక్షంగా భగవానుని దర్శించవచ్చు, సంభాషించవచ్చు, సంశయం
తీర్చుకోనూవచ్చు
కాని నీ సంశయం సంశయ రహితం కావాలంటే పరిపూర్ణంగా
పర్తినాధుని విశ్వసించు నమ్మిచెడినవారు లేరు లోకాన ఏకోశాన.

క్రమ సంఖ్య : 493 ధారావాహిక సంఖ్య : 7747

* సాయి నాకు సూదంటు రాయి, కాదాయన నాకు పరాయి, ఆయన
కలికితురాయి
సాయి నను రక్షించే సిపాయి ఆయనకు నేను పాపాయి, నాకు ఆయన
కాదు కిరాయి
సాయి సాక్షాత్ సాయి సాయి అనగ విష్ణువు ఆ వైష్ణవుడు కాడు
కలినపురాయి
సాయి శాంతిని ప్రవచించే అందుకు చిహ్నమైన పావురాయి
సాయి పవిత్రంలో జాహ్నవి జలరాశి రసరాయి
సాయి ఆధ్యాత్మికాన్ని ప్రజ్వలింప చేసే చెకుముకి రాయి.

క్రమ సంఖ్య : 494        ధారావాహిక సంఖ్య : 7748

వజ్రాన్ని వజ్రంతోనే కోయాలన్నది నిజం, అది సాంకేతికంగా చూచినా
యదార్థం
సాయి ప్రేమను ప్రభోదిస్తున్నారు ప్రేమ ప్రేమయన్నది ఆయన నిజ ప్రవచనం
అందుకే అదే సాయి ప్రేమను నీవు ఆయనపై పూర్ణమైన ప్రేమను పెంచుకొని
ఆ ప్రేమైక జీవిని ప్రేమతోనే కోసి జయించు ఆపై ఆయన వాత్సల్యానికి
వారసుడవు కమ్ము.

క్రమ సంఖ్య : 495        ధారావాహిక సంఖ్య : 7749

దారిద్ర్యం దారుఢ్యంగా ధగ ధగద్దాయమానంగా
బలిసి భారతదేశ సగశాతం పౌరులను విధివంచితంగా
బలికొంటున్న వేళ బాబా వారి జీవితాలను బాగుచేయాలని
ఆంధ్ర దేశంలో కనీసం ఒకటి రెండు జిల్లాలను గట్టెక్కించగలిగారు
తక్కినవాటి గురించి తాపత్రయపడుతున్నారు.

క్రమ సంఖ్య : 496        ధారావాహిక సంఖ్య : 7750

విధికి విధులుండవు ఆ విధి నాణానికి రెండు పార్శ్వములు
ఒకటి వక్రవిధి రెండవది సక్రమ విధి ఆ విధులు
అది సక్రమమైనా వక్రమమైనా విధి విధిగా తన విధి నెరవేరుస్తుంది
ఆ విధిని విధిగా సాయి తన అధీనంలో ఉంచుకొని తన విధి తను
చేస్తారు సాయి.

క్రమ సంఖ్య : 497        ధారావాహిక సంఖ్య : 7751

* అందరూ అందల మెక్కాలనుకొంటే అది అందేది పొందేది ఎందరు?
అందుకే సాయికి సాన్నిహిత్యం కావాలనుకొనే వారిలో అది సాధించేదెందరు?
అందలంకు ఆద్యంతాలు అవసరం మధ్యలో ఉన్నా లేకున్నా
అందని అందలాన్ని సందర్భం వచ్చినపుడు అందుకొన్నవాడే ధన్యుడు
ఆతడే కారణ జన్ముడౌతాడు.



క్రమ సంఖ్య : 498        ధారావాహిక సంఖ్య : 7752

వేదములకు వేదనలు హరింపచేసి శోధనలు ప్రారంభించి
వేదముల వేదన ఆవేదన ఆర్షి ఆప్రసవ వేదన ప్రవచన వేదన
వేదాధ్యయన అధ్యయనంతో తొలగిపోయి తొలి వేకువనే తొలి తొలకరిగా
వేద వేదాంగముల అంగముల గూర్చి అంగలార్చక అందలం
ఎక్కించమంటున్నారు సాయి.

క్రమ సంఖ్య : 499        ధారావాహిక సంఖ్య : 7753

సింగపూరు యాత్ర ముగించుకొని ముంగిట భాగ్యనగరంలోని మా
స్వగృహం ముంగిట వ్రాలామాదినం
స్వస్థత చేకూరాలని స్వగృహమున స్వయం అడుగిడినా
అది చక్కగా చిక్కినట్టు తోచదు పైగా చిక్కినట్టగుపించింది కాని
చిక్కలేదు చక్కగా
మనస్సంటోంది నీకు ఆధ్యాత్మిక స్వస్థత సమకూరాలని పర్తి దర్శనం
ప్రదర్శనం చేసుకొమ్మని కోరుతోంది.

క్రమ సంఖ్య : 500        ధారావాహిక సంఖ్య : 7754

తన ముక్కుపైనే ఉన్న కళ్లద్దాలను కానక ఆనక ఎక్కడెక్కడో వెదికే
మతి మరుపు మనిషిలా
మానవుడు తన యందే ఉన్న ఆనందం కోసం బాహ్యప్రపంచంలో
వెతుకుతున్నాడని బ్రతుకును వెళ్లదీస్తున్నాడని
ధృఢమైన కర్రను సైతం తొలిచే తుమ్మెద మకరందంగ్రోలు వేళ అదే
పూరేకులు ముడుచుకుపోయిన సమయాన
ఆ పూవులో బందీ అయిన విధం మానవుడు ప్రాపంచిక విషయవాసనల్లో
మునిగిపోయి తన శక్తిని మరచిపోతున్నాడని
చక్కగా ఒకానొక్క ఉపన్యాసంలో అన్యోపదేశంగా మనల హెచ్చరించి
ఆయన అందరికనులు తెరిపించుటకు
చెప్పిన ఉపన్యాసం ఎంతో అద్భుతంగా ఉన్నది ఇలాటి ఉపమానాలు
వారి ఉపన్యాసంలో కోకొల్లలు
ఆయన దాన్ని ప్రాసాయుక్తంగా యుక్తంగా సంయుక్తంగా ప్రాసలు పాయస
భుక్తంగా చెప్పటం నిజంగా ప్రాసను ఆనందించే వారికి అది
అట్టి సాయి ప్రాసలు విందు మరెవ్వరు ఈయలేని ఆ విందు పసందు
అందు ఏ పరసందులుండవు.

క్రమ సంఖ్య : 501 ధారావాహిక సంఖ్య : 7755

శ్వాస, విశ్వాసాలు రెండు ఒకే జాతిపదాలు, ఒకే నీతికి పర్యాయపదాలు
పదముల వ్యత్యాసం కలదేమో కాని అర్థం, అంతరార్థం ఒక్కటే
శ్వాస మనిషి మనుగడకు అతి ముఖ్యమైనది అది ఆగితే మనిషి నిర్జీవుడైనట్టే
ఇక విశ్వాసం అది లేకున్న మనిషి మరణించినట్టే, ఉదాహరణకు నేను సాయిని విశ్వసించకుంటే జీవచ్ఛవాన్నే కదా! కాదంటారా! ఇది.

క్రమ సంఖ్య : 502 ధారావాహిక సంఖ్య : 7756

* మూఢనమ్మకాలకు ముసలంపట్టే నాటికి మూఢం వచ్చి మూలంలో మూలుగు హెచ్చి
ముచ్చటగా మచ్చిక చేసుకొన్నా అవి ఆగక సాగాలని సాక్షాత్ సర్వేశ్వరుడు
ముముక్షం మూడామడల దూరంలోనున్న సాయి తలచినవేళ అది వలచినవేళ
మునిగినా! తేలినా! మునగ చెట్టును ఎక్కించినా! కొమ్మ విరిగినా! విరక్కున్నా! మూఢనమ్మకాలను నమ్మరు సాయి.

క్రమ సంఖ్య : 503 ధారావాహిక సంఖ్య : 7757

* సాయి సన్యాసం కానీ సన్యాసం సాగిస్తూ సన్యాసానికి భాష్యం లిఖించారు
సాయి సన్యాసానికి సన్యాస నామధేయంకన్నా సాయముల నామధేయమే సరిగ సరిపోతుంది
సాయి సన్యాసం విన్యాసం వింత వింతల విన్యాసంగా సాగుతోంది
సాయి సన్యాసంకు సన్యాసం సంసారంల సంగమం అనిపిస్తుంది కనిపిస్తుంది కాని
సాయి సన్యాసం అదో ప్రత్యేక ప్రతిపత్తిగల సన్యాసంగా సాగుతున్న సన్యాసం
సాయి సన్యాసం సన్యాసానికే సరికొత్త ఒరవడిగా వరమిడిన సాయి సన్యాసంకు పలుకుతున్న జేజేలు.



క్రమ సంఖ్య : 504 ధారావాహిక సంఖ్య : 7758

* వివేక అవివేకాలు అన్నదమ్ములు తమ్ముతాము తుమ్ముకొని చిరంజీవి అనుకొనే కన్నా
వివేకవంతులు నీతివంతులు వంతులు వంతులుగా వింతలు చూచినా గంతులువేయరు
విప్రులైనా విపులంగా చర్చించకున్న నిప్పులు సైతం నీళ్ళు చల్లినా చల్లారక భగ్గుమనడం ఖాయం
విశ్వకల్యాణం ఆశించి సాయి వినువీథి వీడి జనవీధికి వచ్చి మనజుల మచ్చిక చేస్తున్నారు ఆధ్యాత్మికంలో.

క్రమ సంఖ్య : 505 ధారావాహిక సంఖ్య : 7759

సాయి సుధామాధురి నడుస్తున్నది పదునాల్గవ భాగం
పదునుగా సదునుగా సరసంగా వినయంగా సాగుతున్న
ఈ భాగాల సంఖ్య చదువరులకు తెలికగా అందుబాటున నుండాలన్నదేగాని
నిజం చెప్పాలంటే ఇవన్నీ ఏకభాగమే మనుజునికి అవయవాలెన్నున్నా మనిషి ఒక్కడే కదా!

క్రమ సంఖ్య : 506 ధారావాహిక సంఖ్య : 7760

స్వామిని ఒక పద్యంలో స్వామి అందరికి పసిడి ఆభరణాలందిస్తారు
కాని తాను ధరించరు అని వ్రాసినది ఈ దినం చదివి వినిపించగ సాయి వెంటనే విన్నవెంటనే వివరంగా
నాది హిరణ్య గర్భం కదా ఇక నాకెందుకు ఆ ఆభరణాలని సమాధానం అందించినను నిందించలేదు కాని నినదించిన ఆ విధం
అది అద్భుతం అక్షరాల నిజం అనిపించింది అని సాయి విన్న వెనువెంటనే స్పందించిన విధం అది మరువరానిది మరువలేనిది.

క్రమ సంఖ్య : 507 ధారావాహిక సంఖ్య : 7761

* గతి సాయియే నాకు గతి ఆ గతి శీఘ్రగతిని ప్రగతి సాధిస్తుంది
గతి ఆగతి గతి తప్పి అధోగతికి ఆరునూరైనా రాదు కారాదు పోరాదు
గతి ఈగతి స్వయంకృషితో సాధించిన గతి ఈ గతి గతి తప్పదు
గతి గీత దాటి సాయి గతిని కోరుతోంది అది సాగరమంత గతి కావాలనుకొంటున్నా!

క్రమ సంఖ్య : 508 ధారావాహిక సంఖ్య : 7762

* ఊరెల్లరికి సాయి నామస్మరణే ఊతం
ఊసులు సాయి ఊసులే భక్తులకు యాతం
ఊర్ధ్వం సర్వులకు సత్యసాయియే ఓ పర్వతం
ఊహాతీతం సాయి మహిమలు మమతలు మహోన్నతం
ఊలు పూలు దారాలు కలిసే పూర్వాపరాలు అవి ఉచితం
ఊసలు ఏడు ఊసల ఆరామం కృష్ణజన్మకు అది అయాచితం
ఊసరవెల్లులు రంగులు మారుస్తాయో! లేదో! కాని సాయి ఎన్నడు
మారడు అందుకే ఆయన పూజితం
ఊదా సాదా రంగులు కావు సాయివి కాషాయం అదే ఆయనకు
మనోరంజితం
ఊయలలూగుతారు సాయి కృష్ణాష్టమికి ఆయనకదే కష్టార్జితం
ఊర్వశి, రంభ, మేనకలు సైతం సాయిని చలింపచేయ లేని పారిజాతం
ఊరగాయలు ఏ కూరగాయలు అక్కరలేని ఆహారం అదే సాయికి
అమితం
ఊరకరారు మహాత్ములంటారు సాయి అవనికి దిగివచ్చి భక్తులందరికి
దర్శనం ఇస్తున్నారనవతరం.

క్రమ సంఖ్య : 509 ధారావాహిక సంఖ్య : 7763

* సాయి సాచి, చేయి సాచి, సవ్యసాచిగా మనసు సాచి, మమత సాచి
వడ్డించటం వరదగా వడ్డించటం విద్యను వడ్డించటం, వైద్యంను వడ్డించటం
జలం ధారగా వడ్డించటం, గృహం నిర్మించి వడ్డించటం, వస్త్రం వడ్డించటం
అన్నిటికి మించి అనాధులకు అనాదిగా అన్నం వడ్డించటంతోపాటు
ప్రేమను వడ్డించిన ప్రేమైక స్వరూపుడు సాయి

క్రమ సంఖ్య : 510 ధారావాహిక సంఖ్య : 7764

సాయి ప్రేమకు ప్రేమే మూలధనం అదే ఆయన అసలు ధనం
సాయి సాయములు ఆ మూలధనంకు వడ్డీ మాత్రమే, ఆయన అభిమాన
ధనం
సాయి ప్రేమ ప్రేరణలే వారికి పారాయణాధనం
సాయి సామాన్యమై సామాన్యంగా సాగే పారేధనం అది ప్రేమధనం.



క్రమ సంఖ్య : 511 ధారావాహిక సంఖ్య : 7765

ప్రియురాలు, జవరాలు, ముద్దరాలు ఆ ఊహలు ఆకురాలు కాలంకు
చేరువైనాయి
ఆ వివరాలు, ఆ వరాలు ఇపుడొద్దు ఇపుడు కావలసినది
సాయిని గూర్చిన ఆ ఆరాలు సాయి తీరాలు సాగరాలుగా
నయగారాలుగా సాయి సంసారాలుగా సాగాలని బేరాలు కాదుకాని
ఆ వరాలు వర్షించమని సాయిని వేడుకొంటున్నా
పురాలు, గోపురాలు, సాయిమా మూపురాలుగా నాకు వియ్యపురాలుగా
సంబంధం కలపాలని
బాబాకు భారాలు కాకుండా గుడారాలలో చోటు కోరుకుంటున్నా!

క్రమ సంఖ్య : 512 ధారావాహిక సంఖ్య : 7766

పర్తినాధుని ప్రవర్తన ఆవర్తన, నర్తన పిడుగులు పడినా అడుగులు
తడబడవు అవి తడవ
తడవకు తడబడవు విడివడవు కలబడవు కలతబడవు
అవి మూతపడవు, మాటలకు, మమతలకు సమసాహిత్యానికే కాని
తలబడవు
అందని ఆయన ఊహలు ఊహాతీతాలు అవి అతీతాలు అవనతాలు
కాని అవనీతల నీలాలకు ప్రతీకలు
అవి తలంపుల తలవంపులు లేని తరుణపు వరుణుని కరుణగా కురిసే
ప్రేమధారల దాక్షిణ్య పుణ్య కారుణ్య కారణ కీకారణ్య దట్టపు కారణాలు ఆ
అడుగులు
ఆ అడుగులకు మడుగులొత్తుటే మనపని ఆపై మనల ఆదుకోవటమే
ఆయన పని
అందుకే సుధామాధురి కావ్య కన్యను ఆయనకు అంకితమిచ్చి
అంకితమయ్యాను భగవాన్ సత్యసాయికి.

క్రమ సంఖ్య : 513 ధారావాహిక సంఖ్య : 7767

* బాబాతో నా బంధం అది నిర్బంధం కాదు నిర్మమతలబంధం
బాబాతో నా బంధం నిమిత్త మాత్రబంధం కాదు అది నిర్ణయించబడిన
బంధం
బాబాతో నా బంధం సందియంలేని సంబంధం సంతోష బంధం
బాబాతో నా బంధం ఆత్మబంధం అది ఆత్మపరమాత్మల అసలు అపురూప
బంధం.

క్రమ సంఖ్య : 514 ధారావాహిక సంఖ్య : 7768

ఏ దేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం
అన్న కవి వాక్కులు అవాక్కు చేస్తున్న అందరం మనందరం
ఇపుడు మరోవిధంగా ఆ పదం మార్చుకొని చెప్పుకోవలసిన తరుణం
ఆసన్నమైనది
అది ఏ పార్టీ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం అనవలసిన
తరుణం ఆసన్నమైనది
అది ఏ పార్టీ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం అనవలసిన
తరుణం వచ్చింది
అందుకే అంటున్నా పార్టీల చరిత్ర దేశ చరిత్రలు దశ, దిశ మారాలంటే
మనం తప్పనిసరిగ భగవాన్ సత్యసాయిని ఆశ్రయించక తప్పదు గడచిన
ఆ తప్పును సరిదిద్దుకొందాం ఇప్పుడైనా!

క్రమ సంఖ్య : 515 ధారావాహిక సంఖ్య : 7769

సాయియన్న నాకు ఎంతో రుచి అదే నా అభిరుచి
ఎన్నటికి కాదది నాకు అరుచి నాకది ప్రేమరుచి ప్రణవరుచి
ఆచి తూచి అడుగులు వేయక్కర లేదు సాయి సమక్షం చేరుటకు
కాచి కాచి కనులు వాచిపోతున్నాయి సాయిని చూడాలని ఎన్నడో
అది లభించేదని
సాయి బూచి కాడు దోబూచులాడుటకు, ఆడించటానికి
వేచి వేచి ఇక ఉండలేను ఉన్న పళానే వారిని చేరాలని ఉన్నది
ఉంటామరి.

క్రమ సంఖ్య : 516 ధారావాహిక సంఖ్య : 7770

సాయికి మమతలు, మతములన్న ద్వంద్వ ప్రమాణాలు లేవు
నిర్ద్వంద్వ ప్రమాణాలే ప్రమాణంగా ఆ పరిణామాలు పరిచయాలు
ప్రణామంగా పరిణయంగా ప్రణవంగా ప్రగతి పథంగా
పర్తినాధులు అనాధలను ఆదుకొంటున్న విధం అది అద్వితీయం.



క్రమ సంఖ్య : 517 ధారావాహిక సంఖ్య : 7771

సుఖదు:ఖాలుంటాయి కాని సుఖమైన దు:ఖాలు ఎక్కడ ఉండవు
దు:ఖమైన సుఖాలు ఉండవు ఉర్విలో కాని ఓచోటున్నది
అట సుఖమైన దు:ఖాలు దు:ఖమైన సుఖాలు దక్కుతాయి
అదే పవిత్ర చరిత్రగల పుట్టపర్తి అట అన్నీ సుఖాలే దు:ఖాలకది దూరం
కడు దూరం కాదది విడ్డూరం.

క్రమ సంఖ్య : 518 ధారావాహిక సంఖ్య : 7772

ఎన్నోవేల గ్రామాలకు నిత్య పూర్తి విద్యుత్‌ని ఇస్తామని
నేడు స్వాతంత్ర దినాన ప్రభుత్వం ప్రకటించటం హర్షదాయకమే కాని
దానికన్నా ముఖ్యమైనది విద్వత్ విద్యుత్‌లేకున్న కాగడాల కాంతిలో
కాలంగడపవచ్చు
కాని విద్వత్ లేని ఏ సమాజం మనుగడ సాగించలేదు
అది లోగడ, నేడు, రేపు అత్యంత అవసరం జీవికి ప్రాణవాయులాటిది
విద్వత్
అందుకే సాయి సాటివారికి విద్వత్ మరో అడుగు ముందుకు వేసి
ఆధ్యాత్మిక విద్వత్‌ను సైతం అలవరచటం ఆనందదాయకం.

క్రమ సంఖ్య : 519 ధారావాహిక సంఖ్య : 7773

తాజా తేజమైన ఆలోచనలతో ఉత్తేజమైన వారు సాయి
సాయి ఉత్తతేజమైనవారు కాదు ఉత్తమ తేజమైనవారు నిజ తేజము
నిస్తేజముకాదెన్నడు
సాయి తాజా తేజము తారాజువ్వలా ఎగసిపడి నింగిని తాకుతోంది
ఏ తేజమైనా బీజమైనా మొలకెత్తిన వేళే మోక్షం సిద్ధిస్తుంది దానికి.

క్రమ సంఖ్య : 520 ధారావాహిక సంఖ్య : 7774

సాయి ముఖము సప్తమీ చంద్రబింబముఖము కాదు
సాయిది పూర్ణ చంద్ర బింబముఖమూ కాదు
సాయిది సప్తచంద్రుల బింబ ముఖము అంతటి చల్లదనము ఆ ముఖము
సాయి సముఖమునున్న వారికే ఆ అనుభవం ఆ ముఖారవింద అరవింద
అనుభవం.

క్రమ సంఖ్య : 521 ధారావాహిక సంఖ్య : 7775

* వలదు వలదు వస్త్రాదుల కొలువు వలదు వలువలు, విలువలు నిలువవట
వలదు వలదు వదరుబోతులు ఆ బోతులు అట ఉండు అది అగు
రాచపుండు
వలదు వలదు వారసత్వమే కాని వావి, వరసలు నిండుకొన్నతావది
వలదు వలదు వానరమూకది వాలములు గాలములు అటమెండు
వలదు వలదు కలదు కలదు అది కలగూరగంప, అది కంపు
వలదు వలదు అందుకే అ దేశాలు ఆదేశాలు విరమించుకొని
పర్తిప్రదేశాన ప్రశాంతి నిలయం రండు సుజనులారా!

క్రమ సంఖ్య : 522 ధారావాహిక సంఖ్య : 7776

* సాయి ముఖాన ఉన్నవి దరహాస చంద్రికలు
ముముక్షానికి ఆ ముఖ కవళికలు ముద్రికలు
సాయి ప్రేమలకు అవి అతీత అత్యుత్తమ ప్రతీకలు
అవి ఆరని జ్యోతిర్మయికి జంతికలు, పుత్రికలు, ప్రదర్శిత పత్రికలు.

క్రమ సంఖ్య : 523 ధారావాహిక సంఖ్య : 7777

* వరలక్ష్మి వ్రతం నేడు వనితలు వినతుల మేరకు
వరలక్ష్మీ వ్రతం పరుల లలనల వరలక్ష్మీ వ్రతంగా గాక
వరవీణ సరస్వతీ వ్రతంగానే సాగిస్తున్న సాయి సాహిత్యాన్ని సాకుతూ
సాకులు చూపక
వరసగా పదునాలుగు భాగాలతో తక్కిన నాలుగు భాగాలు కలిపి
అష్టాదశ భాగాలుగా భాసిస్తోంది.

క్రమ సంఖ్య : 524 ధారావాహిక సంఖ్య : 7778

అభయం భవభయం కారాదు అది అనుభవంగా మార్చి ఆ అభయాన్ని
శుభం చేయ
సభాసమయంలోను శుభాల మయం చేయుటే సాయి ధ్యేయం
వరుస కార్యక్రమాలు పనస చదివించుటలో సైతం వెనుదీయరు సాయి
ఎవరేమి చేసినా, చేస్తున్నా సాయి మాత్రం ఆలోచించేది సాయములే.



క్రమ సంఖ్య : 525 ధారావాహిక సంఖ్య : 7779

* కుంకుమ కుసుమంకు మించిన కుబుసం విడిగా విడివడగా
సాయిమేని వర్ణం, వస్త్రం ఆ వర్ణంకాగా!
కురులేమీ కాదు నీరదకు సరివర్ణంగా కన్నులు కాంతి క్రాంతి గోళాలుగా
కురుచ పన్నులు ఆ పన్నులనాదుకొనే విపన్నుల రక్షించే విశ్వంకు శ్వేత
వెలుగులు విరజిమ్మే నక్షత్రాలుగా
కుతూహలం కలిగించే సాయి సర్వావయాలు సర్వులకు రక్ష శ్రీరామరక్ష !

క్రమ సంఖ్య : 526 ధారావాహిక సంఖ్య : 7780

వినయానికి వినయం నేర్పే వినయవంతుడు సాయి
సాయములకు సాయము చేసేటివాడు సత్యసాయి
మహిమలకు మహిమలు మప్పే మహానుభావుడు సాయి
మమతలకు మమకారాలు మహా ఉపకార్యాలు మాన్పడేలా చేసేవాడే
మనవాడు సాయి.

క్రమ సంఖ్య : 527 ధారావాహిక సంఖ్య : 7781

కారునలుపు షావుకారు, కుర్రకారు, కురుచకారు ఆలోచనలు కావు
సాయి ఆలోచనలు
అవి తారుమారు చేయని తీయని తావి సాలోచనల
అవి అవనికి అత్యంత ఆదర్శనీయ ఆత్మీయతీయ ఆలోచనలు
అవి ఆచరించి చూపిన పరమ ప్రదర్శనా పవిత్ర క్రియలకు ప్రతీకల
కితాబులు.

క్రమ సంఖ్య : 528 ధారావాహిక సంఖ్య : 7782

* ఆలోచనలే ఆయువు ప్రాణవాయువు ఆహారము, విహారము,
విరిహారము
ఆలోచనలు కావలె ఆత్మీయత ఆత్మ స్వరూపము పరమాత్మ పరిచయం
పరిణత పరిశీలన
ఆలోచనలు ఆవిరి కారాదు అవి వివిధ విరివి విరులై సాయికి
సహచరులై సాగుతూ
ఆలోచనలకు కార్యరూపం కల్పించే కార్యకర్తగా బ్రతుకు భర్తగా భ్రమరహిత
భ్రమరంగా బాబా భావిస్తారు.

క్రమ సంఖ్య : 529 ధారావాహిక సంఖ్య : 7783

* తలవ్రాతలకు తలంటి క్రొత్తబట్టలు కట్టి
తన ఇంట కట్టిపారేయగల సత్తా సత్యసాయికి పుట్టుకతోనే అబ్బిన విద్య
తనయులతో తల మునకలుగా తన భక్తులే తనయులుగా భావించే బాబా
తరింపు వరింపేగాని సవరింపులులేని సాయికి తలవ్రాతలకు ఓ లెక్క కాదు.

క్రమ సంఖ్య : 530 ధారావాహిక సంఖ్య : 7784

* ముముక్షం ముప్పిరిగొని ముసిరిన వేళ ముసలంగా గాక మసలటం
సాయి సమక్షానికి సహేతుకం
ముద్దులొలికే మోము ఎడమోము పెడమోముగా గాక గోముగానే
కాని గోముఖ వ్యాఘ్రంగాగాక
ముదుసలియని ముఖం చాటేయక ఆలాయని కాటేయక ఓటేయుటే
సర్వవిధాల శ్రేయస్కరం
మునిగా ఆధ్యాత్మిక గనిగానే కాని గాయం ఎరుగని గేయంగా నా
నుండి సాయి సాహిత్యం సాచి సవ్యసాచిత్వంగా వెడలువేళ
ఒడలు వంచి శ్రమించుటే ధ్యేయం.

క్రమ సంఖ్య : 531 ధారావాహిక సంఖ్య : 7785

* సాయి సమక్షం నాకు అందిన అంతరిక్షం అది అంతిమ వక్షం వృక్షం
బిక్షం
సాయి సమక్షం సర్వ ఆధ్యాత్మిక ఆయుధ సమీక్షలకు శమీ వృక్షం
సాయి సమక్షం సబ్య అభీష్టాల మనోభీష్టం ప్రతిష్టం
సాయి సమక్షం సాధనల సాహిత్యాలకు సానబట్టి వజ్రం నా సాహిత్యానికి
అదే వజ్రాయుధం.



క్రమ సంఖ్య : 532 ధారావాహిక సంఖ్య : 7786

బాబా బ్రతుకులు తెల్లారిపోయేవారి బ్రతుకులు సైతం తెల్లారకుండా
చేయటం పరిపాటి
బాబా రోజురోజు తెల్లారటం చూస్తున్నా బ్రతుకును తెల్లారకుండా
చేయుటలో ఏ రోజుకారోజు రాజుగా రాజుకొంటూనే ఉంటారు
బాబా తెల్లారి ప్రతిదినం భక్తులకు ఇచ్చే దర్శనం భక్తులకు తెల్లారకుండా
చేస్తోంది
బాబా బాధ్యతలు భక్తుల బాగోగులతోనే తెల్లారుతోంది అదే ఆయన తెల్లార్లు
చేసే తపస్సు.

క్రమ సంఖ్య : 533 ధారావాహిక సంఖ్య : 7787

లబ్దికి లబ్ది శబ్దం కాదు నిశ్శబ్దమే నిర్మానుష్యమే నిధి అబ్ధికి
రాముడు శ్రీరాముడు, రాముడు సాయిరాముడు సాయముల
రాముడు సాయములూ నిశ్శబ్దం
అందుకే సాయికి నా అభివందనం అది అభినయ వందనం కాదు
ఆత్మాభివందనం
శ్రీరాముడు ఒక విధంగా అభినందనీయుడైతే సాయి మరో విధంగా
అభివందనీయుడు.

క్రమ సంఖ్య : 534 ధారావాహిక సంఖ్య : 7788

* సత్యసాయి అనగ అర్థం ప్రతి ప్రతిష్టాత్మక పనులని ప్రతి పదార్థం, ఇది
యదార్థం
ఇది వ్యాకరణ రిత్యా కాకపోవచ్చు నిజంకాని అంత:కరణగా ఇది
ఆశాకిరణం ఆశాజనకం
సాయి సామర్థ్యం కాదెన్నటికి వ్యర్థం, ఆ అర్థం వ్యుత్పత్తిరిత్యా అబద్దం
కాని ఉత్పత్తి రిత్యా ఎంతో నిజం
అందుకే అర్థాలకన్నా అవసరార్థ అర్థాలే మిన్న అది అనుభవించే వారికే
అనుభవైక వేద్యం ఆ వాయిద్యం.

క్రమ సంఖ్య : 535 ధారావాహిక సంఖ్య : 7789

* వృక్షములకు నేలే నెలవు కొలవు
పక్షములకు ప్రకృతే పరమావధి పరమనిధి
వక్షము నా వక్షమునకు సాయి సమక్షమే సాదృశ్యం
లక్షణములు సాయివన్ని సల్లక్షణములే అవే అవనికి నేడు శిరోధార్యం.

క్రమ సంఖ్య : 536 ధారావాహిక సంఖ్య : 7790

పరీవాహకము పర్తిపరివారమునకు వారములు, వర్జములు లేవు
అవి నిర్జనములు కావు దుర్జనములు లేరట దుర్ముహూర్తములు లేవు
వార్తలు కావు వార్తాహరులు లేరు, అటనున్నది హరిహరులే
విరహములు లేవు విరిహారములే కాని వివరములు వద్దు కావవి ముద్దు.

క్రమ సంఖ్య : 537 ధారావాహిక సంఖ్య : 7791

* మోహనం మోహనం ముగ్ధమోహనమోము సాయి మోము మోహనం
మోహనం మోహనం మన్మోహనం మనుజులకులేని మోహనం సాయి
మోహనం
మోహనం మోహన సాయి వాత్సల్యం మోహనం వాహనం సాయి మనిషి
మోహనం మనుసు మోహనం
మోహనం మోహనం సాయి మమతలు, మహిమలు మహిలో మోహనం
మోహనం సాయి ముముక్షం మోహనం.

క్రమ సంఖ్య : 538 ధారావాహిక సంఖ్య : 7792

సాయి శిష్యులకు సదస్యులకు సదుద్దేశపు సుద్దులు బోధించటం
సాయి సాహసం సహవాసం అది సదస్సులకు శిష్యులకు ఉదారాలుగా
ఊతములుగా
సాయి సాయములకు సాహిత్యములకు సాపత్యాలు లేని విధంగా
సాయి ఔధార్యాలు శిరోధార్యాలుగా ఆ పర్తి హర్మ్యాలలో
మారుమ్రోగుతుంటాయి.

క్రమ సంఖ్య : 539 ధారావాహిక సంఖ్య : 7793

సాయి సొగసులు సోగకనులు లేగలను పోలగల అవి తీగల మెరపు
తీగల సౌకుమార్యం
వినగల కనగల కవనపు కవీశ్వరుల సోయగం ఏ యుగాన లేని విధంగా
సాయి చేయు సాహస సాగరతీర ఇసుక వెన్నెలల తిన్నెల వన్నెల లలనల
లాలిత్యంగా
సాయి ముత్యంగా ఆణిముత్యంగా అణిమాది సిద్ధుల సంక్రమణల
సంక్రాంతిగా సాగేసాయి ధన్యులు.



క్రమ సంఖ్య : 540 ధారావాహిక సంఖ్య : 7794

నెమలి నమలను నవవిధ వనమూలికలు నాగులను సైతం లెక్కించదు
అవి లెక్కమీరిన వేళ
నెరసినా కేశములు నెరజాణలు తమ తమ బుద్ధిని శుద్ధి చేసుకోరు
బుద్ధిగాను ఉండరు
నెరలు తీసిన భూమి నీరములు కోరిన రీతి ఆ నీతిగాగాక నాతి చాతికి
అచ్ఛాదనను వాడినా
నెమ్మది సాయిని తనివితీర తనువంతా అంత:చక్షువులతో అర్చించి
సమర్పించుకొంటూ నాకై నేను ఆహారం సైతం త్యజించి పూజిస్తా.

క్రమ సంఖ్య : 541 ధారావాహిక సంఖ్య : 7795

* కేరళీయుల ప్రముఖ పండుగ ఓనం గూర్చి నాకు ఓనమాలు తెలియకున్న
కేరళీయులకు కారణమైన అరణమైన ఆహారమైన పూలహారమైన ఓనంను
కేరళీయుల కేరింతల మధ్య సాయి వారికోర్కె మీరకు అత్యంత
వైభవంగా జరిపించగ
కేరళీయుల ఆనందానికి అవధులు లేక వారంతా ఎంతో అభిమానంతో
అందుతో అందరం కూడ పాలుపంచుకొని ఆనందించామీదినం.

క్రమ సంఖ్య : 542 ధారావాహిక సంఖ్య : 7796

సాయికి స్వాగతం తెలుపుతూ మళయాళీల బాలికలు గణపతికి గణముల
అధిపతిని స్వాగతించి ఆలపించిన గీతం
అద్భుతంగా వారు సలిపిన నృత్యం కృతకృత్యంగావించి వారున్నూ
కృతకృత్యమయ్యారు సాయి సమక్షంలో
వివిధ విధ విన్యాసాలు ఎన్నో రీతుల వస్త్ర ధారణలో ధారణ గావించిన
చిరుచిరు బాలబాలికలు బేలతనం వీడి ప్రౌడంగ పరిణతిగా
ప్రాభవంగా వైభవంగా చేసిన విధాలు వేనోళ్ల పొగడించగల తీరు కేరళ
తీరం పర్తిలోని ప్రశాంతి నిలయంలో కొలువు తీరి నెలవున్నట్టు
తోపింప చేసింది.

క్రమ సంఖ్య : 543 ధారావాహిక సంఖ్య : 7797

మంచి కాలము, మంచి పదవులు తనకు మాత్రం మంచి కోరుదురు
మానవులు
కాని కోరరు మంచి బుద్ధి మంచి ప్రవర్తన మంచి ఆలోచనలు
పశుపక్ష్యాదులకు మాటలురావు వచ్చియున్న మేముకు బదులు నేను
అని అనవచ్చని
నేను అన్నది ఉపనిషత్ పదము అహం అహం రాముడు, కృష్ణుడు
అసలు పేరు అహంయని
నేను అన్నది ప్రథమ పేరు అని అది అహంతో ముడిపడియున్నది నేను
మ్రానును వంకలు లేక సరిచేయవచ్చు మనసును వంకలేక
సరిచేయగలవా?
అని సాయి సూటిగా ప్రజను ప్రశ్నించారు అది అక్షరాల నిజం
అందుకే సాయి రెండువేల రెండు సంవత్సరంలోని ఓనం పండుగ
రోజున చక్కగా మరెన్నో పోలికలతో చక్కని ఉపన్యాసం కావించారు.

క్రమ సంఖ్య : 544 ధారావాహిక సంఖ్య :7798

దోమలు, ఈగలు, చెదలు అన్ని పదార్థములపై వాలును కాని అగ్నిపై
వ్రాలవు
మనమన మనస్సులు లోకమంతా పరిభ్రమిస్తుంటాయి కాని భగవంతుని
పరిసరాల పరిభ్రమించదని
సాయి మన చపలత్వాన్ని ఉపమాన ఉపయుక్తంగా చక్కగ చిక్కగా
వర్ణించి చెప్పటం
నిజంగా అది నేను, అందరం విని ఆనందించి పరవసించామీదినం.



క్రమ సంఖ్య : 545 ధారావాహిక సంఖ్య : 7799

హృదయం అనగ హృతో దయ హృదయం హృదయం గుండె కాదు
గుండె గుండెయే
హృదయం అది పవిత్రమైనది పరమపదమైనది మనస్సు మంచిది కాదు
చిత్తము ప్రధానమైనది
మనస్సుతో ఆధారం చేసుకోవద్దని సత్యం మాత్రం నిజమైనదని
సత్యం వధ ధర్మ చర అని కోరను శాస్త్ర సాంకేతికాల్లో అభివృద్ధి
పొందుతుందని సిద్దార్థ ఆశ్రమం విశ్వాస మిత్రుడు అటనే తపస్సు
చేయటం
బలిచక్రవర్తి, ప్రహ్లాద, వామనుడు, ఆది శంకరాచార్య ఆదిగాగల
మహనీయులకు జన్మనిచ్చిన దేశం కేరళ అట్టి కేరళ పవిత్రమైనదని
సాయిని కేరళీయులు తమదేశం రమ్మని ఆహ్వానించగ సాయి అందుకు
అంగీకరించి ఆనందపరచారు వారిని.

క్రమ సంఖ్య : 546 ధారావాహిక సంఖ్య : 7800

* సాయి సైగలే మనలోని సెగలు పొగలు పొగచూరిపోతాయి
సాయి సైగకే పులకించి పోతారు భక్తులు, పిల్లలు
సాయి సైగ సైరనుమ్రోతలా మన మన గుండెల్లో మ్రోగుతుంది
మారుమ్రోగుతుంది
సాయి సైగకే వారి చూపుకు ఇక చెప్పనవసరం లేదు వారిమాటకు
అదే ఆధ్యాత్మికమూటగా భావిస్తారు భక్తులందరు.

క్రమ సంఖ్య : 547 ధారావాహిక సంఖ్య : 7801

మళయాళీ మారాజులకు ఓనం ఓ ప్రత్యేక ప్రతిపత్తి ప్రపత్తిగల పండగ
కేరళీయుల ఓనం వ్యవసాయారంభానికి చిహ్నంగా భావిస్తారు
పూజిస్తారు ఆనందిస్తారు
మళయాళీల మలబారు తీరంలో ఆ మలయమారుత తీరం దాటి వచ్చి
పుట్టపర్తిలో ప్రశాంతి నిలయపు ప్రశాంతి తీర్థ తీరంలో ఆధ్యాత్మిక ఆరంభం
వ్యవసాయారంభంతో పాటు పాటించి నిర్వహించారీదినం.

క్రమ సంఖ్య : 548 ధారావాహిక సంఖ్య : 7802

భగవాన్ సాయి నేడు ఓనం సందర్భంగా కేరళీయులను ఆనందంతో
ఓలలాడించారు
కేరళ ప్రదేశం పవిత్ర ప్రదేశమని ఎందరో మహానుభావులకు జన్మనిచ్చిన
ధరిత్రియని
వారు ఇక్కడ నుండి ఇప్పటి నుండి మళయాళ భూమి ఎంతో
ముందుకు దూసుకుపోగలదని ఆధ్యాత్మిక ఆధునిక
శాస్త్ర సాంకేతిక రంగాల్లోను అని
వారు స్వామిని తమ ప్రదేశంకు రమ్మని ఆహ్వానించగ తప్పక తాను
రాగలనని మాటిచ్చారు.

క్రమ సంఖ్య : 549 ధారావాహిక సంఖ్య : 7803

నే రచించిన "భారత సంగ్రామం, బ్రతుకు సంగ్రామం" భగవాన్ సాయి
నా అభ్యర్థనపై ఆలకించి ఆఖరిగా అన్నారు వారిది భారత సంగ్రామం
కూడ బ్రతుకు సంగ్రామమే అన్నారు
ఆపై అల్లూరిసీతారామరాజు గూర్చి లిఖించిన అయిదు గేయాలను విని
ఆనందించారు
ప్రథమంలో సాయి సుధామాధురిలోని రెండు పాటలు విని కూడ
సంతోషించారు
వారు ప్రస్తుత ఉపాధ్యక్షులు అయిన గిరిగారు వెనుకటి ఉపాధ్యక్షులు
వెంకటరామన్‌గారి
మరికొందరు పెద్దలు ఆచార్య పట్టాలు పొంది పరిణతి పొందిన విద్యార్థుల
సమక్షంలో చదివించుకొని
వారిని గూర్చి నా గూర్చి మంచి మంచి మాటలు మంచి గంధపు
సువాసనలు జోడించి
మమ్మందరిని ప్రశంసించారు ముఖ్యంగా నన్ను స్వల్ప చదువుతోనే
ఇన్ని రచించటం గూర్చి ఎంతో అభినందించారు.



క్రమ సంఖ్య : 550 ధారావాహిక సంఖ్య : 7804

భగవాన్ సత్యసాయి బాబా బ్రహ్మనాద, బ్రహ్మవేద, బ్రహ్మవేదనలు బాపే
బాపురే బ్రహ్మ
పురుషోత్తముడు పరమ భాగవతుడు భోగములెరుగనివాడు అవి
అక్కరలేనివాడు బాబా
విష్ణువు సాయి సాయి యనగ విష్ణువు వైష్ణవుడు సాయి వైష్ణవ
మాయయో
ఇక శివుడు ఈశ్వరుడు మహేశ్వరుడు మహికి ఈశ్వరుడు
పరమేశ్వరుడు పర్తినాధులు.

క్రమ సంఖ్య : 551 ధారావాహిక సంఖ్య : 7805

* క్షీరసాగర శయనుడవే కాని క్షీర సాగర శయనుడవు కావు
క్షీరములను పాయసంగా మార్చి పావనను భక్తులకు పంచే
పరమేశ్వరుడవు
క్షీరనీరములు విడదీయగల హంసవు పరమహంసవు, పరమహంసల
వారిని సైతం పాలించగల పాలకుడవు, పావనుడవు
క్షీరమైనా, నీరమైనా, నారదమైనా, నీరదమైనా శారదగా ఎంచి భజించే
భగవాన్ సాయి శ్రేష్ఠులు.

క్రమ సంఖ్య : 552 ధారావాహిక సంఖ్య : 7806

ఎంత దవ్వులనున్నా ఎందరిలోనున్నా ఎదతో ఎదురొచ్చి ఎంతో ఎరిగిన
వానిగ ఎన్నో జన్మల సంబంధం ఉన్నవానిగ
సాయి పలుకరించే స్థాయికి నేనెదిగాను అది నిజంగా నా అదృష్టంగా
భావిస్తా బాబా
బాబా బాబాయికి బాబోయి యనని బోయిగ భవ పాదపద్మములే
శరణువేడువానిగ
బాబా నిత్యం అనునిత్యం సత్యంగా సత్యం నీవు నన్ననుగ్రహిస్తావని
పరిగ్రహిస్తావని పదేపదే వేడుకొంటున్నా!

క్రమ సంఖ్య : 553　　ధారావాహిక సంఖ్య : 7807

మృదంగ వాయిద్యం, నాదస్వరము వెరశి రెండూ కలసి వేదనాదంగా
వెలయింప చేశారు
కేరళీయులు కారణ జన్మలు ఓనం పర్వదినాన పర్వతమంత భక్తిని
శక్తిని
సాయికి ప్రదర్శింప పరవసులైనారు పరిణితికి సైతం హద్దులుండవని
నిరూపించారు
మద్దెలమ్రోతగ సుద్దులనాదంగా సవ్య సాచిత్వంతో సాయిని మెప్పించి
మురిపించారీదినం.

క్రమ సంఖ్య : 554　　ధారావాహిక సంఖ్య : 7808

* సాయికి సోహం దాసోహం ఆ దాహం ఆ విరహం అహరహం ప్రవాహం
సాయితో స్నేహం ఆవాహం అది ఆది వరాహంకు ప్రతిరూప రూపకం
సాయి నిరంతరం ఇహంకన్న పరంకే పరంజ్యోతిగా వెలగాలన్నది సాయి
సారాంశం
సాయి దేహం అహంకు ఆమడదూరం అందుకే ఆయన ఆయ్యారు
భగవాన్ స్వరూపం.

క్రమ సంఖ్య : 555　　ధారావాహిక సంఖ్య : 7809

* అణిమాది సిద్దులతో పాటు ఎన్నోసుద్దులు నేర్చిన పెద్దలు సాయి
అట్టి సాయి కడు వృద్దులు కాకున్నా వృద్ధియైన బుద్దులు కలవారు సాయి
అణిమాది సిద్దులు పొంది అపమార్గాన అక్రమ మార్గాన పడిన
వారిలాకాదు సాయి
అద్భుతమైన ఆప్యాయతలు పుణికి పుచ్చుకొన్న పుణ్యమూర్తి మన
సత్యసాయి.



క్రమ సంఖ్య : 556　　ధారావాహిక సంఖ్య : 7810

ఫణికి మనిషికి పోలికలున్నవని పొలికేక వేయను
కాని కొన్ని పోలికలు చెప్పకనే చెప్పుచున్నవి మంచి చెడులలో కూడ
అవి నాదస్వరం విన్నవేళ నరుడు తలూపును నాగున్నూ తలూపును
ఉరగమునకు ఉదరము కలదు ఉర్విలోని ప్రతి జీవికి కలదు ఉదరము
దృష్టిచ్చక్షువు పాము కాని మనకు కానరాదు, కనకము పాము ముట్టదు,
తన పడగపై మాత్రం మణి ధరిస్తుంది
సాయిన్ని స్వర్ణము స్వర్ణాభరణాలు అందరకు అందించును తాను
ధరించరు
మానవుడు మాత్రం మణి, స్వర్ణము, మకుటము, మగువ అన్నీ అతిగా
ఆశిస్తాడు
అందుకేనేమో తనకపకారము చేయువేళ మాత్రం పాము కాటేస్తుంది
మానవుడు అన్నివేళల కాటేస్తున్నాడు　కాజేస్తున్నాడు పరుల సంపదలను
సర్వవేళలా.

క్రమ సంఖ్య : 557　　ధారావాహిక సంఖ్య : 7811

ఉపాధ్యాయులకు ఉపాదితోపాటు గృహాము, ఆహారము ఇడి ఇడుముల
పాలు వారు కాకుండా చేస్తున్నారు సాయి
గొర్రె బలిస్తే గొల్లవాడు బలిసినట్టే అన్నచందంగా ఉపాధ్యాయుడు
బాగుంటే విద్యార్థులు బాగుంటారనే నీతితో
సాయి విద్యార్థులకు ఉచిత విద్య నేర్పించటం ఉత్తమ విద్యార్థులుగా
తీర్చిదిద్దటం వెనుక
ఓ మహత్తర ధ్యేయం ఆశించి ఆలస్యం చేయకుండా వారిని సంఘంలో
వైదిక ఆధ్యాత్మికాలతో పాటు
గొప్ప సంఘసంస్కర్తలు విలువలతో కూడి జీవనయానం సాగిస్తూ
అఖండ భారతాన్ని అఖండంగా ప్రపంచ దేశాల్లో నిలపాలని
అందుకు ఉత్తమ విద్యార్థులే తగిన ఉపకరణాలని ఎంచి ఆ మంచి
పనిని సాయి ఎంచుకొన్నారనుకొంటున్నా!

క్రమ సంఖ్య : 558 ధారావాహిక సంఖ్య : 7812

సాయి సుధామాధురికి అంకురార్పణ జరిగి ఆరేళ్లైనది
ఆరళ్లు ఏమీలేక దిగ్విజయంగా సాగుతూనే ఉంది
ఎనిమిదివేలకు చేరుతుంది సంఖ్య, సంఖ్య ముఖ్యం కాదు సంగతులే ముఖ్యం
గృహిణికి గర్భధారణ జరిగిన తదుపరి ఆ పసికందుకు
నెలనెలా నెలలు నిండేనాటికి ఒక్కో అవయవం
రూపుదిద్దుకొన్న విధంగా నవమాసాలు నిండగానే జననం జరిగినట్లు
నా సాయి సుధామాధురి ఇప్పటికి పదమూడు భాగాలు పూర్తియై
పదునాల్గవ భాగం నడుస్తున్న ఈ తరుణంలో మరి నాలుగు భాగాలు
పూర్తికాగానే పూర్ణచంద్ర బింబంగా దర్శనం ఇస్తుంది.